సత్యమేవ జయతే

సాక్షి

WWW.SAKSHI.COM

పేజీలు: 14 వెల: ₹ 5.50

సంపుటి: 15 సంచిక: 335

శనివారం 25-2-2023

SIMULTANEOUSLY PRINTED AT HYDERABAD | BANGALORE | CHENNAI | DELHI | MUMBAI | ANANTAPUR | GUNTUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAMAHENDRAVARAM | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VIJAYAWADA | VISAKHAPATNAM | WARANGAL



'పేద ప్రజల ఆరోగ్యమే నాకు మహాభాగ్యం. రాజీవ్ ఆరోగ్యశ్రీ సంజీవనిలా పనిచేస్తోంది. ఈ తృప్తి చాలు'



మన్యం థెరిసా

'ఆమె చేస్తున్న కృషిని ప్రతి ఒక్కరూ మెచ్చుకోవాలి' అని ఒరిస్సా ముఖ్యమంత్రి నవీన్ పట్నాయక్ ఇటీవల ట్విటర్‌లో కామెంట్ చేశారు. 75 ఏళ్ల రూపాలి జకాకాను రాయగడ జిల్లాలోని మన్యం ప్రాంతంలో మన్యం థెరిసాగా పిలుచుకుంటారు. దానికి కారణం గవర్నమెంట్‌తో ఏ పని జరగాలన్నా ఈమె సాయం చేయాల్సిందే. -10లో





వాణిజ్య వివరాలకు, మా టోల్ ఫ్రీ నంబర్ 1800-137-5678 కు కాల్ చేయండి.



అధిక కొలెస్ట్రాల్ లక్షణాలని గుర్తించండి ఇలా...

ఆహారంలో ఉప్పు తక్కువ తీసుకుంటున్నా మీకు బీపీ పెరుగుతోందా? కాళ్లూ చేతులు తిమ్మిర్లుగా ఉంటున్నాయా? గోళ్ల రంగు మారుతోందా? ఇవన్నీ వ్యాధి లక్షణాలే. అయితే భయపడవద్దు. అది ఏమంత ప్రమాదకరమైనది కాకపోవచ్చు కానీ, తేలిగ్గా కూడా తీసుకోకూడదు. మీ శరీరంలో చెడు కొలెస్ట్రాల్ పెరిగిందనడానికి నిదర్శనం అది. కొలెస్ట్రాల్ దానంతట అది ప్రమాదకరమైనది కాదు కానీ, ఇతర వ్యాధులకు దారితీస్తుంది. అందువల్ల దానిని నిర్లక్ష్యం చేయద్దు. అసలు మన శరీరంలో కొలెస్ట్రాల్ ఎక్కువ ఉంటే ఏ లక్షణాలుంటాయో అవగాహన కోసం.

సాధారణంగా కొలెస్ట్రాల్ పేరు వినగానే అది చాలా చెడ్డదని అనుకుంటారు. కానీ ఇందులో రెండు రకాల కొలెస్ట్రాల్‌లు ఉంటాయి. మంచి కొలెస్ట్రాల్ శరీరంలోని ఆరోగ్యకరమైన కణాలను తయారు చేయడానికి సహాయపడుతుంది. కానీ చెడు కొలెస్ట్రాల్ పరిమాణం పెరిగినప్పుడు రక్తనాళాలలో కొవ్వు పేరుకుపోయి రక్తం గడ్డకట్టడానికి దారితీస్తుంది. ఇది రక్త ప్రవాహానికి ఆటంకం కలిగిస్తుంది. ఈ ప్రమాదాలను నివారించడానికి ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవాలి. మంచి జీవనశైలిని అనుసరించాలి.

కొలెస్ట్రాల్ పెరిగిందనడానికి కొన్ని సంకేతాలు కనిపిస్తాయి. అవి...

1. అధిక రక్తపోటు: శరీరంలో చెడు కొలెస్ట్రాల్ పెరిగితే అది నేరుగా రక్తపోటుకు దారితీస్తుంది. రక్తంలో కొవ్వు శాతం ఎంత పెరిగితే రక్తపోటు అంతగా పెరుగుతుంది కాబట్టి కారణం తెలియకుండానే బీపీ పెరిగిపోతుంటే కొలెస్ట్రాల్ ఉందేమో అని అనుమానించాల్సి ఉంటుంది.

2. కాళ్లు, చేతులు తిమ్మిర్లు, పాదాలు మొద్దుబారడం: కాళ్లు చేతులు తిమ్మిరికి గురి కావడాన్ని తేలికగా తీసుకోవద్దు. ఇది అధిక కొలెస్ట్రాల్‌కు సంకేతంగా గుర్తించాలి. ధమనులలో రక్త ప్రసరణ, ఆక్సిజన్ సరఫరాలో అవరోధం ఉండటం వల్ల ఇలా జరుగుతుంది. పాదాలలో నొప్పి, తిమ్మిరి కారణంగా రక్త సరఫరా సరిగ్గా జరగదు.

3. గోర్ల రంగులో మార్పు: శరీరంలో చెడు కొలెస్ట్రాల్ పెరిగినప్పుడు ధమనులలో కొవ్వు పేరుకుపోతుంది. ఇది సిరల్లో రక్త ప్రవాహాన్ని అడ్డుకుంటుంది. చేతివేళ్లు, కాలి వేళ్లకు సరైన రక్త సరఫరా లేకపోవడం వల్ల అవి లేత గులాబీ రంగులోకి లేదా పసుపు రంగులోకి మారుతాయి. ఉండవలసిన దానికన్నా అధిక కొవ్వు ఉండటం వల్ల ఇలా జరుగుతుందని గుర్తించాలి.

మధుమేహం ఉంటే కొలెస్ట్రాల్ కూడా పెరుగుతూ ఉంటుంది. అందువల్ల మధుమేహం ఉన్న వాళ్లు మూడు నెలలకొకసారి రక్తంలో సరాసరి చక్కెర శాతం ఎంత ఉందో తెలుసుకునే పరీక్షతోపాటు కొలెస్ట్రాల్ పాళ్లను తెలుసుకునే పరీక్ష కూడా చేయించుకుని దానిని అదుపు చేసేందుకు తగిన మందులు తీసుకోవాలి.

మీ పిల్లలు తరచు దగ్గు, జలుబుతో బాధపడుతున్నారా?

ఇది అటు చలి కాలం కాదు, అలాగని పూర్తి వేసవి కాలమూ కాదు... అటూ ఇటూ కానీ సంధికాలం. ఈ కాలంలో ఎన్నో అనారోగ్య సమస్యలు వస్తుంటాయి. ముఖ్యంగా చిన్నపిల్లలే తరచుగా అనారోగ్యం బారిన పడుతుంటారు. వాటిలో ప్రధానమైనవి దగ్గు, జలుబు. అలెర్జీ, దగ్గు, న్యూమోనియా, బ్రాంకైటిస్, అధిక జ్వరం, టాన్సిలైటిస్, చెవి ఇన్ఫెక్షన్ సమస్యలు పిల్లలకు తరచు సోకుతుంటాయి.

తప్పక గుర్తుంచుకోవాల్సిన విషయాలు

పిల్లలకు దగ్గు, జలుబు వంటి సమస్యలుంటే కృత్రిమ రంగులు కలిపిన ఆహారాలు, అధిక తీపి, ఎక్కువ చల్లగా ఉండే ఆహారాలను తినిపించకూడదని వైద్యులు సలహానిస్తుంటారు. ఎందుకంటే ఇవి దగ్గును ఎక్కువ చేస్తాయి. అలాగే బ్యాక్టీరియా పెరిగేలా చేస్తాయి. అంతేకాదు ఇది సంక్రమణ ప్రమాదాన్ని కూడా పెంచుతాయి.

వీటితోపాటు క్యాండీలు, ఐస్ క్రీం, చాక్లెట్లు, డోనట్స్, పేస్ట్రీలు,



ద్రాక్ష, రిఫ్రిజిరేటర్‌లో ఉండే చల్లని ఆహారాలకు పిల్లలను వీలైనంత దూరంగా ఉంచాలి. ఎందుకంటే ఇవి దగ్గును బాగా పెంచుతాయి. దుమ్ము, ధూళి ఎక్కువగా ఉన్న ప్రదేశాలకు పిల్లలను పంపించకూడదు. ఎందుకంటే ఇవి దగ్గును ప్రేరేపిస్తాయి. ముఖ్యంగా పిల్లలకు బొమ్మలు ఇవ్వాల్సి వస్తే.. వాటిని వాష్ చేసిన తర్వాతే ఇవ్వండి. అలాగే పావురాలు, ఇతర పెంపుడు జంతువులకు కొద్దిగా దూరంగా ఉంచండి. ఇవి అలెర్జీని కలిగిస్తాయి.

నడక మంచిదే... ఫిట్‌నెస్ ఊరికే రాదు!

ప్రస్తుతపు ఉరుకులు పరుగుల లైఫ్‌లో మిషన్ల సాయం లేకపోతే పని నడవదు. అలాగని కదలకుండా కూర్చుంటే చేజేతులా ముప్పు తెచ్చుకున్నట్లే. మరయితే ఏం చేయాలి? మనసుంటే మార్గం ఉన్నట్లు ఈ బిజీ లైఫ్‌లో కూడా కొన్ని చిట్కాలను పాటించడం వల్ల ఆరోగ్యంగా, ఫిట్ గా ఉండొచ్చు. అవేమిటో చూద్దామా?

రకరకాల కారణాల వల్ల వ్యాయామం చేయడానికి సమయం లేని వారు కొన్ని చిట్కాలు పాటించడం వల్ల ఆరోగ్యంగా, ఫిట్ గా ఉండవచ్చు. అందులో నడక ఒకటి. అసలు ఎలా నడవాలి.. ఎప్పుడెప్పుడు నడిస్తే ఆరోగ్యంగా ఉంటామో ఇప్పుడు తెలుసుకుందాం..



మాట్లాడుతూనే నడవండి

కొంతమందికి పొద్దస్తమానం ఫోన్ మాట్లాడటం అవసరం. మరికొందరికి వృత్తిరీత్యా తప్పదు. చాలామందికి అలవాటు. అది వర్క్ కాల్ అయినా.. మీకు ఇష్టమైన వారితో చెప్పుకునే కాలక్షేపం కబుర్లే కావచ్చు... మాట్లాడండి. కానీ అలా మాట్లాడుతూనే నడవండి. ఎందుకంటే అరగంట వాకింగ్ చేస్తే వొంటికి ఎంత మేలు జరుగుతుందో తెలుసా? ఇది మీ బరువును తగ్గించడానికి సహాయపడుతుంది. గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. ఎముకలను బలోపేతం చేయడానికి సహాయపడుతుంది. ఒత్తిడిని తగ్గిస్తుంది.



ఆరోగ్యానికి మెట్లు

ఫిట్‌గా ఉండటానికి మెట్లను ఖచ్చితంగా ఎక్కాలని నిపుణులు చెబుతున్నారు. ఇది శరీర కదలికలు చురుకుగా ఉండటానికి సహాయపడుతుంది. మెట్లను ఎక్కుతున్నప్పుడు మీ హృదయ స్పందన రేటు పెరుగుతుంది. అందుకే లిఫ్ట్‌లో వెళ్లకుండా మెట్లను ఎక్కడం అలవాటు చేసుకోండి. అయితే కొన్ని రకాల శారీరక ఇబ్బందుల రీత్యా, కొన్ని శస్త్ర చికిత్సలు చేయించుకున్న వారినీ వైద్యులు మెట్లు ఎక్కవద్దని చెబుతారు. అలాంటి వారు మాత్రం మెట్లెక్కడాన్ని మినహాయించాలి.



ఎక్కువ కదలడానికి ప్రయత్నించండి

మీ ఆఫీస్ దగ్గరలో ఉంటే నడిచి వెళ్లడానికి ప్రయత్నించండి. లేదా ఆఫీసుకు కనీసం 10 నుంచి 20 నిమిషాల నడక దూరంలో దిగి.. నడిచి వెళ్లండి. బస్సులో వెళ్లినా, కారులో వెళ్లినా ఇలాగే నడవండి. ఫిట్‌గా ఉండటానికి ఈ చిన్న చిన్న మార్పులు అత్యవసరం.

నిలబడి పనిచేయండి

మీరు పనిచేసే ప్లేస్‌లో మీకు సౌకర్యంగా ఉంటే నిలబడి పని చేయడానికి ప్రయత్నించండి. ఇలా కొద్దిసేపు నిలబడి పనిచేయడం వల్ల దీర్ఘకాలికంగా ప్రయోజనం పొందుతారు. అలా అని మరీ ఎక్కువసేపు నిలబడటం ఆరోగ్యానికి మంచిది కాదు.



టీవీ చూస్తున్నప్పుడు...

టీవీ లేదా సెల్ ఫోన్‌లో సినిమాలను చూస్తున్నప్పుడు ఒకే దగ్గర కూర్చోకుండా.. ట్రెడ్‌మిల్‌పై నడవడం లేదా సైక్లింగ్ లేదా శరీరాన్ని సాగదీయడం వంటి కొన్ని వ్యాయామాలను చేయడం వల్ల మీ శరీరం బాగా కదిలి ఆరోగ్యంగా ఉంటుంది.

డ్యాన్స్ బెస్ట్

సమయం దొరికినప్పుడల్లా మీ శరీరాన్ని కదిలించడానికి ప్రయత్నించండి. అన్నింటిలో డ్యాన్స్ బెస్ట్. ఎందుకంటే ఇది వ్యాయామంగా అనిపించదు. కొన్ని నిమిషాలపాటు డ్యాన్స్ చేస్తే మనసుకు సంతోషం, శరీరానికి ఆరోగ్యం చేకూరతాయి.

వీటితోబాటు సాధ్యమైనంత వరకు ఇంట్లో మీ పనులు మీరే చేయండి. క్లీనింగ్, వాషింగ్, వంటపనుల్లో ఓ చేయి వేయండి. ఈ పనులు కూడా వ్యాయామం కిందికే వస్తాయి. మిమ్మల్ని ఫిట్‌గా ఉంచుతాయి.



● మీకు తెలుసా

జీడిపప్పులో యాంటీ ఆక్సిడెంట్లు, విటమిన్లు, ఖనిజాలు, ఫైబర్, ప్రోటీన్, ఆరోగ్యకరమైన కొవ్వులు పుష్కలంగా ఉంటాయి. ఇవి మన శరీరాన్ని ఎన్నో వ్యాధులనుంచి రక్షిస్తాయి. జీడిపప్పులో ఉండే మెగ్నీషియం రక్తపోటును తగ్గిస్తుంది. గుండె ఆరోగ్యంగా ఉంటుంది.

జీడిపప్పును ఒక్కొక్కరు ఒక్కోలా తింటుంటారు. కొందరు పచ్చి జీడిపప్పును తింటే ఇంకొంతమంది వీటిని రాత్రి నానబెట్టి ఉదయం తింటుంటారు. ఆరోగ్య నిపుణుల అభిప్రాయం ప్రకారం.. జీడిపప్పును పాలలో నానబెట్టి తింటే వాటి ప్రయోజనాలు రెట్టింపు అవుతాయి. ఇది రోగనిరోధక శక్తిని పెంచడానికి బాగా సహాయపడుతుంది.

ఇందుకోసం ఏం చేయాలంటే..?

రాత్రిపూట గ్లాసు పాలలో మూడు లేదా నాలుగు జీడిపప్పులను వేయండి. మరుసటి రోజు ఈ జీడిపప్పు తిని పాలను తాగండి. దాంతో మామూలుగా జీడిపప్పు తినడం వల్ల కలిగే ప్రయోజనాలకంటే అనేకరెట్లు అధిక ప్రయోజనాలను పొందవచ్చు. ఆరోగ్యానికి మంచిదని మోతాదుకు మించి తింటే ఆరోగ్యం దెబ్బతింటుంది జాగ్రత్త.

ఉదయం లేచిన తర్వాత వేడి వేడిగా టీ కానీ, కాఫీ కానీ తాగనిదే చాలా మంది రోజు మొదలవ్వదు. చాలా మంది సమయం సందర్భం లేకుండా టీ తాగుతూ ఉంటారు. లేవగానే ఒకసారి టీ తాగడం.. టిఫిన్ చేశాక టీ తాగడం, మళ్లీ సాయంత్రం, మధ్యాహ్నం భోజనం తర్వాత ఇలా.. ఎప్పుడు పడితే అప్పుడు తాగేస్తుంటారు. అయితే.. భోజనం తర్వాత టీ కానీ కాఫీ గానీ తాగడం వల్ల మనకు తెలీకుండానే సమస్యలు కొని తెచ్చుకున్నవాళ్లం అవుతామట. అదెలాగంటే... అన్నవాహిక అనేది ఒక పొడవాటి గొట్టం. ఇది మన నోటి నుంచి కడుపు వరకు ఉంటుంది. ఇది ద్రవాలు, లాలాజలం, నమిలిన ఆహారానికి వాహకంగా పనిచేస్తుంది. వేడి వేడి కాఫీ, టీలు ఎక్కువసార్లు తాగడం వల్ల అన్నవాహిక దెబ్బతిని క్యాన్సర్ల వంటివి వచ్చే ముప్పు ఉందట. అందువల్ల కాఫీ టీలు తాగేటప్పుడు అదీ మరీ వేడిగా తాగేటప్పుడు ఈ విషయాన్ని గుర్తుంచుకోవడం మంచిది.

● హెల్త్ టిప్స్



- రాత్రి పడుకోబోయేటప్పుడు ఒక గ్లాసు మంచి నీటిలో చిన్న పటిక బెల్లం ముక్కను వేసి ఉంచి ఆ నీటిని ఉదయం లేవగానే తాగాలి. పదిహేను రోజుల పాటు ఇలా చేస్తే పార్శ్వపు తలనొప్పి తగ్గుతుంది.
- చిటికెడు పసుపును గ్లాసు పాలలో కాచి, రోజూ ఉదయాన్నే తాగుతుంటే జలుబు, దగ్గు, ఆయాసం తగ్గుతాయి..
- గ్యాస్ట్రిక్ ట్రబుల్ తగ్గాలంటే రోజుకు రెండుసార్లు కప్పు పాలల్లో ముక్కలుగా చేసిన ఒక వెల్లుల్లి రెబ్బను వేసి బాగా మరగనిచ్చి వెల్లుల్లి ముక్కలను తీసి, ఆ పాలు తాగితే మంచి గుణం కన్పిస్తుంది.



- దగ్గు, ఆయాసంతో బాధపడేవారు స్పూన్ అల్లం రసం, స్పూను దానిమ్మరసం, స్పూన్ తేనె కలిపి రోజుకు రెండుసార్లు తీసుకుంటే సరి
- చిన్న పిల్లలు మలబద్ధకంతో బాధపడుతుంటే రోజూ రెండు స్పూన్లు ద్రాక్షరసం ఇస్తూ ఉంటే సమస్య తొలగుతుంది,
- అజీర్ణం, గ్యాస్ట్రిక్ సమస్యలతో బాధపడేవారు తోటకూర, క్యారెట్, నారింజలను సమంగా కలిపి ఆ మిశ్రమాన్ని రోజుకు మూడుసార్లు తీసుకోవాలి.



సినిమా


● నాగ చైతన్య

కస్టడీ కంప్లీట్

నాగచైతన్య 'కస్టడీ' పూర్తయింది. వెంకట్ ప్రభు దర్శకత్వంలో నాగచైతన్య హీరోగా రూపొందిన ద్విభాషా (తెలుగు, తమిళ్) చిత్రం 'కస్టడీ'. కృతీ శెట్టి హీరోయిన్‌గా నటించిన ఈ చిత్రంలో అరవింద స్వామి విలన్ రోల్ చేస్తుండగా, ప్రియమణి, సంపత్ రాజ్, శరత్‌కుమార్ కీ రోల్స్ చేశారు. పవన్‌కుమార్ సమర్పణలో శ్రీనివాసా చిట్టూరి నిర్మిస్తున్న ఈ చిత్రం షూటింగ్ పూర్తయింది. ఈ సందర్భంగా యూనిట్ ఓ వీడియోను విడుదల చేసింది. ''చైతూ... మా 'కస్టడీ' నుంచి ఇక నీకు విడుదల'' అని వెంకట్ ప్రభు పేర్కొన్నారు. ''మే 12న మీ అందరినీ (ప్రేక్షకులు) కస్టడీలోకి తీసుకుంటాం'' అని పేర్కొన్నారు నాగచైతన్య, కృతీశెట్టి. ''నాగచైతన్య కెరీర్‌లోని అత్యంత భారీ బడ్జెట్ మూవీస్‌లో 'కస్టడీ' ఒకటి. ఇళయ రాజా, యువన్‌శంకర్ రాజా ఈ సినిమాకు మ్యూజిక్ అందించారు'' అని చిత్ర యూనిట్ పేర్కొంది.

ఆర్ఆర్ఆర్‌కి నామినేషన్స్

● యాక్షన్ మూవీ ● బెస్ట్ యాక్టర్


● రామ్‌చరణ్, ఎన్టీఆర్

'ది క్రిటిక్స్ చాయిస్ అసోసియేషన్' ఇచ్చే క్రిటిక్స్ చాయిస్ సూపర్ అవార్డ్స్ నామినేషన్స్ వెల్లడయ్యాయి. 'బెస్ట్ యాక్షన్ మూవీ', 'బెస్ట్ యాక్టర్ ఇన్ యాన్ యాక్షన్ మూవీ' విభాగాల్లో 'ఆర్ఆర్ఆర్' టీమ్‌కు నామినేషన్స్ లభించాయి. ఇక 'బెస్ట్ యాక్షన్ మూవీ' అవార్డు కోసం 'ఆర్ఆర్ఆర్'తో పాటు 'బుల్లెట్ ట్రైన్', 'టాప్‌గన్: మ్యావెరిక్', 'ది అన్‌బేరబుల్ వెయిట్ ఆఫ్ మాసివ్ టాలెంట్', 'ది ఉమెన్ కింగ్' చిత్రాలు పోటీలో నిలిచాయి. అలాగే 'బెస్ట్ యాక్టర్ ఇన్ యాక్షన్ మూవీ' విభాగంలో ఎన్టీఆర్ (ఆర్ఆర్ఆర్), రామ్‌చరణ్ (ఆర్ఆర్ఆర్), నికోలస్ కేజ్ (ది అన్‌బేరబుల్ వెయిట్ ఆఫ్ మాసివ్ టాలెంట్), టామ్ క్రూజ్ (టాప్‌గన్: మ్యావేరిక్), బ్రాడ్ పిట్ (బుల్లెట్ ట్రైన్)లు నామినేషన్స్ దక్కించుకుని అవార్డ్ కోసం పోటీ పడుతున్నారు. మరి.. ఎవరెవరికి అవార్డు దక్కుతుందో మార్చి 16న జరగనున్న అవార్డుల ప్రదానోత్సవంలో తెలిసిపోతుంది.

ఊర మాస్


● నాని

నాని హీరోగా నటించిన పాన్ ఇండియా చిత్రం 'దసరా'. శ్రీకాంత్ ఓదెల దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో కీర్తీ సురేష్ హీరోయిన్. సుధాకర్ చెరుకూరి నిర్మించిన ఈ సినిమా మార్చి 30న తెలుగు, తమిళ, కన్నడ, మలయాళం, హిందీ భాషల్లో రిలీజ్ కానుంది. కాగా శుక్రవారం (ఫిబ్రవరి 24) నాని పుట్టినరోజు సందర్భంగా 'దసరా' కొత్త పోస్టర్‌తో పాటు గ్లింప్స్ విడుదల చేశారు. లుంగీ కట్టుకుని కళ్లద్దాలు పెట్టుకుని బీడీ తాగుతున్న ధరణి (ఈ చిత్రంలో నాని పాత్ర పేరు)గా ఊర మాస్ లుక్‌లో కనిపించారు నాని.

అవసరానికో అబద్ధం


● త్రిగున్, రుబాల్ షేక్ రావత్

త్రిగున్, రుబాల్ షేక్ రావత్ జంటగా ఆయాన్ బొమ్మాళి దర్శకత్వం వహిస్తున్న చిత్రం 'అవసరానికో అబద్ధం''. ఝాన్సీ, శ్రీ కృష్ణమూర్తి యలమంచిలి సమర్పణలో డా. శివకుమార్ చికిన సహకారంతో డా. జై జగదీశ్ బాబు యలమంచిలి నిర్మిస్తున్నారు. తొలి సన్నివేశానికి తెలుగు నిర్మాతల మండలి అధ్యక్షుడు దామోదర ప్రసాద్ కెమెరా స్విచ్చాన్ చేయగా, నిర్మాత 'దిల్' రాజు క్లాప్ కొట్టారు. మరో నిర్మాత సురేష్‌బాబు గౌరవ దర్శకత్వం వహించారు. ఆయాన్ బొమ్మాళి, కృష్ణమూర్తి, డా. జై జగదీశ్‌బాబు మాట్లాడుతూ– ''మనిషి జీవితంలో నిజానికి ఎంత ప్రాముఖ్యత ఉందో అబద్ధానికి కూడా అంతే ప్రాధాన్యత ఉందని చెప్పే సందేశంతో మా చిత్రం రూపొందుతోంది'' అన్నారు. ఈ ప్రారంభోత్సవంలో విజయవాడ తూర్పు వైసీపీ ఇంచార్జ్ దేవినేని అవినాష్, తెలంగాణ పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ దామోదర్ కోలేటి పాల్గొన్నారు. ఈ చిత్రానికి సంగీతం: మణిశర్మ, కెమెరా: సీహెచ్ మోహన్ చారి.

వినోదాల సుబ్రహ్మణ్యం


● రావు రమేష్ ● ఇంద్రజ

క్యారెక్టర్ ఆర్టిస్ట్, విలన్, కమెడియన్.. ఇలా విలక్షణ నటుడిగా ప్రేక్షకుల్లో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న రావు రమేశ్ తొలిసారి 'మారుతీ నగర్ సుబ్రహ్మణ్యం' అనే చిత్రంలో లీడ్ రోల్‌లో నటించనున్నారు. 'హ్యాపీ వెడ్డింగ్' ఫేమ్ లక్ష్మణ్ కార్య ఈ చిత్రానికి దర్శకుడు. ఈ చిత్రంలో రావు రమేష్‌కి జోడీగా ఇంద్రజ నటించనున్నారు. పీబీఆర్ సినిమాస్‌పై ప్రొడక్షన్ నంబర్ 2గా రూపొందనున్న ఈ సినిమాని శుక్రవారం ప్రకటించారు. ''వినోదాత్మక కుటుంబ కథా చిత్రమిది. నడి వయసులో ఉన్న ఒక మధ్య తరగతి నిరుద్యోగి జీవితంలో క్షణ క్షణం జరిగే ట్విస్టులతో ప్రేక్షకులను కడుపుబ్బా నవ్విస్తుంది. ప్రస్తుతం ప్రీ ప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయి.. మార్చిలో రెగ్యులర్ షూటింగ్ ప్రారంభిస్తాం'' అన్నారు లక్ష్మణ్ కార్య.

అందుకే... ఆస్కార్ క్రైసిస్ టీమ్

గత ఏడాది జరిగిన 94వ ఆస్కార్ అవార్డుల వేడుకలో హోస్ట్ క్రిస్ రాక్, నటుడు విల్ స్మిత్‌ల మధ్య జరిగిన ఘటన గుర్తుండే ఉంటుంది. ఆస్కార్ అవార్డుల ప్రదానోత్సవం వేదికపై తన భార్య, నటి జడా పింకెట్ స్మిత్‌పై క్రిస్ రాక్ జోక్స్ వేయడాన్ని సంహించలేకపోయిన విల్ స్మిత్ అందరూ చూస్తుండగానే క్రిస్‌రాక్ చెంప చెళ్లుమనిపించారు. ఈ ఘటన ఆస్కార్ చరిత్రలో ఓ బ్లాక్ మార్క్‌గా నిలిచిపోయిందని కమిటీ పేర్కొంది. 94వ ఆస్కార్ అవార్డుల వేడుకలో విల్ స్మిత్ బెస్ట్ యాక్టర్‌గా నిలిచారు. అయితే ఈ విషయం కన్నా ఎక్కువగా క్రిస్ రాక్‌పై చేయి చేసుకున్న విషయంలోనే వార్తల్లో నిలిచారు విల్ స్మిత్. ఈ నేపథ్యంలో పదేళ్ల పాటు ఆస్కార్ అవార్డు వేడుకలకు విల్ స్మిత్ హాజరు కాకుండా నిషేధం విధించింది కమిటీ. ఇక ఇలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా చూసేలా, ఒకవేళ జరిగితే వెంటనే చర్యలు తీసుకునేలా ఈసారి ఆస్కార్ నిర్వాహకులు 'క్రైసిస్ టీమ్'ను ఏర్పాటు చేయనున్నారు. 94ఏళ్ల ఆస్కార్ అవార్డు చరిత్రలో ఇలా ఒక టీమ్‌ని ఏర్పాటు చేయడం ఇదే తొలిసారి. ''గత ఏడాది జరిగిన ఆస్కార్ వేడుకలో జరిగిన ఓ ఘటన (విల్ స్మిత్ – క్రిస్ రాక్‌లను ఉద్దేశిస్తూ..) మమ్మల్ని కొత్తగా ఆలోచించేలా, సరికొత్త నిర్ణయాలు తీసుకునేలా చేసింది. ఇందులో భాగంగానే క్రైసిస్ కమ్యూనికేషన్స్ టీమ్స్‌ను ఏర్పాటు చేస్తున్నాం. ఏదైనా సంఘటన జరిగినప్పుడు ఈ బృంద సభ్యులు అందుకు తగ్గట్లుగా త్వరితగతిన స్పందిస్తారు. ఈ క్రైసిస్ మెంబర్స్ సేవలు వినియోగంలోకి రాకూడదనే (ఆస్కార్ వేడుక సవ్యంగా జరగాలని ఆశిస్తూ...) కోరుకుంటున్నాను'' అని చెప్పుకొచ్చారు ఆస్కార్ కొత్త సీఈఓ బిల్ క్రామెర్. ఇక 95వ ఆస్కార్ అవార్డుల వేడుక లాస్ ఏంజిల్స్ వేదికగా భారతీయ కాలమానం ప్రకారం మార్చి 13న జరగనుంది. అలాగే బెస్ట్ ఒరిజినల్ సాంగ్ విభాగంలో 'ఆర్ఆర్ఆర్'లోని 'నాటు నాటు..' పాటకు ఆస్కార్ నామినేషన్ దక్కిన విషయం తెలిసిందే.


● గత ఏడాది వేడుకలో క్రిస్‌పై చేయి చేసుకున్న విల్ స్మిత్

మార్టిన్ వస్తున్నాడు

''దేశవ్యాప్తంగా కన్నడ సినిమాకు మంచి ఆదరణ లభిస్తుండటం సంతోషంగా ఉంది. సుదీప్, యశ్‌గార్లు నా సీనియర్ యాక్టర్స్. వారు ఆల్రెడీ పాన్ ఇండియా సినిమాలు చేశారు. వారితో నేను పోటీపడటం లేదు. ఓ యాక్టర్‌గా ఇంకా మెరుగయ్యేందుకు నాతోనే నేను పోటీ పడుతుంటాను'' అని అన్నారు హీరో ధృవ సర్జా. 'అద్దూరి' (2012) చిత్రం తర్వాత హీరో ధృవ సర్జా, దర్శకుడు ఏపీ అర్జున్ కాంబోలో రూపొందిన యాక్షన్ ఎంటర్‌టైనర్ మూవీ 'మార్టిన్'. ఈ చిత్రంలో వైభవి శాండల్య, అన్వేషి జైన్ హీరోయిన్స్‌గా నటించారు. యాక్షన్ కింగ్ అర్జున్ సర్జా కథ అందించిన ఈ సినిమాను


● ధృవ సర్జా

ఉదయ్ కె. మెహతా నిర్మించారు. తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో ఈ ఏడాది ఈ చిత్రం రిలీజ్ కానుంది. ఈ సందర్భంగా జరిగిన 'మార్టిన్' టీజర్ లాంచ్ ఈవెంట్‌లో ధృవ సర్జా మాట్లాడుతూ– ''మార్టిన్' చిత్రం దేశభక్తి నేపథ్యంలో ఉంటుంది. ఈ క్యారెక్టర్ కోసం నేను ఎంతగానో కష్టపడ్డాను. ఇంటర్‌నేషనల్ ఫైటర్స్‌తో కూడిన యాక్షన్ సన్నివేశాల కోసం బాగా బరువు పెరిగాను'' అన్నారు. ''రాజమౌళి, ప్రశాంత్ నీల్, మణిరత్నం వంటి దర్శకులు భాషా పరమైన హద్దులను చెరిపేశారు. ఇప్పుడు అంతా ఇండియన్ సినిమాయే'' అన్నారు అర్జున్. ''ధృవతో నేను గతంలో ప్రేమకథ చేశాను. ఇప్పుడు యాక్షన్ మూవీగా 'మార్టిన్' చేశాను'' అన్నారు అర్జున్ ఏపీ.

పల్లెటూరులో అంతిమ తీర్పు


● ధన్సిక

సాయి ధన్సిక, అమిత్ తివారి ప్రధాన పాత్రల్లో ఎ. అభిరాం దర్శకత్వంలో తెరకెక్కుతోన్న చిత్రం 'అంతిమ తీర్పు'. శ్రీ సిద్ధి వినాయక మూవీ మేకర్స్‌పై డి.రాజేశ్వర రావు నిర్మిస్తున్న ఈ చిత్రం టైటిల్‌ని శుక్రవారం విడుదల చేశారు. ఎ.అభిరాం మాట్లాడుతూ– ''డైరెక్టర్ ముత్యాల సుబ్బయ్యగారి వద్ద దర్శకత్వ శాఖలో పని చేశాను. 'అంతిమ తీర్పు' చిత్రం పల్లెటూరి నేపథ్యంలో ఉంటుంది'' అన్నారు. ''ఒక మంచి సినిమా తీయాలనే తపన, ప్యాషన్ రాజేశ్వర రావుగారిలో చూశాను'' అన్నారు అమిత్ తివారి. ''మంచి కథతో మీ ముందుకు వస్తున్నాం. ప్రేక్షకులు సపోర్ట్ ఇవ్వాలి'' అన్నారు సాయి ధన్సిక.

నా లక్ష్యం నెరవేరుతోంది


● వరంగల్ శ్రీనివాస్

''నా ప్రతిభను గుర్తించి దాసరి నారాయణరావుగారు 'అడివి చుక్క'లో పాట రాసే అవకాశం ఇచ్చారు. ఇప్పుడు ఆయన శిష్యుడు వి.సముద్రగారు నన్ను 'తారకాసురుడు' ద్వారా సంగీత దర్శకునిగా పరిచయం చేస్తుండటంతో నా లక్ష్యం నెరవేరుతోంది'' అన్నారు పాటల రచయిత, గాయకుడు, నటుడు వరంగల్ శ్రీనివాస్. వి. సముద్ర దర్శకత్వంలో 'తారకాసురుడు' చిత్రం తెరకెక్కుతోంది. వరంగల్ శ్రీనివాస్ మాట్లాడుతూ– ''మా అమ్మ, మా మేనత్తలు జానపదాలు ఆలపించేవారు. నన్ను సంగీత దర్శకుణ్ణి చేసింది కూడా అమ్మ పాటే. తెలుగుతో పాటు బెంగాలీ, అస్సామీ, ఒరియా... ఇలా పలు భాషల్లో పాటలు రాయడమే కాకుండా పాడాను. సంగీత దర్శకునిగా 'తారకాసురుడు' నా కెరీర్‌లో మైలురాయి అవుతుంది'' అన్నారు.

శనివారం 25-2-2023

సత్యమేవ జయతే

సాక్షి

WWW.SAKSHI.COM

పేజీలు: 14 వెల: ₹ 5.50 సంపుటి: 15 సంచిక: 335

SIMULTANEOUSLY PRINTED AT HYDERABAD | BANGALORE | CHENNAI | DELHI | MUMBAI | ANANTAPUR | GUNTUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAMAHENDRAVARAM | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VIJAYAWADA | VISAKHAPATNAM | WARANGAL


'ప్రతి రైతూ వాణిజ్యవేత్తగా మారాలి'



దక్షిణాఫ్రికా తొలిసారి...

ఇంగ్లండ్‌పై విజయంతో ప్రపంచకప్ ఫైనల్లో సఫారీ మహిళల జట్టు - 12లో



ఆరో రోజూ ఆగని అమ్మకాలు..

సెన్సెక్స్ నష్టం 142 పాయింట్లు 17,500 దిగువకు నిఫ్టీ - 12లో



సభ్యుల ఎంపిక అధికారం ఖర్గేకు

సీడబ్ల్యూసీ సభ్యులందరినీ నామినేట్ చేసే అధికారాన్ని అధ్యక్షుడు ఖర్గేకు కట్టబెట్టాలని ఏఐసీసీ వర్కింగ్ కమిటీ నిర్ణయించింది.

- వివరాలు 6లో▶



కాలిఫోర్నియాకు మంచు ముప్పు

అమెరికాలోని కాలిఫోర్నియాను వరదలు, తీవ్ర మంచు తుపాను చుట్టుముట్టే ప్రమాదముందని వాతావరణ విభాగం హెచ్చరించింది.

- వివరాలు 6లో▶



తీర్మానానికి భారత్ దూరం

ఉక్రెయిన్‌లో యుద్ధానికి తెరపడి శాశ్వత శాంతి నెలకొనాల్సిన అవసరముందంటూ ఐరాస చేసిన తీర్మానానికి భారత్ దూరంగా ఉంది.

- వివరాలు 6లో▶



చిన్న పార్టీల చుట్టూ...

మేఘాలయ, నాగాలాండ్ ఎన్నికల్లో జాతీయ పార్టీల ఉనికి నామమాత్రంగా ఉంటోంది. ఆ రాష్ట్రాల్లో ప్రచార పర్వం చివరిదశకొచ్చింది.

- వివరాలు 6లో▶

ప్రపంచానికి 'లైఫ్'

లైఫ్ సైన్సెస్‌లో రాష్ట్రాన్ని విజ్ఞాన కేంద్రంగా నిలపడమే లక్ష్యం: కేటీఆర్


సదస్సులో మాట్లాడుతున్న మంత్రి కేటీఆర్

- ఇప్పటికే అంచనాలకు మించి వృద్ధి సాధిస్తున్నాం
- 2030 నాటికి 250 బిలియన్ డాలర్ల పరిశ్రమగా హైదరాబాద్ లైఫ్ సైన్సెస్
- నాలుగు మూలస్తంభాల సాయంతో ఈ రంగానికి కొత్తరూపు
- బీ హబ్, ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ క్యూరేటివ్ మెడిసిన్ ఏర్పాటు చేస్తాం
- హైదరాబాద్‌ను 'హెల్త్ టెక్ మక్కా'గా మార్చేందుకు స్టార్టప్‌లకు ఊతం
- అత్యుత్తమ మౌలిక వసతులు, నైపుణ్యమున్న మానవ వనరులే బలం
- నగరం నుంచి కొన్ని 'గ్లోబల్ హెల్త్–టెక్ యూనికార్న్'లు ఉద్భవిస్తాయని ఆశాభావం
- 'బయో ఆసియా–2023' సదస్సును ప్రారంభించిన మంత్రి

సాక్షి, హైదరాబాద్: జీవశాస్త్ర సేవల్లో వృద్ధి సాధించడం ద్వారా ప్రపంచ లైఫ్ సైన్సెస్ రంగానికి తెలంగాణను విజ్ఞాన కేంద్రంగా మార్చడమే తమ లక్ష్యమని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్ చెప్పారు. ప్రపంచ లైఫ్ సైన్సెస్ రంగానికి గమ్యస్థానంగా హైదరాబాద్ ఇప్పటికే పేరు గడించినా.. ఇక్కడితోనే ఆగిపోవాలని తాము కోరుకోవడం లేదని పేర్కొన్నారు. ఆసియాలోనే అతిపెద్ద

మిగతా 2వ పేజీలో ▶

నాలుగు స్తంభాల పై..

"రాష్ట్రంలో లైఫ్ సైన్సెస్ రంగాన్ని పునర్నిర్మించాలనే ఉద్దేశంతో భారీ లక్ష్యాన్ని నిర్దేశించుకుంటున్నాం. లైఫ్ సైన్సెస్ పరిశ్రమ విలువ 2030 నాటికి 250 బిలియన్ డాలర్లను దాటుతుందని అంచనా వేస్తున్నాం. ఈ సాహసోపేత లక్ష్యాన్ని సాధించేందుకు నాలుగు అంశాలను మూల స్తంభాలుగా ఎంచుకున్నాం. 1. సెల్, జీన్ థెరపీ వంటి కొత్త నివారణ చికిత్సల వాణిజ్యీకరణ, 2. పరిశోధన, అభివృద్ధి, ఆవిష్కరణలు, 3.లైఫ్ సైన్సెస్ ఫోకస్డ్ గ్లోబల్ కేపబిలిటీ సెంటర్లకు హైదరాబాద్‌ను గమ్యస్థానంగా మార్చడం, 4.ఆరోగ్య సంరక్షణ సాంకేతికతల కలబోత సాధించడం. ఈ నాలుగింటి సాయంతో లైఫ్ సైన్సెస్ రంగానికి కొత్త రూపు ఇస్తాం.

గుండె వ్యాధులకూ వ్యాక్సిన్ చికిత్సలు



- కొన్నేళ్లుగా పెరిగిన వైద్య పరమైన ఆవిష్కరణలు: నోవార్టిస్ సీఈవో వాస్ నరసింహన్
- హైదరాబాద్ ప్రపంచ ఆరోగ్య రక్షణ రంగానికి కేంద్రంగా మారింది
- ఔషధవృద్ధి, డేటా నిర్వహణలో వేగంగా వృద్ధిచెందుతోంది - 2లో

వేధింపులు నిజమే

మనస్తాపంతోనే ఆత్మహత్యాయత్నం!

- పీజీ వైద్య విద్యార్థిని ప్రీతి కేసులో వాస్తవాలు వెలుగులోకి..
- జూనియర్లు, సీనియర్లతో వాట్సాప్ గ్రూపు..
- అందులో ప్రీతి టార్గెట్‌గా సైఫ్ వేధింపులు
- నిందితుడు అరెస్ట్.. తాత్కాలికంగా పరకాల జైలుకు తరలింపు
- ఘటనపై సీల్డ్ కవర్‌లో డీఎంఈకి చేరిన నివేదిక?


సైఫ్

సాక్షి ప్రతినిధి, వరంగల్: వరంగల్ కాకతీయ మెడికల్ కళాశాల పీజీ వైద్య విద్యార్థిని ధరావత్ ప్రీతి ఆత్మహత్యాయత్నానికి సీనియర్ వైద్య విద్యార్థి ఎంఏ సైఫ్ వేధింపులే కారణమని తేలింది. ఘటనపై ప్రీతి కుటుంబ సభ్యుల ఆరోపణలు.. మెడికల్ కాలేజీ, ఎంజీఎం హెచ్‌ఓడీ వర్గాలు చెప్తున్న అంశాలు భిన్నంగా ఉండటంతో పోలీసులు సెల్‌ఫోన్, వాట్సాప్ గ్రూపులలో చాటింగ్‌ల ఆధారంగా విచారణ జరిపారు. ప్రీతిని సైఫ్ టార్గెట్ చేసి వేధించడం వల్లే ఆత్మహత్యాయత్నం చేసినట్టుగా భావిస్తున్నామని పోలీస్ కమిషనర్ ఏవీ రంగనాథ్ తెలిపారు. ఈ కేసులో నిందితుడైన సైఫ్‌ను అరెస్టు చేసినట్టు ప్రకటించారు.

వాట్సాప్ గ్రూపులో వేధింపులతో..

2022 నవంబర్‌లో పీజీ వైద్య విద్యార్థినిగా చేరిన ప్రీతిపై డిసెంబర్ నుంచే సైఫ్ వేధింపులకు పాల్పడినట్టు వాట్సాప్ గ్రూపుల పరిశీలనలో తేలింది. డిసెంబర్ 6న సైఫ్, ప్రీతి మధ్య చాటింగ్ వార్ నడిచింది. తర్వాత కూడా రెండు, మూడుసార్లు చిన్న గొడవలు జరిగినా సద్దుమణిగాయి. అయితే అనస్తీషియా విభాగానికి సంబంధించి 31 మందితో ఏర్పాటు చేసిన ఓ వాట్సాప్ గ్రూపులో ఈనెల 18న చేసిన పోస్టుతో గొడవ ముదిరింది. ఓ హౌస్ సర్జన్ విద్యార్థితో కేస్ షీట్ రాయించడాన్ని ప్రస్తావిస్తూ.. 'ప్రీతికి సరైన బ్రెయిన్ లేదు.. బుర్ర తక్కువ మనిషి'అంటూ సైఫ్ కామెంట్ పెట్టాడు. దీనిని అవమానంగా భావించిన ప్రీతి.. 'యు మైండ్ యువర్ ఓన్ బిజినెస్'అంటూ వ్యక్తిగతంగా సైఫ్‌కు మెసేజ్ పెట్టింది. ఏదైనా ఉంటే తమ హెచ్‌ఓడీకి ఫిర్యాదు చేయాలని, గ్రూపులో

మిగతా 3వ పేజీలో ▶

నియోజకవర్గ కమిటీలకు పెద్దపీట

బీజేపీ సంస్థాగత నిర్మాణంలో మార్పులు

- కొన్ని అసెంబ్లీ స్థానాలు రెండేసి జిల్లాల్లో ఉండటంతో సంస్థాగత ఇబ్బందులు
- బూత్‌స్థాయిలో బలోపేతానికి 'బూత్ సశక్తీకరణ్ అభియాన్'

సాక్షి, హైదరాబాద్: జిల్లా అధ్యక్షులకు బదులు అసెంబ్లీ నియోజకవర్గ స్థాయిల్లో అధ్యక్షులు, కమిటీల నియామకానికి బీజేపీ సిద్ధమవుతోంది. ఎన్నికల నేపథ్యంలో నిర్దేశిత లక్ష్యాల సాధనకు సంస్థాగతంగా ఈ మార్పుల వ్యూహం పనిచేస్తుందని నమ్ముతోంది. రాష్ట్రంలో కొన్నిచోట్ల రెండు, కొన్నిచోట్ల మూడు జిల్లాల పరిధిలో ఒక్కో అసెంబ్లీ నియోజకవర్గ పరిధి విస్తరించి ఉండటంతో వాటిపై పర్యవేక్షణ జిల్లా అధ్యక్షులకు కష్టసాధ్యంగా మారుతోంది. ఈ నేపథ్యంలో ఇలాంటి జిల్లాల్లో బీజేపీ జిల్లా అధ్యక్షుల సంస్థాగత నిర్మాణంలో మార్పులు చేయాలని తాజాగా నిర్ణయించింది. జిల్లా కమిటీల స్థానంలో నియోజకవర్గ స్థాయిలో అధ్యక్షులు, కమిటీల నియామకం దిశగా చర్యలు చేపట్టనుంది. ఆ తర్వాత రెవెన్యూ జిల్లా ఒక యూనిట్‌గా కాకుండా నియోజకవర్గాన్ని యూనిట్‌గా తీసుకొని పార్టీపరంగా అధ్యక్షులను నియమించాలని సూత్రప్రాయ నిర్ణయం తీసుకున్నట్టు పార్టీ వర్గాల సమాచారం. ఈ వికేంద్రీకరణ విధానం అమలుతో మరింత పకడ్బందీగా రాజకీయ ఫలితాలు సాధించొచ్చనే అంచనాకు కమలదళం వచ్చింది. ప్రస్తుతం అమలుచేస్తున్న జిల్లా అధ్యక్షుల వ్యవస్థ ద్వారా కార్యక్రమాల నిర్వహణ సంతృప్తికరంగా సాగడం లేదన్న నివేదికలు ఇప్పటికే జాతీయ నాయకత్వానికి అందాయి. ఈ నేపథ్యంలో అసెంబ్లీ ఎన్నికలు ముగియగానే 17 లోక్‌సభ స్థానాల్లోనూ ఇదే విధమైన నియోజకవర్గ ఇన్‌చార్జీల వ్యవస్థ ఏర్పాటుకు అగ్రనాయకత్వం మొగ్గుచూపుతున్నట్లు తెలుస్తోంది.

బూత్‌స్థాయిలో బలోపేతానికి కొత్త మంత్రం...

రాష్ట్రంలోని అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల్లో పోలింగ్‌బూత్‌ల స్థాయిల్లో సంస్థాగతంగా పార్టీని పటిష్టం చేసేందుకు బూత్ సశక్తీకరణ్ అభియాన్‌ను బీజేపీ ఉపయోగించనుంది. బూత్‌స్థాయిలో పార్టీని బలోపేతం చేసి అన్ని అంశాలపై పట్టు సాధించేలా దీనికి బీజేపీ నాయకత్వం తుదిరూపునిస్తోంది. అభియాన్‌కు ఒక్కో నియోజకవర్గంలో 10 రోజులపాటు

మిగతా 11వ పేజీలో ▶


హైదరాబాద్‌లో బస్టాప్ వద్ద ఫుట్‌పాత్‌పై గుండెనొప్పితో పడిపోయిన బాలాజీకి సీపీఆర్ చేస్తున్న ట్రాఫిక్ కానిస్టేబుల్ రాజశేఖర్

శభాష్ రాజశేఖర్ | సీపీఆర్‌తో ఓ వ్యక్తి ప్రాణాలు కాపాడిన ట్రాఫిక్ కానిస్టేబుల్ 5లో

ఇక సీపీఆర్‌లో విస్తృత శిక్షణ

- రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ నిర్ణయం
- సడెన్ కార్డియాక్ అరెస్ట్ కేసులు పెరుగుతున్న నేపథ్యం
- పోలీసులు, మున్సిపల్ కార్మికులు, 108 సిబ్బంది, ఆశాలు, ఏఎన్‌ఎంలు, అంగన్‌వాడీ వర్కర్లందరికీ శిక్షణ
- వచ్చే వారం నుంచే నిర్వహణకు ఏర్పాట్లు

5లో

జిమ్‌లో గుండెపోటు.. కానిస్టేబుల్ మృతి 5లో

ట్రూఅప్ చార్జీలను అనుమతించొద్దు

- ఏఆర్ఆర్, టారిఫ్ లేకుండా ట్రూఅప్ వసూళ్లు నిబంధనలకు విరుద్ధం
- ఈఆర్సీ బహిరంగ విచారణలో నిపుణులు, పారిశ్రామిక, రైతు, వ్యవసాయ సంఘాల వాదనలు

సాక్షి, హైదరాబాద్: వినియోగదారుల నుంచి ట్రూఅప్ చార్జీలు వసూలు చేసేందుకు రాష్ట్ర విద్యుత్ పంపిణీ సంస్థ (డిస్కం)లను అనుమతించరాదని విద్యుత్‌రంగ నిపుణులు, పారిశ్రామిక, రైతు, వినియోగదారుల సంఘాలు విద్యుత్ నియంత్రణ మండలి (ఈఆర్సీ)కి విజ్ఞప్తి చేశాయి. డిస్కంలు 2019–20, 2020–21, 2021–22 సంవత్సరాలకు సంబంధించిన వార్షిక ఆదాయ అవసరాల నివేదిక (ఏఆర్ఆర్), టారిఫ్ ప్రతిపాదనలను సమర్పించలేదని, అందువల్ల వాటికి సంబంధించిన ట్రూఅప్ చార్జీల వసూళ్లకు నిబంధనలు అనుమతించబోవని స్పష్టం చేశాయి. 2016–17 నుంచి 2022–23 మధ్య కాలానికి రూ. 12,015 కోట్ల పవర్ పర్చేజ్ ట్రూఅప్ చార్జీలు, 2006–21 కాలానికి రూ. 4,092 కోట్ల డిస్ట్రిబ్యూషన్ ట్రూఅప్ చార్జీలు కలిపి మొత్తం రూ.16,107 కోట్ల ట్రూఅప్ చార్జీల భారాన్ని మోపాలని డిస్కంలు చేసిన ప్రతిపాదనలను అనుమతించరాదని ఈఆర్సీకి విజ్ఞప్తి చేశాయి. డిస్కంల ఏఆర్ఆర్

మిగతా 3వ పేజీలో ▶

మోయలేని రుణ భారంతో దేశాలే తలకిందులు..



- పాక్, శ్రీలంకలనుద్దేశించి మోదీ ఆందోళన
- ప్రపంచ ఆర్థికాన్ని చక్కదిద్దే బాధ్యత మీదే
- అంతర్జాతీయ సంస్థలపై నమ్మకం తగ్గింది
- జీ20 ఆర్థిక మంత్రుల భేటీలో వ్యాఖ్యలు

- వివరాలు 6లో▶

ఎంసెట్ దరఖాస్తులు మార్చి 3 నుంచి స్వీకరణ

షెడ్యూల్ విడుదల చేసిన జేఎన్‌టీయూహెచ్

- మే 7 నుంచి 11 వరకు పరీక్షలు
- ఈసారి నర్సింగ్ సీట్లు కూడా ఎంసెట్ ద్వారానే భర్తీ
- ఇంటర్‌కు వెయిటేజీ లేదు.. కనీస మార్కులు తప్పనిసరి

- వివరాలు 3లో▶



విచారణపై సందేహాలు


- సీబీఐ విచారణ అనంతరం మీడియాతో కడప ఎంపీ అవినాశ్‌రెడ్డి
- నిజ నిర్ధారణ లక్ష్యంగా దర్యాప్తు సాగడం లేదనిపిస్తోంది
- వ్యక్తి టార్గెట్‌గా వెళ్తున్నారన్న భావన కలుగుతోంది
- సరైన దిశలో విచారణ సాగాలంటున్నానే తప్ప అనుమానించడం లేదు... మీడియా బాధ్యతగా ఉండాలి
- సీబీఐ దర్యాప్తులో ఏడాది క్రితం టీడీపీ నేతల ఆరోపణలు
- గూగుల్ టేకవుటా లేక టీడీపీ టేకవుటా అనేది కాలమే నిర్ణయిస్తుంది


మీడియాతో మాట్లాడుతున్న కడప ఎంపీ అవినాశ్‌రెడ్డి

సాక్షి, హైదరాబాద్: వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో సీబీఐ విచారణ.. నిజాన్ని వెలికితీసే కోణంలో కాకుండా, వ్యక్తిని లక్ష్యం చేసుకుని సాగుతోందన్న భావన కలుగుతోందని కడప ఎంపీ వైఎస్ అవినాశ్‌రెడ్డి అన్నారు. సీబీఐ విచారణ సరైన దిశలో వెళ్లాలని చెబుతున్నానే తప్ప అనుమానించడం లేదని స్పష్టం చేశారు. మీడియా సైతం ఈ విషయంలో నిజాలను నిజాలుగా చూపాలని కోరారు. తనకు తెలిసిన అన్ని నిజాలను పొందుపరుస్తూ సీబీఐ అధికారులకు వినతిపత్రం ఇచ్చానని, అందులోని అంశాలపైనా విచారణ జరగాలని కోరినట్టు తెలిపారు. అబద్ధాన్ని నిజంగా.. నిజాన్ని అబద్ధంగా మార్చే ప్రయత్నం జరుగుతోందన్నారు. శుక్రవారం మధ్యాహ్నం కోఠిలోని సీబీఐ కార్యాలయంలో ఆయన విచారణకు హాజరయ్యారు. అనంతరం సాయంత్రం బయటికి వచ్చాక మీడియాతో మాట్లాడారు. జనవరి 28న

మిగతా 11వ పేజీలో ▶

ఆర్టీసీ నష్టాలు రూ.11,000 కోట్లు



సాక్షి, హైదరాబాద్: తెలంగాణ ఆర్టీసీ రూ.10 వేల కోట్ల నష్టాల మార్కును దాటిపోయింది. గతేడాది డిసెంబర్ నాటికే నష్టాలు రూ.10,762 కోట్లకు చేరగా, జనవరి కూడా కలిపితే ఆ మొత్తం రూ.11 వేల కోట్లకు చేరినట్లు తాజాగా క్రోడీకరించిన లెక్కలు స్పష్టం చేస్తున్నాయి. తెలంగాణ ఏర్పడినప్పటి నుంచే సంస్థ నష్టాలతో పరుగుపెడుతోంది. రాష్ట్రం విభజన జరిగిన 2014 జూన్ 2 నుంచి ఆర్థిక సంవత్సరం ముగిసిన 2015 మార్చి 31 నాటికి టీఎస్ ఆర్టీసీ రూ.299.64 కోట్ల నష్టాలతో ఉంది. రాష్ట్రం ఏర్పడిన తొలి సంవత్సరమే కావటంతో, ఆ నష్టాలు తాత్కాలికమే అన్న భావన వ్యక్తమైంది. కానీ పరిస్థితి ఏమాత్రం మెరుగుపడలేదు. నష్టాలు అంతకంతకూ

మిగతా 5వ పేజీలో ▶

న్యూస్‌రీల్

పీజీ సెట్ షెడ్యూల్ విడుదల



ఎంఈ, ఎంటెక్, ఎంఫార్మసీ, ఎంఆర్క్, ఫార్మా డీ కోర్సుల్లో ప్రవేశానికి నిర్వహించే టీఎస్ పీజీఈసెట్–2023 షెడ్యూల్‌ను ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ ఆర్.లింబాద్రి విడుదల చేశారు. జేఎన్టీయూహెచ్ ఈ పరీక్షను నిర్వహిస్తోందని ఆయన తెలిపారు.

- వివరాలు 3లో▶

కొండగట్టు ఆలయంలో చోరీ



కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో భారీచోరీ జరిగింది. దాదాపు 800 ఏళ్ల ఆలయ చరిత్రలో తొలిసారిగా జరిగిన దొంగతనం కలకలం రేపుతోంది. దొంగలు మొత్తంగా 15 కిలోల వెండి ఆభరణాలను అపహరించారు.

- వివరాలు 5లో▶

పార్ట్‌టైమ్ జాబ్స్.. ఫుల్‌టైమ్ 'ఫ్రాడ్స్'!



పార్ట్ టైమ్ ఉద్యోగాలు ఉన్నాయని.. స్మార్ట్ ఫోన్, ఇంటర్‌నెట్ ఉంటే చాలు ఇంటి నుంచే సంపాదించవచ్చంటూ సైబర్ నేరగాళ్లు వాట్సాప్ సందేశాలు, ఎస్సెమ్మెస్‌లు పంపుతున్నారు.

- వివరాలు 2లో▶

కేంద్ర పథకాల పేరు మారిస్తే నిధులు కట్!



కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజా సంక్షేమ పథకాల పేర్లను మారుస్తూ కొన్ని రాష్ట్రాలు తమకు లబ్ధికలిగేలా కొత్త పేర్లు పెట్టడం ఇకపై కుదరదు. ఈ విషయంలో కేంద్రం ఆగ్రహంతో ఉన్నట్లు తెలుస్తోంది.

- వివరాలు 2లో▶

NECC NATIONAL EGG CO-ORDINATION COMMITTEE | Vencobb CHICKEN

Suggested Today's Eggs & Broiler Chicken Hyderabad Zone Rates

Eggs Retail Rate ₹ 51 per dozen | Ex Farm Live Bird 87 kg | Dressed with Skin 158 kg | Retail Live Bird 109 kg | Skin Less 180 kg

Conditions Apply

Issued in the interest of consumers



'సార్‌కు' పెళ్లి కావట్లేదని మథనపడే విషయాన్ని కూడా చేర్చితే బావుంటుందేమో సార్!

క్లుప్తంగా...



నాంపల్లి క్రిమినల్ కోర్టులో మెట్రోపాలిటన్ లీగల్ సర్వీసెస్ అథారిటీ పునరుద్ధరించిన మీటింగ్ హాల్ ప్రారంభోత్సవం సందర్భంగా అనాథ పిల్లలకు ట్యాబ్‌లను పంపిణీ చేస్తున్న జస్టిస్ నవీన్‌రావు. చిత్రంలో లీగల్ సర్వీసెస్ అథారిటీ సభ్య కార్యదర్శి గోవర్ధన్ రెడ్డి, జడ్జీలు పాపిరెడ్డి, రాధిక జైస్వాల్, సీపీ సీవీ ఆనంద్ తదితరులు

'హెల్తీ బేబీ షో'కు ప్రధాని ప్రశంసలు

సాక్షి, న్యూఢిల్లీ: సికింద్రాబాద్ పార్లమెంటు నియోజకవర్గం పరిధిలో నిర్వహిస్తున్న 'హెల్తీ బేబీ షో'ప్రచార ఉద్యమాన్ని ప్రధాని మోదీ ప్రశంసించారు. నియోజకవర్గంలోని బస్తీ, కాలనీ, సొసైటీల్లో 'హెల్తీ బేబీ షో'నమోదు ఫారాలు ఇవ్వడంతో ఈ కార్యక్రమం ప్రారంభమైందని, ఆరోగ్యవంతమైన బాలలు, కుటుంబసభ్యులను ధ్రువపత్రాలు, పోషణ్ కిట్స్‌తో సన్మానిస్తామని.. కేంద్ర పర్యాటక శాఖ మంత్రి కిషన్ రెడ్డి చేసిన ట్వీట్లకు ప్రధాని మోదీ స్పందించారు. 'ఈ కార్యక్రమం చెప్పుకోదగినది. దీని వల్ల బాలలకు ఎంతో మేలు జరుగుతుంది'.. అని ప్రధాని ట్వీట్ చేశారు.

ముగిసిన సమాచార హక్కు కమిషనర్ల పదవీకాలం

సాక్షి, హైదరాబాద్: రాష్ట్ర సమాచారహక్కు కమిషనర్ల పదవీకాలం శుక్రవారంతో ముగిసింది. కొత్తగా ఎలాంటి నోటిఫికేషన్ వెలువడని నేపథ్యంలో ఇప్పట్లో నూతన కమిషనర్ల నియామకం ఉండకపోవచ్చని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. మూడేళ్ల క్రితం 2020 ఫిబ్రవరి 20న రాష్ట్ర సమాచార హక్కు చట్టం (ఆర్‌టీఐ) కమిషనర్లుగా ఎం.నారాయణ రెడ్డి, కట్టా శేఖర్ రెడ్డి, జి.శంకర్ నాయక్, అమీర్ హుస్సేన్, ఖలీలుల్లాలను ప్రభుత్వం నియమించింది. శుక్రవారంతో వీరి పదవీకాలం ముగిసిన నేపథ్యంలో ఆర్‌టీఐ కమిషనర్లుగా బాధ్యతల నుంచి తప్పుకున్నారు. కాగా కొత్తగా సమాచార కమిషనర్లుగా ప్రభుత్వం ఎవరిని నియమించలేదు.

బిట్స్ పిలానీ వీసీగా రాంగోపాల్‌రావు



కొల్లాపూర్: నాగర్‌కర్నూల్ జిల్లా కొల్లాపూర్‌కు చెందిన వలిపె రాంగోపాల్‌రావు ప్రఖ్యాత బిర్లా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ పిలానీ (బిట్స్ పిలానీ) విశ్వవిద్యాలయానికి వైస్ చాన్స్‌లర్‌గా నియమితులయ్యారు. ఆయన నానో టెక్నాలజీపై విస్తృతంగా పరిశోధనలు చేసి దాని అభివృద్ధిలో తనవంతు పాత్ర పోషించారు. ఆయన తయారు చేసిన నానోస్నిఫర్ టెక్నాలజీని బ్రిటన్ దేశ రక్షణ వ్యవస్థలో వినియోగిస్తోంది. ఢిల్లీ ఐఐటీ డైరెక్టర్‌గా పదవీ విరమణ పొందిన అనంతరం ఆయన నానో టెక్నాలజీపైనే పరిశోధనలు కొనసాగిస్తున్నారు. టాప్-5 ఐఐటీ యూనివర్సిటీలకు సమానంగా బిట్స్ పిలానీని తీర్చిదిద్దేందుకు తనవంతు కృషిచేస్తానని రాంగోపాల్‌రావు 'సాక్షి'కి వెల్లడించారు.

పార్ట్‌టైమ్ జాబ్స్.. ఫుల్‌టైమ్ 'ఫ్రాడ్స్'!



మాజీ సైనికోద్యోగి నుంచి 21 లక్షలు..
పదవీ విరమణ చేసిన ప్రైవేట్ ఉద్యోగి నుంచి రూ.53 లక్షలు
ఓ వ్యాపారి నుంచి రూ.48 లక్షలు..

.. కేవలం గత మూడు రోజుల్లో పార్ట్‌టైమ్ జాబ్స్ పేరిట సైబర్ నేరగాళ్లు కొల్లగొట్టిన సొమ్ము ఇది. కేవలం లైకులు కొడితే చాలంటూ.. ఇంటి నుంచే పనిచేస్తూ సంపాదించుకోవచ్చంటూ.. గాలం వేసి డబ్బులు కాజేస్తున్న ఈ తరహా నేరాలు బాగా పెరిగాయని సైబర్ క్రైమ్ పోలీసులు హెచ్చరిస్తున్నారు. ఆన్‌లైన్‌లో పార్ట్‌టైమ్ జాబ్‌లు అంటూ వచ్చే మెసేజీలు, ప్రకటనల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్నారు.

- కేవలం లైకులు కొడితే డబ్బులు ఇస్తామంటూ గాలం
- ఇంటి నుంచే పనిచేస్తూ సంపాదించవచ్చంటూ మెసేజీలు
- మొదట కొద్దిమొత్తంలో సొమ్ము ఇస్తూ.. తర్వాత భారీగా స్వాహా.. 3 రోజుల్లో ముగ్గురికి టోకరా.. రూ.1.22 కోట్లు కాజేసిన నేరగాళ్లు
- దీని వెనక ఉన్నదీ చైనీయులేనని అనుమానం

చిన్న సందేశంతో మొదలై..

పార్ట్‌టైమ్ ఉద్యోగాలు ఉన్నాయని.. స్మార్ట్ ఫోన్, ఇంటర్‌నెట్ ఉంటే చాలు ఇంటి నుంచే సంపాదించవచ్చంటూ సైబర్ నేరగాళ్లు వాట్సాప్ సందేశాలు, ఎస్సెమ్మెస్‌లు పంపుతున్నారు. వ్యవస్థీకృతంగా పనిచేసే ఈ ముఠాలు వర్చువల్ నంబర్లతోపాటు నకిలీ గుర్తింపుకార్డులతో తీసుకున్న ఫోన్ నంబర్లతో ఈ వ్యవహారాన్ని నడిపిస్తాయి. ఆ సందేశాల్లో ఉన్న లింకులను క్లిక్ చేస్తే వాట్సాప్, టెలిగ్రామ్ వంటి సోషల్ మీడియా సైట్స్‌లోని గ్రూపులు తెరుచుకుంటాయి. అక్కడ ఈ పార్ట్‌టైమ్ జాబ్‌ల వివరాలు ఉంటాయి. కేవలం లైకులు కొడితే చాలు డబ్బులు వస్తాయని.. తనకు నెల రోజుల్లోనే రూ.లక్షల్లో సొమ్ము వచ్చిందని.. ఇందులో చేరితే బాగుంటుందని.. ఇలా ఆ గ్రూపుల్లో చర్చలు జరుగుతుంటాయి. ఇలా కామెంట్స్ చేసే వారంతా ఆ సైబర్ క్రైమ్ ముఠా వారే ఉంటారు. అవి చూసిన అమాయకులు ఆశతో ముందడుగు వేస్తారు.



యాప్స్, వాలెట్స్‌లో డబ్బులు జమ చేయించి..

సైబర్ నేరగాళ్లు తాము టార్గెట్ చేసిన వ్యక్తితో వాట్సాప్, టెలిగ్రామ్ ద్వారా సంప్రదింపులు జరుపుతూ.. ప్రత్యేక యాప్స్, వెబ్‌సైట్లకు చెందిన లింకులను పంపుతారు. వాటిలో వివరాలు నమోదు చేసి రిజిస్టర్ చేసుకోవాలని కోరుతారు. అందులో ఉండే వివిధ స్కీముల్లో ఒకదాన్ని ఎంపిక చేసుకుని.. దానికి అనుగుణంగా నెట్ బ్యాంకింగ్ లేదా యూపీఐ విధానంలో డబ్బులు పెట్టుబడి పెట్టాలని సూచిస్తారు. స్కీమ్ ఎంపిక చేసుకుని, డబ్బులను అందులో జమ చేశాక.. వరుసగా వీడియోలు వస్తుంటాయి. వాటిని లైక్ చేస్తూ పోవాలని, ప్రతి లైక్‌కు రూ.2 నుంచి రూ.5 వరకు వస్తాయని చెబుతారు. ఇలా లైకులు చేసే కొద్దీ అందుకు సంబంధించిన సొమ్ము బాధితుడి వర్చువల్ ఖాతాలోకి జమ అవుతూ ఉంటాయి.

చిన్న మొత్తాలు ఇచ్చి.. పెద్ద మొత్తానికి గాలమేసి..

బాధితులు జమ చేసిన మొత్తం, లైకుల ద్వారా సంపాదించిన సొమ్ము వారి వర్చువల్ ఖాతాలోనే ఉన్నట్టు కనిపిస్తూ ఉంటుంది. కొన్ని రోజుల్లోనే సొమ్ము బాగా పెరిగిపోతూ ఉంటుంది. ఇందులో కొంతమొత్తం సొమ్మును ఒకట్రెండు సార్లు బ్యాంకు ఖాతాలోకి మార్చుకుని, డ్రా చేసుకోవడానికీ అవకాశమిస్తారు. ఇలా పూర్తిగా నమ్మించి.. పెద్ద మొత్తంలో పెట్టుబడి పెడితే ఎక్కువ వీడియోలను లైక్ చేసే అవకాశం వస్తుందని.. ఎక్కువ లాభం వస్తుందని గాలం వేస్తారు. దీంతో కొందరు బాధితులు లక్షల్లో సొమ్మును యాప్స్/వాలెట్లలోకి జమ చేస్తారు. వీడియోలు లైక్ చేసిన కొద్దీ వచ్చే సొమ్ము వారి వర్చువల్ ఖాతాలో కనిపిస్తుంటుంది. ఇక్కడే మరింత మోసం మొదలవుతుంది. వర్చువల్ ఖాతాల్లో భారీగా సొమ్ము కనిపించినా.. బ్యాంకు ఖాతాకు ట్రాన్స్‌ఫర్ చేసుకునే అవకాశం ఇవ్వరు. అలా డ్రా చేసుకోవాలంటే, రూల్ ప్రకారం మరింత మొత్తం పెట్టుబడి పెట్టాలంటూ.. బాధితులతో వీలైనంత మేర జమ చేయిస్తారు. ఆ సొమ్మంతా సైబర్ నేరగాళ్ల చేతిలోకి వెళ్లిపోయినట్టే. తర్వాత ఆ యాప్/వెబ్‌సైట్ మాయమైపోతాయి. తమ ఫోన్‌కు వచ్చిన లింకులు, వెబ్ అడ్రస్‌ల ద్వారా తెరవడానికి ప్రయత్నించినా.. సదరు యాప్స్/వెబ్‌సైట్లు అందుబాటులో లేవని చూపిస్తుంది.

చైనాలో సూత్రధారులు, ఉత్తరాదిలో పాత్రధారులు

ఇలాంటి సైబర్ గ్యాంగులు దేశవ్యాప్తంగా అమాయకులకు గాలం వేసి వందల కోట్ల రూపాయలు కాజేస్తున్నాయి. ప్రధానంగా తెలంగాణతోపాటు ఆంధ్రప్రదేశ్, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్, గుజరాత్, తమిళనాడు, రాజస్తాన్, కేరళ, పశ్చిమ బెంగాల్‌లలో ఎక్కువగా పంజా విసురుతున్నాయి. లైకులు, ఇన్వెస్ట్‌మెంట్స్, సేల్స్ పేరుతో జరిగే ఈ స్కామ్స్‌కు చైనీయులే సూత్రధారులని.. ఉత్తరాది రాష్ట్రాల వారి సాయంతో ఈ నేరాలకు పాల్పడుతున్నారని సైబర్ క్రైమ్ పోలీసులు చెప్తున్నారు. కేవలం లైకులు, షేర్‌లు చేయడం వల్ల డబ్బు రాదని.. తెలియని అంశాల్లో పెట్టుబడులు వద్దని సూచిస్తున్నారు.

కేంద్ర పథకాల పేరు మారిస్తే నిధులు కట్!

- మార్గదర్శకాలను రాష్ట్రాలు కచ్చితంగా పాటించేలా నిబంధనలు కఠినతరం చేసే యోచన

సాక్షి, న్యూఢిల్లీ: కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజా సంక్షేమ పథకాల పేర్లను మారుస్తూ కొన్ని రాష్ట్రాలు తమకు లబ్ధికలిగేలా కొత్త పేర్లు పెట్టడం ఇకపై కుదరదు. పార్లమెంట్ ఆమోదం పొందిన పథకాల పేర్లను మార్చడం అంటే కేంద్ర ప్రభుత్వ సహకారాన్ని, పాత్రను ఉద్దేశపూర్వకంగా బేఖాతరు చేయడమే అవుతుందని కేంద్ర వర్గాలు భావిస్తున్నాయి. ఈ విషయంలో కఠినంగా వ్యవహరించాలని, పథకాల పేర్లను మార్చే రాష్ట్రాలకు నిధులు నిలిపివేయాలని భావిస్తున్నట్టు సమాచారం. ముఖ్యంగా ప్రధానమంత్రి ఆవాస్ యోజన (పీఎంఏవై), పీఎం గరీబ్ కల్యాణ్ అన్నయోజన (పీఎంజీకేఏవై), ఆయుష్మాన్ భారత్ వంటి పథకాలకు వివిధ రాష్ట్రాలు తమకు అనుకూల పేర్లను పెట్టి అమలు చేస్తున్నాయి. ఆయుష్మాన్ భారత్ హెల్త్ అండ్ వెల్‌నెస్ సెంటర్లను పంజాబ్ ప్రభుత్వం 'ఆమ్ ఆద్మీ క్లినిక్'లుగా మార్చింది. పశ్చిమబెంగాల్ ప్రభుత్వం పీఎంఏవై పథకాన్ని బంగ్లా ఆవాస్ యోజనగా మార్చి ఆ రాష్ట్ర సీఎం ఫోటోతో ప్రచారం చేసుకుంటోంది. ఢిల్లీలో దీనిని న్యూఢిల్లీ ఆవాస్ యోజన అని పిలుస్తున్నారు. అలాగే తమిళనాడు, తెలంగాణ, జార్ఖండ్‌లోనూ ఈ పథకం పేరు మార్చారంటూ పార్లమెంట్ సమావేశాల్లో కొందరు ఎంపీలు ప్రభుత్వ దృష్టికి తెచ్చారు.

నిబంధనలు పాటిస్తేనే నిధులు..

ఈ క్రమంలో కేంద్ర పథకాల పేర్లను మార్చకుండా నిబంధనల మేరకు అమలు చేస్తున్న రాష్ట్రాలకే నిధులు పొందే అర్హత ఉంటుందన్న షరతును కచ్చితంగా అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వం భావిస్తున్నట్టు తెలిసింది. దీనిపై త్వరలోనే ఆదేశాలు వెలువడనున్నట్లు సమాచారం. ఇటీవల లోక్‌సభలో కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి మాట్లాడుతూ.. కొన్ని రాష్ట్రాలు ఆయుష్మాన్ భారత్‌కు కేంద్రం పెట్టిన పేరు మార్చాయి. ఇది నిబంధనల ఉల్లంఘనే. ఈ పద్ధతి నిధుల విడుదల నిలిపివేయడానికి దారి తీస్తుంది'అని హెచ్చరించడం గమనార్హం.

గుండె వ్యాధులకూ వ్యాక్సిన్ చికిత్సలు

- కొన్నేళ్లుగా పెరిగిన వైద్యపరమైన ఆవిష్కరణలు: వాస్ నరసింహన్

సాక్షి, హైదరాబాద్: మానవ మేధస్సును సాంకేతికత భర్తీ చేయలేదని, కానీ మనుషులు మరింత సమర్థవంతంగా పనిచేసేందుకు సాంకేతికత అవసరమని ప్రముఖ ఫార్మా సంస్థ నోవార్టిస్ సీఈవో డాక్టర్ వాస్ నరసింహన్ చెప్పారు. మానవ శరీర నిర్మాణాన్ని పూర్తిగా అర్థం చేసుకోవడంతోపాటు ఆరోగ్య సమస్యలు, వాటి పరిష్కారంపై లోతుగా పరిశోధనలు చేయాలని శాస్త్రవేత్తలకు పిలుపునిచ్చారు. 'బయో ఆసియా' సదస్సులో వాస్ నరసింహన్ కీలకోపన్యాసం చేశారు. ''డేటా సైన్సెస్, కృత్రిమ మేధస్సు (ఏఐ) ద్వారా ఆరోగ్యపరమైన అన్ని సమస్యలకు పరిష్కారం చూపేందుకు సరిపడినంత సమాచారం అందుబాటులో లేదు. గత దశాబ్దకాలంగా అనేక వైద్య, చికిత్సాపరమైన ఆవిష్కరణలు జరుగుతున్నాయి. కణ, జన్యు చికిత్స వంటి కొత్త విధానాలు అందుబాటులోకి వస్తున్నాయి. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా గుండె సంబంధిత వ్యాధులతో మరణిస్తున్నారు. 80వ దశకంలో పురుడు పోసుకున్న ఎస్ఐ ఆర్ఎన్ఏ సాంకేతికత ద్వారా గుండె సంబంధ వ్యాధులను ఎదుర్కోవచ్చు. ఎస్ఐ ఆర్ఎన్ఏ ఉపయోగించడం ద్వారా గుండె సంబంధిత వ్యాధులకు కూడా వ్యాక్సిన్ ఆధారిత చికిత్స ఎంతో దూరంలో లేదు. గుండె వ్యాధుల తర్వాత ప్రపంచంలో ఎక్కువ మంది కేన్సర్ బారిన పడుతున్నారు. 'రేడియోలిగాండ్' అనే కొత్త విధానంలో పెట్ స్కాన్ ద్వారా కేన్సర్ కణితులను గుర్తించి రేడియేషన్ చికిత్స అందించవచ్చు..'' అని వాస్ నరసింహన్ చెప్పారు. ఈ రెండింటి తర్వాత ప్రపంచంలో ఎక్కువ మంది నరాల సంబంధిత వ్యాధులతో ప్రాణాలు కోల్పోవడం లేదా అంగవైకల్యానికి గురి కావడం జరుగుతోందని.. బహుళ సాంకేతికతల వినియోగం ద్వారా మెదడులోని వివిధ భాగాలకు చికిత్స అందించడంపై దృష్టి సారించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. హైదరాబాద్‌లో కెపాసిటీ సెంటర్ ఏర్పాటు చేసేందుకు 15 ఏళ్ల క్రితం నోవార్టిస్ సంస్థ హైదరాబాద్‌లో అడుగు పెట్టిందని.. శరవేగంగా వృద్ధి చెంది ప్రస్తుతం కార్పొరేట్ సెంటర్‌గా ఎదిగిందని వాస్ నరసింహన్ చెప్పారు. ప్రపంచ ఆరోగ్య రక్షణ రంగానికి హైదరాబాద్ కేంద్రంగా మారిందని.. ఔషధ అభివృద్ధి, డేటా నిర్వహణ అంశాల్లో వేగంగా వృద్ధి చెందుతోందని వివరించారు. లైఫ్ సైన్సెస్ రంగానికి చెందిన దిగ్గజ సంస్థలు పెట్టుబడులతో హైదరాబాద్‌కు రావాలని పిలుపునిచ్చారు.

విధాన రూపకల్పనపై సూచనలివ్వండి

- ఫార్మా సంస్థల చైర్మన్లు, సీఈవోలను కోరిన మంత్రి కేటీఆర్

సాక్షి, హైదరాబాద్: ఫార్మాతోపాటు వ్యాక్సిన్లు, బయోటెక్, మెడ్ టెక్, హెల్త్ టెక్ రంగాల్లోనూ ప్రపంచానికి తెలంగాణ శక్తి కేంద్రంగా ఉందని, దీనిని కొనసాగించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని మంత్రి కేటీఆర్ అన్నారు. బయో ఆసియా సదస్సులో భాగంగా శుక్రవారం రాత్రి దిగ్గజ ఫార్మా సంస్థల చైర్మన్లు, సీఈవోలతో 'ఫ్యూచర్ గ్రోత్ డ్రైవర్.. వాట్ ఈజ్ నెక్స్ట్ ఫర్ ఇండియా'పేరిట జరిగిన చర్చా గోష్టిలో కేటీఆర్ పాల్గొన్నారు. లైఫ్ సైన్సెస్ రంగానికి అవసరమైన విధాన రూపకల్పనలో తెలంగాణ నిర్వహించాల్సిన పాత్రపై సూచనలు ఇవ్వాలని ఈ సందర్భంగా కోరారు. ప్రైవేటు రంగంలో పరిశోధన, అభివృద్ధి కోసం ఎక్కువ మొత్తం వెచ్చిస్తున్నారని, వారికి ప్రోత్సాహకాలు ఇవ్వాలన్నది తమ అభిమతమని చెప్పారు. దేశంలో మరింత వికేంద్రీకరణ జరగాల్సి ఉందని పేర్కొన్నారు. ఈ చర్చలో సతీశ్‌రెడ్డి (రెడ్డీస్ ల్యాబ్స్), మహిమా దాట్ల (బయోలాజికల్-ఈ), నందిని పిరమిల్ (పిరమిల్ ఫార్మా), గ్లెన్ సల్దానా (గ్లెన్ ఫార్మా), హరి ఎస్ భారతియా (జుబిలియెంట్) తదితరులు పాల్గొన్నారు. కాగా.. సదస్సులో ప్రొఫెసర్ రాబర్ట్ లాంగర్‌కు జీనోమ్ ఎక్సలెన్సీ అవార్డు-2023ను కేటీఆర్ ప్రదానం చేశారు.

ఫార్మా, మెడికల్ రంగాల ఎగ్జిబిషన్

బయో ఆసియా కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న ట్రేడ్ షోలో ఫార్మా, మెడికల్, అనుబంధ రంగాలకు చెందిన సంస్థలు తమ ఉత్పత్తులు, ఆవిష్కరణలను ప్రదర్శిస్తున్నాయి. సదస్సు తొలిరోజున లైఫ్ సైన్సెస్ రంగానికి సంబంధించి కీలక అంశాలపై ప్యానెల్ చర్చలు నిర్వహించారు. వివిధ దేశాలకు చెందిన ఫార్మా, మెడికల్ సంస్థల ప్రతినిధులు వాటిలో పాల్గొని తమ సూచనలు, అభిప్రాయాలను తెలియజేశారు.

ఘనంగా 'బయో ఆసియా' సదస్సు ప్రారంభం

సాక్షి, హైదరాబాద్

ఆసియాలోనే అతిపెద్ద లైఫ్ సైన్సెస్, ఆరోగ్యరక్షణ సదస్సు 'బయో ఆసియా-2023' శుక్రవారం హెచ్ఐసీసీలో ఘనంగా ప్రారంభమైంది. ఈనెల 24 నుంచి 26వ తేదీ వరకు మూడు రోజుల పాటు జరిగే ఈ సదస్సులో తొలిరోజు ప్రభుత్వ అధికారులు, బిజినెస్ ఎగ్జిక్యూటివ్‌లు, శాస్త్రవేత్తలు, పరిశోధకులు, అంతర్జాతీయంగా ఖ్యాతి గడించిన నిపుణులు పాల్గొన్నారు. 'అడ్వాన్సింగ్ ఫర్ వన్: షేపింగ్ నెక్ట్స్ జనరేషన్ ఆఫ్ హ్యూమనైజ్డ్ హెల్త్‌కేర్' నేపథ్యం (థీమ్)తో ఈ వార్షిక సదస్సును నిర్వహిస్తున్నారు. దీనికోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాట్లు చేసింది. ప్రారంభ కార్యక్రమంలో నీతి ఆయోగ్ సభ్యుడు వీకే పాల్, నోవార్టిస్ సీఈవో వాస్ నరసింహన్, రెడ్డీస్ ల్యాబ్స్ చైర్మన్ సతీశ్‌రెడ్డి, రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ ముఖ్య కార్యదర్శి జయేశ్ రంజన్, లైఫ్ సైన్సెస్ డైరెక్టర్ శక్తి నాగప్పన్, జయంత్ నాడిగర్, సమిత్ హెరావత్ తదితరులు పాల్గొన్నారు.

ప్రపంచానికి 'లైఫ్'..

▶ మొదటి పేజీ తరువాయి

లైఫ్ సైన్సెస్, ఆరోగ్య రక్షణ సదస్సు 'బయో ఆసియా-2023' శుక్రవారం హైదరాబాద్ ఇంటర్నేషనల్ కన్వెన్షన్ సెంటర్ (హెచ్ఐసీసీ)లో ఘనంగా ప్రారంభమైంది. 3 రోజుల పాటు జరిగే ఈ సదస్సును మంత్రి కేటీఆర్ ఫార్మా, లైఫ్ సైన్సెస్ రంగాలకు చెందిన దిగ్గజాలతో కలిసి ప్రారంభించారు. అనంతరం ప్రసంగించారు. ఈ వివరాలు కేటీఆర్ మాటల్లోనే..

''రాష్ట్రంలో లైఫ్ సైన్సెస్ పరిశ్రమ విలువ 2030 నాటికి 250 బిలియన్ డాలర్లను దాటుతుందని అంచనా వేస్తున్నాం. మేం విధించుకున్న సాహసోపేత లక్ష్యాన్ని సాధించేందుకు నాలుగు అంశాలను మూల స్తంభాలుగా ఎంచుకున్నాం. వాటి సాయంతో లైఫ్ సైన్సెస్ రంగానికి కొత్త రూపు ఇస్తాం.

పరిశోధన, అభివృద్ధికి గమ్యస్థానంగా..

భారత ఫార్మా ఉత్పత్తుల్లో 40% వాటా కలిగిన హైదరాబాద్‌లో ఉన్న వెయ్యికి పైగా లైఫ్‌సైన్సెస్ కంపెనీలు వినూత్న, జెనరిక్ ఔషధాలను ఉత్పత్తి చేస్తున్నాయి. డాక్టర్ రెడ్డీస్ లేబొరేటరీస్, బయోలాజికల్-ఈ, భారత్ బయోటెక్, శాంతా బయోటెక్, అరబిందో, హెటెరో, గ్లాండ్ ఫార్మా, విర్చో బయోటెక్ వంటి కీలక సంస్థలు ఇక్కడ ఉండటంతో.. జీవ ఔషధాల ఉత్పత్తిలో దేశంలోనే హైదరాబాద్ అగ్రగామిగా ఉంది. దేశంలోనే తొలిసారిగా ఏర్పాటయ్యే బయో ఫార్మాహబ్ (బీ హబ్), హైదరాబాద్ ఫార్మాసిటీలతో మా సామర్థ్యం మరింత బలోపేతమవుతుంది. కణ, జన్యు చికిత్సల రంగంలో పెట్టుబడులు పెట్టడంతోపాటు కొత్త తరహా నివారణ, చికిత్సల వాణిజ్యీకరణ లక్ష్యంతో హైదరాబాద్‌లో 'ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ క్యూరేటివ్ మెడిసిన్' ఏర్పాటుకు కృషి చేస్తున్నాం.

అన్ని వసతులు, వనరులతో..

ఆసియాలో ఔషధ ఆవిష్కరణ, అభివృద్ధి సేవలకు హైదరాబాద్‌ను కేంద్రంగా పరిగణిస్తున్న నేపథ్యంలో.. లైఫ్ సైన్సెస్ రంగం అభివృద్ధికి అవసరమైన అన్ని మౌలిక వసతులు జీనోమ్ వ్యాలీలో అందుబాటులో ఉన్నాయి. ప్రముఖ విద్యా, పరిశోధన సంస్థలతోపాటు నైపుణ్యం కలిగిన మానవ వనరులు, ఔషధ రసాయన శాస్త్రం, డిస్కవరీ బయాలజీ, ప్రీ-క్లినికల్, క్లినికల్, డ్రగ్ డెవలప్‌మెంట్, క్లినికల్ ట్రయల్ ప్రొడక్ట్ మాన్యుఫాక్చరింగ్ సహా వివిధ సేవలు అందించే భారతీయ, బహుళజాతి ఫార్మాస్యూటికల్ రీసెర్చ్ సర్వీస్ ఆర్గనైజేషన్‌లకు హైదరాబాద్ నిలయంగా ఉంది.

అంచనాలకు మించి వృద్ధి సాధించాం..

లైఫ్ సైన్సెస్, ఫార్మా, సంపూర్ణ ఆరోగ్య రక్షణ ప్రాముఖ్యతను గుర్తించడంలో తెలంగాణ ముందు వరుసలో ఉంది. 2030 నాటికి హైదరాబాద్ లైఫ్ సైన్సెస్ రంగం విలువ వంద బిలియన్ డాలర్లకు చేరుతుందని గతంలో మేం వేసుకున్న అంచనాలు చాలా మందికి నమ్మశక్యంగా కనిపించలేదు. కానీ 2022 నాటికే 80 బిలియన్ డాలర్లకు చేరుకున్నాం. నిర్దేశిత షెడ్యూల్ కంటే ఐదేళ్ల ముందు 2025 నాటికే వంద బిలియన్ డాలర్ల లక్ష్యాన్ని చేరుకుంటాం. లైఫ్ సైన్సెస్ రంగం వృద్ధి జాతీయ స్థాయిలో 14శాతంగా.. తెలంగాణలో 23 శాతంగా ఉంది. ఏడేళ్లలో కొత్తగా 3 బిలియన్ డాలర్లకుపైగా నికర పెట్టుబడులు ఆకర్షించడంతోపాటు 4.5 లక్షల ఉద్యోగాలు సృష్టించాం. బయో ఆసియా 20వ వార్షిక సదస్సు కొత్త అవకాశాలకు బాటలు వేస్తుందని ఆశిస్తున్నాం..'' అని కేటీఆర్ పేర్కొన్నారు.



హెచ్ఐసీసీలో శుక్రవారం ప్రారంభమైన బయో ఆసియా సదస్సులో పాల్గొన్న మంత్రి కేటీఆర్. చిత్రంలో సతీశ్‌రెడ్డి, నందిని, మహిమా దాట్ల, గ్లెన్ సల్దానా, హరి ఎస్ భారతీయ తదితరులు

'హెల్త్ టెక్ మక్కా'గా హైదరాబాద్

వచ్చే ఐదేళ్లలో ప్రపంచంలోని ప్రముఖ లైఫ్ సైన్సెస్ కంపెనీలకు అత్యున్నత లైఫ్ సైన్సెస్ సేవలు అందించే గ్లోబల్ కేపబులిటీ సెంటర్ల (జీసీసీ)కు హైదరాబాద్‌ను గమ్యస్థానంగా తీర్చిదిద్దుతాం. వ్యాధుల నిర్ధారణ, ఆరోగ్య రక్షణలో సాంకేతికత, కృత్రిమ మేధస్సు వినియోగం అనేక మార్పులకు దారితీస్తుంది. ఈ క్రమంలో హైదరాబాద్‌ను ప్రపంచానికి 'హెల్త్-టెక్ మక్కా'గా నిలిపేందుకు ఇంక్యుబేటర్ ప్రోగ్రామ్‌లు, కంప్యూటింగ్ వనరులు అందుబాటులోకి తెస్తున్నాం. ఆరోగ్య రక్షణ-సాంకేతికతల కలయికతో ఆవిష్కరణల కోసం కృషి చేసే స్టార్టప్‌లను ప్రోత్సహిస్తాం. తద్వారా హైదరాబాద్ నుంచి కొన్ని 'గ్లోబల్ హెల్త్-టెక్ యూనికార్న్'లు ఉద్భవిస్తాయనే నమ్మకం ఉంది.

- కేటీఆర్

అక్షరం మార్చి రూ. కోటి కొట్టేశారు!

- సింగపూర్ ఏజెన్సీతో హైదరాబాద్‌కు చెందిన సంస్థ లావాదేవీలు
- దాని ఈ-మెయిల్ హ్యాక్ చేసిన సైబర్ నేరగాళ్లు.. అలాంటిదే మరో మెయిల్ ఐడీ సృష్టించి సంస్థకు బురిడీ

సాక్షి, హైదరాబాద్: అంతర్జాతీయ స్థాయిలో లావాదేవీలు చేసే కంపెనీలను లక్ష్యంగా చేసుకుంటున్న సైబర్ నేరగాళ్లు.. అకౌంట్ టేకోవర్ మోసాలకు పాల్పడుతున్నారు. ఆర్థిక లావాదేవీలతో కూడిన ఈ-మెయిల్ ఖాతాలను హ్యాక్ చేయడం, చెల్లింపుల సమయం వరకు వేచిచూసి బ్యాంక్ 'ఖాతా' మార్చేయడం ద్వారా తేలిగ్గా సొమ్మును స్వాహా చేస్తున్నారు. ఈ నేరగాళ్ల బారినపడి 1.39 లక్షల డాలర్లు (రూ.1.15 కోట్లు) చెల్లించి.. అతి కష్టం మీద తిరిగి పొందిన హెచ్‌బీఎల్ పవర్ సిస్టమ్స్ లిమిటెడ్ సంస్థ శుక్రవారం హైదరాబాద్ సిటీ సైబర్ క్రైమ్ ఠాణాలో ఫిర్యాదు చేసింది.

ఎలక్ట్రానిక్ వస్తువుల కోసమని..

బ్యాటరీలు, పలు రకాల ఎలక్ట్రానిక్ పరికరాలను తయారు చేసే హెచ్‌బీఎల్ సంస్థ.. పలు రకాల విడిభాగాలను విదేశాల నుంచి దిగుమతి చేసుకుంటుంది. ఈ క్రమంలో సింగపూర్‌కు చెందిన ఎక్సెల్ పాయింట్ అనే సంస్థ నుంచి మైక్రో కంట్రోలర్లు, చిప్‌ల కొనుగోలు కోసం సంప్రదింపులు జరిపింది. ఎక్సెల్ పాయింట్ సంస్థకు మన దేశంలోని పెద్ద నగరాల్లోనూ కార్యాలయాలు ఉన్నాయి. వీటిలోని ఓ కార్యాలయంలో పనిచేసే నవ్య అనే ఉద్యోగి.. హెచ్‌బీఎల్ సంస్థతో ఫోన్ ద్వారా, తన పేరిట ఉన్న ఈ-మెయిల్ ఐడీ ద్వారా సంప్రదింపులు జరిపింది. ఈ క్రమంలో ఎక్సెల్ సంస్థ విడిభాగాలకు సంబంధించి 1.39 లక్షల డాలర్లను.. ఈనెల 2న సింగపూర్ బ్యాంక్‌లోని తమ ఖాతాకు ట్రాన్స్‌ఫర్ చేయాలంటూ వివరాలను హెచ్‌బీఎల్‌కు ఈ-మెయిల్ చేసింది. అదేరోజున సాయంత్రం 4:30 గంటలకు ఎక్సెల్ పాయింట్ నుంచి వచ్చినట్టుగా హెచ్‌బీఎల్ సంస్థకు మరో ఈ-మెయిల్ అందింది. అందులో ఐటీ, పలు ఇతర కారణాల వల్ల బ్యాంకు ఖాతాను మార్చాలని, యూఏఈకి చెందిన ఓ బ్యాంకు ఖాతాకు సొమ్ము ట్రాన్స్‌ఫర్ చేయాలని అందులో ఉంది. దీంతో హెచ్‌బీఎల్ సంస్థ అదేరోజున 1.39 లక్షల డాలర్లను యూఏఈ బ్యాంక్ ఖాతాకు బదిలీ చేసింది. కానీ రెండు రోజులు వేచి చూసినా సింగపూర్ సంస్థ నుంచి ఎలాంటి స్పందన రాకపోవడంతో పరిశీలించిన హెచ్‌బీఎల్ సంస్థ ప్రతినిధులు.. రెండోసారి వచ్చిన ఈ-మెయిల్ నకిలీదని, సొమ్ము వేరే ఎవరికో ట్రాన్స్‌ఫర్ అయిందని గుర్తించారు. దీనిపై వెంటనే సంస్థ ఖాతా ఉన్న ఎస్‌బీఐకి ఫిర్యాదు చేశారు. ఎస్‌బీఐ సుదీర్ఘ ప్రయత్నాల అనంతరం యూఏఈ బ్యాంకు నుంచి నగదును వెనక్కి రప్పించగలిగింది.

ఈ-మెయిల్ ఐడీని హ్యాక్ చేసి..

సైబర్ నేరగాళ్లు సింగపూర్ సంస్థకు చెందిన ఈ-మెయిల్ ఐడీని హ్యాక్ చేసి ఉంటారని, లావాదేవీలు ఇతర విషయాలను క్షుణ్నంగా పరిశీలించి మోసానికి దిగి ఉంటారని సైబర్‌క్రైమ్ పోలీసులు చెప్తున్నారు. హెచ్‌బీఎల్ సంస్థతో సంప్రదింపుల కోసం ఎక్సెల్ సంస్థ వాడిన ఈ-మెయిల్ ఐడీని గుర్తించి, కేవలం ఒక్క అక్షరం మార్చి మరో ఈమెయిల్ ఐడీని సృష్టించారని.. దీనిని గమనించలేక పోవడంతో డబ్బు వేరేవారికి ట్రాన్స్‌ఫర్ అయిందని వివరిస్తున్నారు. ఈ తరహా నేరాల్లో నగదు రికవరీ కావడం కష్టమని.. ఆర్థిక లావాదేవీల విషయంలో అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్నారు.

సైబర్ నేరగాళ్ల వలలో బ్యాంక్ మేనేజర్

- సెల్‌ఫోన్ మెసేజీల్లో వచ్చిన లింక్‌లు క్లిక్ చేసిన ఫలితం
- ఖాతానుంచి రూ.2,24,967 పోగొట్టుకున్న వైనం
- హనుమకొండ జిల్లా పరకాలలో ఘటన

పరకాల: ఖాతాదారులకు జాగ్రత్తలు చెప్పాల్సిన ఓ సీనియర్ బ్యాంక్ అధికారే సైబర్ నేరగాళ్లు చెప్పినట్లు చేసి మోసపోయారు. తన ఖాతా నుంచి రూ.2,24,967 పోగొట్టుకున్నారు. ఈ ఘటన హనుమకొండ జిల్లా పరకాలలో శుక్రవారం చోటు చేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి.. పరకాల ఎస్‌బీఐ బ్రాంచ్ మేనేజర్ సకల్ దేవ్‌సింగ్ ఫోన్‌కు ఈ నెల 23న రాత్రి ఓ వ్యక్తి (89878 61993) నుంచి 'ఎస్‌బీఐ అకౌంట్ డీయాక్టివేటెడ్..ప్లీజ్ క్లిక్ అన్‌ద లింక్ అండ్ అప్డేట్ పాన్‌కార్డు నంబర్ ఇమీడియట్లీ' అనే మెసేజ్ వచ్చింది. తెల్లవారుజామున దాన్ని చూసుకున్న దేవ్‌సింగ్ ఆ మెసేజ్‌పై రెండుసార్లు క్లిక్ చేశారు. రెండుసార్లు క్లిక్ చేయడంతో ఎస్‌బీఐ ఇంటర్‌నెట్ బ్యాంకింగ్ ఓపెన్ అయింది. పాస్‌వర్డ్ ఎంటర్ చేయమనడంతో చేశారు. ఆ తర్వాత మరో కొత్త నంబర్ 74318 29447 నుంచి ఫోన్ వచ్చింది. తాము పంపిన మెసేజ్‌పై క్లిక్ చేసి నెట్ బ్యాంకింగ్ పాస్‌వర్డ్ ఎంటర్ చేయాలని, పాన్‌కార్డు అప్డేట్ చేయమని అతను చెప్పడంతో.. తాను బస్‌లో ఉండడం వల్ల సాధ్యం కావడం లేదని, బ్యాంక్‌కు వెళ్లి ప్రయత్నిస్తానని దేవ్‌సింగ్ సమాధానం ఇచ్చారు. దీంతో వాట్సాప్‌కు మరో కొత్త నంబర్ 79087 54873 నుంచి మెస్సెజ్ వచ్చింది. ఆ మెసేజ్ లింక్‌పై ఆయన రెండు సార్లు క్లిక్ చేశారు. దీంతో క్షణాల్లో బ్యాంక్ అధికారి ఖాతాలో ఉన్న నగదు అంతా మాయమైంది. మొదటిసారి రూ.99,990, రెండోసారి రూ.99,990, మూడోసారి రూ.24,987 డెబిట్ అయ్యాయి. మొత్తం రూ.2,24,967 ఖాతా నుంచి పోగొట్టుకున్న దేవ్‌సింగ్ మోసాన్ని గ్రహించి పరకాల పోలీసులను ఆశ్రయించారు.

ప్రాథమిక విద్య @ 20

- దేశంలో తెలంగాణ స్థానమిదీ..
- రాష్ట్రంలో 19.49% పాఠశాలల్లోనే ఇంటర్నెట్.. 50 ఏళ్లలో దేశం కోల్పోయిన భాషలు 220కిపైగా..
- స్టాన్‌ఫోర్డ్ యూనివర్సిటీ 'ఫౌండేషన్ లెర్నింగ్ స్టడీ' నివేదికలో వెల్లడి

సాక్షి, న్యూఢిల్లీ: దేశంలో గుణాత్మక ప్రాథమిక విద్యాభ్యాసాన్ని అందిస్తున్న రాష్ట్రాల జాబితాలో 34.38 పాయింట్లతో తెలంగాణ 20వ స్థానంలో ఉంది. 64.19 పాయింట్లతో పంజాబ్ మొదటిస్థానంలో ఉండగా, 58.42 పాయింట్లతో కేరళ రెండో స్థానంలో ఉంది. ఈ ర్యాంకింగ్స్‌లో ఈశాన్య రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల జాబితాలు వేరుగా ఉన్నాయి. ప్రాథమిక విద్య, సంఖ్యాశాస్త్రంపై విద్యార్థులు నేర్చుకుంటున్న అంశాలపై స్టాన్‌ఫోర్డ్ యూనివర్సిటీకి చెందిన ఇన్‌స్టిట్యూట్ ఫర్ కాంపిటీటివ్‌నెస్ తయారుచేసిన 'ఫౌండేషన్ లెర్నింగ్ స్టడీ'నివేదికలో ఈమేరకు పొందుపరిచారు. ఈ నివేదికను ప్రధానమంత్రి ఆర్థిక సలహామండలి చైర్మన్ డాక్టర్ బిబేక్ దేబ్రోయ్ స్టాన్‌ఫోర్డ్ యూనివర్సిటీలో జరిగిన 'ది ఇండియా డైలాగ్' కార్యక్రమంలో విడుదల చేశారు.

లైబ్రరీ ఉన్న బడులు 90.58%

దేశంలోని 10వేల రాష్ట్ర ప్రభుత్వ, గుర్తింపు పొందిన ప్రైవేట్, ఎయిడెడ్ స్కూళ్లు, కేంద్ర ప్రభుత్వ పాఠశాలల్లో 20 వేర్వేరు భాషల్లో 86 వేల మందికి పైగా మూడో తరగతి విద్యార్థుల అభ్యాసాన్ని ఈ అధ్యయనం విశ్లేషించింది. ఇందులో ఓవరాల్‌గా తెలంగాణ 34.38 పాయింట్లు సాధించగా, రాష్ట్రంలోని విద్యాసంస్థల మౌలిక వసతుల కల్పన విషయంలో 62.49 పాయింట్లు పొందింది. రాష్ట్రంలోని 92.22% పాఠశాలలకు విద్యుత్ సదుపాయం ఉండగా, 27.56% పాఠశాలల్లో పనిచేస్తున్న కంప్యూటర్లున్నాయి. 88.07% పాఠశాలల్లో మంచినీటి సదుపాయాలు, 33.62% పాఠశాలల్లో పనిచేస్తున్న టాయిలెట్లు ఉన్నాయి. 19.49% పాఠశాలల్లో ఇంటర్నెట్ సదుపాయం ఉండగా, లైబ్రరీ ఉన్న బడులు 90.58% ఉన్నాయి. అంతేగాక 64.98% పాఠశాలల్లో మెడికల్ చెకప్స్ నిర్వహిస్తున్నారు. అయితే ప్రైమరీ స్థాయిలో డ్రాప్‌ఔట్ రేటు 100% ఉండగా, ప్రీ స్కూల్ విద్య కేవలం 34.84% అందుతోంది. మరోవైపు రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల ప్రాథమిక విద్యపై 9%, మధ్యాహ్న భోజన పథకానికి 9% రాష్ట్ర ప్రభుత్వం ఖర్చు చేస్తోందని నివేదికలో వెల్లడించారు. కాగా, దేశంలో పాఠశాలల మూసివేత కారణంగా, దాదాపు 25 కోట్ల మంది విద్యార్థులు ప్రభావితమయ్యారని పేర్కొన్నారు. గత 50 ఏళ్లలో భారతదేశం 220కిపైగా భాషలను కోల్పోయిందని.. భాషలను సంరక్షించడం, సంరక్షణ చేయడంపై తగినంత శ్రద్ధ చూపట్లేదని వెల్లడించారు.

క్లుప్తంగా...

ఇండస్ట్రియల్, అగ్రికల్చర్ హబ్‌గా సిద్దిపేట: హరీశ్


బుల్లెట్ బండిపై వెళ్తున్న మంత్రి హరీశ్‌రావు

సాక్షి, సిద్దిపేట: సిద్దిపేటలో నెలకొల్పిన శిక్షణ కేంద్రాలను యువత సద్వినియోగం చేసుకునేలా స్థానిక ప్రజాప్రతినిధులపై గురుతర బాధ్యత ఉందని ఆర్థిక, వైద్యారోగ్య శాఖమంత్రి హరీశ్‌రావు వ్యాఖ్యానించారు. శుక్రవారం సిద్దిపేట జిల్లాలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో హరీశ్ పాల్గొన్నారు. యూనియన్ గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ నూతన భవన నిర్మాణ పనులకు యూనియన్ బ్యాంక్ చీఫ్ జనరల్ మేనేజర్ సూర్యచంద్ర తేజతో కలసి శంకుస్థాపన చేశారు. హరీశ్ మాట్లాడుతూ సిద్దిపేట ఇండస్ట్రియల్, అగ్రికల్చర్ హబ్‌గా మారిందన్నారు. పరిశ్రమల ఏర్పాటుకు అనుకూలంగా కాళేశ్వరం ద్వారా గోదావరి నీటి వసతి వచ్చిందని తెలిపారు. త్వరలో రైల్వే సౌకర్యం రానుందని, ప్రముఖ కోకాకోలా కంపెనీ కొండపోచమ్మ సాగర్ వద్ద భారీ ఉత్పత్తి ప్లాంట్ ఏర్పాటు చేయనుందని హరీశ్ వెల్లడించారు. దక్షిణ భారతదేశంలో అతిపెద్ద ఫుడ్ ప్రాసెసింగ్ రైస్ మిల్లు వర్గల్‌లో రానుందన్నారు. బెజ్జంకి దాచారం వద్ద భారీ గ్రానైట్ హబ్ వస్తుందని తెలిపారు. కాగా, పొన్నాల వద్ద నిర్మించిన ఫ్లైఓవర్ బ్రిడ్జిని హరీశ్ ప్రారంభించి బుల్లెట్ బండిపై బ్రిడ్జి మీదుగా డ్రైవ్ చేసుకుంటూ వెళ్లారు.

బీఆర్‌ఎస్ పాలన రాష్ట్రానికి అరిష్టం: ఈటల



జగిత్యాల టౌన్: రాష్ట్రంలో బీఆర్‌ఎస్ ప్రభుత్వం అన్ని వ్యవస్థలను నిర్వీర్యం చేసిందని ఎమ్మెల్యే ఈటల రాజేందర్ ధ్వజమెత్తారు. అన్ని వర్గాలను అరిగోస పెడుతున్న కేసీఆర్ ప్రభుత్వం ఇంకా కొనసాగడం రాష్ట్రానికి అరిష్టమని విరుచుకుపడ్డారు. మున్సిపల్ చైర్‌పర్సన్, కౌన్సిలర్ పదవితోపాటు బీఆర్‌ఎస్ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేసిన బోగ శ్రావణిని శుక్రవారం ఆయన కలిసి సంఘీభావం తెలిపారు. బీజేపీలో చేరాలని ఆహ్వానించారు. మహిళగా, యువ వైద్యురాలిగా చిన్న వయసులోనే రాజకీయాల్లోకి వచ్చిన శ్రావణికి ఎంతో భవిష్యత్ ఉందన్నారు. తమతో కలిసి వస్తే బీజేపీలో మంచి అవకాశాలు లభిస్తాయని ఈటల భరోసా ఇచ్చారు. బీఆర్‌ఎస్ పాలనలో ప్రజాప్రతినిధులకు కనీస గౌరవం లేకుండా పోయిందని, అణగారిన వర్గాలు, మహిళలను అవమానాలకు గురిచేస్తున్నారని ఆరోపించారు. శ్రావణి ఇందుకు నిదర్శనమని వ్యాఖ్యానించారు.

నిర్లక్ష్యంగా వ్యవహరించే అధికారులపై చర్యలు తప్పవు

పీఆర్ పనుల గ్రౌండింగ్‌లో జాప్యంపై మంత్రి ఎర్రబెల్లి ఆగ్రహం



సాక్షి, హైదరాబాద్: పంచాయతీరాజ్ శాఖ పనుల గ్రౌండింగ్‌లో అధికారుల అలసత్వాన్ని సహించబోమని, నిర్లక్ష్యంగా వ్యవహరించేవారిపై క్రమశిక్షణచర్యలు తప్పవని మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు హెచ్చరించారు. సీఎం కేసీఆర్ ఆదేశాను సారం వారంలోగా టెండర్ల ప్రక్రియ ముగించి అన్నిపనులకు గ్రౌండింగ్ పూర్తిచేయాలని ఆదేశించారు. శుక్రవారం టీఎస్ ఐఆర్‌డీలో పీఆర్ ఇంజనీరింగ్ విభాగం పనులతీరును మంత్రి సమీక్షించారు. ఆయన మాట్లాడుతూ రూ.2,669.74 కోట్ల అంచనా వ్యయంతో 3,009 పనులు మంజూరు చేసినా ఇప్పటికీ 2,109 పనులకు మాత్రమే టెండర్లు వచ్చాయని, మిగిలిన 900 పనులకు టెండర్లు పిలిచి తొందరగా పూర్తి చేయాలన్నారు. సమావేశంలో ఈఎన్‌సీ సంజీవరావు, సీఈ సీతారాములు, జిల్లా పీఆర్ ఎస్ఈఈలు, ఈఈలు, ఇతర ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

ప్రీతి ఘటనలో నిందితులకు వత్తాసు పలుకుతారా?

సర్కారుపై వీహెచ్‌పీ నేతల ఆగ్రహం

సాక్షి, హైదరాబాద్: రాష్ట్రప్రభుత్వం ఓటు బ్యాంకు రాజకీయాలకు పాల్పడుతోందని, కాకతీయ మెడికల్ కాలేజీ పీజీ విద్యార్థిని ప్రీతి ఆత్మహత్యాయత్నం విషయంలోనూ ఇదే పంథాను అవలంబిస్తోందని విశ్వహిందూ పరిషత్ (వీహెచ్‌పీ) ఆరోపించింది. హోంమంత్రి మహమూద్ అలీకి నిందితుడు సైఫ్ బంధువు కావడంతో స్థానిక పోలీసులు బాధితురాలు విషయంలో అలసత్వం ప్రదర్శించిన తీరు సిగ్గుచేటని వీహెచ్‌పీ నేతలు సురేందర్‌రెడ్డి, పండరీనాథ్, ప్రచార ప్రముఖ్ బాలస్వామి ఒక ప్రకటనలో ఆగ్రహం వ్యక్తంచేశారు. బాధితులకు న్యాయం చేయాల్సిన అధికారులు కూడా నిందితులకు వత్తాసు పలకడం శోచనీయమని ధ్వజమెత్తారు. ప్రీతి ఆత్మహత్య చేసుకునేంత పిరికిది కాదని, సైఫ్ తీవ్రంగా వేధించడంతోనే తట్టుకోలేక పోయిందని అన్నారు. ఈ రాజకీయాలను పక్కనపెట్టి మానవతా దృక్పథంతో బాధితులకు రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉండాలని హితవు పలికారు.

మార్చి 3 నుంచి ఎంసెట్ దరఖాస్తులు

- షెడ్యూల్ విడుదల చేసిన జేఎన్‌టీయూహెచ్
- మే 7 నుంచి 11 వరకు పరీక్షలు
- ఈసారి నర్సింగ్ సీట్లు కూడా ఎంసెట్ ద్వారానే భర్తీ
- ఇంటర్‌కు వెయిటేజీ లేదు.. కనీస మార్కులు తప్పనిసరి


ఎంసెట్ నోటిఫికేషన్ విడుదల చేస్తున్న లింబాద్రి

ఇదీ ఎంసెట్ షెడ్యూల్	
28.2.2023	నోటిఫికేషన్ విడుదల
3.3.2023	ఆన్‌లైన్ దరఖాస్తుల స్వీకరణ మొదలు
10.4.2023	అపరాధ రుసుం లేకుండా దరఖాస్తుల స్వీకరణకు తుది గడువు
12-14.4.2023	ఆన్‌లైన్ ఎడిట్ ఆప్షన్స్
15.4.2023	రూ. 250 లేట్ ఫీజుతో దరఖాస్తుకు గడువు
20.4.2023	రూ. 500 లేట్ ఫీజుతో దరఖాస్తుకు గడువు
25.4.2013	రూ. 2,500 లేట్ ఫీజుతో దరఖాస్తుకు గడువు
2.5.2023	రూ.5 వేల లేట్ ఫీజుతో దరఖాస్తుకు గడువు
30.4.2023	హాల్ టికెట్ల డౌన్‌లోడ్
7-9.5.2023	ఇంజనీరింగ్ విభాగం ఎంసెట్ పరీక్ష (ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 వరకు) (మధ్యాహ్నం 3 గంటల సాయంత్రం 6 వరకు)
10,11.5.2023	అగ్రి, మెడికల్ ఎంసెట్ పరీక్ష (ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 వరకు) (సాయంత్రం 3 నుంచి 6 వరకు)

ఫీజు వివరాలు..	
ఎస్సీ, ఎస్టీ, పీడబ్ల్యూడీ అభ్యర్థులకు	రూ.500
ఇతరులకు	రూ.900
ఇంజనీరింగ్, మెడికల్ రెండు ఎంసెట్‌లు రాసే ఎస్సీ, ఎస్టీ, పీడబ్ల్యూడీ అభ్యర్థులకు	రూ.1,000
రెండూ రాసే ఇతరులకు	రూ.1,800

సాక్షి, హైదరాబాద్: ఇంజనీరింగ్, అగ్రికల్చర్, ఫార్మా, నర్సింగ్ కోర్సుల్లో ప్రవేశానికి మే నెలలో నిర్వహించే ఉమ్మడి ప్రవేశ పరీక్ష తెలంగాణ ఎంసెట్ షెడ్యూల్‌ను హైదరాబాద్ జవహర్‌లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం (జేఎన్‌టీయూహెచ్) శుక్రవారం విడుదల చేసింది. వర్సిటీలో జరిగిన విలేకరుల సమావేశంలో వీసీ కట్టా నర్సింహారెడ్డి ఎంసెట్‌కు సంబంధించిన వివరాలను మీడియాకు వెల్లడించారు. ఆన్‌లైన్ విధానంలో ఎంసెట్ దరఖాస్తులను వచ్చే నెల 3 నుంచి స్వీకరిస్తామని, ఏప్రిల్ 10 లోగా అభ్యర్థులు ఆలస్య రుసుం లేకుండా ఫీజు చెల్లించుకోవచ్చని తెలిపారు. ఇందుకు సంబంధించిన నోటిఫికేషన్‌ను ఈ నెల 28న విడుదల చేయనున్నట్టు తెలిపారు. ఈ ప్రవేశ పరీక్ష కోసం తెలంగాణలో 16, ఆంధ్రప్రదేశ్‌లో 5 జోన్లు (కర్నూలు విజయవాడ, విశాఖ, తిరుపతి, గుంటూరు) ఏర్పాటు చేశామన్నారు. ఎంసెట్ ప్రక్రియ పూర్తయ్యేలోగానే అనుబంధ కాలేజీలకు అఫ్లియేషన్ ఇచ్చేందుకు కృషి చేస్తున్నామన్నారు.

ఈసారి నర్సింగ్ కూడా..

నర్సింగ్ కోర్సుల సీట్లను కూడా ఈసారి ఎంసెట్ ద్వారానే భర్తీ చేస్తున్నట్టు ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ ఆర్.లింబాద్రి తెలిపారు. ఈ మేరకు కాళోజీ నారాయణరావు వర్సిటీ నుంచి అనుమతి వచ్చిందన్నారు. ఎంసెట్‌కు ఇంటర్‌లో (జనరల్ 45 శాతం, రిజర్వేషన్ కేటగిరీకి 40 శాతం) కనీస మార్కులు సాధించాలనే నిబంధన అమలు చేస్తున్నట్టు తెలిపారు. ఎంసెట్‌లో ఇంటర్‌కు వెయిటేజీ తొలగించినట్టు ప్రకటించారు. వెయిటేజీ విధానం కష్టసాధ్యమవ్వడం, జాతీయ పరీక్షల్లోనూ దీన్ని అనుసరించకపోవడంతో తీసివేశామన్నారు. ఫస్టియర్ ఇంటర్ నుంచి 70 శాతం, సెకండియర్ నుంచి వంద శాతం సిలబస్ ఉంటుందన్నారు. విలేకరుల సమావేశంలో ఉన్నత విద్యా మండలి కార్యదర్శి డా.శ్రీనివాస్, ఎంసెట్ కన్వీనర్ ప్రొఫెసర్ డీన్‌కుమార్ పలువురు అధికారులు పాల్గొన్నారు. పూర్తి వివరాల కోసం https://eamcet. tsche. ac.in వెబ్‌సైట్‌కు లాగిన్ అవ్వాలని ఎంసెట్ కన్వీనర్ డీన్‌కుమార్ తెలిపారు.

పీజీ సెట్ షెడ్యూల్ విడుదల

3 నుంచి దరఖాస్తుల స్వీకరణ

సాక్షి, హైదరాబాద్: ఎంఈ, ఎంటెక్, ఎంఫార్మసీ, ఎంఆర్క్, ఫార్మా డీ కోర్సుల్లో ప్రవేశానికి నిర్వహించే టీఎస్ పీజీఈసెట్–2023 షెడ్యూల్‌ను ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ ఆర్.లింబాద్రి శుక్రవారం విడుదల చేశారు. జేఎన్టీయూహెచ్ ఈ పరీక్షను నిర్వహిస్తోందని ఆయన తెలిపారు. హైదరాబాద్, వరంగల్‌లో పరీక్ష కోసం ప్రాంతీయ కార్యాలయాలు ఏర్పాటు చేశామన్నారు. రూ.1,100 (ఎస్సీ, ఎస్టీ, పీడబ్ల్యూడీలు రూ.600)తో అర్హులైన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. వివరాల కోసం https:// pgecet.tsche.ac.in వెబ్‌సైట్‌కు లాగిన్ అవ్వాలని ఆయన సూచించారు.

పీజీఈ సెట్ షెడ్యూల్ ఇదీ..	
నోటిఫికేషన్ విడుదల	28.2.23
దరఖాస్తుల స్వీకరణ	3.3.23
ఫీజు చెల్లింపు గడువు	30.4.23
ఎడిట్ ఆప్షన్ల గడువు	2-4.5.23
ఆలస్య రుసుముతో దరఖాస్తు గడువు	
రూ.250తో	5.5.23
రూ.1,000తో	10.5.23
రూ.2,500తో	15.5.23
రూ.5,000తో	24.5.23
హాల్ టికెట్ల డౌన్‌లోడ్	21.5.23
పరీక్ష తేదీలు	29.5.2023 నుంచి 1.6.2023 వరకు

మద్యం మత్తులో విద్యుత్ స్తంభం ఎక్కి..

- విద్యుదాఘాతంతో యువకుడికి తీవ్రగాయాలు
- ఆస్పత్రికి తరలిస్తుండగా మృతి
- పోలీసుల వాహన తనిఖీ నేపథ్యంలో హల్‌చల్


సాయిరాం

వెల్దుర్తి (తూప్రాన్): మద్యం మత్తులో ఓ యువకుడు విద్యుత్ స్తంభం ఎక్కాడు. వివిద్యుదాఘాతంతో తీవ్రగాయాలై కిందపడ్డాడు. ఆస్పత్రికి తరలిస్తుండగా మృతి చెందాడు. మెదక్ జిల్లా చిన్న శంకరంపేట మండలం శంకరాజ్ కొండాపూర్ గ్రామానికి చెందిన యాట సాయిరాం (24) శుక్రవారం సాయంత్రం వెల్దుర్తి నుంచి తన స్వగ్రామానికి వెళ్తున్నాడు. ఈ క్రమంలోనే ఉప్పులింగాపూర్ గ్రామ శివారులో పోలీసులు వాహన తనిఖీలతోపాటు డ్రంకెన్ డ్రైవ్ టెస్ట్ చేస్తున్నారు. ఆ సమయంలో అక్కడకు చేరుకున్న సాయిరాం మద్యం మత్తులో హల్‌చల్ చేస్తూ పక్కనే ఉన్న విద్యుత్ స్తంభం ఎక్కాడు. గమనించిన పోలీసులు కిందకు దించి అక్కడి నుంచి పంపించారు. అనంతరం యథావిధిగా తనిఖీలు చేస్తున్నారు. కొద్దిసేపటి తర్వాత సాయిరాం మళ్లీ తిరిగొచ్చి పక్కనే ఉన్న విద్యుత్ స్తంభంపైకి ఎక్కి తీగలు పట్టుకోవడతో విద్యుదాఘాతంతో కిందపడి తీవ్రంగా గాయపడ్డాడు. వెంటనే అతడిని తూప్రాన్ ప్రభుత్వాస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందాడు.

ప్రీతిది లవ్ జిహాదీ కేసే

- టార్గెట్ చేసి అమ్మాయిలను వేధిస్తున్నారు
- విదేశాల నుంచి నిధులొస్తున్నాయి
- కేసును నీరుగార్చేందుకు పోలీసులు ప్రయత్నిస్తున్నారు
- సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలి
- బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ ఫైర్


మీడియాతో మాట్లాడుతున్న బండి సంజయ్‌కుమార్

కరీంనగర్‌టౌన్: వరంగల్ మెడికల్ స్టూడెంట్ ప్రీతిది ముమ్మాటికీ 'లవ్ జిహాదీ'కేసేనని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ కుమార్ అన్నారు. అమ్మాయిలను టార్గెట్ చేసి మరీ వేధింపులకు గురిచేస్తున్నారని, అందుకోసం విదేశాల నుంచి పెద్ద ఎత్తున నిధులొస్తున్నాయని ఆరోపించారు. తక్షణమే ప్రీతి ఘటనపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన కరీంనగర్‌లోని మహాశక్తి దేవాలయం వద్ద మీడియాతో మాట్లాడారు. వరంగల్‌లో మెడికల్ విద్యార్థిని ప్రీతిని ర్యాగింగ్ చేయడంవల్లే ఆత్మహత్యాయత్నం చేసిందన్నారు. పోలీసులు కేసును తప్పుదోవ పట్టిస్తున్నారని, విద్యార్థి సంఘాల ఆందోళనను చల్లబర్చడానికి మెరుగైన వైద్యం పేరుతో జాప్యం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అనేక సార్లు అమ్మాయిని వేధింపులకు గురిచేశారని ప్రీతి తండ్రే చెప్పారని తెలిపారు. దీనిని చిన్న కేసుగా మార్చి నీరుగార్చే కుట్ర జరుగుతోందన్నారు. వేధింపులకు పాల్పడ్డ వారి విషయంలో ఉదారత చూపుతున్న పోలీసులు.. అమ్మాయి కుటుంబ సభ్యులపై చూపకపోవడమేంటని ప్రశ్నించారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం మనిషి ప్రాణాన్ని తేలికగా తీసిపారేస్తోందని, హైదరాబాద్‌లో కుక్కల దాడిలో చిన్న పిల్లాడు చనిపోతే కుక్కలకు మటన్ దొరకకపోవడంవల్లే అలా చేశాయని తేలికగా చెప్పడం, ఈ రెండు విషయాల్లో ఇప్పటి వరకు కేసీఆర్ స్పందించకపోవడం సిగ్గు చేటని అన్నారు.

కేసీఆర్‌ది ఐరన్ లెగ్..

'కొండగట్టు ఆలయంలో గర్భగుడి దగ్గర దొంగతనం జరగడం సిగ్గు చేటు. కేసీఆర్‌ది ఐరన్ లెగ్. ఆయన ఎక్కడ అడుగు పెడితే అక్కడ మటాష్ అవుతోంది'అని సంజయ్ అన్నారు. 'యాగాలు చేస్తే యాగశాల ఆహుతైంది. యాదాద్రికి పోతే వరదలొచ్చే. కొండగట్టుకు వస్తే దొంగతనం జరిగే. కొండగట్టుకు వెయ్యి కోట్లు రాకపోగా దొంగలొచ్చి దొంగతనం జరిగింది'అని ఎద్దేవా చేశారు. రేపో మాపో ఈ కేసును కూడా నీరుగారుస్తారని, మతిస్థిమితం లేని వ్యక్తి చేసిన పని అని అమాయకులను ఇరికించే కుట్ర చేసే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. కేసీఆర్‌ది దొంగ పూజని, ఆయన కొడుకు దేవుడినే నమ్మని నాస్తికుడు, మూర్ఖుడని అన్నారు.

దందాలకు కేరాఫ్ కేసీఆర్ కుటుంబం

లంగ దందా, దొంగ దందాలకు కేరాఫ్ కేసీఆర్ కుటుంబమని బండి సంజయ్ విమర్శించారు. 'ఒకరిది ఇసుక దందా, ఇంకొకరిది డ్రగ్స్ దందా, మరొకరిది దొంగ సారా, పత్తాల దందా..'ఈ దందాలను ప్రశ్నిస్తున్నందుకే కేంద్రం తెలంగాణకు ఏమీ చేయడం లేదని అబద్ధాలాడుతూ సెంటిమెంట్‌ను రగిల్చే యత్నం చేస్తున్నారని ధ్వజమెత్తారు. 'కేసీఆర్‌కు దమ్ముంటే తెలంగాణలో జరిగిన అభివృద్ధి, ఇచ్చిన హామీలతోపాటు కేంద్రం తెలంగాణకు ఎన్ని నిధులిచ్చిందనే అంశంపై చర్చకు సిద్ధం కావాలి'అని అన్నారు. మాజీ ఎంపీ వివేక్ వెంకటస్వామి సమావేశంలో పాల్గొన్నారు.

ప్రీతి కేసులో ట్యాక్సికాలజీ రిపోర్టు కీలకం!

- ఆమె ఆత్మహత్యాయత్నం చేసిన గదిలో మూడు రకాల ఇంజక్షన్ల వాయిల్స్
- ఆమె తీసుకున్నది ఏమిటన్నది తేలని వైనం

సాక్షి ప్రతినిధి, వరంగల్: కాకతీయ మెడికల్ కాలేజీ పీజీ విద్యార్థిని ధరావత్ ప్రీతి ఆత్మహత్యాయత్నం కేసులో పోలీసులు లోతుగా ఆరా తీస్తున్నారు. పూర్తిగా అపస్మారక స్థితికి చేరిన ఆమె.. ఏ ప్రక్రియతో, ఏం తీసుకోవడం ద్వారా చనిపోవాలనుకున్నదీ ఇంకా తేలలేదు. ఈ నెల 22న తెల్లవారుజామున 3 గంటలకు డ్యూటీ నుంచి శైలేశ్ అనే సహ విద్యార్థితో ఫోన్‌లో మాట్లాడిన ఆమె.. తర్వాత ఉదయం ఏడు గంటల సమయంలో అపస్మారక స్థితిలో కనిపించింది. సాధారణంగా డ్యూటీలో ఉండే జూనియర్ల డాక్టర్లకు అత్యవసర వైద్యానికి సంబంధించిన డ్రగ్స్ కిట్ అందుబాటులో ఉంచుతారు. ప్రీతి డ్యూటీ చేస్తూ అపస్మారక స్థితికి చేరిన గదిలో.. సక్సినైల్‌కోలైన్, మెడజోలం, పెంటనీల్ ఇంజక్షన్ వాయిల్స్ లభ్యమయ్యాయి. వీటిలో సక్సినైల్ కోలిన్ వాయిల్ నిండుగా సీల్‌తో ఉండగా.. మెడజోలం, పెంటనీల్ వాయిల్స్ సగానికిపైగా ఖాళీగా ఉన్నాయి. మరోవైపు ఆమె అంతకుముందు గూగుల్‌లో సక్సినైల్‌కోలైన్ ఇంజెక్షన్ గురించి సెర్చ్ చేసినట్టు తేలింది. దీనితో ప్రీతి ఏ మందు తీసుకుంది? ఏ విధానంలో ఆత్మహత్యకు ప్రయత్నించినదీ స్పష్టత రాలేదు. దీనితో పోలీసులు శుక్రవారం ఆమె బ్లడ్ శాంపిల్స్ సేకరించి ట్యాక్సికాలజీ పరీక్షలకు పంపారు. ఆ రిపోర్టులు వస్తే.. ఏ ఇంజక్షన్/మందు తీసుకున్నది తేలే అవకాశం ఉందని చెప్తున్నారు.

వేధింపులు నిజమే...

▶ మొదటి పేజీ తరువాయి

తనపై మెసేజ్‌లు పెట్టవద్దని సూచించింది. అంతటితో ఆ వివాదం సమసిపోకపోవడంతో.. ఈ నెల 20న విషయాన్ని తన తండ్రి నరేందర్ దృష్టికి తీసుకెళ్లింది. ఆయన ఏసీపీకి, మట్టెవాడ ఎస్సైలకు ఫిర్యాదు చేశారు. పోలీసుల సూచన మేరకు 21న ఉదయం మొదట సైఫ్‌తో, తర్వాత ప్రీతితో మెడికల్ కాలేజీ హెచ్‌ఓడీలు మాట్లాడారు. కానీ ప్రీతి అవమానభారంతోనే ఉండిపోయింది. బుధవారం తెల్లవారుజామున 3 గంటల సమయంలో శైలేశ్ అనే సహ విద్యార్థితో ప్రీతి మాట్లాడుతూ.. ''సైఫ్ వేధింపుల విషయంలో నాకు ఎవరూ సపోర్టు చేయడం లేదేం''అని అడిగింది. ఆ తర్వాత 7.30 గంటల సమయంలో ఆత్మహత్యాయత్నం చేసింది.

నిందితుడి అరెస్టు.. రిమాండ్

ప్రీతి ఆత్మహత్యాయత్నం ఘటనకు సంబంధించి నిందితుడు ఎంఏ సైఫ్‌ను మట్టెవాడ పీఎస్ పోలీసులు అరెస్ట్ చేశారు. సైఫ్ సెల్‌ఫోన్‌ను స్వాధీనం చేసుకుని పరిశీలించారు. తర్వాత వరంగల్ జిల్లా ప్రిన్సిపల్ జ్యుడిషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టులో హాజరుపర్చారు. అయితే బాధితురాలికి వరంగల్ ఎంజీఎంలో చేసిన చికిత్స రిపోర్టులు, ఆమె ఆరోగ్య స్థితిపై తాజా వైద్య నివేదికలు సమర్పించలేదంటూ.. నిందితుడిని రిమాండ్‌కు పంపేందుకు జడ్జి చాముండేశ్వరీ దేవి తొలుత తిరస్కరించారు. తర్వాత పోలీసులు ప్రీతి ఆరోగ్య పరిస్థితిపై వరంగల్ ఎంజీఎం సూపరింటెండెంట్ జారీ చేసిన పత్రికా ప్రకటనను జడ్జికి సమర్పించారు. బాధితురాలి తల్లిదండ్రుల అంగీకారంతో మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ నిమ్స్‌కు తరలించినట్టు వివరించారు. అయితే ఈ సమయంలో జడ్జికి తన వాదన వినిపిస్తానని నిందితుడు సైఫ్ కోరాడు. జడ్జి పోలీసులు, న్యాయవాదులు అందరినీ కోర్టు హాల్‌నుంచి బయటికి పంపి నిందితుడు చెప్పిన వివరాలను విని, నోట్ చేసుకున్నారు. తర్వాత 14 రోజుల జ్యుడిషియల్ రిమాండ్ విధించారు. పోలీసులు సైఫ్‌ను ఖమ్మం జైలు తరలించేందుకు ప్రయత్నించినా.. అప్పటికే రాత్రికావడంతో తాత్కాలికంగా పరకాల జైలుకు తీసుకెళ్లారు. శనివారం ఉదయం ఖమ్మం జైలుకు తరలించనున్నారు. కాగా నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ప్రీతిని మంత్రి హరీశ్ పరామర్శించారు. కుటుంబ సభ్యులను ఓదార్చారు.

డీఎంఈకి సీల్డుకవర్‌లో నివేదిక?

ఎంజీఎం ఆస్పత్రి, కేఎంసీలో జరిగిన ఘటనలపై గురు, శుక్రవారాల్లో విచారణ జరిపిన త్రిసభ్య కమిటీ.. తమ నివేదికను వైద్య విద్య డైరెక్టర్‌కు సీల్డ్ కవర్‌లో సమర్పించినట్టు తెలిసింది. ఇక ఈ ఘటనపై ప్రభుత్వ సీఎస్ శాంతికుమారి, డీజీపీ అంజనీకుమార్ శుక్రవారం ఆరా తీసినట్టు తెలిసింది.

అత్యంత విషమంగా ప్రీతి ఆరోగ్యం..

లక్డీకాపూల్ (హైదరాబాద్):మెడికల్ పీజీ విద్యార్థిని ప్రీతి ఆరోగ్య పరిస్థితి ఇంకా విషమంగానే ఉందని.. ఆమెకు ఎక్మో, సీఆర్‌ఆర్‌టీ చికిత్స అందిస్తున్నామని నిమ్స్ ఇన్‌చార్జి డైరెక్టర్ డాక్టర్ బీరప్ప తెలిపారు. ఆమె బ్రెయిన్ ఎంత చురుగ్గా ఉందో తెలుసుకునేందుకు బ్రెయిన్ మ్యాపింగ్ కూడా చేస్తున్నామని వివరించారు. మంత్రి హరీశ్‌రావు ప్రీతి ఆరోగ్యంపై నిరంతరం ఆరా తీస్తున్నారని చెప్పారు. ఇక మంత్రి సత్యవతి రాథోడ్ శుక్రవారం ప్రీతి తల్లిదండ్రులు శారద, ధరావత్ నరేందర్‌లతో మాట్లాడి ధైర్యం చెప్పారు. మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు సతీమణి ఉష ప్రీతి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

ప్రీతి ప్రశ్నించేతత్వాన్ని తట్టుకోలేక వేధింపులు: సీపీ రంగనాథ్


విలేకరులతో మాట్లాడుతున్న సీపీ రంగనాథ్

వరంగల్ క్రైం: మెడికల్ పీజీ విద్యార్థిని ప్రీతి ఆత్మహత్యాయత్నానికి సీనియర్ విద్యార్థి సైఫ్ వేధింపులే కారణమని వరంగల్ పోలీస్ కమిషనర్ ఏవీ రంగనాథ్ చెప్పారు. శుక్రవారం పోలీస్ కమిషనరేట్‌లో కేసు వివరాలను మీడియాకు వెల్లడించారు. ఈ ఘటనకు సంబంధించి కళాశాల అధ్యాపకులు, ప్రిన్సిపాల్, హెచ్‌ఓడీలతో మాట్లాడి క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టామని తెలిపారు. ప్రీతి తెలివైన అమ్మాయి అని, ఇటీవలే వైద్య విభాగానికి సంబంధించి యూపీఎస్సీ ఇంటర్వ్యూకు కూడా హాజరైందని వివరించారు. ఆమెకు ప్రశ్నించే తత్వం ఉందని.. దీనిని తట్టుకోలేకనే సీనియర్ అయిన సైఫ్ ఆమెను టార్గెట్ చేసి వేధించినట్టు ప్రాథమికంగా నిర్ధారణ అయిందని తెలిపారు. ఈ వ్యవహారంలో తనకు తోటి విద్యార్థులు సపోర్ట్ చేయడం లేదని మనస్తాపానికి గురైన ప్రీతి ఆత్మహత్యాయత్నానికి పాల్పడినట్టు తేలిందని వివరించారు. నిందితుడు సైఫ్‌కు ఎలాంటి రాజకీయ నేపథ్యం లేదని, సోషల్ మీడియాలో దీనిపై అవాస్తవాలు ప్రచారం చేస్తున్నారని పేర్కొన్నారు.


యాదాద్రి ప్రధానాలయంలో ధ్వజస్తంభానికి మొక్కుతున్న గవర్నర్

రాష్ట్ర గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ ఆకాంక్షించారు. శుక్రవారం యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామిని ఆమె దర్శించుకున్నారు. ఉదయం 9 గంటలకు ఆలయానికి చేరుకున్న గవర్నర్ ముందుగా గర్భాలయంలో స్వయంభూలకు పూజలు చేసిన అనంతరం బ్రహ్మోత్సవాల్లో భాగంగా చేపట్టిన స్వామివారి వటపత్రశాయి అలంకార సేవలో పాల్గొన్నారు.

–సాక్షి, యాదాద్రి

పూలదండపై దుష్ప్రచారం తగదు

రాజ్‌భవన్ స్పష్టీకరణ

సాక్షి, హైదరాబాద్: వరంగల్ కాకతీయ వైద్య కళాశాల పీజీ విద్యార్థిని ప్రీతిని పరామర్శించడానికి నిమ్స్‌కు వెళ్లిన గవర్నర్ వాహనంలో పూలదండ ఉండటంపై దుష్ప్రచారం తగదని రాజ్‌భవన్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొంది. గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ గురువారం పుదుచ్చేరి నుండి నేరుగా నిమ్స్‌కి వెళ్లి విద్యార్థినిని పరామర్శించారని స్పష్టం చేసింది. బాధితురాలి కుటుంబ సభ్యులను గవర్నర్ పరామర్శించి ధైర్యం చెప్పారని తెలిపింది. గవర్నర్ వేరే ప్రాంతాలకు వెళ్లి రాజ్ భవన్‌కు తిరిగి వచ్చేటప్పుడు ఖైరతాబాద్‌లోని హనుమంతుని గుడికి వెళ్లి దర్శించుకోవడం ఆనవాయితీగా మారిందని, అందుకే హనుమంతుని గుడిలో సమర్పించడానికి కారు లో పూలదండ ఉంచినట్టు వివరణ ఇచ్చింది. వైద్య విద్యార్థిని కోలుకోవాలని హనుమంతుని గుడిలో గవర్నరు ప్రార్థించారని వెల్లడించింది. రాజ్ భవన్‌కు వచ్చిన వెంటనే దీనిపై క్షుణ్ణంగా దర్యాప్తు జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని లేఖ ద్వారా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, డీజీపీని ఆదేశించారని పేర్కొంది.

ఓఎంసీకి లబ్ధి చేకూర్చేలా నిర్ణయం

సబితా ఇంద్రారెడ్డి పిటిషన్‌పై హైకోర్టులో సీబీఐ వాదన

సాక్షి, హైదరాబాద్: ఓబుళాపురం మైనింగ్ లీజుల మంజూరులో ఓఎంసీకి లబ్ధి చేకూరేలా మంత్రి సబితాఇంద్రారెడ్డి నిర్ణయం తీసుకున్నారని హైకోర్టుకు సీబీఐ నివేదించింది. రాజ్యాంగ ప్రకారం నడుచుకోవాల్సిన మంత్రి.. అధికారులు రూపొందించిన ఫైలుపై సంతకం చేశానని అనడం సరికాదన్నారు. తన డిశ్చార్జి పిటిషన్‌ను సీబీఐ కోర్టు కొట్టివేయడాన్ని సవాల్ చేస్తూ సబిత హైకోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్‌పై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఉజ్జల్ భూయాన్ శుక్రవారం మరోసారి విచారణ చేపట్టారు. సీబీఐ తరఫున న్యాయవాది నాగేంద్రన్ వాదనలు వినిపించారు. సబిత నిర్ణయంతో ఓఎంసీ ఎక్కువ మొత్తంలో ఆదాయం ఆర్జించడానికి అవకాశం ఏర్పడిందన్నారు. ప్రభుత్వానికి మాత్రం కొద్ది మొత్తం ఫీజే దక్కుతుందన్నారు. సీబీఐ కోర్టు నిర్ణయం సరైందేనని అన్నారు. సబితా ఇంద్రారెడ్డి తరపు న్యాయవాది ఉమామహేశ్వరరావు సీబీఐ వాదనలపై అభ్యంతరం వ్యక్తం చేశారు. పదుల సంఖ్యలో సాక్షులున్నారని చెబుతున్న సీబీఐ, ఒక్క సాక్షి అయినా సబితకు వ్యతిరేకంగా చెబితే వెల్లడించాలని కోరారు. అనంతరం సీజే తదుపరి విచారణను మార్చి 17కి వాయిదా వేశారు.

ట్రూఅప్ చార్జీలను అనుమతించొద్దు

▶ మొదటి పేజీ తరువాయి

నివేదిక, టారిఫ్ ప్రతిపాదనలు 2023–24తోపాటు ట్రూఅప్ చార్జీల ప్రతిపాదనలపై శుక్రవారం ఈఆర్‌సీ చైర్మన్ టి.శ్రీరంగారావు, సభ్యులు ఎండీ. మనోహర్ రాజు, బండారు కృష్ణయ్య బహిరంగ విచారణ నిర్వహించగా టీఎస్‌ఎస్పీడీసీఎల్ సీఎండీ జి.రఘుమారెడ్డి పాల్గొని వక్తలు లేవనెత్తిన అంశాలకు వివరణ ఇచ్చారు.


విచారణ నిర్వహిస్తున్న రంగారావు, మనోహర్‌రాజు, బండారు కృష్ణయ్య

ఎవరేమన్నారంటే...

● అసమర్థ విధానాలతోనే నష్టాలు...

అసమర్థ ఆర్థిక నిర్వహణ, తొందరపాటు నిర్ణయాలతోనే డిస్కంలు తీవ్ర నష్టాల్లో ఉన్నాయి. ఆ భారాన్ని ప్రజలు భరించాల్సి వస్తోంది. ఛత్తీస్‌గఢ్, సెమ్‌కాబ్ విద్యుత్ ఒప్పందాలపై తీవ్ర అభ్యంతరాలను వ్యక్తం చేసినా రాష్ట్ర ప్రభుత్వం మొండిగా ముందుకెళ్లింది. ధరల వివాదంతో ఛత్తీస్‌గఢ్ విద్యుత్ సరఫరా బంద్ కాగా, సెమ్‌కాబ్ విద్యుత్ ధర యూనిట్‌కు రూ. 8.33కి పెరిగింది. విద్యుత్ కేంద్రాల నిర్మాణ వ్యయాన్ని పెంచుకొనేందుకు వీలు కల్పిస్తూ ఈఆర్‌సీ జారీ చేసిన 'రెగ్యులేషన్ 1 ఆఫ్ 2019'ను ఉపసంహరించుకోవాలి. విద్యుత్‌రంగం ప్రైవేటీకరణ కోసమే ప్రీపెయిడ్ మీటర్లను, ఆదానీ కోసమే ఎగుమతి చేసిన బొగ్గు వినియోగాన్ని కేంద్రం తప్పనిసరి చేసింది.

– సెంటర్ ఫర్ పవర్ స్టడీస్ కన్వీనర్ ఎం.వేణుగోపాల్‌రావు

● అందరికీ విద్యుత్ చార్జీలు పెంచాలి...

ప్రతి ఇంట్లో ఒక్కో వ్యక్తి నెలకు రూ. 300 చొప్పున సెల్‌ఫోన్ బిల్లుకు, లీటర్ పెట్రోల్‌కు రూ.100 చొప్పున ఖర్చు చేస్తున్నారు. ఈ లెక్కన విద్యుత్ చార్జీలు ఎందుకు పెంచకూడదు? డిస్కంల నష్టాల నేపథ్యంలో రాష్ట్రంలో అందరికీ విద్యుత్ బిల్లులు పెంచాలి. కార్పొరేట్ బడులు, ఆస్పత్రులకు మరింత ఎక్కువగా పెంచాలి. వ్యవసాయానికి 24 గంటల విద్యుత్ సరఫరా అవసరం లేదు. విద్యుత్ టవర్ల కింద భూములు కోల్పోయిన రైతులకు ప్రభుత్వం పరిహారం చెల్లించట్లేదు. క్షేత్రస్థాయిలో లైన్‌మెన్ నుంచి ఏడీఈ వరకు అధికారులు రైతులపట్ల దురుసుగా ప్రవర్తిస్తున్నారు.

– బీజేపీ కిసాన్‌మోర్చా అధ్యక్షుడు శ్రీధర్‌రెడ్డి

● సబ్సిడీ సొమ్ము తీసుకున్నాకే డిస్కంలు ఉచిత విద్యుత్ ఇవ్వాలి

రాష్ట్ర ప్రభుత్వం నుంచి డిస్కంలు ముందుగా సబ్సిడీ నిధులు తీసుకున్న తర్వాతే వ్యవసాయం, సెలూన్లు, లాండ్రీలు, ఎస్సీ, ఎస్టీల ఇళ్లకు ఉచిత విద్యుత్ అందించాలి. నేను బతికుండగానే కొడంగల్ డివిజన్‌లోని మా హస్నాబాద్‌లో సబ్‌స్టేషన్ వస్తే సంతోషంగా చనిపోతా. లో వోల్టేజీ సమస్యతో ఆరేళ్ల నుంచి అడుగుతున్నా స్పందన లేదు.

– స్వామి జగన్నాయసంద

- ప్రైవేటు ఆస్పత్రులను ఎల్టీ–2 కమర్షియల్ కేటగిరీ నుంచి ప్రభుత్వ ఆస్పత్రులుండే ఎల్టీ–7 జనరల్ కేటగిరీకి మార్చాలని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ తరఫున డాక్టర్ సంపత్ రావు విజ్ఞప్తి చేశారు.
- ఐఐటీ హైదరాబాద్‌కు ప్రతి నెలా రూ.1.1 కోట్ల వరకు విద్యుత్ బిల్లులు వస్తున్నాయని, హెచ్‌టీ–2 కేటగిరీ నుంచి కొత్త కేటగిరీకి మార్చాలని సంస్థ తరఫున సూపరింటెండింగ్ ఇంజనీర్ రవీంద్ర బాబు విజ్ఞప్తి చేశారు.
- అదనంగా యూనిట్‌కు 66 పైసలు చెల్లించి కొనుగోలు చేస్తున్న గ్రీన్ ఎనర్జీకి సంబంధించిన సర్టిఫికెట్లను ప్రతినెలా జారీ చేయాలని ఇన్ఫోసిస్ విజ్ఞప్తి చేసింది.
- ఏఆర్‌ఆర్, టారిఫ్ ప్రతిపాదనలు సమర్పించకుండానే ట్రూఅప్ చార్జీల వసూళ్లకు డిస్కంలు అనుమతి కోరడంపై ఫెడరేషన్ ఆఫ్ తెలంగాణ చాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ అభ్యంతరం తెలిపింది.

● కరెంట్ ఫెన్సింగ్ పెట్టుకొనే వారిపై హత్యానేరం కేసులు

పంట పొలాలకు ఏర్పాటు చేసిన విద్యుత్ ఫెన్సింగ్‌తో ఇటీవల రాష్ట్రంలో ముగ్గురు వ్యక్తులు మృతి చెందారు. విద్యుత్‌తో ఫెన్సింగ్ వేసే వారిపై గతంలో అక్రమ కనెక్షన్ ఆరోపణలపై రెండేళ్లలోపు జైలుశిక్ష వర్తించే సెక్షన్ 304ఏ కింద కేసు పెట్టేవారు. కానీ ఇకపై హత్యానేరం కింద (సెక్షన్304) కేసులు నమోదు చేయాలని ఆదేశించాం.

– ఈఆర్సీ చైర్మన్ శ్రీరంగారావు

దేశ కాల పాత్రలను చూసి, తిరిగి ఉపకారం చేయనివారికి కూడా దానం చేయడం కర్తవ్యం అనే భావంతో చేసేది సాత్విక దానం.

– హైందవ ధర్మం

సాక్షి

శనివారం, ఫిబ్రవరి, 25

‘మేడిన్ ఇండియా’ బంగా!

భారత్ మూలాలున్నవారు ప్రపంచ యవనికపై తళుక్కున మెరవటం ‘అలవాటైపోయిన’ వర్తమానంలో కూడా ప్రపంచ బ్యాంకు అధ్యక్ష పదవికి ఇక్కడే పుట్టి పెరిగి పెద్ద చదువులు చదివిన అజయ్ బంగాను అమెరికా ప్రతిపాదించిందంటే అందరూ సంభ్రమాశ్చర్యాలకు లోనయ్యారు. అమెరికా ఉపాధ్యక్షురాలు కమలా హారిస్ భారతీయ మూలాలున్నవారే. కుదిరితే రిపబ్లికన్ పార్టీ తరఫున దేశాధ్యక్ష స్థానానికి పోటీ చేయాలనుకుంటున్న వివేక్ రామస్వామి సైతం ఇక్కడివారే. ఇక కోకా కోలా మొదలు అనేకానేక బహుళజాతి సంస్థలకు చాన్నాళ్లనుంచి భారతీయ సంతతికి చెందినవారు సారథ్యం వహించారు, వహిస్తున్నారు. మునుపటంత కాకపోయినా ఇప్పటికీ ప్రపంచ దేశాల ఆర్థిక వ్యవస్థల తీరుతెన్నులనూ, వాటి తలరాతలనూ నిర్దేశించటంలో ప్రపంచబ్యాంకు, ఐఎంఎఫ్‌లు కీలకపాత్ర పోషిస్తున్నాయి. వర్ధమాన దేశానికి చెందిన ఒక వ్యక్తి అలాంటి సంస్థలకు నేతృత్వం వహించటమంటే సాధారణం కాదు. ఆ రెండు సంస్థలూ ఆవిర్భవించిన నాటినుంచీ వాటిపై వస్తున్న ప్రధాన విమర్శ– ఎప్పుడూ సంపన్న దేశాల నుంచీ, ప్రధానంగా అమెరికా నుంచీ మాత్రమే వాటి సారథులను ఎన్నుకుంటున్నారు. రెండో ప్రపంచ యుద్ధానంతరం తీవ్రంగా దెబ్బతిన్న అంత ర్జాతీయ ఆర్థిక వ్యవస్థను చక్కదిద్దటం కోసం బ్రెటెన్‌వుడ్స్ సదస్సు జరగ్గా, అందులో కుదిరిన ఒప్పందం పర్యవసానంగా ప్రపంచ బ్యాంకు, ఐఎంఎఫ్‌లు ఉనికిలోకొచ్చాయి. ప్రపంచ బ్యాంకుకు ఆది నుంచీ అమెరికా పౌరులే అధ్యక్షులు. అలాగే ఐఎంఎఫ్ ఉపాధ్యక్ష పదవి కూడా ఆ దేశానిదే. ఐఎంఎఫ్ అధ్యక్ష పదవి మాత్రం యూరోపియన్ దేశాలకు చెందినవారిది. నిజానికి ఇప్పుడు అమెరికా ఎంపిక చేసిన బంగా ఇక్కడివారే అయినా, ప్రస్తుతం పూర్తి స్థాయి అమెరికా పౌరుడు. సుపరిపాలన... సంప్రదింపులు... పాలుపంచుకోవటం అనేవి ప్రపంచబ్యాంకు మూల సూత్రాలు. కానీ ఆ మూడింటిని రుణం కోసం వచ్చే వర్ధమాన దేశాధినేతలకు ప్రవచించటం తప్ప సంస్థ పాటించదన్న విమర్శ చాన్నాళ్లుగా ఉంది. అందులో 189 సభ్యదేశాలుంటాయి. సంపన్న దేశాలైన అమెరికా, యూరోప్ దేశాల పెట్టుబడులు అధికం గనుక, బ్యాంకులోని ప్రధాన భాగస్వామ్య ఆర్థిక సంస్థలన్నీ ఆ దేశాలకు సంబంధించినవే గనుక బ్యాంకు అధ్యక్ష, ఉపాధ్యక్ష పదవులు ఆ దేశాలకే సొంతం. అయితే ఎంపిక ప్రక్రియ పారదర్శకంగా ఉండాలన్న డిమాండ్ మొదటినుంచీ ఉంది. గతంలో అమెరికా నిర్ణయించినవారిలో కొందరికి ఆర్థికరంగ నేపథ్యమే లేదన్న విమర్శలు కూడా వచ్చాయి.

పర్యావరణ పరిరక్షణ ఎజెండాలోకొచ్చిన వర్తమానంలో ప్రపంచ బ్యాంకు దానిపై ప్రధానంగా దృష్టి కేంద్రీకరించాలనీ, రుణాలిచ్చే క్రమంలో అదొక షరతుగా ఉండాలనీ కొన్నేళ్లుగా ఉద్యమ కారులు కోరుతున్నారు. ఇంకా ఏడాది పదవీకాలం ఉండగానే రాబోయే జూన్‌లో పదవి నుంచి వైదొలగాలని నిర్ణయించుకున్న డేవిడ్ మల్‌పాస్ అమెరికా మాజీ అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ నామినీ. పర్యావరణంతో సహా ప్రపంచాన్ని వేధిస్తున్న కీలక అంశాల విషయంలో ట్రంప్ అభిప్రాయాలే ఆయనవి కూడా. నిరుడు సెప్టెంబర్‌లో ఒక సదస్సు సందర్భంగా శిలాజ ఇంధనాలవల్ల భూగోళానికి జరిగే ప్రమాదంపై ప్రశ్నించినప్పుడు ‘నేను శాస్త్రవేత్తను కాదు’ అని జవాబిచ్చి అందరి ఆగ్రహానికీ గురయ్యారు. నిజానికి అంతక్రితమే ప్రపంచ బ్యాంకుపై ఆర్థికరంగ నిపుణులకు ఆశలు పోయాయి. పేరులో తప్ప నిజంగా ప్రపంచానికి ప్రాతినిధ్యం వహించే, దాన్ని నడిపించే లక్షణాలు బ్యాంకుకు సన్నగిల్లాయని వారి అభిప్రాయం. దాని నిబంధనలు, అదిచ్చే రుణాలకుండే షరతులు కఠినమైనవి. రుణ మంజూరులో అలవిమాలిన జాప్యం. ఇప్పుడు ధైర్యంగా సత్వర నిర్ణయాలు తీసుకునే కెనడాకు చెందిన సీడీపీక్యూ, ఎన్‌డీబీ(గతంలో బ్రిక్స్ బ్యాంక్), ఎన్‌ఐఐఎఫ్, అమెరికాకు చెందిన ఐడీఎఫ్‌సీ వంటివి రంగంలోకొచ్చాయి. అయితే ఫలానా ప్రాజెక్టుకు లేదా సంస్థకూ ప్రపంచ బ్యాంకు అప్పిచ్చిందంటే అది భారీ ప్రాజెక్టు, అన్నివిధాలా మేలైందని అభిప్రాయపడేవారు చాలామందే ఉంటారు.

అయితే బంగాయే స్వయంగా చెప్పుకున్నట్టు ఆయన నూరుశాతం ‘మేడిన్ ఇండియా’వాడు. ప్రపంచ మార్కెట్లను శాసించే అమెరికాకు చెందిన ‘వాల్ స్ట్రీట్’నుంచి నేరుగా వస్తున్నవాడు. ఈసారి మహిళను ప్రోత్సహించదల్చుకున్నామని ప్రపంచ బ్యాంకు డైరెక్టర్ల బోర్డు ప్రకటించిన కొన్ని గంటలకే బంగా ఎంపికను ప్రకటించటం అందరినీ ఒకింత ఆశ్చర్యపోయేలా చేసింది. అయితే అందుకు కారణం ఉంది. బ్యాంకు పేదరిక నిర్మూలన లక్ష్యం నుంచి పర్యావరణ పరిరక్షణ వైపు పోవటం బ్యాంకులోని వర్ధమాన దేశాలకు నచ్చటం లేదు. ఇందువల్ల తమ అభివృద్ధి ప్రాజెక్టులు ఇబ్బందుల్లో పడతాయన్నది వాటి అభిప్రాయం. భారత్‌కు చెందిన బంగా ఈ విషయంలో అందరినీ ఒప్పిస్తారనీ, ప్రభుత్వ, ప్రైవేటు పెట్టుబడుల సమీకరణలో విజయం సాధిస్తారనీ అమెరికా విశ్వసిస్తోంది. భారత్ మార్కెట్ ఆవిర్భవించి విస్తరిస్తున్న తొలి దశలో దాన్ని చాలా దగ్గరగా చూసిన అనుభవం బంగాకు ఉన్నదని ఆ దేశం భావన. దాదాపు దశాబ్దకాలం నుంచి మాస్టర్‌కార్డ్ సారథిగా ఆ సంస్థ విస్తరణలో, దాని రెవెన్యూ పెంపులో బంగా పాత్ర ప్రధానమైనది. అదీగాక 2021లో గ్లాస్గోలో జరిగిన కాప్–26 సదస్సు సందర్భంగా కర్బన ఉద్గారాల తగ్గింపునకు కృషి చేయాలంటూ ప్రపంచ దేశాలనుద్దేశించి బహిరంగ లేఖ రాసిన డజను మంది సీఈఓల్లో ఆయనొకరు. ఇక పర్యావరణ పరిరక్షణపై ప్రధానంగా దృష్టి కేంద్రీకరించదల్చుకున్న ప్రపంచ బ్యాంకుకు బంగాను మించిన అర్హుడు మరొకరుండరని అమెరికా భావించటంలో ఆశ్చర్యమేముంది?

గ్రహం అనుగ్రహం

శ్రీ శుభకృత్‌నామ సంవత్సరం, ఉత్తరాయణం, శిశిర ఋతువు, ఫాల్గుణ మాసం, తిథి: శు.షష్ఠి తె.5.02 వరకు (తెల్లవారితే ఆదివారం), తదుపరి సప్తమి, నక్షత్రం: అశ్విని ఉ.8.08 వరకు, తదుపరి భరణి, వర్జ్యం: సా.5.48 నుండి 7.24 వరకు, దుర్ముహూర్తం: ఉ.6.25 నుండి 7.58 వరకు, అమృతఘడియలు: రా.3.31 నుండి 5.06 వరకు.

సూర్యోదయం : 6.26
సూర్యాస్తమయం : 6.01
రాహుకాలం : ఉ.9.00 నుండి 10.30 వరకు
యమగండం : ప.1.30 నుండి 3.00 వరకు

దేశ ‘కనెక్టింగ్ ఫ్యాక్టర్’ హిందుత్వం

పేరు ప్రఖ్యాతులు కావాలని ఆరెస్సెస్ పాటుపడదనీ, సమాజాన్ని సాధికారత దిశగా నడిపించడానికి కావాల్సిన శక్తియుక్తులను అందించడానికి వీలుగా వ్యక్తులను కలిపి పనిచేయించడమే ఆరెస్సెస్ లక్ష్యమనీ ఆ సంస్థ ప్రచార్ ప్రముఖ్ (మీడియా రిలేషన్స్ అండ్ కమ్యూనికేషన్స్ ఇన్‌ఛార్జ్) సునీల్ అంబేకర్ అన్నారు. ఆయన ఇంగ్లీషులో రాసిన ‘ద ఆరెస్సెస్: రోడ్‌మ్యాప్స్ ఫర్ ద 21 సెంచరీ’ పుస్తకానికి తెలుగు అనువాదం ‘ఆరెస్సెస్ ప్రణాళిక 21వ శతాబ్దం కోసం’ ఆవిష్కరణకు ఇటీవల విజయవాడ వచ్చిన సందర్భంగా ‘సాక్షి’కి ప్రత్యేకంగా ఇంటర్వ్యూ ఇచ్చారు. ముఖ్యాంశాలు ఇవీ:

ఇంటర్వ్యూ



సునీల్ అంబేకర్

ఈ పుస్తకం రాయాలన్న ఆలోచన ఎందుకొచ్చింది?

ఈ దేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా చూడాలని దేశంలో చాలామంది ఆకాంక్ష. యువతలో అది ఇంకా బలీయంగా ఉంది. నేను విశ్వవిద్యాలయాలు, ప్రముఖ విద్యాసంస్థలను సందర్శిస్తున్న సమయంలో దేశాభివృద్ధి గురించి యువత ప్రశ్నించేది. కాలక్రమంలో ప్రశ్న అడిగే తీరులో మార్పును గమనించాను. దేశ ప్రగతికి సంబంధించి యువత నుంచి ప్రతికూల ప్రశ్నలు కాకుండా సానుకూల ప్రశ్నలు రావడం మొదలైంది. దేశాన్ని అభివృద్ధి పథంలో మరింత ముందుకు ఎలా తీసుకెళ్లాలి? అని విభిన్న కోణాల నుంచి వస్తున్న ప్రశ్నలకు జవాబులు చెప్పేవాడిని. దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించడంలో సమాజంలో అందరి భాగస్వామ్యం ఉండాలి. ఈ యజ్ఞంలో భాగమైన సంఘ కార్యంలో(ఆరెస్సెస్ కార్యక్రమాల్లో) అందరికీ భాగస్వామ్యం ఉండాలని ఆరెస్సెస్ భావిస్తోంది. ఆరెస్సెస్‌ను మరింత బాగా అర్థం చేసుకోవడానికీ, సంఘ పరిచయం లేని వ్యక్తులు కూడా ఆరెస్సెస్ తీరును అవగతం చేసుకోవడానికీ పుస్తకం రాయాలన్న ప్రతిపాదన నా వద్దకు వచ్చింది. దానికి అంగీకరించాను.

ఈ పుస్తకంలో ప్రధానంగా చర్చించిన అంశాలు ఏమిటి?

1. దేశం అభివృద్ధి చెందాలని సామాన్యులు కూడా బలంగా ఆకాంక్షిస్తున్నారు. బాధ్యత తీసుకోవడానికి వారు సిద్ధంగా ఉన్నారు. సంఘం(ఆరెస్సెస్) విస్తరణకు సామాన్యుల త్యాగాలు, వారి విజయ గాథలే మూలాధారం. ఈ విషయాన్ని ప్రధానంగా చెప్పదలుచుకున్నాను. సంఘ కార్యంలో అందరి భాగస్వామ్యాన్ని అభిలషిస్తున్నాం. 2. ఈ దేశ సంస్కృతి, వారసత్వం, హిందుత్వం... మనం గర్వించాల్సిన అంశాలే తప్ప, న్యూనత చెందాల్సిన అంశాలు కాదు. సర్వమానవ హితానికి అవి అత్యంత రమణీయమైన అంశాలు. అయితే ఈ విషయాల పట్ల కొంత మందికి అనుమానాలు, అపోహలు ఉన్నాయి. వాటిని దూరం చెయ్యాలి. 3. ప్రజలంతా దేశాన్ని సరిగ్గా అర్థం చేసుకోవాలి. వర్తమానంలో దేశానికి ఉన్న శక్తి ఆధారంగా భవిష్యత్‌ను నిర్మించుకోవాలి. 4. హిందుత్వం అంటే అందరినీ కలిపేది. అందరి బాగు కోరుకోవడమే హిందుత్వం. దేశంలోని అన్ని వర్గాల ప్రజలను కలిపి ఉంచే ‘కనెక్టింగ్ ఫ్యాక్టర్’ హిందుత్వం. ఇది అందరూ అర్థం చేసుకోవాలి. దేశంలో ప్రస్తుతం ఉన్న సమస్యలు, సవాళ్లకు సమాధానం బయటి నుంచి లభించదు. మనకు మనమే పరిష్కారాలను అన్వేషించాలి. స్వాతంత్ర్య పోరాటం కూడా కేవలం ఆంగ్లేయులను వెళ్లగొట్టడం కోసమే కాకుండా, స్వపాలన, స్వదేశీ, స్వభాష... ఇలా ‘స్వ’(సొంత) సాధన లక్ష్యంగా సాగింది. ఇప్పుడు కూడా ‘స్వ’ ఆధారంగా మన ప్రణాళికలు ఉండాలి. ప్రతి నిర్ణయం స్వావలంబన సాధించే దిశగా ఉండాలి. సమాజంలోని ప్రతి ఒక్కరిని అందులో భాగస్వాములను చేయాలి. సంఘం (ఆరెస్సెస్) చెప్పేది ఇదే.



ఈ పుస్తకం ఎవరిని ఉద్దేశించి రాశారు? స్వయం సేవకులకా, స్వయం సేవకులు కావాలనుకుంటున్న వారికా? అందరికీనా?

అందరికీ ఉద్దేశించింది. ఆరెస్సెస్‌ను అర్థం చేసుకోవాలనుకొనే వారికి ఉపయుక్తం. స్వయం సేవక్‌లే కాదు, అందరూ చదవాలి. పుస్తకం చదివిన తర్వాత ఎలాంటి ఫీల్ కలిగినా ఫర్వాలేదు. ఆరెస్సెస్‌ను వ్యతిరేకించేవారైనా పుస్తకం చదవాలి.

2025 నాటికి ఆరెస్సెస్ ఏర్పాటై వందేళ్లు పూర్తవుతుంది. ఇప్పటికీ ఆరెస్సెస్ పనితీరు, అంతర్గత వ్యవహారాల గురించి ప్రజలకు పెద్దగా తెలియదు. వందేళ్ల తర్వాత అయినా ఆరెస్సెస్ అంతర్గత వ్యవహారాలు సామాన్యులకు తెలిసేలా పారదర్శకంగా పనిచేస్తుందా?

ఆరెస్సెస్ ఏర్పాటయిన తొలి రోజు నుంచి తెరిచిన పుస్తకమే. సంఘం యాజమాన్య హక్కులు ఎవరి(వ్యక్తుల) సొంతం కాదు. ఆరెస్సెస్ యాజమాన్యం ప్రజలదే. ప్రజల భాషలో చెప్పాలంటే పబ్లిక్ కంపెనీ. భారతమాత కోసం పనిచేస్తున్నామనే భావనతో ప్రతి స్వయం సేవక్ పనిచేస్తారు. సమాజాన్ని సాధికారత దిశగా నడిపించడమే ‘సంఘ’ లక్ష్యం. ఆరెస్సెస్‌ను బలోపేతం చేయడం కాదు... సమాజాన్ని, దేశాన్ని సాధికారత దిశగా నడిపించడమే లక్ష్యంగా ఆరెస్సెస్ పనిచేస్తుంది. అందుకే ఎవరైనా ఆరెస్సెస్‌లో పనిచేయడానికి ‘ఫిట్’ అవుతారు. మంచి కోసం ప్రజలతో కలిసి పనిచేస్తాడు స్వయం సేవక్. సమాజానికి ఉపయోగపడే ఏ పని చేద్దామన్న ఆసక్తి ఉన్నా, ఏ రంగంలో చేయాలనుకున్నా ఆరెస్సెస్ తోడుగా నిలుస్తుంది. ఆరెస్సెస్ ప్రయాణం తెరిచిన పుస్తకమే... అప్పుడు, ఇప్పుడు, ఎప్పుడూ!

ఇక మీద ఆరెస్సెస్ విస్తరణ మీద దృష్టి పెడతారా? సిద్ధాంతాన్ని బలోపేతం చేయడం మీద దృష్టి పెడతారా?

పేరు, ప్రఖ్యాతుల కోసం ‘ఆరెస్సెస్’ పని చేయడం లేదు. సిద్ధాంతం ఆధారంగా పనిచేసుకుంటూ ముందడుగు వేస్తుంటుంది. వ్యక్తులు, వ్యవస్థలను ‘నెట్‌వర్కింగ్’ చేయడమే సంఘం పని. సామాన్యులను సాధికారత దిశగా నడిపించడానికి నెట్‌వర్కింగ్ చేస్తుంది. మరింత ఎక్కువ మందిని కలిపి పనిచేయించడం ద్వారా సాధికారత సాధించడమే తప్ప... అది ఆరెస్సెస్ విస్తరణ కాదు. రెండో అంశం, సిద్ధాంతం గురించి అడిగారు... ఆరెస్సెస్ సిద్ధాంతం చాలా సింపుల్. అందరూ గర్వపడే విధంగా దేశాన్ని తయారు చేయడం, హిందుత్వాన్ని చూసి గర్వపడటం, ప్రపంచ మానవాళి సంక్షేమాన్ని కోరుకోవడం... ఇది కేవలం ఆరెస్సెస్ లైన్ మాత్రమే కాదు... వేల సంవత్సరాలుగా ఈ దేశ అంతరాత్మ ఇదే. దేశానికి సేవ సేయడమే ఆరెస్సెస్ సిద్ధాంతం.

యాంటీ–నేషనల్స్ అని పదాన్ని ఆరెస్సెస్ ఈ మధ్య ఎక్కువగా ఉపయోగిస్తోంది. మీ దృష్టిలో దీని నిర్వచనం ఏమిటి? స్వయం సేవక్‌లు నడిపే ప్రభుత్వాన్ని వ్యతిరేకించిన వారు ‘యాంటీ–నేషనల్స్’ అనా?

ఎంతమాత్రం కాదు. ప్రభుత్వాలను విమర్శించడం, వ్యతిరేకించడం ప్రజాస్వామ్యంలో భాగం. పార్లమెంట్‌లోనే విమర్శిస్తున్నారు కదా! వారిని యాంటీ–నేషనల్స్ అని ఎవరూ అనడం లేదు. ఆ పదంలోనే దాని అర్థం ఉంది, దేశానికి వ్యతిరేకం అని. దేశ హితాన్ని కాంక్షించని వారంతా యాంటీ–నేషనల్స్. ఇది ఆరెస్సెస్ సృష్టించిన పదం కాదు.

చరిత్రను చూసే దృష్టికోణం మారాలంటున్నారు కదా! ఎందుకు మారాలి?

దేశాన్ని చాలా శతాబ్దాల పాటు విదేశీయులు పాలించారు. వారి ఆలోచనలకు అనుగుణంగా చరిత్ర తయారయింది. వారి ప్రయోజనాల పరిరక్షణకు వీలుగా చరిత్రను రూపొందించారు. మన దేశ సంస్కృతి, సంప్రదాయాలు, మహాపురుషులు, రుషులు, సమర్థ పాలకుల చరిత్ర మరుగున పడిపోయింది. మన వారసత్వాన్ని గర్వంగా చెప్పుకొనే పరిస్థితి లేకుండా చేశారు. ఒక కుటుంబ చరిత్ర, ఒక వంశ పాలన చరిత్ర కాదు. ఈ దేశ నిర్మాణంలో గ్రామీణులు, కొండకోనల్లో నివసించేవారు, పేదలు, ధనికులు, పాలకులు... అందరి పాత్రా ఉంది. దాన్ని విస్మరించారు. ఆర్యులు వెలుపలి నుంచి వచ్చారనే సిద్ధాంతం తప్పని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కూడా చెప్పారు. విదేశీ దృష్టి కోణం మారాలి. మన దేశం దృష్టి కోణం నుంచి చరిత్రను చూడాలి. సరికొత్త కోణంలో చరిత్రను ఆవిష్కరించి ప్రజల ముందు ఉంచాలి.

– ఎం. విశ్వనాథ రెడ్డి
సాక్షి ప్రధాన ప్రతినిధి, అమరావతి

సోషల్ నెట్ వర్కింగ్ వెబ్‌సైట్లు ఫేస్‌బుక్, ట్విట్టర్‌లలో సెలబ్రిటీల ‘మనసులోని మాట’లు తాజాగా ఇలా...!



ఈ పిల్లలున్నారే...



రైల్లో ఓ చిన్న పిల్లాడు నాతో: ‘నా పేరేంటో చెప్పనా?’ నేను: ‘చెప్పు’. పిల్లాడు: ‘ఆర్తివోకే మలీ’. వాళ్లమ్మ: ‘కమల్!’ పిల్లాడు: ‘ష్‌ష్‌!’

– మిరండా కీలింగ్, లండన్ రచయిత్రి

వద్దంటే వద్దు



మా భారతీయ సిక్కులకు ఖలిస్తాన్ అక్కర్లేదు. ఏ విదేశీయుడూ తన కోరికలను మా మీద బలవంతంగా రుద్దకూడదు. ఏ విదేశీయుడూ మమ్మల్ని అపఖ్యాతి పాలు చేయకూడదు. ఖలిస్తాన్‌కు మద్దతు ఇవ్వకూడదు.

– అమృతా భిండర్, కాలమిస్ట్

ఎనిమిది గంటల ఫార్ములా



మీ జీవితాన్ని చక్కగా సమన్వయం చేసుకోవడానికి రోజును 8+8+8 గంటలుగా విభజించుకోండి. 8 గంటలు నిజాయితీగా శ్రమించడం కోసం, 8 గంటలు మంచి నిద్ర కోసం. మరో 8 గంటల్ని మూడు రకాలుగా విభజించుకోవాలి. కుటుంబం, స్నేహితులు; ఆరోగ్యం, హాబీ; సేవ, విశ్వాసం.

– ఐఫ్ సింఘాల్, ఐపీఎస్ అధికారి

గౌరవంగా పంపడానికి...



నేను చెవులకు రింగులు ఎందుకు ధరిస్తానంటే– నిజం చెప్పాలంటే, నేనొక కొత్త ప్రదేశంలో చనిపోయినప్పుడు ఇవి సరిగ్గా ఒక శవపేటికను కొనడానికి సరిపోతాయి. అందుకోసమే నావికులు ధరించేవాళ్లు, నేనూ అందుకే ధరిస్తున్నాను.

– మోర్గాన్ ఫ్రీమాన్, హాలీవుడ్ నటుడు

యథా ప్రజా...



ఇండియాలో జరిగిన ఒక గ్లోబల్ సర్వేకు జవాబిచ్చిన వారిలో 54 శాతం మంది రష్యా–ఉక్రెయిన్ ఘర్షణ ఆగిపోవాలని కోరుకున్నారు; ఒకవేళ అవసరమైతే ఉక్రెయిన్ తన భూభాగాన్ని రష్యాకు కోల్పోయినా సరే. ఆఖరికి రష్యాలో కూడా కేవలం 44 శాతం మంది మాత్రమే ఈ రకంగా స్పందించారు. నేను ఆశ్చర్యపోలేదు. అందుకే మన నాయకులు నిశ్శబ్దంగా లదాఖ్‌లోని ప్రాంతాన్ని చైనాకు అప్పగించారు.

– అజయ్ శుక్లా, కాలమిస్ట్

యుద్ధం హాబీనా?



నిజం చెప్పాలంటే, జనాలు తాము ఉక్రెయిన్ యుద్ధం మీద ‘ఆసక్తి కోల్పోయాం’ అని చెప్పడం విని విసిగిపోయాను; అదేదో హాబీ, కొత్త బొమ్మలాగా. అసౌకర్యంగా ఉన్నా సరే, ప్రత్యేకించి అసౌకర్యంగా ఉన్నప్పుడే ప్రపంచ పరిణామాలు, సమకాలీన సంఘటనల మీద శ్రద్ధ పెట్టనివారి పట్ల చరిత్ర దయగా ఉండదు.

– రిచర్డ్ ఎంజెల్, జర్నలిస్ట్

అదే పెద్దది



ఒక రెగ్యులర్ జాబ్ ఉండటంలోని లాభాలు: క్యాబిన్, ఠంచనుగా జీతం, కారు భత్యం, పని చేయడానికి ఒక టీమ్. ఫ్రీలాన్స్‌గా ఉండటంలోని లాభాలు: కొన్నిసార్లు, ఉన్నట్టుండి మధ్యలో అనిపిస్తుంది, నీకు ఇప్పుడు కాసేపు కునుకు తీయాలని అనిపిస్తే నిన్ను ఆపేవారు ఎవరూ లేరని!

– నయోమీ దత్తా, రచయిత్రి

సాక్షి ఎడిటోరియల్ పేజీకి వ్యాసాలను, అభిప్రాయాలను యూనికోడ్‌లో పంపాలి. ఎక్కడా పరిశీలనలో లేనట్టు హామీపత్రం జతచేయాలి. ఈ–మెయిల్: editpage@sakshi.com

అరుదైన జబ్బులపై నిర్లక్ష్యమేల?

సమాజం ఎన్ని విధాలుగా అభివృద్ధి సాధిస్తున్నప్పటికీ ప్రజారోగ్య రంగంలో పెను సవాళ్లు ఎదుర్కోక తప్పటం లేదు. ముఖ్యంగా వైద్య రంగంలో అభివృద్ధి సాధిస్తున్నా అంతు చిక్కని జబ్బులు, అరుదైన జబ్బులు తామరతంపరగా పెరిగిపోతూనే ఉన్నాయి. అరుదైన జబ్బులకు చాలామటుకు జన్యుపరమైన అంశాలే కారణం. మిగతా జబ్బులకు దారితీస్తున్న కారణాలేమిటో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులోకి వచ్చిన ఈ రోజుల్లో కూడా ఇతమిత్థంగా అంతుపట్టడం లేదని అభివృద్ధి చెందిన దేశాలు కూడా వాపోతున్నాయి.



ఇటీవలి నివేదిక ప్రకారం, అరుదైన జబ్బులతో బాధపడే రోగులు కచ్చితమైన రోగ నిర్ధారణ పొందడానికి సగటున... అమెరికాలో 7.6 ఏళ్లు, యునైటెడ్ కింగ్‌డమ్‌లో 5.6 ఏళ్లు పడుతోంది. ఇక మనలాంటి దేశాల్లో పరిస్థితి ఊహించవచ్చు. ప్రపంచవ్యాప్తంగా వివిధ దేశాల్లో ఇప్పటి వరకు గుర్తించిన అరుదైన వ్యాధుల సంఖ్య 7,000కు పైగానే ఉండవచ్చని అంచనా. ప్రతి ఏటా ఈ జాబితాకు మరో 200 కొత్త జబ్బులు జత కూడుతున్నాయి.

ప్రపంచవ్యాప్తంగా 30 కోట్ల మంది అరుదైన, అంతు చిక్కని వ్యాధులతో క్షణమొక యుగంగా జీవిస్తున్నారు. భారత్‌లో 8 శాతం (9 కోట్ల మంది) జనాభా అరుదైన జబ్బులతో బాధపడుతుండొచ్చని అంచనా. ఈ వ్యాధుల్లో 70 శాతం బాల్యంలోనే ప్రారంభమవుతాయని నిపుణులు చెబుతున్నారు.

ఇటువంటి వ్యాధులు చాలా వరకు తీవ్రమైనవి, దీర్ఘకాలికమైనవి కూడా. అంతేకాక ప్రాణాంతక పరిస్థితుల్లోకి రోగులను నెడుతూ ఉంటాయి. ప్రతి 1000 మందిలో ఒకరికి లేదా అంతకంటే తక్కువ సంఖ్యలో ప్రజలను పీడించే జీవితకాల వ్యాధి లేదా రుగ్మతను ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్‌ఓ) అరుదైన వ్యాధిగా నిర్వచించింది.

మన దేశంలో ఈ వ్యాధులపై చైతన్యం చాలా తక్కువగా ఉందని వైద్య నిపుణులే వాపోతున్నారు. భారత ప్రభుత్వ ఆరోగ్య–కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ 2017లో ఈ వ్యాధులపై తొలి జాతీయ విధానాన్ని ప్రకటించింది. అయితే, వివిధ రాష్ట్ర ప్రభుత్వాలు, కేంద్ర పాలిత ప్రాంతాల నుంచి సూచనలు, సలహాలు, అభ్యంతరాలు రావటంతో 2021 మార్చిలో సమగ్ర అరుదైన వ్యాధుల జాతీయ విధానానికి రూపకల్పన చేసింది.

సంఖ్యా పరంగా చూస్తే ఎక్కువ మందికి సోకే జబ్బులపైనే పరిశోధనలు జరుగుతున్నాయి. అక్కడొకరు ఇక్కడొకరు చొప్పున కొద్ది మందికి మాత్రమే పరిమితమైన అరుదైన జబ్బులపై ప్రైవేటు ఔషధ కంపెనీలు పరిశోధనలు చేయటం లేదు. పెట్టిన పెట్టుబడి తిరిగి వచ్చే పరిస్థితి ఉండదన్న భావనతోనే ఇలా జరుగుతోంది. ప్రభుత్వ రంగంలో పరిశోధనల పరిస్థితి కూడా ఇందుకు భిన్నంగా ఏమీ లేదు. ఈ నిరాదరణను తెలిపేందుకే అరుదైన జబ్బుల మందులను ఆర్ఫన్ డ్రగ్స్ (అనాథ ఔషధాలు) అంటారు. హైదరాబాద్ కేంద్రంగా ఉన్న ఔషధ పరిశ్రమలో 400 వరకు అరుదైన జబ్బులకు వాడే ఔషధాలు ఉత్పత్తవుతూ, నూటికి నూరు శాతం విదేశాలకు ఎగుమతి అవుతున్నాయని విశ్వసనీయ సమాచారం. ఈ జబ్బులకు వాడే ఔషధాలపై 7 ఏళ్ల పాటు ఎక్స్‌క్లూజివ్ హక్కులను ఇస్తూ అమెరికా ప్రభుత్వం పరిశోధనలను ప్రోత్సహిస్తుండటం విశేషం.

పరిశోధనలను ప్రోత్సహించడంతో పాటు.. సాధారణ ప్రజలకు, రోగులకు, వారి కుటుంబ సభ్యులకు, వైద్యులకు అరుదైన జబ్బుల గురించి అవగాహన కల్పించడం ముఖ్యం. ముందస్తు, కచ్చితమైన రోగ నిర్ధారణ కోసం వైద్యులకు శిక్షణ ఇవ్వటం, రోగనిర్ధారణ పద్ధతులను ప్రామాణీకరించడం, కొత్త రోగనిర్ధారణ, చికిత్సా సాధనాలను తక్షణమే అభివృద్ధి చేయడం అవసరం. మన దేశంలో వైద్యం రాష్ట్ర సబ్జెక్ట్. కాబట్టి, రాష్ట్రాలు కేంద్రంతో కలసి అరుదైన జబ్బుల నివారణ, చికిత్స, పరిశోధనలపై ప్రత్యేక శ్రద్ధతో కృషి చేయాల్సిన అవసరం ఉంది. ఈ జబ్బుల పాలైన వారి పట్ల పాలకులు మరింత ఆదరణ చూపాలి.

– పంతంగి రాంబాబు, సీనియర్ జర్నలిస్ట్


ఆశా వర్కర్ల ద్వారా ఐఓఆర్‌డీ సర్వే


డా॥ ముత్యాల రామయ్య

ఖమ్మం జిల్లా పండితాపురంలో పుట్టిన డా॥ ముత్యాల రామయ్య 50 ఏళ్ల క్రితం అమెరికా వెళ్లి యూనివర్సిటీ ఆఫ్ మిన్నెసోటలోని డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఎక్స్‌పరిమెంటల్ అండ్ క్లినికల్ ఫార్మకాలజీలో అసోసియేట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్నారు. అరుదైన జబ్బులపై ఆసక్తితో 17 ఏళ్ల క్రితం 2005లో లాభాపేక్ష లేని సంస్థగా ఇండియన్ ఆర్గనైజేషన్ ఫర్ రేర్ డిసీజెస్ (ఐఓఆర్‌డీ)ని మిత్రులతో కలసి నెలకొల్పి పరిశోధనలు చేస్తున్నారు. రోగులను గుర్తించటం కోసం ఆశా వర్కర్ల సాయంతో కామేపల్లి, తల్లాడ, ఖమ్మం రూరల్ మండలాల్లో ఇంటింటి సర్వే చేయిస్తున్నారు. ఇప్పటికి 70 మంది అరుదైన రోగుల వివరాలు తెలిశాయన్నారు. ఈ సర్వే పూర్తి చేసుకొని మార్చిలో బెర్లిన్‌లో జరిగే అంతర్జాతీయ సమావేశంలో చర్చించాలని ఆయన ఆశిస్తున్నారు. ప్రపంచవ్యాప్తంగా ఫిబ్రవరిలో అరుదైన వ్యాధులపై చైతన్య మాసోత్సవాలూ, ఫిబ్రవరి ఆఖరి రోజును అరుదైన వ్యాధుల దినోత్సవంగానూ జరుపుతున్నారు. ఈ నెల 26 ఆదివారం ఉదయం 6.30 గంటలకు హైదరాబాద్ నెక్లెస్ రోడ్డులో తెలంగాణ ప్రభుత్వం, ఐఓఆర్‌డీ తదితర సంస్థలు కలసి సైకిల్ యాత్ర, పాదయాత్ర నిర్వహించనున్నాయి.

మనసుకు పోషణ

ఇంటికి, ఒంటికి, ఇంకా మనసుకు కూడా చక్కని పోషణ అవసరం. పండుగలు, పర్వ దినాలు వచ్చినప్పుడు... ముందుగా చేసే పని ఇల్లు, పరిసరాలు శుభ్రం చేసుకోవటం, ఇంటిని అందంగా అలంకరించుకోవటం. దుమ్ము, ధూళి, మురికి వంటివి అన్నీ పోయి ఇల్లు, పరిసరాలు బాగుపడటంతోనే సగం పండుగ కళ వచ్చేస్తుంది. ఇంట్లోని దైవ మందిరాన్ని శుభ్రం చేసుకుని పువ్వులతో, ధూప, దీపాలతో అలంకరిస్తే మందిరానికి నిండు కళ వచ్చేస్తుంది. అయితే పండుగలకో, అతిథులొస్తున్నారనో మాత్రం శుభ్రం చేసుకుంటే సరిపోతుందా? ఇంటిని ప్రతి నిత్యం శుభ్రం చేయవలసిందే! అప్పుడే ఇల్లు చూడముచ్చటగా ఉంటుంది. అదే ఇంటికి పోషణ అంటే! ఇల్లు శుచిగా ఉంటే మనసూ బాగుంటుంది.



ఒంటికి అంటే శరీరానికి పోషణ అవసరం. మంచి ఆరోగ్యం కోసం... శరీరానికి శుభ్రత, మంచి పోషకాహారంతో పోషణ ఇవ్వాలి. దేహం స్వస్థతగా లేకపోతే ఏ పనీ చేయలేము. శరీరమే అన్ని పనులకూ, లక్ష్య సాధనకూ ఆధారం. దానిని జాగ్రత్తగా కాపాడుకోవలసిన బాధ్యత మనదే! శరీరాన్ని ఎంత బాగా చూసుకుంటే అంత బాగా పని చేయగలుగుతాము. ‘శరీరమాద్యం ఖలు ధర్మసాధనం’ అన్నాడు మహాకవి కాళిదాసు.

మనసుకు కూడా పోషణ అవసరం. మనసు చెడు ఆలోచనలు చేయకుండా, చెడ్డ పనులకు ప్రేరేపించకుండా, మనిషి పతనం కాకుండా ఉండటానికి మనసుకు ఎప్పుడూ సత్సాంగత్యం, మంచి ఆలోచనలనే పోషణ ఇవ్వాలి. మనసు అటూ, ఇటూ పారిపోకుండా దైవ చింతన, సద్గ్రంథ పఠనం... అనే పోషణ నిరంతరం ఇవ్వాలి. నిర్మలమైన, నిస్వార్థమైన భక్తి మనసును దైవ సన్నిధికి చేరుస్తుంది. దైవ సంబంధ ఆలోచనలు మనిషిలో విశాల దృక్పథాన్ని పెంచుతాయి. మనసు ఆహ్లాదంగా ఉంటే శరీరమూ బాగుంటుంది. మానసిక అనారోగ్యం శరీరంపై ప్రభావం చూపుతుంది. అందుకే, మనసుకు పోషణ ఉండాలి.

– డాక్టర్ చెంగల్వ రామలక్ష్మి

మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా, లేక సాక్షి బదులుగా ఇతర దినపత్రికలు వేస్తున్న యెడల టోల్ ఫ్రీ నెంబర్‌కు ఉ. 7.00 గం.ల నుండి రా. 8.00 గం.ల లోపు తెలుపగలరు. వెంటనే తగు చర్యలు తీసుకోబడును.

టోల్ ఫ్రీ నం: 1800 425 9899

క్లుప్తంగా...

పెరుగుతున్న ఉష్ణోగ్రతలు

సాక్షి, హైదరాబాద్: రాష్ట్రంలో ఇంకా చలికాలం పోనేలేదు, అప్పుడే వేసవికాలం రానే వచ్చింది. రోజురోజుకూ ఎండలు పెరుగుతున్నాయి. గరిష్ట, కనిష్ట ఉష్ణోగ్రతలు క్రమంగా అధికమవుతున్నాయి. కొన్నిచోట్ల సాధారణ ఉష్ణోగ్రతల కంటే 2, 3 డిగ్రీల సెల్సియస్ ఎక్కువగా నమోదవుతున్నట్లు వాతావరణ శాఖ చెబుతోంది. మార్చి ఒకటో తేదీ నుంచి వేసవి సీజన్ ప్రారంభం కానుంది. అయితే సీజన్ మొదటి రెండు వారాల్లో నమోదుకావాల్సిన ఉష్ణోగ్రతలు ఇప్పుడే నమోదవుతున్నట్లు వాతావరణ శాఖ అధికారులు చెబుతున్నారు.

రాష్ట్రంలోని ప్రధాన కేంద్రాల్లో నమోదైన గరిష్ట, కనిష్ట ఉష్ణోగ్రతలు (సెల్సియస్‌లో)

కేంద్రం	గరిష్టం	కనిష్టం
భద్రాచలం	38.0	22.0
మహబూబ్‌నగర్	37.0	20.5
నల్లగొండ	36.5	18.4
ఖమ్మం	36.4	20.4
నిజామాబాద్	36.4	19.1
రామగుండం	36.2	17.5
మెదక్	36.2	15.4
ఆదిలాబాద్	36.0	13.7
హనుమకొండ	35.0	19.5
హైదరాబాద్	35.0	18.9
హకీంపేట్	34.5	18.1
దుండిగల్	34.5	17.7

దోపిడీ పాలన పోవాలి

అలంపూర్: రాష్ట్రంలో దోపిడీ పాలనపోవాలని బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ అన్నారు. శుక్రవారం జోగుళాంబ గద్వాల జిల్లా అలంపూర్‌లోని బీ ఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో తొమ్మిదేళ్లగా కొనసాగుతున్న బీఆర్ఎస్ నిరంకుశ పాలనలో ప్రజల జీవితాలు ఛిద్రమయ్యాయని, విద్యార్థులు, రైతుల పరిస్థితి దయనీయంగా ఉందన్నారు. ఖదీర్‌ఖాన్ ఘటనపై బీఎస్పీ రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేపడుతోందని పేర్కొన్నారు. వరంగల్ కాకతీయ మెడికల్ కళాశాలకు చెందిన ప్రీతి అనే విద్యార్థినిది ఆత్మహత్యాయత్నం లేక హత్యాయత్నం అనేది ప్రజలకు తెలియాల్సిన అవసరం ఉందని, సీఎం కార్యాలయం ఈ ఘటనపై ఇప్పటికీ స్పందించకపోవడం దారుణమన్నారు.

పోలవరం ఉద్యమకారులపై కేసు కొట్టివేత

భద్రాచలం అర్బన్/కొత్తగూడెంటౌన్: పోలవరం ప్రాజెక్టు వ్యతిరేక ఉద్యమకారులపై పోలీసుల అభియోగాలు నిరాధారమైనవని నిర్ధారించి, వారిపై కేసు కొట్టివేస్తున్నట్లు కొత్తగూడెం జిల్లా సెషన్స్ జడ్జి నీరజ శుక్రవారం తీర్పు వెల్లడించారు. వివరాలిలా ఉన్నాయి.. భద్రాచలం ప్రాంత అస్తిత్వాన్ని కాపాడుకునేందుకు 2007 జనవరి 29న కొందరు సీపీఎం కార్యకర్తలు సబ్ కలెక్టర్ కార్యాలయ ముట్టడికి ప్రయత్నించారు. అయితే ఆ సమయంలో 144 సెక్షన్ అమల్లో ఉండడంతో వారిని పోలీసులు అడ్డుకున్నారు. దీంతో ఇరువర్గాల మధ్య ఘర్షణ తలెత్తడంతో పోలీసులు గాలిలోకి కాల్పులు జరిపారు. కాగా, ఈ ఘటనలో పోలీసులు మొత్తం 79 మందిపై కేసులు నమోదు చేశారు. తుది వాదనల తర్వాత సెషన్స్ జడ్జి కేసును కొట్టివేశారు. కాగా, 79 మందిలో ఇప్పటికే 12 మంది మృతిచెందగా, మిగిలిన 67 మందిని నిరపరాధులుగా తేల్చారు. ఈ సందర్భంగా సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు బండారు రవికుమార్ భద్రాచలంలో మాట్లాడుతూ, పోలవరం ప్రాజెక్టు నిర్మాణంలో భాగంగానే భద్రాచలం ప్రాంతం ముక్కలైందని ఆరోపించారు.

ఎమ్మెల్సీగా రహ్మత్‌బేగ్ ఎన్నిక లాంఛనమే..

సాక్షి, హైదరాబాద్: హైదరాబాద్ స్థానిక సంస్థల నియోజకవర్గ స్థానానికి దాఖలైన రెండు నామినేషన్లలో.. ఇండిపెండెంట్ అభ్యర్థి నామినేషన్‌ను తిరస్కరించారు. దీంతో ఎంఐఎం అభ్యర్థి మీర్జా రహ్మత్‌బేగ్ ఎమ్మెల్సీగా ఎన్నికైనట్లు ప్రకటించడం ఇక లాంఛనప్రాయమే. ఈ స్థానానికి మీర్జా రహ్మత్‌బేగ్, మహ్మద్ రహీంఖాన్ మాత్రమే నామినేషన్లు దాఖలు చేశారు. కానీ శుక్రవారం నామినేషన్ పత్రాలను పరిశీలించిన రిటర్నింగ్ అధికారి ప్రియాంక.. ఇండిపెండెంట్ అభ్యర్థి మహ్మద్ రహీంఖాన్ దాఖలు చేసిన నామినేషన్‌ను తిరస్కరించారు. ఆయనను బలపరిచిన వారు సంబంధిత నియోజకవర్గ ఓటర్లు కానందున తిరస్కరించినట్లు స్పష్టం చేశారు. దీంతో పోటీలో మిగిలిన మీర్జా రహ్మత్‌బేగ్‌ను ఎమ్మెల్సీగా ప్రకటించడం ఇక లాంఛనప్రాయమే అవుతుంది. బీఆర్ఎస్ మద్దతుతో ఎంఐఎం అభ్యర్థిగా ఆయన పోటీ చేయడం తెలిసిందే. కాగా, మహబూబ్‌నగర్, రంగారెడ్డి, హైదరాబాద్ నియోజకవర్గ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానానికి దాఖలైన 21 నామినేషన్లు సవ్యంగా ఉన్నట్లు రిటర్నింగ్ అధికారి ప్రియాంక పేర్కొన్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికలకు 29,720 మంది ఓటర్లు

సాక్షి, హైదరాబాద్: మహబూబ్‌నగర్, రంగారెడ్డి, హైదరాబాద్ నియోజకవర్గ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు అర్హులైన ఓటర్లు 29,720 మంది ఉన్నట్లు అధికారులు ప్రకటించారు. తుది జాబితా అనంతరం.. నామినేషన్ల గడువు ముగియడానికి పది రోజుల ముందు (ఫిబ్రవరి 13) వరకు కూడా క్లెయిమ్స్, అభ్యంతరాలకు అవకాశముండటంతో వాటి పరిశీలన తర్వాత.. మొత్తం ఓటర్లు 29,720 మంది ఉన్నట్లు స్పష్టం చేశారు.



రోడ్డుపై నుంచి పంట చేలవైపు వెళ్తున్న నాలుగు పులులు

రోడ్డుపై నాలుగు పులులు


గొల్లఘాట్ శివారులో అర్ధరాత్రి సంచారం..

తాంసి: ఆదిలాబాద్ జిల్లా భీంపూర్ మండలం గొల్లఘాట్ శివారులో పంట చేలకు వెళ్లే రహదారిపై నాలుగు పులులు సంచరిస్తూ కనిపించాయి. గ్రామం సమీపంలో పిప్పల్‌కోటి రిజర్వాయర్ నిర్మాణ పనులు కొనసాగుతున్నాయి. ఈ పనుల కోసం భీంపూర్ మండలంలోని మార్కగూడ, రాంపూర్ గ్రామాల నుంచి మట్టిని టిప్పర్లలో తరలిస్తున్నారు. ఈ క్రమంలో గురువారం అర్ధరాత్రి డ్రైవర్ సాజిద్ టిప్పర్‌లో మట్టిని తీసుకొచ్చే క్రమంలో గ్రామానికి సమీపంలో ఉన్న మట్టి రోడ్డుపై నాలుగు పులులు కనిపించాయి. వెంటనే వాహనం నిలిపివేసి వాటిని వీడియో తీశాడు. ఈ సందర్భంగా అలికిడి కావడంతో అవి పంట చేల వైపు వెళ్లాయి. పులుల సంచారంపై అటవీశాఖ అధికారులకు సమాచారం అందించగా, ఫారెస్ట్ రేంజ్ అధికారి గులాబ్‌సింగ్, సెక్షన్ అధికారి అహ్మద్‌ఖాన్ పులులు సంచరించిన ప్రదేశాలను పరిశీలించి వాటి పాదముద్రల ఆనవాళ్లను గుర్తించారు. రెండు నెలల క్రితం ఇదే ప్రాంతంలో పిల్లలతో సంచరించిన పులి మళ్లీ వచ్చినట్లుగా అధికారులు ప్రాథమికంగా నిర్ధారించారు. పులుల సంచారం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు.

ఇక సీపీఆర్‌లో విస్తృత శిక్షణ

రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ నిర్ణయం

- సడన్ కార్డియాక్ అరెస్ట్ కేసులు పెరుగుతున్న నేపథ్యం
- పోలీసులు, మున్సిపల్ కార్మికులు, 108 సిబ్బంది, ఆశాలు, ఏఎన్ఎంలు, అంగన్‌వాడీ వర్కర్లు అందరికీ శిక్షణ
- గేటెడ్ కమ్యూనిటీలు, నివాస సముదాయాలు, జిమ్‌లలో ఎంపిక చేసినవారికి కూడా..
- వచ్చే వారం నుంచే నిర్వహణకు ఏర్పాట్లు



సాక్షి, హైదరాబాద్: హైదరాబాద్‌లో అకస్మాత్తుగా గుండెపోటుకు గురైన ఒకరికి ఒక ట్రాఫిక్ పోలీసు కార్డియో పల్మనరీ రిససిటేషన్ (సీపీఆర్) చేసి అతని ప్రాణాలను కాపాడిన సంఘటన రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. దీనిపై స్పందించిన వైద్య ఆరోగ్యశాఖ మంత్రి హరీశ్‌రావు సంబంధిత ట్రాఫిక్ పోలీసును అభినందించారు. అంతేకాదు.. ఇలాంటి ఆకస్మిక గుండెపోటు సంఘటనలు పెరుగుతున్న నేపథ్యంలో బాధితుల ప్రాణాలు కాపాడటంపై దృష్టి సారించారు. వచ్చే వారం నుంచి ఫ్రంట్‌లైన్ ఉద్యోగులైన పోలీసులు, మున్సిపల్ ఉద్యోగులు, ఇతర కార్మికులకు సీపీఆర్‌లో శిక్షణ ఇస్తామని ఆయన ప్రకటించారు. అలాగే అన్ని గేటెడ్ కమ్యూనిటీలు, నివాస సముదాయాలు, జిమ్‌లలో ఎంపిక చేసినవారికి, 108 సిబ్బంది, ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలు, అంగన్‌వాడీ కార్యకర్తలు అందరికీ సీపీఆర్‌లో శిక్షణ ఇస్తామని వైద్యారోగ్య శాఖ ఉన్నతాధికారి ఒకరు తెలిపారు.

ప్రపంచవ్యాప్తంగా పెరుగుతున్న కేసులు

ప్రపంచవ్యాప్తంగా ఇటీవలి కాలంలో అకస్మాత్తుగా గుండె ఆగి (సడన్ కార్డియాక్ అరెస్ట్) చనిపోతున్న సంఘటనలు పెరిగాయని వైద్య నిపుణులు చెబుతున్నారు. దేశంలో ఏటా గుండె సంబంధిత వ్యాధులతో రెండున్నర లక్షల మంది చనిపోతున్నారు. వీటిల్లో సడన్ కార్డియాక్ అరెస్టు కేసులు కూడా ఉన్నాయి. గతంలో 40 ఏళ్లు దాటిన వారిలోనే ఇలాంటివి సంభవించేవి. కానీ ఇప్పుడు యువతీయువకుల్లోనూ సడన్ కార్డియాక్ అరెస్ట్ కేసులు పెరుగుతుండటం ఆందోళన కలిగిస్తోంది.

సీపీఆర్ అంటే..

ఎవరైనా హఠాత్తుగా ఛాతిలో నొప్పి, ఇబ్బందితో కుప్పకూలిపోతే వెంటనే సమీపంలో ఉన్నవారు రెండు చేతులతో ఛాతిపై బలంగా నొక్కాలి. అలా 20-30 సార్లు చేయాలి. తర్వాత రెండు ముక్కు రంధ్రాలు మూసి నోటిలోకి గట్టిగా గాలి ఊదాలి. ఇలా రెండుమూడు సార్లు చేయాలి. దీన్నే సీపీఆర్ అంటారు. ఇలా చేయడంపై శిక్షణ ఇవ్వాలనే ప్రభుత్వం ఇప్పుడు భావిస్తోంది. సీపీఆర్ వల్ల గుండెపై ఒత్తిడి పడుతుంది. గుండె మళ్లీ కొట్టుకునే అవకాశం ఉంటుంది. ఆ తర్వాత వెంటనే ఆస్పత్రికి తరలించడం ద్వారా ప్రాణాలు కాపాడే వీలుంటుంది.

గుండె అకస్మాత్తుగా ఎందుకు ఆగిపోతుంది?

ఊపిరితిత్తుల్లో రక్తం గడ్డకట్టడం, గుండె కొట్టుకోవడంలో సమస్యలు ఏర్పడటం, గుండె కండరం దళసరిగా ఉండటం, కుటుంబీకులకు ఈ రకమైన చరిత్ర ఉండటం, ఒత్తిడి వంటి ఏదో ఒక కారణంతో సడన్ కార్డియాక్ అరెస్ట్ ఏర్పడుతుందని వైద్యులు చెబుతున్నారు. సడన్ కార్డియాక్ అరెస్ట్‌కు గురైతే గుండె మొత్తం ఒకేసారి పని చేయడం ఆగిపోయి నిమిషాల వ్యవధిలోనే ప్రాణాలొదులుతారు. జంక్ ఫుడ్, స్థూలకాయం, ధూమపానం, మితిమీరిన మద్యపానం, మానసిక ఒత్తిడి, రక్తపోటు, మధుమేహం కారణంగా ఎలాంటి గుండె వ్యాధి లేనివారు కూడా సడన్ కార్డియాక్ అరెస్ట్ బారినపడుతున్నారు. రోజూ వ్యాయామం చేస్తే కార్డియాక్ అరెస్ట్ బారిన పడకుండా కొంతవరకు కాపాడుకునే అవకాశం ఉందని డాక్టర్లు సూచిస్తున్నారు.

సీపీఆర్‌తో ప్రాణాలు కాపాడే అవకాశం

ఎవరైనా ఆకస్మిక గుండెపోటుకు గురైనప్పుడు సమీపంలో ఉన్న వారు వెంటనే సీపీఆర్ చేస్తే గుండె తిరిగి కొట్టుకునేందుకు, తద్వారా ప్రాణాలు కాపాడేందుకు అవకాశం ఉంటుందని వైద్యులు చెబుతున్నారు. సీపీఆర్ సులభంగా చేసేందుకు వీలున్న టెక్నిక్. కానీ అదేమిటో, ఎలా చేయాలో ఏ కొద్దిమందికో తప్ప చాలామందికి తెలియకపోవడం వల్ల బాధితులు కళ్లెదుటే చనిపోతున్నా ఏమీ చేయలేని పరిస్థితి నెలకొంటోంది. బాధితుల్లో 2 నుంచి 5 శాతం మందికే మన దేశంలో సీపీఆర్ అందుతోంది. సీపీఆర్ చేస్తే ఐదుగురిలో ఒకరు బతుకుతారు. మన దేశంలో పెద్ద ఆసుపత్రుల్లో తప్ప చిన్న ఆసుపత్రుల్లోని సిబ్బందికి కూడా సీపీఆర్‌పై సరైన శిక్షణ లేకపోవడం గమనార్హం. తెలంగాణలో 933 పీహెచ్‌సీలు ఉన్నాయి. అలాగే అనేకచోట్ల సామాజిక ఆరోగ్య కేంద్రాలున్నాయి. వీటిల్లో డాక్టర్లు, నర్సులు, ఇతర వైద్య సిబ్బంది ఉన్నా చాలామంది నర్సులు, ఇతర సిబ్బందికి సీపీఆర్ చేయడం తెలియదనే విమర్శలున్నాయి. ఈ నేపథ్యంలో ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం ఎంతో ఉపకరిస్తుందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

శభాష్ రాజశేఖర్

- సీపీఆర్‌తో ఓ వ్యక్తి ప్రాణాలు కాపాడిన ట్రాఫిక్ కానిస్టేబుల్
- గుండెపోటుతో కుప్పకూలిన వెంటనే స్పందించిన వైనం
- ఆస్పత్రిలో కోలుకుంటున్న ఎల్‌బీనగర్ వాసి

హైదరాబాద్ (రాజేంద్రనగర్): రాజేంద్రనగర్ ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ కానిస్టేబుల్ రాజశేఖర్ గురువారం మధ్యాహ్నం ఆరాంఘర్ చౌరస్తాలో డ్యూటీలో నిమగ్నమై ఉన్నాడు. ఆ పక్కనే ఉన్నట్టుండి కలకలం రేగింది. అక్కడున్న వారంతా గుంపుగా ఒకచోట చేరారు. ఏం జరిగిందోనని రాజశేఖర్ అక్కడికి చేరుకున్నాడు. ఓ వ్యక్తిపై ఫుట్‌పాత్‌పై స్పృహ లేకుండా పడిపోయి ఉండటం గమనించాడు. ఆ వ్యక్తి గుండెపోటు వల్లే కుప్పకూలిపోయాడని అతనికి అర్థమయ్యింది. క్షణం కూడా ఆలస్యం చేయకుండా సీపీఆర్ (కార్డియో పల్మనరీ రిససిటేషన్) చేశాడు. దీంతో కోలుకున్న వ్యక్తిని వెంటనే 108లో ఆస్పత్రికి తరలించడంతో ప్రాణం దక్కింది. ఈ సంఘటన టీవీ చానెళ్లలో, సామాజిక మాధ్యమాల్లో వైరల్ కావడంతో ట్రాఫిక్ కానిస్టేబుల్‌పై ప్రశంసల వర్షం కురిసింది.

భార్యాపిల్లల్ని చూసి వెళుతుండగా..

బాలాజీ (45) కర్నూలు మార్కెట్ యార్డులో హమాలీగా పని చేస్తున్నాడు. అయితే ఇతని కుటుంబం హైదరాబాద్ ఎల్‌బీనగర్ సితార హోటల్ వెనుక బస్తీలో ఉంటోంది. దీంతో బాలాజీ వారానికి ఒక రోజు భార్య, ఇద్దరు పిల్లలను చూసేందుకు నగరానికి వస్తుంటాడు. గురువారం కూడా భార్యా పిల్లలను చూసి మధ్యాహ్నం కర్నూలు వెళ్లేందుకు ఆరాంఘర్ చౌరస్తాకు చేరుకున్నాడు. 3 గంటల సమయంలో ఫుట్‌పాత్‌పై నిల్చొని బస్సు కోసం ఎదురు చూస్తుండగా అకస్మాత్తుగా గుండెపోటుకు గురై ఫుట్‌పాత్‌పైనే పడిపోయాడు. అయితే రాజశేఖర్ సీపీఆర్ చేసి అతని ప్రాణాలు కాపాడాడు. అత్తాపూర్ ప్రైవేట్ ఆస్పత్రిలో ప్రాథమిక చికిత్స అనంతరం హయత్‌నగర్‌లోని మరో ఆసుపత్రికి బాలాజీని తరలించారు. ప్రస్తుతం అతని ఆరోగ్యం నిలకడగా ఉందని కుటుంబ సభ్యులు వెల్లడించారు.

ఫలితం ఇచ్చిన శిక్షణ : 2013 బ్యాచ్‌కు చెందిన పీసీ రాజశేఖర్‌కు గతంలో ట్రాఫిక్ ఇన్‌స్టిట్యూట్‌లో సీపీఆర్‌పై శిక్షణ ఇచ్చారు. గుండె నొప్పి వచ్చిన వారికి ఎలా సహాయం చేయాలో నేర్పించారు. ఇప్పుడదే శిక్షణ బాలాజీ ప్రాణాలు కాపాడింది.

అభినందనల వెల్లువ: సీపీఆర్ చేసి ఓ నిండు ప్రాణాన్ని కాపాడిన రాజశేఖర్‌ను రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు, సైబరాబాద్ సీపీ స్టీఫెన్ రవీంద్ర, చేవెళ్ల ఎంపీ రంజిత్‌రెడ్డి అభినందించారు. నగదు బహుమతి కూడా అందించారు.

జిమ్‌లో గుండెపోటు.. కానిస్టేబుల్ మృతి



విశాల్ (ఫైల్)

కంటోన్మెంట్: జిమ్‌లో వ్యాయామం చేస్తూ ఓ కానిస్టేబుల్ మృతి చెందిన ఘటన మారేడుపల్లి పోలీసు స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు వెల్లడించిన వివరాల మేరకు సికింద్రాబాద్ గ్యాస్‌మండీ ప్రాంతానికి చెందిన యంజాల విశాల్ (30) ఆసిఫ్ నగర్‌లోనే పోలీసు స్టేషన్‌లో కానిస్టేబుల్‌గా పనిచేస్తున్నాడు. ఇతను రెగ్యులర్‌గా మారేడుపల్లిలోని హెచ్2ఓ జిమ్‌లో కసరత్తు చేస్తూ ఉంటారు. ఈ క్రమంలోనే గురువారం సాయంత్రం 7.00 గంటల సమయంలో జిమ్‌కు వెళ్లాడు. వార్మప్ చేస్తున్న క్రమంలోనే జిమ్‌లోనే కుప్పకూలిపోయాడు. జిమ్ నిర్వాహకులు 108కు సమాచారం అందించి, అంబులెన్స్‌లో యశోదా ఆసుపత్రికి తరలించారు. అయితే విశాల్ అప్పటికే మృతి చెందినట్లుగా డాక్టర్లు ధ్రువీకరించారు. విశాల్ కసరత్తు చేస్తూ జిమ్‌లో కుప్పకూలిన వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. పోలీసు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

ఆర్టీసీ నష్టాలు రూ. 11,000 కోట్లు

▶ మొదటి పేజీ తరువాయి

పెరుగుతూనే ఉన్నాయి. ఈ ఎనిమిదేళ్లలో ఒక్క 2022లోనే తక్కువ నష్టాలు నమోదయ్యాయి. గత ఏడాది చివరలో డీజిల్ సెస్‌ను ప్రారంభించటం, నెల రోజుల్లోనే దాన్ని మళ్లీ పెంచటం, ఆదాయం పెంచేందుకు చేపట్టిన రకరకాల చర్యలు, ఖర్చును తగ్గించటంతో నష్టాలు బాగా తగ్గాయి. 2022 ఆర్థిక సంవత్సరంలో డిసెంబర్ నాటికి రూ.473 కోట్లు రికార్డయ్యాయి. ఇదే నష్టాల్లో అత్యుత్తమ గణాంకం కావడం గమనార్హం.

భారీ వేతన సవరణతో..

ఆర్టీసీలో 2013లో జరగాల్సిన వేతన సవరణ 2015లో జరిగింది. కార్మికులు అడిగిన దాని కంటే ఎక్కువగా ప్రభుత్వం ఏకంగా 44 శాతం ఫిట్‌మెంట్ ప్రకటించింది. భారీగా జీతాల పెంపుతో ఆర్టీసీపై సాలీనా రూ.850 కోట్ల మేర కొత్త భారం పడింది. కానీ అదనపు ఆదాయం పెంపు దిశగా అధికారులు కనీస చర్యలు కూడా తీసుకోలేదు. ప్రభుత్వం కూడా పర్యవేక్షణను పట్టించుకోకపోవటంతో నష్టాలు ఒక్కసారిగా పెరిగిపోయాయి. ఆ ఆర్థిక సంవత్సరం ఏకంగా రూ.1,150 కోట్ల నష్టం వచ్చింది. ఇది అప్పటివరకు ఆర్టీసీ చరిత్రలోనే అతిపెద్ద నష్టంగా నమోదయ్యింది.

సమ్మెతో కోలుకోని స్థితికి..

2019లో ఆర్టీసీ చరిత్రలోనే అతి పెద్ద సమ్మె జరిగింది. కార్మికులు ఏకంగా 52 రోజుల పాటు బస్సుల్ని స్తంభింపజేశారు. ఫలితంగా 2019-20లో రూ.1,002 కోట్ల నష్టాలు నమోదయ్యాయి. ఆ వెంటనే కోవిడ్ మహమ్మారి వల్ల రెండేళ్లు బస్సులు సరిగా తిరగలేదు. దీనివల్ల కూడా నష్టాలు భారీగా పెరిగిపోయాయి. అయితే ఇటీవల చేపట్టిన సంస్కరణల వల్ల ప్రస్తుతం 35 డిపోలు లాభాల్లోకి వచ్చాయి. మరో 20 డిపోలు బ్రేక్ ఈవెన్‌కు చేరువయ్యాయి. మిగతా డిపోల్లో నష్టాలు తగ్గాయి. పరిస్థితి ఇలాగే ఉంటే ఏప్రిల్ నాటికి కొత్త నష్టాలు పూర్తిగా నియంత్రణలోకి వస్తాయని అధికారులు ఆశిస్తున్నారు. కానీ పరిస్థితి అంత సులభంగా మారేలా లేదనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఇప్పటికీ ప్రత్యామ్నాయ ఆదాయం పెరగకపోవడం గమనార్హం.

ప్రభుత్వ సాయం కోసం ఎదురుచూపు...

ఇటీవల నష్టాల లెక్కలను ఆర్టీసీ ప్రభుత్వం ముందుంచింది. ఆర్టీసీకి రావాల్సిన బకాయిలు, సీసీఎస్, పీఎఫ్‌లకు చెల్లించాల్సిన మొత్తాలపై నివేదిక అందించింది. అయితే గతేడాది బడ్జెట్‌లో ఆర్టీసీకి రూ.1,500 కోట్ల మొత్తాన్ని ప్రభుత్వం ప్రతిపాదించింది. కానీ తాజా బడ్జెట్ ప్రవేశపెట్టే సమయానికి కేవలం రూ.600 కోట్లు మాత్రమే విడుదలయ్యాయి. కొత్త బడ్జెట్‌లో ఎక్కువ నిధులు వస్తాయని ఆశించినా, మళ్లీ అంతేమొత్తాన్ని ప్రతిపాదించటంతో సందిగ్ధత ఏర్పడింది.

నష్టాలు మరింత తగ్గిస్తాం

ఇటీవలి కొన్ని నిర్ణయాలతో ఆర్టీసీ నష్టాలను భారీగా తగ్గించగలిగాం. మరింత తగ్గించేందుకు చర్యలు చేపడతాం. డీజిల్ సెస్, సేఫ్టీ సెస్ లాంటివి సంస్థ ఆదాయాన్ని పెంచాయి. ఇక ప్రభుత్వం తన వంతుగా ప్రతి సంవత్సరం రూ.1,500 కోట్లు ఇస్తోంది. అయితే కేంద్రం నుంచి రావాల్సిన నిధులు ఆగిపోవటంతో కొన్ని ఇబ్బందులు ఏర్పడ్డాయి. అవి కూడా వస్తే ఆర్టీసీకి మరింత సాయం అందేది. పెద్ద సంఖ్యలో కొత్త బస్సులు రానున్నందున ఆదాయం కొంత పెరిగే వీలుంది.

– బాజిరెడ్డి గోవర్ధన్, ఆర్టీసీ చైర్మన్

ఏడాదిలోగా గగనతలంలోకి మానవసహిత రాకెట్

- ఇస్రో చైర్మన్ సోమనాథ్ వెల్లడి
- పటాన్‌చెరులో తయారు చేసిన రాకెట్ పరికరం ఇస్రోకు అందజేత



సోమనాథ్

పటాన్‌చెరు: ఆస్ట్రోనాట్స్‌తో కూడిన రాకెట్‌ను ఏడాదిలోగా గగనతలంలోకి పంపనున్నట్టు ఇస్రో చైర్మన్ సోమనాథ్ తెలిపారు. గగన్‌యాన్ మిషన్ తుదిదశకు చేరుకుందని, మానవసహిత రాకెట్ ప్రయోగాలకు ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరులోని మంజీర మిషన్ బిల్డర్స్ రూపొందించిన సిమ్యూలేటెడ్ క్రూ మాడ్యూల్(ఎస్‌సీఎం) ఫ్యాబ్రికేషన్ సెల్‌ను శుక్రవారం ఆయన వర్చువల్ విధానంలో ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ స్వదేశీ పరిజ్ఞానంతో గగన్‌యాన్ ప్రాజెక్టు పూర్తి కానుందని, ఇది సఫలం అయితే అంతర్జాతీయంగా అగ్రదేశాల సరసన భారత్ నిలబడుతుందని పేర్కొన్నారు. విక్రమ్ సారాబాయి స్పేస్ స్టేషన్ డైరెక్టర్ ఉన్ని కృష్ణన్ మాట్లాడుతూ వచ్చే ఏడాది చివరికల్లా మానవసహిత రాకెట్ ప్రయోగాలకు మార్గం సుగమమైందన్నారు. మంజీరాలో తయారు చేసిన ఆ పరికరం దేశంలోనే మొదటి ద న్నారు. రాకెట్ ప్రయోగంలో కీలకమైన రెండున్నర టన్నుల బరువు ఉండే సిమ్యులేటెడ్ క్రూ మాడ్యూల్‌కు 3 ప్యారాషూట్లు అనుసంధానిస్తారని తెలిపారు. ఆస్ట్రోనాట్స్ సురక్షితంగా సముద్రంలో దిగేలా రూపొందించామని, ఐదు ఎస్‌సీఎం స్ట్రక్చర్ షెల్ విడిభాగాలను తయారు చేయాలని మంజీర పరిశ్రమకు ఆర్డర్లు ఇచ్చామన్నారు. 2024 కల్లా రాకెట్‌లో ఆస్ట్రోనాట్స్ వెళ్లగలిగేలా లక్ష్యాన్ని నిర్దేశించుకున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఇస్రో హ్యూమన్ ఫ్లైట్ సెంటర్ డైరెక్టర్ ఉమామహేశ్వర్ వర్చువల్‌గా పాల్గొన్నారు. కాగా, మంజీర పరిశ్రమ ఎండీ సాయికుమార్ తమ పరిశ్రమలో తయారు చేసిన ఎస్‌సీఎంను ఉన్నికృష్ణన్‌కు అందించారు.

కొండగట్టు ఆలయంలో భారీచోరీ

- ఆంజనేయస్వామికి చెందిన వెండి ఆభరణాలు, వస్తువులను అపహరించిన దొంగలు
- 800 ఏళ్ల ఆలయ చరిత్రలో తొలిసారి ఇలాంటి ఘటన జరగడంపై కలకలం



వివరాలు సేకరిస్తున్న క్లూస్‌టీం



చోరీకి వచ్చిన దుండగులు (సీసీ కెమెరా దృశ్యం)

కొండగట్టు(చొప్పదండి): ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయస్వామి ఆలయంలో భారీచోరీ జరిగింది. దాదాపు 800 ఏళ్ల ఆలయ చరిత్రలోనే తొలిసారి దొంగతనం జరగడం కలకలం రేపుతోంది. పోలీసుల కథనం ప్రకారం.. జగిత్యాల జిల్లా కొండగట్టులోని ఆంజనేయస్వామి ఆలయం వెనకాల తలుపుల పట్టీలను తొలగించి, ముగ్గురు ముసుగు దొంగలు శుక్రవారం వేకువజామున 1.10 గంటల ప్రాంతంలో లోనికి ప్రవేశించారు. గర్భాలయంలోకి వెళ్లిన దొంగలు సుమారు రెండు కిలోల ఆంజనేయస్వామి వెండికిరీటం, ఆరుకిలోల వెండి మకరతోరణం, 250 గ్రాముల శ్రీరామరక్ష గొడుగులు రెండు, కిలో మకరతోరణ వెండిస్తంభం, మూడు కిలోల వెండి శఠగోపాలు 4, ఆరు కిలోల హనుమాన్ కవచం.. ఇలా మొత్తంగా 15 కిలోల వెండి ఆభరణాలను అపహరించారు. వీటి విలువ దాదాపు రూ.9 లక్షల వరకు ఉంటుందని వెల్లడించారు. అయితే, ఆలయంలోని హనుమాన్ విగ్రహంపైగల శంఖుచక్రం, బంగారు శ్రీరామ రక్షతోరణం, శ్రీలక్ష్మీఅమ్మవారి ఆలయంలోని వెండితోరణం, శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయంలోని శ్రీరామ పట్టాభిషేకం వస్తువులను దొంగలు ముట్టుకోకపోవడం పోలీసులు డాగ్‌స్క్వాడ్‌తో తనిఖీలు చేపట్టారు. సాగర్ గెస్ట్‌హౌస్ సమీపంలోకి వెళ్లిన డాగ్‌స్క్వాడ్.. హనుమాన్ కవచానికి సంబంధించిన ఓ ఫ్రేమ్‌ను గుర్తించాయి.

తెలంగాణ ప్రభుత్వం
ప్రభుత్వ హోమియో ఫార్మసీ, రామాంతపూర్, హైదరాబాద్

e-Tender No.218/S.Tenders/ GHP Hyd/ 2023, తేది: 24.02.2023, 2022-23 సంవత్సరానికి రేట్ల ఆమోదం కోసం హోమియో మెడిసిన్స్ తయారీ కోసం రా డ్రగ్స్, రా మెటీరియల్స్ మరియు కొన్ని ప్యాకింగ్ మెటీరియల్స్ కోసం షార్ట్ టర్మ్ టెండర్స్ కోరబడుచున్నవి. తదుపరి వివరాలు. http://tender.telangana.gov.inలో లభిస్తాయి. మొబైల్ నం. 9440257109, ఇ-మెయిల్: chiefsuperintendent2011@gmail.com.

సం/- చీఫ్ సూపరింటెండెంట్

DIPR RO No.3626-DP/CL/Advt/1/2022-23, Dt:24.02.2023

A.P.TOURISM DEVELOPMENT CORPORTION LTD.
5th Floor, Stalin Corporate, Industrial Estate, Autonagar, Vijayawada-07

E-TENDER NOTIFICATION

Tender Notice No. APTDC/O&M/6/2022 Dt:24.02.2023

APTDC Ltd. inviting Bids for Selection of O & M Operator for 15 properties at various Tourist locations in Andhra Pradesh. For further details visit our website www.tourism.ap.gov.in and https://www.apeprocurement.gov.in

Sd/- K.KANNA BABU, IAS, Managing Director

DIPR RO No.1587PP/CL/Advt/1/1/2021-22, Dt: 24.02.2023

తిరుమల తిరుపతి దేవస్థానములు, తిరుపతి

పని పేరు: M/s. APTS (కొనుగోలు), విజయవాడ ద్వారా TTD సెంట్రల్ హాస్పిటల్, తిరుపతి వద్ద లభించే ఇంట్రా ఆక్యులర్ లెన్సెస్ అమ్మకం. ప్రొప్ మెటీరియల్స్ తనిఖీ 27-02-2023 & 28-02-2023 నుండి ప్రారంభం అవుతుంది మరియు ఇ-వేలం గడువు తేది: 02-03-2023న మ.2.00 గం.ల నుండి సా.5.00 గం.ల వరకు. నియమ నిబంధనలతో సహా తదుపరి వివరాల కోసం దర్శించండి: https://konugolu.ap.gov.in/.

Roc No.PR4/13951/Adv.No.406/PRO/2023, Dt: 24.02.2023 ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్

తెలంగాణ ప్రభుత్వం
రహదారులు మరియు భవనముల శాఖ
సూపరింటెండింగ్ ఇంజనీర్ (R&B), హెడ్క్వార్టర్స్ సర్కిల్, ఖైరతాబాద్, హైదరాబాద్-500004

NIT No.54/T4/TS/SEHQC MLA Res-cum-Camp Offices Hyd&Sec'bad/2022. తేది:23-02-2023

పనుల పేరు మరియు సుమారు అంచనా కాంట్రాక్ట్ విలువ వివరాలు: హైదరాబాద్ & సికింద్రాబాద్ జంట నగరాలలోని గౌ॥ MLAల కోసం నివాసం కమ్ క్యాంప్ ఆఫీసుల నిర్మాణం - గోషామహల్ నియోజకవర్గం. ECV రూ. 1,77,31,654/-, బిడ్ల స్వీకరణకు ఆఖరి తేది మరియు సమయం: 06-03-2023న మ.3.30 గం. వరకు, బిడ్లను తెరచు తేది: సాంకేతిక బిడ్: 06-03-2023న సా. 4.00 గం.లు, ధర బిడ్ 09-03-2023న మ.2.00 గం.లు. తదుపరి వివరాలను 25-02-2023న మ.3.00 గం.ల నుండి https://tender.telangana.gov.inలో చూడవచ్చును.

సం/- సూపరింటెండింగ్ ఇంజనీర్

DIPR RO No. 3625-DP/CL/ADVT/1/2022-23, Dt. 24-02-2023

अखिल भारतीय आयुर्विज्ञान संस्थान, बीबीनगर
ALL INDIA INSTITUTE OF MEDICAL SCIENCES, BIBINAGAR
हैदराबाद मेट्रोपोलिटन क्षेत्र (एच एम आर), तेलंगाना – 508126, भारत
Hyderabad Metropolitan Region (HMR), Telangana-508126, India

सं./No: AIIMS/BBN/Registrar/2023/ दिनांक / Date: 24 February, 2023

NOTICE FOR PG (MD/MS) STRAY VACANCY ROUND COUNSELLING FOR JANUARY, 2023 SESSION AT AIIMS, BIBINAGAR

The tentative schedule of PG (MD/MS) stray vacancy round counseling for January, 2023 session for six vacant seats at AIIMS, Bibinagar is as follows:

Date: 27-02-2023 at Time: 9.30 am onwards

Venue: Dean (Academic) Office, 2nd Floor, AIIMS, Bibinagar.

SEATS AVAILABLE FOR STRAY VACANCY ROUND OF COUNSELING OF PG (MD/MS) COURSES AT AIIMS, BIBINAGAR

Vacant Seat Position Department wise

SL	Name of the Department	Total Vacant Seats	Category			
			UR	OBC	SC	ST
1	Anatomy	01	01	00	00	00
2	Biochemistry	01	00	01	00	00
3	CFM	01	00	00	01	00
4	FMT	01	00	01	00	00
5	Microbiology	02	01	00	00	01
	Grand Total	06	02	02	01	01

All reserved seats will be converted to General pool if no candidate of allotted category is available.

IMPORTANT

(1) All the provisionally eligible candidates (see the website: www.aiimsbibinagar.edu.in) and who are not holding any seat by allocation and wish to participate in Stray Vacancy Round of Seat Allocation are mandatorily required to submit a demand draft deposit Rs.3.00 Lakh (Rupees Three Lakhs only) in favor of "The Director, AIIMS, Bibinagar payable at Bibinagar" during stray Vacancy round of counseling.

(2) The seat allocation will be done on 27th February, 2023 and the process will be completed by 05.00 pm.

(3) For more details please visit the website: www.aiimsbibinagar.edu.in > Flash News.

Sd/-
डीन(अकादमिक)/Dean (Academic)
एम्स, बीबीनगर/AIIMS, Bibinagar

భారత ప్రభుత్వం, ఆర్థిక మంత్రిత్వ శాఖ
ఆర్థిక సేవల శాఖ
డెట్స్ రికవరీ ట్రిబ్యునల్-2 హైదరాబాద్ వద్ద
1వ అంతస్తు, త్రివేణి కాంప్లెక్స్, అబిడ్స్, హైదరాబాద్.

నోటీసు తేది: 23.02.2023

O.A.No. 2534 ఆఫ్ 2017లో
R.P. No. 1083 ఆఫ్ 2018

(CH 1) బ్యాంక్ ఆఫ్ బరోడా (ఇంతకుముందు విజయ బ్యాంక్), ఎస్‌డి రోడ్ బ్రాంచ్, సికింద్రాబాద్ ...సర్టిఫికెట్ హోల్డర్

వర్సెస్

(CD 1) షమీమ్ టూర్స్ అండ్ ట్రావెల్స్, ప్రాతినిధ్యం వహించు వారు దాని ప్రొప్రైటర్ శ్రీ మహ్మద్ జహీర్, నం.15, కళాసిపాళ్యం మెయిన్ రోడ్, బెంగళూరు.

(CD 2) శ్రీ మహ్మద్ జహీర్, బాబాజాన్ సాబ్, ప్రొప్రైటర్ మెసర్స్ షమీమ్ టూర్స్ అండ్ ట్రావెల్స్, నం.15, కళాసిపాళ్యం మెయిన్ రోడ్.

(CD 3) మెసర్స్ షమీమ్ ట్రాన్స్‌పోర్ట్, ప్రాతినిధ్యం వహించు దాని ప్రొప్రైటర్ ఖమీర్ పాషా, నం.15, కళాసిపాళ్యం మెయిన్ రోడ్.

(CD 4) శ్రీ ఖమీర్ పాషా తండ్రి మహ్మద్ జహీర్, ప్రాతినిధ్యం వహించు వారు దాని ప్రొప్రైటర్ మెసర్స్ షమీమ్ ట్రాన్స్‌పోర్ట్, నం.15, కళాసిపాళ్యం మెయిన్ రోడ్.

(CD 5) శ్రీమతి ముస్తారి బేగం భర్త మహ్మద్ జహీర్, కేరాఫ్ మెసర్స్ షమీమ్ ట్రాన్స్‌పోర్ట్, నం.15, కళాసిపాళ్యం మెయిన్ రోడ్, బెంగళూరు.

(CD 6) శ్రీ అజర్ పాషా తండ్రి మహ్మద్ జహీర్, కేరాఫ్ మెసర్స్ షమీమ్ ట్రాన్స్‌పోర్ట్, నం.15, కళాసిపాళ్యం మెయిన్ రోడ్, బెంగళూరు.

(CD 7) శ్రీ ఎల్. సేనాపతి తండ్రి జంగయ్య, నివాసం: ఇ.నం.1-3-6/1, మారుతినగర్ కాలని, కొత్తపేట, ఎల్బీనగర్, రంగారెడ్డి జిల్లా.

(CD 8) శ్రీమతి ఎల్. ఇందిర భర్త సేనాపతి, నివాసం: ఇ.నం.1-3-6/1, మారుతినగర్ కాలని, కొత్తపేట, ఎల్బీనగర్, రంగారెడ్డి జిల్లా.

(CD 9) శ్రీ ఫయాజ్ అహ్మద్ తండ్రి అబ్దుల్ వాహెబ్, నివాసం: 612, 10వ క్రాస్, విల్సన్ గార్డెన్స్, బెంగళూరు-27

(CD 10) శ్రీ సయ్యద్ మునీరుద్దీన్ తండ్రి హాజీ సయ్యద్ చౌదా, నివాసం: 11-3-6331, న్యూ మల్లేపల్లి.

(CD 11) శ్రీ మహ్మద్ జావేద్ అల్తాఫ్ తండ్రి అనీజ్, నివాసం: 36, 5వ మరియు 6వ సెంట్రల్ అనెపాళ్య, బెంగళూరు. ...సర్టిఫికెట్ డెటార్స్

O.A. 2534/2017లో MA 26/2023లో గౌరవనీయ ప్రిసైడింగ్ ఆఫీసర్ ఉత్తర్వుల మేరకు, 27.02.2023న నిర్వహించడానికి షెడ్యూల్ చేయబడిన వెబ్‌సైట్ https://drtauctiontiger.net ద్వారా O.A.No. 2534/2017లో RP No.1083/2018లో 16.01.2023 తేదీ గల వేలం అమ్మకం ప్రకటనకు సంబంధించి షెడ్యూల్ ఆస్తి (దిగువ తెలుపబడినది) యొక్క ఆన్‌లైన్ ఇ-వేలం వాయిదా వేయబడినది మరియు అది దాఖలు చేసిన MA ఫలితానికి లోబడి అదే సమయంలో 23.03.2023న నిర్వహించబడును. కాగోరు బిడ్డర్లు 20.03.2023న సా.4.30 గం.లకు లేదా ఆలోగా బయానాతో పాటు తమ దరఖాస్తులను దాఖలు చేయవలెను. 16.01.2023 తేదీ గల వేలం అమ్మకం ప్రకటన యొక్క ఇతర నియమ నిబంధనలు యథాతథంగా ఉంటాయి.

ఆస్తి స్పెసిఫికేషన్

షెడ్యూల్ 'ఏ': రంగారెడ్డి జిల్లా, ఎల్బి నగర్ మున్సిపాలిటీ, ఉప్పల్ మండలం, నాగోల్ ఓల్డ్ గ్రామం, బ్లాక్ నం.1 వద్ద గల 300 చ.గ.లు లేదా 250.00 చ.మీ.ల విస్తీర్ణం కలిగి సర్వే నం.145లోని ప్లాట్ నం.18 యావత్తు. సరిహద్దులు: ఉత్తరం: ప్లాట్ నం.19, దక్షిణం: ప్లాట్ నం.17, తూర్పు: పొరుగువారి భూమి, పశ్చిమం: 30' వెడల్పు రోడ్.

షెడ్యూల్ 'బి': రంగారెడ్డి జిల్లా, ఎల్బి నగర్ మున్సిపాలిటీ, ఉప్పల్ మండలం, కొత్తపేట్ గ్రామం వద్ద గల 202 చ.గ.లు లేదా 168.87 చ.మీ.ల విస్తీర్ణం కలిగి సర్వే నం.1లోని ప్లాట్ నం.1 యావత్తు. సరిహద్దులు: ఉత్తరం: 30' వెడల్పు రోడ్, దక్షిణం: 20' వెడల్పు రోడ్, తూర్పు: మీరా సాహెబ్ భూమి, పశ్చిమం: 30' వెడల్పు రోడ్.

సం/- (ప్రశాంత్ కుంద్రానియా)
రికవరీ ఆఫీసర్, DRT-2, హైదరాబాద్

క్లుప్తంగా...

లవ్‌ప్రీత్ సింగ్ విడుదల



అమృత్‌సర్: ఖలిస్తానీ అనుకూలవాద బోధకుడు, 'వారిస్ పంజాబ్ దే' సంస్థ చీఫ్ అమృత్‌పాల్ సింగ్ అనుచరుడు లవ్‌ప్రీత్ సింగ్ శుక్రవారం జైలు నుంచి విడుదలయ్యాడు. కిడ్నాప్ కేసులో లవ్‌ప్రీత్ అరెస్టును వ్యతిరేకిస్తూ వందలాదిగా అమృత్‌పాల్ అనుయాయులు కత్తులు, తుపాకులతో అమృత్‌సర్‌లో గురువారం చేపట్టిన భారీ ప్రదర్శన తీవ్ర ఉద్రిక్తతకు దారి తీసిన విషయం తెలిసిందే. కిడ్నాప్ సమయంలో లవ్‌ప్రీత్ అక్కడ లేరని తేలినందున అతడిని విడుదల చేయాలంటూ పోలీసులు శుక్రవారం కోర్టులో పిటిషన్ వేశారు. జడ్జి ఆదేశాల మేరకు అతన్ని అమృత్‌సర్ సెంట్రల్ జైలు నుంచి విడుదల చేశారు. జైలు వెలుపల మద్దతుదారులు ఘన స్వాగతం పలికారు. గురువారం నాటి హింసాత్మక ఘటనలపై అధికారులు ప్రత్యేక దర్యాప్తు బృందాన్నిఏర్పాటు చేశారు.

ప్రత్యేక ఎజెండా లేదు: బీబీసీ

లండన్: భారత్‌లో బీబీసీ ఏ ఎజెండాతోనూ పనిచేయడం లేదని సంస్థ చీఫ్ టిమ్ డేవీ చెప్పారు. నిష్పాక్షికంగా వార్తలందించడం మినహా తమకింకేమీ ముఖ్యం కాదన్నారు. ధైర్యంగా వ్యవహరిస్తున్నందుకు సంస్థ సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. భారత్‌లోని సిబ్బంది విధులను సురక్షితంగా, సమర్థవంతంగా కొనసాగించేందుకు బీబీసీ సహకరిస్తుందని భరోసా ఇచ్చారు. ఈ మేరకు ఆయన భారత్‌లో బీబీసీ కార్యాలయాల సిబ్బందికి ఒక మెయిల్ పంపారు. ప్రధాని మోదీ, 2002 గుజరాత్ అల్లర్లపై బీబీసీ ఇటీవల 'ఇండియా: ది మోదీ క్వశ్చన్' పేరుతో డాక్యుమెంటరీ ప్రసారం చేయడం..ఢిల్లీ, ముంబైల్లోని బీబీసీ కార్యాలయాల్లో ఆదాయ పన్ను శాఖ అధికారులు సర్వే పేరుతో రికార్డుల తనిఖీ చేపట్టిన విషయం తెలిసిందే. బీబీసీ యూకే కేంద్రంగా పనిచేస్తోంది.

నేడు భారత్‌కు షోల్జ్

న్యూఢిల్లీ: జర్మనీ చాన్స్‌లర్ ఒలాఫ్ షోల్జ్ రెండు రోజుల పర్యటనకు శనివారం భారత్ రానున్నారు. ఉదయం రాష్ట్రపతి భవన్‌లో ఆయనకు లాంఛనంగా స్వాగతం పలుకుతారు. అనంతరం ప్రధాని మోదీతో షోల్జ్ చర్చలు జరుపుతారు. ఉక్రెయిన్ సంక్షోభం, ఇండో-పసిఫిక్ పరిస్థితులతోపాటు వాణిజ్యం, నూతన సాంకేతిక పరిజ్ఞానం, క్లీన్ ఎనర్జీ రంగాల్లో ద్వైపాక్షిక సంబంధాలను బలోపేతం చేసుకునేందుకు గల అవకాశాలపై వీరు చర్చించనున్నారు.


చిన్న పార్టీల చుట్టూ...


మేఘాలయ, నాగాలాండ్ ఎన్నికల చిత్రం ● జాతీయ పార్టీల ఉనికి నామ మాత్రం ● చివరి దశకు ఎన్నికల ప్రచారం


మేఘాలయలో ప్రాంతీయ పార్టీలే జోరు మీదున్నాయి. ప్రస్తుతమున్న పార్టీలతో పాటుగా మరో రెండు పార్టీలు కొత్తగా బరిలోకొచ్చాయి. వాయిస్ ఆఫ్ ది పీపుల్స్ పార్టీ (వీపీపీ) , కేపీఎం మేఘాలయ కూడా ఎన్నికల్లో పోటీ చేస్తున్నాయి. వీపీపీ 18 సీట్లలోనూ కేఎంఎం 3 సీట్లలో మాత్రమే పోటీ పడుతున్నప్పటికీ వాటి ప్రభావం బాగా ఉంటుందన్న అంచనాలున్నాయి. ఇతర పార్టీల్లా కాకుండా ఈ రెండు పార్టీలు స్వచ్ఛమైన రాజకీయాలు, అవినీతి రహిత ప్రభుత్వాలు అనే అంశాలపై దృష్టి సారించాయి. గత ఎన్నికల్లో హంగ్ అసెంబ్లీ ఏర్పడింది. ఈ సారి కూడా ఏ పార్టీకి మెజార్టీ దక్కే అవకాశాలైతే కనిపించడం లేదు. గత ఎన్నికల్లో ముకుల్ సంగ్మా సారథ్యంలో కాంగ్రెస్ పార్టీ అత్యధికంగా 21 సీట్లు సాధించి సింగిల్ లార్జెస్ట్ పార్టీగా అవతరించినప్పటికీ 19 సీట్లలో నెగ్గిన నేషనలిస్ట్ పీపుల్స్ పార్టీ (ఎన్‌పీపీ), రెండే స్థానాలు గెలిచిన బీజేపీతో పాటు ప్రాంతీయ పార్టీలైన యూడీఎఫ్, పీడీపీ, హిల్ స్టేట్ పీపుల్స్ డెమొక్రాటిక్ పార్టీ (హెచ్ఎస్‌పీడీపీ), మరికొందరు స్వతంత్రులతో ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఆ తర్వాత కొంత కాలానికి బీజేపీ, ఎంపీపీ మధ్య విభేదాలు ముదిరాయి. బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బెర్నార్డ్ ఆర్. మారక్ గారో హిల్స్‌లో బ్రోతల్ హౌస్ నడుపుతున్నారన్న ఆరోపణలపై రాష్ట్ర పోలీసులు అరెస్ట్ చేయడం రాజకీయంగా ప్రకంపనలు సృష్టించింది. ముఖ్యమంత్రి కాన్రాడ్ సంగ్మా, మారక్ ఇరువురు తుర పట్టణానికి చెందిన వారైనప్పటికీ వారి మధ్య సయోధ్య లేదు. ఈ నేపథ్యంలో బీజేపీ ఈ సారి ఎన్నికల్లో మారక్‌కు పూర్తిగా స్వేచ్ఛనిచ్చింది. మారక్‌పై ఉన్న సానుభూతితో గారో హిల్స్‌లోని 24 అసెంబ్లీ స్థానాల్లో పాగా వేయాలని యోచిస్తోంది. సంగ్మా సర్కార్‌కు మద్దతు ఉపసంహరించాలని బీజేపీ స్థానిక నాయకులు ఒత్తిడి తెచ్చినప్పటికీ పార్టీ ఆచి తూచి అడుగులు వేస్తోంది. క్రిస్టియన్ జనాభా అధికంగా ఉన్న బీజేపీ గత ఎన్నికల్లో రెండు స్థానాలను గెలుపొంది ఇప్పుడు కనీసం డబుల్ డిజిట్‌పై దృష్టి పెట్టింది. అధికారంలో ఉన్న పార్టీలన్నీ ఎవరికి వారే పోటీ పడుతున్నట్టుగా ప్రచారాన్ని నిర్వహిస్తున్నారు. అధికార వ్యతిరేకత ఎన్‌పీపీపైనే ఉంటుందని ఇతర పార్టీలు ధీమాగా ఉన్నాయి. మరోవైపు ఎన్‌పీపీ కూడా బీజేపీ హిందుత్వ విధానాలు తమ పార్టీకి ఎదురు దెబ్బగా మారుతుందన్న ఆందోళనతోనే ఎన్నికలకు ముందు పొత్తు పెట్టుకోలేదు. గత ఎన్నికల్లో కాంగ్రెస్ అన్ని పార్టీలకు సవాల్ విసిరినా ఈసారి అంతర్గత కుమ్ములాటలతోనే ఆ పార్టీ సతమతమవుతోంది. గత ఎన్నికల్లో పార్టీలో ప్రధానంగా ఉన్న ముకుల్ సంగ్మా ఈసారి తృణమూల్ కాంగ్రెస్‌లో చేరారు. ఈశాన్య రాష్ట్రాల్లో తన అదృష్టాన్ని పరీక్షించుకోవాలనుకుంటున్న టీఎంసీ ఈ సారి బలమైన పక్షంగా మారుతుందనే అంచనాలున్నాయి. మొత్తమ్మీద ఈ ముక్కోణపు పోటీలో మేఘాలయ ఎన్నికల చిత్రం ఎలా మారుతుందో చూడాలి.



పోలింగ్ తేదీ	ఫిబ్రవరి 27
మొత్తం స్థానాలు	60
బరిలో ఉన్న పార్టీలు	11
బరిలో మొత్తం అభ్యర్థులు	375
బీజేపీ పోటీ చేస్తున్న సీట్లు	60
కాంగ్రెస్ బరిలో ఉన్న సీట్లు	60
నేషనల్ పీపుల్స్ పార్టీ	57
తృణమూల్ కాంగ్రెస్	56







నాగాలాండ్లో మొత్తం 60 నియోజకవర్గాల్లో ఎవరూ అభ్యర్థుల్ని నిలబెట్టలేని పరిస్థితులున్నాయి. ఈ రాష్ట్రంలో కూడా ప్రాంతీయ పార్టీలదే హవా. జాతీయ పార్టీల ఉనికి నామ మాత్రంగానే ఉంది. నాగాలాండ్‌లో ప్రస్తుతం నేషనల్ డెమొక్రాటిక్ ప్రోగ్రెసివ్ పార్టీ (ఎన్‌డీపీపీ) బీజేపీ కూటమి అధికారంలో ఉంది.ఎన్‌డీపీపీ 40 నియోజకవర్గాల్లో పోటీ చేస్తుంటే, బీజేపీ 19 నియోజకవర్గాల్లో బరిలో ఉంది. ఈ సారి ఎన్నికల్లో గ్రేటర్ నాగాలాండ్ డిమాండ్ ఎక్కువ ప్రభావం చూపించనుంది. ముఖ్యమంత్రి నిఫ్యూ రియోకు సామాన్య ప్రజల్లో మంచి ఆదరణ ఉంది. 2018లో జరిగిన ఎన్నికల్లో 26 స్థానాల్లో గెలిచి అతి పెద్ద పార్టీగా నాగా పీపుల్స్ ఫ్రంట్ (ఎన్‌పీఎఫ్) అవతరించినప్పటికీ , బీజేపీతో ఎప్పట్నుంచో సంబంధాలున్నా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయలేకపోయింది. ఎన్‌డీపీపీతో కలిసి అధికారంలో ఉన్న బీజేపీ నాగా శాంతి చర్చలకు అత్యంత ప్రాధాన్యం ఇచ్చింది. ఈ సారి కూడా బీజేపీ ఎన్‌డీపీపీ కలిసి పోటీ చేయనున్నాయి. ఎన్‌డీపీపీ 40 స్థానాల్లో పోటీ చేస్తూ ఉంటే బీజేపీ 20 స్థానాలకే పరిమితమైంది. గ్రేటర్ నాగాలాండ్ డిమాండ్‌ను పరిశీలిస్తామన్న హామీతో బీజేపీ అత్యధిక సీట్లలో విజయం సాధించడానికి ప్రయత్నాలు చేస్తోంది. అప్పుడే ప్రభుత్వ ఏర్పాటు సమయంలో తమ ఆధిపత్యాన్ని ప్రదర్శించవచ్చునన్న ఆశతో ఉంది. రాష్ట్ర జనాభాలో 88 శాతం క్రిస్టియన్లు ఉన్నారు. బీజేపీ అందరితోనూ రాజీపడుతూ నాగాలాండ్‌లో పట్టు బిగించాలని చూస్తోంది. క్రిస్టియన్ల ఓటు బ్యాంకుపైనే గంపెడాశలు పెట్టుకున్న కాంగ్రెస్ 23 సీట్లలో మాత్రమే పోటీకి దిగింది. గత రెండు సార్లు ఎన్నికల్ని పరిశీలిస్తే స్థానిక అంశాలపై అంతగా వ్యతిరేకత కనిపించడం లేదు. 2018లో పోటీకి దిగిన అధికార ఎమ్మెల్యేలలో 70 శాతం మంది మళ్లీ నెగ్గడం విశేషం.

పోలింగ్ తేదీ	ఫిబ్రవరి 27
మొత్తం స్థానాలు	60
ఎన్నికల్లో పోటీలో ఉన్న పార్టీలు	12
బరిలో అభ్యర్థులు	183

- సాక్షి, నేషనల్ డెస్క్

కాంగ్రెస్ ఈశాన్యప్రాంతాన్ని ఏటీఎంలా వాడుకుంది

నాగాలాండ్ ఎన్నికల ప్రచార సభలో ప్రధాని



దిమాపూర్/షిల్లాంగ్: గతంలో కాంగ్రెస్ పార్టీ ఈశాన్య ప్రాంతాన్ని ఏటీఎంలాగా వాడుకుంటే, బీజేపీ మాత్రం ఇక్కడి ఎనిమిది రాష్ట్రాలను అష్టలక్ష్ములుగా భావించి, శాంతి, అభివృద్ధి కోసం పాటుపడుతోందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. నాగాలాండ్ రాష్ట్రం దిమాపూర్ సమీపంలోని చుమౌకెడిమాలో శుక్రవారం బీజేపీ, ఎన్‌డీపీపీ సంయుక్త ఎన్నికల ర్యాలీలో మోదీ ప్రసంగించారు. నాగాలాండ్‌లో శాశ్వత శాంతి స్థాపనే లక్ష్యంగా ఎన్‌డీఏ ప్రభుత్వం పనిచేస్తోందని, సాయుధ బలగాల ప్రత్యేక అధికారాల చట్టం–1958ని పూర్తిగా రద్దు చేసిందని ఆయన తెలిపారు. 'గతంలో ఈశాన్యాన విభజన రాజకీయాలు నడిచాయి. దాన్ని మార్చేసి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాం. బీజేపీ ప్రభుత్వం మతం , ప్రాంతం ఆధారంగా వివక్ష చూపదు. కాంగ్రెస్ హయాంలో నాగాలాండ్‌లో రాజకీయ అస్థిరత నెలకొంది. ఢిల్లీ రిమోట్ పాలన సాగింది. అభివృద్ధి నిధులను సొంతానికి వాడుకున్నారు. ఢిల్లీ నుంచి దిమాపూర్‌కు వారసత్వ రాజకీయాలు నడిచాయి'' అని మండిపడ్డారు. ప్రజలను కలిపేందుకు, ఢిల్లీ–ఈశాన్య ప్రాంతం మధ్య అంతరాన్ని తగ్గించేందుకు తాము కృషి చేస్తున్నామన్నారు. సాంకేతికతను వినియోగించుకుని అవినీతిని రూపుమాపి, మౌలిక వసతులను అభివృద్ధి చేశామన్నారు.

దేశ విజయాల్లో మేఘాలయ కీలకం

మేఘాలయ రాజధాని షిల్లాంగ్‌లో కూడా మోదీ ఎన్నికల ర్యాలీలో ప్రసంగించారు. దేశం నూతన విజయ శిఖరాలను అందుకోవడంలో మేఘాలయ బలమైన సహకారం అందిస్తోందన్నారు. రాష్ట్రంలో కమల వికాసం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. బీజేపీ సారథ్యంలోని ప్రభుత్వం ఎల్లప్పుడూ ప్రజల సంక్షేమాన్నే కోరుకుంటుందని చెప్పారు. వారసత్వ రాజకీయాల నుంచి రాష్ట్రం బయటపడాల్సిన అవసరం ఉందని తెలిపారు. 'రోడ్డు, రైలు, విమాన మార్గాల అనుసంధానత లేకపోవడంతో రాష్ట్రం వెనుకబాటుకు గురైంది. అయితే, గత 9 ఏళ్లుగా కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఈశాన్య ప్రాంతంతోపాటు రాష్ట్రంలో అనేక సానుకూల మార్పులను సాధించింది'అని చెప్పారు. యువత, వ్యాపారులు, ప్రభుత్వ సిబ్బంది, ఇలా ప్రతి ఒక్కరూ మేఘాలయలో బీజేపీయే అధికారంలోకి రావాలని కోరుకుంటున్నారని ప్రధాని అన్నారు.



భేటీ సందర్భంగా ఇచ్చిన విందులో ప్రతినిధులతో మంత్రి సీతారామన్

మోయలేని రుణ భారంతో...
దేశాలే తలకిందులు

పాక్, శ్రీలంకలనుద్దేశించి మోదీ ఆందోళన

- ప్రపంచ ఆర్థికాన్ని చక్కదిద్దే బాధ్యత మీదే
- జీ20 ఆర్థిక మంత్రుల భేటీలో వ్యాఖ్యలు
- అంతర్జాతీయ సంస్థలపై నమ్మకం తగ్గింది
- రాజకీయ, భౌగోళిక ఉద్రిక్తతలు ఆందోళనకరం
- రష్యా–ఉక్రెయిన్ యుద్ధంపై పరోక్ష వ్యాఖ్యలు

బెంగళూరు: మోయలేని రుణ భారం దెబ్బకు పలు వర్ధమాన దేశాల ఆర్థిక పరిస్థితి తలకిందులవుతోందని ప్రధాని నరేంద్ర మోదీ ఆందోళన వెలిబుచ్చారు. ఇది ప్రపంచ ఆర్థిక స్థిరత్వానికి కూడా ఇది ప్రమాద సంకేతమేనన్నారు. శుక్రవారం బెంగళూరులో మొదలైన జీ20 దేశాల ఆర్థిక మంత్రులు, కేంద్ర బ్యాంకుల గవర్నర్ల రెండు రోజుల సమావేశాన్ని ఉద్దేశించి ఆయన వీడియో సందేశమిచ్చారు. మితిమీరిన అప్పులకు కరోనా కల్లోలం వంటివి శ్రీలంక దివాలా తీయడం, పాకిస్తాన్ కూడా అదే బాటన ఉండటం తెలిసిందే. ఈ నేపథ్యంలో ప్రపంచ ఆర్థిక వ్యవస్థను తిరిగి స్థిరత్వంతో కూడిన వృద్ధి బాట పట్టించడం, దానిపై విశ్వాసం పాదుగొల్పడం సంపన్న దేశాలు, అంతర్జాతీయ ఆర్థిక సంస్థల బాధ్యతేనని ఆయన హితవు పలికారు. ''ఇదంత సులభం కాదు. కానీ నిర్మాణాత్మక ప్రయత్నం జరిగి తీరాలి. అయితే కాలానుగుణంగా సంస్కరించుకుని మారడంలో అంతర్జాతీయ ఆర్థిక సంస్థలు వెనకబడటంతో వాటిపై విశ్వాసం సన్నగిల్లుతోంది. దీనిపైనా దృష్టి పెట్టాలి'' అని అభిప్రాయపడ్డారు. వాతావరణ మార్పుల విపత్తునూ సమష్టిగా ఎదుర్కోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ప్రపంచంలో పలుచోట్ల భౌగోళిక, రాజకీయ ఉద్రిక్తతలు పెచ్చరిల్లుతున్నాయని ఆందోళన వెలిబుచ్చారు. ప్రపంచంలోని పలు దేశాల్లో కనీస సౌకర్యాలకూ నోచుకోక అలమటిస్తున్న దుర్బల ప్రజానీకాన్ని ఆదుకోవడంపై మరింత దృష్టి పెట్టాలన్నారు.

ఆశాదీపంగా భారత్: కరోనా కల్లోలం దెబ్బ నుంచి కోలుకోవడానికి వర్ధమాన దేశాలు ఇంకా పోరాడుతూనే ఉన్న నేపథ్యంలో భారత ఆర్థిక వ్యవస్థ అద్భుత పనితీరు స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందని మోదీ ఆశాభావం వెలిబుచ్చారు. డిజిటల్ కరెన్సీలు, పేమెంట్లు, ప్రపంచ బ్యాంకు వంటి ఆర్థిక సంస్థల్లో సంస్కరణల ఆవశ్యకతతో పాటు కీలకమైన పర్యావరణ మార్పుల సమస్యను ఎదుర్కోవడంపై కూడా సదస్సులో చర్చించే అవకాశముంది.

వ్యవసాయ కేటాయింపులు ఐదింతలు

న్యూఢిల్లీ: దేశ వ్యవసాయ రంగ వార్షిక బడ్జెట్ కేటాయింపులు 2014తో పోలిస్తే ఐదింతలు పెరిగి రూ.1.25 లక్షల కోట్లకు చేరుకున్నాయని ప్రధాని మోదీ చెప్పారు. ప్రభుత్వం సాగు రంగం పురోగతిపై దృష్టి సారించి, వంటనూనెలు వంటి ఆహార వస్తువుల దిగుమతులను తగ్గించేందుకు కృషి చేస్తోందన్నారు. 'వ్యవసాయం–సహకారరంగం'పై పోస్ట్–బడ్జెట్ వెబినార్‌లో ఆయన మాట్లాడారు. బడ్జెట్‌లో నిర్ణయాల సమర్థ అమలుకు సలహాల నిమిత్తం కేంద్రం ఈ వెబినార్‌లను నిర్వహిస్తోంది.

సీడబ్ల్యూసీ సభ్యులకు ఎంపికే!
అధికారం ఖర్గేకు

మాజీ ప్రధానులు, అధ్యక్షులకు శాశ్వత సభ్యత్వం

- లోక్‌సభ, రాజ్యసభా పక్ష నేతలకు కూడా
- కాంగ్రెస్ స్టీరింగ్ కమిటీ ఏకగ్రీవ తీర్మానం
- రాయ్‌పూర్‌లో పార్టీ 85వ ప్లీనరీ షురూ
- ప్రమాదంలో ప్రజాస్వామ్యం, రాజ్యాంగం
- ప్రారంభోపన్యాసంలో అధ్యక్షుడు ఖర్గే
- 3 రోజులు జరగనున్న సమావేశాలు



ప్లీనరీలో సోనియాకు శాలువా కప్పుతున్న రాహుల్

నవా రాయ్‌పూర్: కాంగ్రెస్‌లో అత్యున్నత నిర్ణాయక విభాగమైన వర్కింగ్ కమిటీ (సీడబ్ల్యూసీ)కి ఎన్నిక నిర్వహించరాదని పార్టీ నిర్ణయించింది. సీడబ్ల్యూసీ సభ్యులను నామినేట్ చేయాలని కాంగ్రెస్ స్టీరింగ్ కమిటీ తీర్మానించింది. ఈ అధికారాన్ని పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేకు కట్టబెట్టాలని ఏకగ్రీవంగా నిర్ణయించింది. శుక్రవారం ఛత్తీస్‌గఢ్ రాజధాని రాయ్‌పూర్‌లో ప్రారంభమైన కాంగ్రెస్ పార్టీ 85వ ప్లీనరీ ఇందుకు వేదికగా నిలిచింది. సీడబ్ల్యూసీ సభ్యుల ఎంపిక/ఎన్నిక విధానంపై మూడు రోజుల సదస్సులో తొలి రోజు స్టీరింగ్ కమిటీ విస్తృతంగా చర్చించిందని ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్ తెలిపారు. వారిని అధ్యక్షుడే నామినేట్ చేయాలని 45 మంది సభ్యుల్లో దాదాపు అందరూ అభిప్రాయపడ్డట్టు చెప్పారు. ఈ నిర్ణయాన్ని ప్లీనరీలో ఏఐసీసీ, పీసీసీ ప్రతినిధులంతా ఏకగ్రీవంగా ఆమోదిస్తారని విశ్వాసం వెలిబుచ్చారు. కాంగ్రెస్ మాజీ ప్రధానులు, మాజీ అధ్యక్షులందరికీ ఇకపై సీడబ్ల్యూసీలో శాశ్వత సభ్యత్వం ఉండనుంది. లోక్‌సభ, రాజ్యసభల్లో కాంగ్రెస్ పక్ష నేతలు సీడబ్ల్యూసీ సభ్యులుగా కూడా వ్యవహరిస్తారు. అంతేగాక సీడబ్ల్యూసీ స్థానాల్లో 50 శాతం ఇకపై ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ, మహిళలు, మైనారిటీలు, యువతకు చెందుతాయి. వీటితో పాటు పార్టీ నియమావళికి ప్రతిపాదించిన 16 సవరణలకు స్టీరింగ్ కమిటీ ఆమోదముద్ర వేసినట్టు జైరాం ప్రకటించారు. సీడబ్ల్యూసీలో 25 మంది సభ్యులుంటారు. పార్టీ చీఫ్, పార్లమెంటరీ పార్టీ నేత పోను మిగతా 23 మందిలో 12 మందిని ఎన్నుకుంటారు. 11 మంది నామినేట్ అవుతారు. ఈ ప్రక్రియను ఏకగ్రీవంగా నిర్వహించడం కాంగ్రెస్‌లో ఆనవాయితీ. అందుకు వీలుగా నిర్ణయాధికారాన్ని అధ్యక్షునికి స్టీరింగ్ కమిటీ కట్టబెడుతూ ఉంటుంది.

సంక్షోభంలో వ్యవస్థలు: ఖర్గే

కాంగ్రెస్ 85వ ప్లీనరీ రాయ్‌పూర్‌లో అట్టహాసంగా మొదలైంది. అధ్యక్షుని హోదాలో ఖర్గే ప్రారంభోపన్యాసం చేశారు. దేశంలో ప్రజాస్వామ్యం, రాజ్యాంగం పెను ప్రమాదంలో పడ్డాయంటూ ఆందోళన వెలిబుచ్చారు. పార్లమెంటరీ వ్యవస్థలన్నీ సంక్షోభంలో చిక్కడమే గాక రాజకీయ పార్టీల కార్యకలాపాలన్నింటిపైనా రాక్షస నిఘా పెరిగిపోయిందంటూ మండిపడ్డారు. ''ఇలాంటి తరుణంలో పార్టీ ప్లీనరీ జరుపుకుంటున్నాం. గత ప్లీనరీలు పలు చరిత్రాత్మక నిర్ణయాలకు, మైలురాళ్లకు వేదికలయ్యాయి. ఈ ప్లీనరీని కూడా అలా పార్టీ చరిత్రలోనే చిరస్మరణీయంగా మలచుకుందాం'' అంటూ కాంగ్రెస్ శ్రేణులకు పిలుపునిచ్చారు. ''భారత్ జోడో యాత్ర ఉత్సాహాన్ని ముందుకు తీసుకెళ్దాం. పలు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు మనకు పెద్ద సవాలు. గొప్ప అవకాశం కూడా'' అన్నారు. అంతకుముందు ఖర్గే సారథ్యంలో స్టీరింగ్ కమిటీ భేటీలో మూడు రోజుల సమావేశాల అజెండాను ఖరారు చేశారు. తొలి రోజు సమావేశాలకు సోనియాగాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ వద్రా గైర్హాజరయ్యారు. సోనియా, రాహుల్ శుక్రవారం సాయంత్రానికి రాయ్‌పూర్ చేరుకున్నారు.

నాలుగు అంశాలపై నిర్ణయాలు

ప్లీనరీ అజెండా ఖరారుతో పాటు సీడబ్ల్యూసీ సభ్యులు ఎంపిక విధానాన్ని, పార్టీ నియమావళికి ప్రతిపాదించిన సవరణలను ఆమోదిస్తూ తొలి రోజు నిర్ణయాలు తీసుకున్నారు. వీటితో ఆరు కీలక తీర్మానాలకు ఆమోదముద్ర వేయడంపైనా ప్లీనరీలో నిర్ణయం జరగనుంది.

కాంగ్రెస్ స్టీరింగ్ కమిటీ ఆమోదించిన ముఖ్య సవరణలు...

- మండలం నుంచి రాష్ట్ర స్థాయి దాకా అన్ని పార్టీ కమిటీల్లోనూ 50 ఏళ్ల లోపువారికి 50 శాతం రిజర్వేషన్.
- ఏఐసీసీలోని అన్ని విభాగాల్లోనూ ఎస్సీ, ఎస్టీ, ఓబీసీలు, మహిళలు, మైనారిటీ, యువతకు 50 శాతం రిజర్వేషన్.

కాలిఫోర్నియాకు మంచు తుపాను, వరద ముప్పు

లాస్‌ఏంజెలెస్: అమెరికాను మంచుతుపాను అతలాకుతలం చేస్తోంది. కాలిఫోర్నియాను శనివారం మధ్యాహ్నానికి ఎన్నడూ లేనంతటి వరదలు, తీవ్ర మంచు తుపాను చుట్టుముట్టే ప్రమాదముందని వాతావరణ విభాగం హెచ్చరించింది. ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నారు. లాస్‌ఏంజెలెస్ కొండ ప్రాంతాల్లో 5 అడుగుల మేర మంచు కురియవచ్చని, గంటకు 120 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తాయని తెలిపింది. ఇళ్లకే పరిమితం కావాలని కోరింది. మంచు తుపాను ఈ వారమంతా కొనసాగుతుందని పేర్కొంది. ఒరెగాన్ నగరంలో చాలా భాగం అడుగు మేర మంచు కురిసింది. పోర్ట్‌లాండ్‌లో అకస్మాత్తుగా కురిసిన మంచుతో ట్రాఫిక్ జామైంది. కరెంటు లైన్లు తెగిపోవడంతో సరఫరా నిలిచింది. స్కూళ్లు మూత బడ్డాయి. 10 లక్షల నివాసాలు, వ్యాపార సంస్థలు చీకట్లో మగ్గాయి. మిషిగన్, ఇలినాయీ, కాలిఫోర్నియా, న్యూయార్క్, విస్కాన్సిన్‌ల్లో విద్యుత్ సరఫరాకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. దేశవ్యాప్తంగా రెండు వేలకు పైగా విమాన సర్వీసులు రద్దయ్యాయి.

వ్యాను, ట్రక్కు ఢీ: 11 మంది మృతి

రాయ్‌పూర్: ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం బలోడా బజార్–భాటాపారా జిల్లాలో శుక్రవారం పికప్ వ్యాను, ట్రక్కు ఢీకొన్న ఘోర ప్రమాదంలో 11 మంది మరణించారు. 12 మంది గాయపడ్డారు. మృతుల్లో నలుగురు చిన్నారులు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మృతుల కుటుంబాలకు రూ.6 లక్షల చొప్పున, క్షతగాత్రులకు రూ.1.5 లక్షల చొప్పున పరిహారం ప్రకటించాయి.

భారత్ పయనాన్ని ఎవరూ ఆపలేరు

ఉపరాష్ట్రపతి జగ్‌దీప్ ధన్‌ఖడ్

న్యూఢిల్లీ: వ్యవసాయం, వ్యవసాయాధారిత పరిశ్రమల కారణంగా ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో తిరుగులేని శక్తిగా భారత్ ఎదుగుతోందని, ఈ పురోగతిని ఎవరూ ఆపలేరని ఉప రాష్ట్రపతి జగ్‌దీప్ ధన్‌ఖడ్ పేర్కొన్నారు. శుక్రవారం ఆయన ఇండియన్ అగ్రికల్చర్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్(ఐఏఆర్ఐ) 61వ స్నాతకోత్సవంలో ప్రసంగించారు. 'ప్రపంచంలో ఐదో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదిగేందుకు భారత్ ఎంతో శ్రమించింది. మన ఆర్థిక వ్యవస్థకు వ్యవసాయమే వెన్నెముక. మన ఎదుగుదలను అంతా అబ్బురంగా చూస్తున్నారు'' అన్నారు.

పీరియడ్ లీవ్ విధానపర నిర్ణయం: సుప్రీం

న్యూఢిల్లీ: విద్యార్థినులకు, ఉద్యోగినులకు పీరియడ్స్ సమయంలో ప్రత్యేకంగా సెలవు మంజూరు చేసేలా రాష్ట్రాలను ఆదేశించాలన్న పిల్‌పై విచారణకు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డి.వై.చంద్రచూడ్ సారథ్యంలోని సుప్రీంకోర్టు ధర్మాసనం శుక్రవారం నిరాకరించింది. ఇది ప్రభుత్వాలు తీసుకోవాల్సిన విధానపరమైన నిర్ణయమని స్పష్టం చేసింది. పిటిషన్‌దారు కేంద్ర మహిళ, శిశు అభివృద్ధి శాఖకు ఈ మేరకు విజ్ఞప్తి చేసుకోవచ్చని సూచించింది.

పోరాట పతాకకు ఏడాది...!



రష్యా దురాక్రమణ మొదలై ఏడాది పూర్తయిన సందర్భంగా కీవ్‌లో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో జాతీయ పతాకాన్ని చేబూనిన ఉక్రెయిన్ అధ్యక్షుడు వొలొదిమిర్ జెలెన్‌స్కీ. సైనికుడు పతాకాన్ని ముద్దాడుతున్న దృశ్యం

ఉక్రెయిన్‌పై తీర్మానానికి భారత్ దూరం

ఐరాస: ఉక్రెయిన్‌లో యుద్ధానికి తక్షణం తెర పడి సమగ్ర, శాశ్వత శాంతి నెలకొనాల్సిన అవసరముందంటూ ఐక్యరాజ్యసమితి సర్వప్రతినిధి సభ గురువారం చేసిన తీర్మానానికి భారత్ దూరంగా ఉంది. తీర్మానంలోని వ్యవస్థాగతమైన పరిమితుల వల్ల ఈ నిర్ణయం తీసుకుంది. మొత్తం 193 సభ్య దేశాల్లో మరో 31 దేశాలు భారత్ బాటన నడిచాయి. తీర్మానానికి అనుకూలంగా 141 ఓట్లు, వ్యతిరేకంగా ఏడు ఓట్లు వచ్చాయి. దీనికి మద్దతివ్వాల్సిందిగా ఉక్రెయిన్‌తో పాటు అమెరికా, జర్మనీ తదితర దేశాలు భారత్‌ను కోరాయి. రష్యా, ఉక్రెయిన్ రెండింటికీ ఆమోదయోగ్యమైన పరిష్కారానికి మనం కనీసం దగ్గరగానైనా వచ్చామా అన్నది ఆలోచించాల్సిన అంశమని ఐరాసలో భారత శాశ్వత ప్రతినిధి రుచిరా కాంబోజ్ ఈ సందర్భంగా సూచించారు. ''ఇరుపక్షాలనూ భాగస్వాములను చేయని ప్రక్రియతో ఫలితముంటుందా? ప్రపంచ శాంతిభద్రతలకు ఎదురవుతున్న సవాళ్ల పరిష్కారంలో ఐరాస భద్రతా మండలి విఫలమవుతుండటం చేదు నిజం కాదా?'' అని ప్రశ్నించారు. ''ఉక్రెయిన్ పరిణామాలపై భారత్ ఎంతో ఆందోళన చెందుతోంది. సమస్యకు చర్చలే పరిష్కారమన్నదే ముందునుంచీ భారత్ వైఖరి'' అని గుర్తు చేశారు. ఉక్రెయిన్‌పై గతంలో ఐరాస చేసిన తీర్మానాలకు కూడా భారత్ దూరంగానే ఉంది.



కొట్టుకుంటూనే ఉన్నారు...

ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్ స్టాండింగ్ కమిటీ సభ్యుల ఎన్నిక సందర్భంగా శుక్రవారమూ గొడవ పడుతున్న ఆప్, బీజేపీ కౌన్సిలర్లు

సాక్షి
హైదరాబాద్
శనివారం । 25 । ఫిబ్రవరి । 2023











'బయో ఆసియా' సందడి

ఆసియాలోనే అతిపెద్ద లైఫ్‌సైన్సెస్, ఆరోగ్య రక్షణ సదస్సు 'బయో ఆసియా–2023' హెచ్ఐసీసీలో శుక్రవారం ప్రారంభమైంది. దేశ విదేశాలకు చెందిన ఫార్మా, లైఫ్‌సైన్సెస్ రంగాలకు చెందిన దిగ్గజ ప్రముఖులు హాజరయ్యారు. మంత్రి కేటీఆర్ ప్రారంభ కార్యక్రమంలో మాట్లాడారు. విదేశీ ప్రతినిధులు ప్రాంగణమంతా కలియతిరుగుతూ సందడి చేశారు. – సాక్షి, స్టాఫ్ ఫొటోగ్రాఫర్



న్యూస్‌రీల్

కుక్కల దాడిలో బాలుడి మృతిపై కేసు నమోదు

అంబర్‌పేట: అంబర్‌పేట చే నంబర్ చౌరస్తాలో ఈ నెల 19న వీధి కుక్కలు బాలునిపై దాడి చేసిన సంఘటనలో పోలీసులు కేసు నమోదు చేశారు. బాలుని తండ్రి గంగాధర్‌తో పని చేసే సహచరుడు రాజు ఫిర్యాదు మేరకు పోలీసులు174 సీఆర్‌పీసీ సెక్షన్ కింద కేసును శుక్రవారం నమోదు చేసినట్లు అడిషనల్ ఇన్‌స్పెక్టర్ హెచ్.ప్రభాకర్ తెలిపారు. చే నంబరు చౌరస్తాలోని ఓ కారు సర్వీసింగ్ సెంటర్‌లో నాలుగేళ్ల బాలుడిపై వీధి కుక్కల దాడిలో బాలుడు మృతిచెందిన విషయం విదితమే. దీనిపై పోలీసులు న్యాయ సలహా తీసుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు.

హిమాయత్‌సాగర్‌లో దూకిన మహిళ..కాపాడిన గస్తీ పోలీస్



రాజేంద్రనగర్: హిమాయత్‌సాగర్‌లో దూకిన ఓ మహిళ ప్రాణాలను పెట్రోలింగ్ వాహనంపై విధులు నిర్వహిస్తున్న హెడ్ కానిస్టేబుల్ రమేష్ కాపాడారు. శుక్రవారం రాత్రి రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని హిమాయత్ సాగర్ వద్ద చోటు చేసుకున్న ఘటన పూర్తి వివరాలు ఇలా..బాలాపూర్ ప్రాంతానికి చెందిన అనిత, రాజు భార్యాభర్తలు. వీరిది ప్రేమ వివాహం. శుక్రవారం ఉదయం భార్యతో గొడవపడిన రాజు.. అనితను కొట్టాడు. ఆ తర్వాత ఇరువురు కలిసి శంషాబాద్ రాళ్లగూడ చెన్నమ్మ హోటల్ ప్రాంతంలోని బంధువుల ఇంటికి వచ్చారు. ఇక్కడ మరోసారి గొడవపడ్డారు. దీంతో మనస్తాపానికి గురైన అనిత రాత్రి 9 గంటల సమయంలో హిమాయత్ సాగర్‌లో దూకేందుకు ప్రయత్నించగా చుట్టూ ఫెన్సింగ్ ఉండడంతో సాధ్యం కాలేదు. దీంతో సొడమ్మ గుట్ట వైపు వెళ్లి అక్కడి నుంచి సాగర్ నీళ్లలోకి దూకింది. ఇదే సమయంలో పెట్రోలింగ్ విధులు నిర్వహిస్తున్న హెడ్ కానిస్టేబుల్ రమేష్ గమనించి వెంటనే చెరువులోకి దూకి ఆమెను రక్షించి ఒడ్డుకు తీసుకు వచ్చాడు. అనంతరం ఉన్నతాధికారులకు తెలిపి వారి సూచన మేరకు రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్‌లో అప్పగించాడు. అనిత భర్త రాజును పోలీసుస్టేషన్‌కు తీసుకొచ్చి కౌన్సిలింగ్ ఇచ్చారు.

కోడ్ కూసెన్..

కంటోన్మెంట్ ఎన్నికల షెడ్యూల్ ప్రకటన



ఎన్నికల షెడ్యూల్ కోసం ఏర్పాటు చేసిన సమావేశంలో బోర్డు అధికారులు

కంటోన్మెంట్: సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు ఎన్నికల షెడ్యూల్ ఖరారు అయింది. ఈ నెల 17న కేంద్రం ఎన్నికల తేదీ ప్రకటిస్తూ గెజిట్ విడుదల చేసిన విషయం తెలిసిందే. ఈ మేరకు శుక్రవారం బోర్డు అధికారులు ప్రత్యేక బోర్డు సమావేశం ఏర్పాటు చేసి ఎన్నికల తేదీలను ఖరారు చేశారు. కేంద్రం ప్రకటించినట్లుగానే ఏప్రిల్ 30న ఉదయం 8.00 గంటల నుంచి సాయంత్రం 5.00 గంటల వరకు ఎన్నికలు నిర్వహించనున్నారు. తదనుగుణంగా ఓటరు జాబితా ప్రకటన, కొత్త ఓటర్ల నమోదుకు అవకాశం, నామినేషన్ల స్వీకరణ, ఉప సంహరణ, గుర్తుల కేటాయింపు తదితర తేదీలను బోర్డు అధికారులు ప్రకటించారు. బోర్డు అధ్యక్షుడు బ్రిగేడియర్ సోమశంకర్ ఆధ్వర్యంలో జరిగిన బోర్డు సమావేశంలో సీఈఓ మధుకర్ నాయక్, సివిలియన్ నామినేటెడ్ సభ్యుడు రామకృష్ణ పాల్గొన్నారు.

పార్టీల ప్రమేయం లేదు..

- సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఎన్నికలకు సంబంధించి ఎన్నికల సంఘంతో సంబంధం లేకుండానే ప్రత్యేక ఓటరు జాబితాను రూపొందిస్తారు.
- ది కంటోన్మెంట్ ఎలక్టోరల్ రూల్స్–2007కు అనుగుణంగా రూపొందించిన ఓటరు జాబితాలో ఫొటోలు ఉండవు, కేవలం ఓటర్ల పేరు, చిరునామా మాత్రమే ఉంటాయి.
- అయితే ఎన్నికల సంఘం గుర్తించిన ప్రామాణిక గుర్తింపు కార్డులలో ఏదో ఒకటి ఉంటేనే ఓటింగ్‌కు అనుమతిస్తారు.
- రాజకీయ పార్టీల ప్రమేయం లేకుండా నిర్వహించే ఈ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులకు, బోర్డు అధికారులు సూచించిన 70 గుర్తుల జాబితా నుంచి గుర్తు కేటాయిస్తారు.

వార్డుల రిజర్వేషన్లు ఇలా..

ది కంటోన్మెంట్స్ యాక్ట్ 2006 అమల్లోకి వచ్చాక, ది కంటోన్మెంట్ ఎలక్టోరల్ రూల్స్ –2007 ఆధారంగా సికింద్రాబాద్ కంటోన్మెంట్‌ను 2008లోనే ఎనిమిది వార్డులుగా విభజించారు.

- 2008 ఎన్నికల్లో తొలిసారిగా మహిళా రిజర్వేషన్‌లు అమలు చేశారు. అప్పట్లో 1, 5, 6 వార్డులు మహిళలకు, 8 వార్డు ఎస్సీ జనరల్ కేటగిరీగా రిజర్వేషన్‌లు అమలు చేశారు.
- మళ్లీ 2015లో జరిగిన ఎన్నికల్లో 1,5, 6 వార్డులను జనరల్‌గా మార్చి మిగిలిన నాలుగు జనరల్ వార్డుల్లో మూడింటిని లాటరీ పద్ధతిలో మహిళలకు కేటాయించారు. దీంతో 3,4,7 వార్డులు మహిళలకు రిజర్వ్ అయ్యాయి.
- తాజా ఎన్నికల కోసం 2019లోనే మళ్లీ రొటేషన్ పద్ధతిలో మిగిలిన నాలుగు జనరల్ వార్డుల్లో మూడింటి కోసం లాటరీ తీయగా 2, 5, 6 వార్డులు మహిళలకు రిజర్వ్ అయ్యాయి.
- 2011 జనాభా లెక్కల ప్రకారం వరుసగా మూడో సారి ఎనిమిదో వార్డు ఎస్సీలకు రిజర్వ్ అవుతూ వస్తోంది.

1,32,722 మంది ఓటర్లు

గతేడాది సెప్టెంబర్ 15న ప్రకటించిన జాబితా ప్రకారం ఎనిమిది వార్డులకు గానూ మొత్తం 2,32,722 మంది ఉన్నారు. ప్రస్తుతం ఇదే జాబితాలో కొత్త ఓటర్ల నమోదుకు అవకాశం కల్పించనున్నారు. 2015 ఎన్నికలతో పోలిస్తే (1,63,630) 30,908 మంది ఓటర్లు తగ్గారు. 2015 ఎన్నికల తర్వాత ప్రభుత్వ స్థలాల్లో నివాసముంటున్న వారికి ఓటు హక్కు కల్పించ వద్దంటూ సుప్రీం కోర్టు ఆదేశాలు ఇచ్చింది. ఈ మేరకు రెండు విడతల్లో సుమారు 45 వేల ఓట్లు తొలగించారు. కొత్త ఓటర్ల నమోదుతో కలపడం ద్వారా తాజా ఓటర్ల సంఖ్య 1.32,722కు చేరింది. 2015లో 23,667 ఓట్లతో ఆరోవార్డు అతిపెద్దదిగా ఉండగా, ప్రస్తుతం 22,919 మంది ఓటర్లతో ఐదో వార్డు అతిపెద్దదిగా కొనసాగుతోంది. 2018 నాటికి 32,705 మంది ఓటర్లతో కొనసాగిన రెండో వార్డులో భారీగా ఓట్ల తొలగింపు చేపట్టడంతో ప్రస్తుతం కేవలం 7,872 మంది మాత్రమే మిగలడంతో అతి చిన్న వార్డుగా మారిపోయింది.

ముఖ్యమైన తేదీలు

- పబ్లిక్ నోటీసు విడుదల: మార్చి 1
- ఓటరు నమోదు దరఖాస్తుల స్వీకరణ గడువు: మార్చి 4
- అభ్యంతరాల స్వీకరణ గడువు: మార్చి 6
- తుది ఓటరు జాబితా ప్రకటన: మార్చి 23
- నామినేషన్ల స్వీకరణ: మార్చి 28, 29
- ఉపసంహరణ గడువు: ఏప్రిల్ 3
- పోటీలో మిగిలిన అభ్యర్థుల జాబితా ప్రకటన: ఏప్రిల్ 6
- గుర్తుల కేటాయింపు: ఏప్రిల్ 10
- ఎన్నికల తేదీ: ఏప్రిల్ 30
- ఓట్ల లెక్కింపు, ఫలితాల ప్రకటన: మే 1

అమల్లోకి వచ్చిన కోడ్

ఈ నెల 17న కేంద్రం ఎన్నికల తేదీ ప్రకటించిన నాటి నుంచే ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిందని సీఈఓ మధుకర్ నాయక్ స్పష్టం చేశారు. కంటోన్మెంట్‌లో కొనసాగుతున్న మున్సిపల్ విధులు మినహా కొత్తగా ఎలాంటి టెండర్ల ప్రకటన, ఖరారు, ప్రారంభోత్సవాలు ఉండవని స్పష్టం చేశారు. దివంగత ఎమ్మెల్యే సాయన్న విగ్రహం ఏర్పాటు చేయాల్సిందిగా బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు మహేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో మాజీ బోర్డు సభ్యులు తనకు వినతి పత్రం ఇచ్చినట్లు సీఈఓ తెలిపారు. అయితే ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున బోర్డు ఎలాంటి నిర్ణయం తీసుకోదని చెప్పారు. కంటోన్మెంట్ వ్యాప్తంగా రాజకీయ పార్టీల, ఎన్నికలకు సంబంధించిన ఎలాంటి పోస్టర్లు, హోర్డింగ్‌లు ఏర్పాటు చేయవద్దని తెలిపారు.

భళా బోన్సాయ్..

ఫ్రెండ్స్ బోన్సాయ్ సొసైటీ ఆధ్వర్యంలో బేగంపేటలోని రమదా మనోహర్ హోటల్‌లో నిర్వహించిన బోన్సాయ్ మొక్కల ప్రదర్శన సందర్శకులను విశేషంగా ఆకట్టుకుంది. రిటైర్డ్ ఐపీఎస్ అప్పారావు, బోన్సాయ్ సొసైటీ అధ్యక్షురాలు శ్రీదేవి దంపతులు ప్రత్యేక చొరవతో సొసైటీ ప్రతినిధులు ఒకేచోట 225 రకాల బోన్సాయ్ మొక్కలు ప్రదర్శనకు ఉంచారు. ఈ సందర్భంగా జరిగిన అంతర్జాతీయ బోన్సాయ్ సమ్మిట్‌ను మైసూర్ దత్త పీఠం ఉత్తరాధిపతి పూజ్యశ్రీ దత్త విజయానంద తీర్థ స్వామిజీ ప్రారంభించారు. వరాహ పురాణం ప్రకారం మొట్టమొదటి బోన్సాయ్ కుజ్జాంబ్రికా మొక్కగా స్వామీజీ వెల్లడించారు. సొసైటీ సావనీర్‌ను శ్రీశక్తి కళాశాలల గ్రూప్ చైర్మన్ డీవీ మనోహర్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. కార్యక్రమంలో జనరల్ సెక్రటరీ లలితశ్రీ, సౌత్ ఏషియా బోన్సాయ్ ఫెడరేషన్ అధ్యక్షుడు రవీంద్రన్, సభ్యులు అంజలి, అనిత, పూనం బోలేషా తదితరులు పాల్గొన్నారు. – సనత్‌నగర్



బోన్సాయ్ ప్రదర్శనలో మైసూర్ దత్తపీఠం ఉత్తరాధిపతి దత్త విజయానందతీర్థ స్వామిజీ, రిటైర్డ్ ఐపీఎస్ అప్పారావు

నాంపల్లి రైల్వేస్టేషన్‌లో మహిళ ప్రసవం

నాంపల్లి: హైదరాబాద్ రైల్వేస్టేషన్‌లో ఓ మహిళ పండంటి మగ శిశువుకు జన్మనిచ్చింది. ఈ సంఘటన శుక్రవారం రాత్రి చోటుచేసుకుంది. ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్ తెలిపిన వివరాల ప్రకారం..ఉత్తరప్రదేశ్ మహరాజ్ గంజ్, బూస్పేర్ ప్రాంతానికి చెందిన గర్భిణి ఆసియా ఖాతూన్, భర్త అసబుద్దీన్‌తో కలిసి గోరఖ్‌పూర్ ఎక్స్‌ప్రెస్ రైలులో సొంతూరుకు వెళ్లేందుకు సిద్ధమై నాంపల్లి రైల్వే స్టేషన్‌లోని ప్లాట్‌ఫారం –3 మీద రైలు కోసం వేచి చూస్తున్నారు. ఇంతలోనే ఆమెకు పురిటి నొప్పులు మొదలయ్యాయి. అక్కడే విధుల్లో ఉన్న జీఆర్‌పీ ఆర్పీఎఫ్ పోలీసులు ఈ విషయం గమనించారు. అంబులెన్స్‌లో నిలోఫర్‌కు తరలించేందుకు ఏర్పాట్లు చేశారు. ఈలోపే ఆమె మూడు కిలోల బరువున్న మగబిడ్డకు జన్మనిచ్చింది. మహిళా కానిస్టేబుల్ కళ్యాణి.. ఆసియా ఖాతూన్ వెంట ఉండి అన్ని రకాల సేవలు అందించారు. ప్రస్తుతం తల్లీబిడ్డ క్షేమంగా ఉన్నట్లు తెలిపారు.



శిశువును చూపుతున్న కానిస్టేబుల్ కళ్యాణి

మండపంలో పెళ్లి కొడుకు అరెస్టు



పృథ్వీరాజ్

మైలార్‌దేవ్‌పల్లి: మరి కొద్దిసేపట్లో వధువు మెడలో తాళి కట్టాల్సిన వరుడు...కటకటాల పాలయ్యాడు. తనను ప్రేమించి..పెళ్లి చేసుకుంటానని మోసం చేశాడంటూ మరో యువతి పెళ్లి మండపం వద్దకు పోలీసుల్ని పంపింది. ప్రియుడ్ని అరెస్టు చేయించింది. సినీఫక్కీలో జరిగిన ఈ ఘటన శుక్రవారం మైలార్‌దేవ్‌పల్లిలో జరిగింది. ఇన్‌స్పెక్టర్ పి.మధు, బంధువులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం లక్ష్మిగూడ ప్రాంతానికి చెందిన తుమ్మల పృథ్వీరాజ్ ముదిరాజ్‌కు మంచిరేవుల ప్రాంతానికి చెందిన ఓ యువతితో వివాహం నిశ్చయమైంది. ఈ మేరకు శుక్రవారం అజీజ్‌నగర్‌లోని ఓ ఫంక్షన్ హాలులో అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. కొద్దిసేపట్లో వివాహం జరగనుండగా..ఓ యువతి పృథ్వీరాజ్ తనను ఆరేళ్లుగా ప్రేమించి..పెళ్లి చేసుకుంటానని చెప్పి మోసం చేశాడని పోలీసులకు ఫిర్యాదు చేసి ఫంక్షన్ హాలు వద్దకు పోలీసుల్ని పంపింది. ఈ మేరకు పోలీసులు పృథ్వీరాజ్‌ను అరెస్టు చేసి...వైద్య పరీక్షల నిమిత్తం ఉస్మానియాకు తరలించారు. కాగా పృథ్వీరాజ్ ఆస్తులపై కన్నేసిన యువతి కుటుంబ సభ్యులు తప్పుడు కేసు పెట్టి పెళ్లి ఆపించారని అతని తరఫు బంధువులు, కుటుంబ సభ్యులు ఆరోపించారు. ప్రేమించిన యువతిని పెళ్లి చేసుకునేందుకు పృథ్వీరాజ్ సిద్ధపడినా కులం పేరు చెప్పి యువతి కుటుంబ సభ్యులు ఒప్పుకోలేదని వారు పేర్కొన్నారు.

సిటీ కంపెనీలకు 'హిడెన్‌బర్గ్ బూచి'



ఆడిటింగ్ కంపెనీల పేరుతో ఈ-మెయిల్స్

- అవకతవకలు గుర్తించామంటూ బెదిరింపులు
- బిట్‌కాయిన్ల రూపంలో భారీ మొత్తం డిమాండ్
- ఓ సంస్థ ఫిర్యాదుతో సైబర్ క్రైమ్ ఠాణాలో కేసు

సాక్షి, సిటీబ్యూరో: 'హిడెన్‌బర్గ్–అదానీ గ్రూప్' ఎపిసోడ్ దాదాపు ప్రపంచ వ్యాప్తంగా తీవ్ర కలకలం రేపింది. దీంతో ఇటీవల సైబర్ నేరగాళ్లు ఈ తరహా కార్పొరేట్ బెదిరింపులకు దిగుతున్నారు. బంజారాహిల్స్ ప్రాంతానికి చెందిన ఓ సంస్థ శుక్రవారం హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదైంది. బంజారాహిల్స్ కేంద్రంగా కార్యకలాపాలు సాగించే ఈ సంస్థకు రూ.వేల కోట్ల టర్నోవర్, దేశ వ్యాప్తంగా క్లయింట్స్ ఉన్నారు. దీని అధికారిక ఐడీకి ఈ నెల మొదటి వారంలో ఓ ఈ–మెయిల్ వచ్చింది. అమెరికాకు చెందిన ప్రముఖ ఆడిట్ కంపెనీ పంపినట్లు అందులో ఉంది. అందులో అనేక అవకతవకలకు పాల్పడుతూ, రికార్డులను తారుమారు చేయడంతోనే మీ సంస్థకు ఇంత మొత్తం టర్నోవర్ ఉన్నట్లు తమకు తెలిసిందని బెదిరించారు. ఈ విషయం తాము సుదీర్ఘ పరిశోధన తర్వాత గుర్తించామని రాశారు. కొన్ని సందేహాలు తీర్చుకోవడానికి కంపెనీ నిర్వాహకుల వివరాలతో పాటు ఫైనాన్స్ స్టేట్‌మెంట్స్ తమకు పంపాలని మెయిల్‌లో కోరారు. ఈ విషయం ఎవరికీ తెలియకుండా ఉండాలంటే తక్షణం తమకు 75 వేల డాలర్లు బిట్ కాయిన్స్ రూపంలో బదిలీ చేయాలని డిమాండ్ చేశారు. తమ సంస్థకు సంబంధించిన సమస్త సమాచారం పబ్లిక్ డొమైన్‌లోనే ఉండటం, ప్రముఖ ఆడిటింగ్ కంపెనీగా చెప్తున్న వారికి ఈ విషయం తెలియకపోవడంతో అనుమానించారు. అయితే పోలీసులకు ఫిర్యాదు చేయలేదు. మరో పక్షం రోజుల తర్వాత అదే ఐడీ నుంచి వీరికి మరో ఈ–మెయిల్ వచ్చింది. అందులో డిమాండ్ చేసిన మొత్తం లక్ష డాలర్లు పెరిగిపోయింది. ఈ అంశాన్ని సీరియస్‌గా తీసుకున్న నిర్వాహకులు సొంత ఐటీ టీమ్‌తో ప్రాథమిక దర్యాప్తు చేయించారు. ఈ నేపథ్యంలో దాన్ని బెంగళూరుకు చెందిన సైబర్ నేరగాళ్లు అమెరికా సర్వర్‌ను వాడి పంపినట్లు తేల్చారు. దీంతో సదరు సంస్థ జనరల్ మేనేజర్ శుక్రవారం సిటీ సైబర్ క్రైమ్ ఠాణాలో ఫిర్యాదు చేయడంతో కేసు నమోదైంది.

ఫార్మాలో భారత్ 'విశ్వగురు'



కేంద్ర ఇంధన శాఖ సహాయ మంత్రి భగవత్ కూబా

బాలానగర్: ఫార్మసీ రంగంలో భారతదేశం ఎంతో పురోగతి సాధించిందని, ప్రస్తుతం విశ్వగురువుగా కూడా మారిందని కేంద్ర ఇంధన శాఖ సహాయ మంత్రి భగవత్ కూబా అన్నారు. శుక్రవారం బాలానగర్‌లోని నైపర్ 10వ స్నాతకోత్సవ వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఫార్మసీ విద్యార్థులు పరిశోధనల్లో పాలుపంచుకుని విజయం సాధించాలని, దేశాభివృద్ధికి పాటుపడాలని కోరారు. కరోనా లాంటి కష్టకాలంలోనే మన ఫార్మసీలో ఎన్నో ఆవిష్కరణలు జరిగాయని అన్నారు. 2017 సంవత్సరంలో ప్రారంభమైన నైపర్ కేవలం 16 సంవత్సరాల కాలంలో ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్‌లో అధునాతన అధ్యయనాలు, అభ్యాసానికి అత్యుత్తమ కేంద్రంగా స్థిరపడటం మంచి పరిణామమన్నారు. 'నా కెరీర్‌లో నాకెప్పుడూ గోల్డ్‌మెడల్ రాలేదు...కానీ నేను విద్యార్థులకు గోల్డ్‌మెడల్స్ ఇవ్వడం ఎంతో ఆనందంగా ఉందని' ఆయన పేర్కొన్నారు. లారస్ ల్యాబ్స్ చైర్మన్ చావా సత్యనారాయణ మాట్లాడుతూ ఉత్తీర్ణులైన విద్యార్థులు ఫార్మా రంగంలోకి రావడానికి ఇదే సరైన సమయం అన్నారు. దేశ ఖ్యాతిని పెంచేలా విద్యార్థులు పనిచేయాలని కోరారు. అనంతరం స్నాతకోత్సవంలో 187 మంది విద్యార్థులకు పట్టాలు ప్రదానం చేశారు. అందులో 25 మంది పీహెచ్‌డీ, 162 మంది ఎంఎస్ (ఫార్మ్), ఎంబీఏ(ఫార్మ్) విద్యార్థులు ఉన్నారు. కార్యక్రమంలో నైపర్ హైదరాబాద్ డైరెక్టర్ డా.శశిబాలా సింగ్, డీన్ డా.ఎం. శ్రీనివాసరావు, రిజిస్ట్రార్ డాక్టర్ గణనాథం తదితరులు పాల్గొన్నారు.

మహిళల నైపుణ్యం అద్భుతం

గవర్నర్ తమిళిసై సౌందరరాజన్

ఖైరతాబాద్: చిన్న, మధ్య తరగతి పరిశ్రమలు దేశానికి వెన్నెముకలాంటివని గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ అన్నారు. శుక్రవారం అసోసియేషన్ ఆఫ్ లేడీ ఎంటర్‌ప్రెన్యూర్స్ ఆఫ్ ఇండియా (ఎలిప్) ఆధ్వర్యంలో నెక్లెస్‌రోడ్డులోని పీపుల్స్ ప్లాజాలో ఏర్పాటుచేసిన 'ఎలిప్ వికార్ట్' ఎగ్జిబిషన్‌ను గవర్నర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె స్టాళ్లలో అమ్మకానికి ఉంచిన ఉత్పత్తులను పరిశీలించి, మహిళలతో మాట్లాడారు. మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని, వారు ఎలాంటి పరిస్థితులైనా ఎదుర్కొని ముందుకు సాగుతారన్నారు. మహిళలు ఎంతో నైపుణ్యంతో తయారు చేసిన ఉత్పత్తులను ఒక్కచోటకు చేర్చి ఎగ్జిబిషన్‌ను ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందన్నారు. ఈ ఉత్పత్తులన్నీ అద్భుతంగా ఉన్నాయన్నారు. ఎంఎస్ఎంఈకి అన్నివేళలా అండగా ఉంటామని, కోవిడ్ సమయంలోనూ ఎంఎస్ఎంఈ రుణాలను చెల్లించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో ఎలిప్ ఉపాధ్యక్షురాలు దుర్గాభవాని, కార్యదర్శి వి.శ్రీదేవి, సహాయ కార్యదర్శి పల్లవి జోషి, కోశాధికారి మహాలక్ష్మి,, ఎగ్జిబిషన్ చైర్‌పర్సన్ శైలజ తదితరులు పాల్గొన్నారు. ఈ ప్రదర్శన ఈ నెల 26 వరకు అందుబాటులో ఉంటుందని నిర్వాహకులు తెలిపారు.



స్టాళ్లను పరిశీలిస్తూ అక్కడే ఉన్న టోపీని ధరించి చిరునవ్వులు చిందిస్తున్న గవర్నర్

ఒంటి కాలితో దేశాన్ని చుట్టొస్తా

- శ్రీనగర్ టు కన్యాకుమారి ఐకానిక్ సైకిల్ రైడ్ పూర్తి చేస్తా..
- ఒలింపిక్ ట్రై అథ్లెట్, పారా సైక్లింగ్ చాంపియన్ గీతా ఎస్.రావు
- మార్చి 1న శ్రీనగర్ నుంచి రైడ్ ప్రారంభం


గీతా ఎస్ రావు..

సనత్‌నగర్: ఒంటికాలితోనే మహిళల ప్రత్యేక సోలో కేటగిరి సైక్లింగ్ రేస్‌లో శ్రీనగర్ నుంచి కన్యాకుమారి వరకు సాగే ఐకానిక్ సైకిల్ రైడ్ పూర్తి చేస్తానని పారా అథ్లెట్ గీతా ఎస్.రావు ధీమా వ్యక్తం చేశారు. ఎడమ కాలు పోలియో వ్యాధికి గురైనప్పటికీ ఆమె ఒక కాలుతోనే సైకిల్ తొక్కుతూ ఇప్పటికే డీఎస్ఆర్, ఒలింపిక్ ట్రై అథ్లెట్, పారా సైక్లింగ్ 2022 చాంపియన్‌గా నిలిచారు. సుషేనా హెల్త్ ఫౌండేషన్ టీమ్ సభ్యులను కలిసేందుకు శుక్రవారం ఆమె నగరానికి వచ్చారు. ఈ సందర్భంగా నిలోఫర్, ఈఎస్ఐ ఆస్పత్రుల్లో నిర్వహిస్తున్న 'ధాత్రి మదర్స్ మిల్క్ బ్యాంక్' ఫ్లాగ్ షిప్ ప్రాజెక్ట్‌ను సందర్శించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ 18,950 కిలోమీటర్ల ఎత్తులో, 3,651 కిలోమీటర్ల పొడవైన ఈ ఐకానిక్ సైకిల్ రైడ్ మార్చి 1న శ్రీనగర్ నుంచి ప్రారంభమై కన్యాకుమారిలో ముగుస్తుందన్నారు. దేశవ్యాప్తంగా సాగే జాతీయ స్థాయి అల్ట్రా సైక్లింగ్ రేస్‌లో భాగంగా దేశంతో పాటు ప్రపంచంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చే సోలో, రిలే టీమ్‌లు పాల్గొంటాయని తెలిపారు. 12 రోజుల్లో 12 రాష్ట్రాలను దాటుతూ 3,651 కిలోమీటర్ల యాత్రను పూర్తి చేస్తానని తెలిపారు. ఈ రేస్‌కు సుషేనా హెల్త్ ఫౌండేషన్ అధికారిక భాగస్వామిగా ఉన్నారు. తన రైడ్‌లో భాగంగా 'తల్లి పాలే ఉత్తమ ఆహారం' అనే నినాదంతో దేశంలో తల్లి పాలపై అవగాహనను పెంపొందించేందుకు ప్రచారం చేస్తానన్నారు. కార్యక్రమంలో నిలోఫర్ ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఉషారాణి, ధాత్రి మదర్స్ మిల్క్ బ్యాంక్ వ్యవస్థాపకుడు సంతోష్ కుమార్ క్రాలేటీ, నియోనాటాలజీ హెచ్‌ఓడీ అలిమేలు మాదిరెడ్డి, సుషేనా హెల్త్ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ కలవలపల్లి దుర్గాభవానీ, అధ్యక్షుడు డాక్టర్ శ్రీనివాస్ ముర్కి తదితరులు పాల్గొన్నారు.


పోస్టర్లను విడుదల చేస్తున్న గీతా ఎస్ రావు తదితరులు

ఎస్‌బీఐ ఆధ్వర్యంలో కవి సమ్మేళనం

సాక్షి, సిటీబ్యూరో: స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బీఐ) హైదరాబాద్ సర్కిల్ ఆధ్వర్యంలో బేగంపేటలోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ స్టాఫ్ కాలేజీలో శుక్రవారం కవి సమ్మేళనం జరిగింది. రానున్న హోళి పర్వదినాన్ని పురస్కరించుకుని ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు నిర్వాహకులు ఒక ప్రకటనలో తెలిపారు. ప్రముఖ గాయకులు ప్రవీణ్ రాహి, రజిని చౌహాన్, మంజు కార్మోర్, ముఖేష్ శ్రీవాస్తవ్, రాహుల్ శర్మ, గౌరవ్ బాసల్, రవీంద్ర, వేణుగోపాల్ భట్టాడ్, ఖైలాష్ భట్టాడ్ పద్యాలను వల్లించారు. కార్యక్రమంలో ముంబై కార్పొరేట్ సెంటర్ డీఎండీ, చీఫ్ రిస్క్ ఆఫీసర్ ఎస్ శ్రీనివాస రావు, రిస్క్ మేనేజ్‌మెంట్ సీజీఎం వేణు గోపాల్ కే పట్నాయక్,, హైదరాబాద్ సర్కిల్ సీజీఎం అమిత్ జింగ్రాన్, అమరావతి సర్కిల్ సీజీఎం నవీన్ చంద్రజా, కెనరా బ్యాంకు సీజీఎం హెచ్‌ఆర్ పట్నాయక్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సీజీఎం సురేష్ చంద్రతెలి, ఇతర బ్యాంకు, బీమా కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు.

వీధి కుక్కల నుంచి రక్షించండి

సాక్షి,సిటీబ్యూరో: మహానగరంలో వీధికుక్కల నుంచి చిన్నారులను రక్షించేందుకు యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టాలని బాలల హక్కుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డా జి.కిష్టయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఇ.రఘునందన్ డిమాండ్ చేశారు. ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. వీధి కుక్కలను నియంత్రించేందుకు వాటికి ఏబీసీ (ఎనిమల్ బర్త్ కంట్రోల్) స్టెరిలైజేషన్ ఆపరేషన్లు నిర్వహించాలని, కాలనీల్లో వాటర్ పాయింట్స్‌ను కూడా ఏర్పాటు చేయాలని కోరారు. అంబర్ పేట ఎరుకల బస్తీలో వీధికుక్కల దాడిలో మృతి చెందిన బాలుడి కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. వీధికుక్కలకు ఇంజక్షన్లు ఇచ్చి వదిలేయడం కాకుండా శాశ్వత నివారణ మార్గాలు చేపట్టాలని కోరారు. నగర వీధుల గుండా ఒంటరిగా నడచి వెళ్లాలంటే చిన్నారులు, మహిళలు, వృద్ధులు భయపడాల్సిన పరిస్థితి నెలకొందని ఆందోళన వ్యక్తం చేశారు. ఒక వీధిలోని కుక్కలను పట్టుకుని మరొక వీధిలో విడిచి పెడుతున్నారని, ఇలాంటి పరిస్థితులు పునరావృతం కాకుండా పర్యవేక్షించాలని కోరారు.

విశ్వనగరి..వైద్యానికి సిరి..

- అత్యాధునిక వైద్య సేవలకు చిరునామా
- కొనియాడిన 'బయో ఆసియా' ప్రతినిధులు

హైదరాబాద్ నగరం అత్యాధునిక వైద్య సేవల కేంద్రంగా మారిందంటూ దేశ విదేశీ ప్రతినిధులు ప్రశంసించారు. కార్యక్రమానికి హాజరైన పలువురితో 'సాక్షి' ముచ్చటించింది.
– సాక్షి, సిటీబ్యూరో





హైదరాబాద్ రమ్మని మా దేశవాసులకు చెప్తా...



తొలిసారి భారత్‌కు వచ్చాను. ఈ కార్యక్రమం చాలా అద్భుతంగా ఉంది. వైద్య రంగంలో ఈ నగరం వృద్ధి ఆశ్చర్యం కలిగిస్తోంది. మా దేశం ఇక్కడి నుంచి చాలా నేర్చుకోవాల్సి ఉందనిపిస్తుంది. మా దేశం వెళ్లాక ఈ వైద్య ప్రగతి గమనించడానికి ప్రతి ఒక్కరినీ ఈ నగరానికి రమ్మని చెబుతాను. ఇకపై ప్రతి బయో ఆసియా కార్యక్రమంలో పాల్గొనేందుకు ప్రయత్నిస్తా. – ట్యాన్, ఇండియన్ కౌన్సులేట్, వియత్నాం.

జంతువులకూ వ్యాక్సిన్లు కావాలి..



ఆసియాలో వైద్య రంగంలో పరిణామాలు, అత్యాధునిక సేవలను తెలుసుకోవడానికి ఈ బయో ఆసియా కార్యక్రమం గొప్ప అవకాశం. ప్రస్తుతం మనుషులకు మాత్రమే కాకుండా జంతువులకు కూడా వ్యాక్సిన్ల అవసరం ఏర్పడుతోంది. అందుకే హెల్దీ యానిమల్, హెల్దీ పీపుల్ అనే నినాదంతో దేశంలోని పలు సంస్థలతో కలిసి పనిచేస్తున్నాం. ముంబైలో మా కార్యాలయం సేవలందిస్తోంది.
– ఉదయ్ బోస్, హ్యూమన్ ఫార్మా, జర్మనీ

గొప్ప కార్యక్రమం...



విభిన్న రకాల సాంకేతిక ఆవిష్కరణలను మమేకం చేసుకోవడంలో భారత్ మంచి వేగాన్ని కనబరుస్తోంది. ఇలాంటి కార్యక్రమాలు దీనికి అద్దం పడుతున్నాయి. మెటావర్స్‌ను కూడా వైద్య రంగంలో సేవలు విస్తరించడానికి వీలుగా వినియోగించవచ్చు. దీని ప్రభావం చాలా భిన్నంగా ఉండబోతోంది. ఇక్కడ వైద్య రంగ పురోభివృద్ధికి నిదర్శనంగా నిలిచిన ఈ కార్యక్రమంలో పాల్గొనడం తొలిసారి. మరిన్ని సార్లు రావాలని అనుకుంటున్నా. ఇలాగే మరిన్ని మంచి స్టార్టప్ సంస్థల్ని చూడాలని ఆశిస్తున్నా.
– ఫిలిప్ హ్యూబెన్, డిజిటల్ ట్రాన్స్‌ఫార్మేషన్ హెడ్, యూఎస్ఏ

మమ్మల్ని ఆదుకుంది...



కోవిడ్ సమయంలో చాలా సమస్యలు ఎదుర్కొన్నాం. ఆ సమయంలో భారతదేశం మాకు వ్యాక్సిన్ల సరఫరా, నిపుణులను పంపడం ద్వారా చాలా సహకారం అందించింది. ఆ వ్యాక్సిన్లు ఈ నగరం కేంద్రంగా తయారైనట్లు తెలిసింది. ఇప్పుడు మా దేశంలో కూడా 90శాతం మంది వ్యాక్సినేషన్ పొందారు. ఈ ప్రాంతం వైద్యరంగంలో సాధించిన పురోగతి మాకు స్ఫూర్తిదాయకంగా, ప్రోత్సాహకరంగా ఉంది. ఈ కార్యక్రమంలో పాల్గొనడం ఇదే తొలిసారి. మరిన్ని సార్లు ఈ తరహా ఈవెంట్లకు రావాలని అనుకుంటున్నాం.
– కృష్ణప్రసాద్‌గెమిరె ఉపాధ్యాయ, ఫార్మా రంగ ప్రతినిధి, నేపాల్

మెడికల్ డివైజ్‌ల తయారీలో అగ్రగామి...



వైద్య పరికరాల తయారీలో అగ్రగామిగా ఉన్నాం. ఆసియాలోనే అతిపెద్ద 10 వదిగా నగరంలో గత 2017లో ప్రారంభించిన మెడికల్ డివైజ్ పార్క్ లో ఇప్పటికే దాదాపు 50కి పైగా సంస్థలు భాగం పంచుకుంటున్నాయి. ప్రస్తుతం జరుగుతున్న బయో ఆసియా కార్యక్రమంలో తమ వైద్య పరికరాల్ని ప్రదర్శిస్తున్న సంస్థల్లో అవే అత్యధికంగా ఉన్నాయి. స్టార్టప్స్ కోసం ఒక ఎకో సిస్టమ్ వృద్ధి చేయడంతో పాటు పరికరాల పరీక్షల కోసం ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రులతో ఒప్పందం కూడా కుదుర్చుకున్నాం. ఈ తరహా కార్యక్రమం ద్వారా మన ఆవిష్కరణలకు అంతర్జాతీయ ప్రాచుర్యం లభిస్తుంది. ఇప్పటికే మన పరికరాలు ప్రపంచవ్యాప్తంగా ఎగుమతులు సాధిస్తున్నాయి. – పరిధి, మెడికల్ డివైజ్ పార్క్

ఇన్నోవా కారు బీభత్సం

- ఇద్దరు యువకుల దుర్మరణం
- నలుగురికి గాయాలు
- కారు డ్రైవర్ నిర్లక్ష్యం, అతివేగమే కారణం


ప్రమాదానికి కారణమైన ఇన్నోవా

మేడ్చల్‌రూరల్: ఇన్నోవా కారు ఢీకొని ఇద్దరు యువకులు మృతి చెందగా, మరో నలుగురు గాయపడిన సంఘటన మేడ్చల్ పట్టణంలోని 44 నంబర్ జాతీయ రహదారిపై శుక్రవారం చోటు చేసుకుంది. మేడ్చల్ సీఐ రాజశేఖర్‌రెడ్డి కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. శుక్రవారం మధ్యాహ్నం కొంపల్లి నుంచి తూప్రాన్ వైపు వెళ్తున్న ఇన్నోవా కారు అతివేగం కారణంగా అదుపుతప్పి ఏజీఎస్ వెంచర్ సమీపంలో 44వ జాతీయ రహదారిపై డివైడర్‌ను ఢీకొని ఎదురు రోడ్డులోకి దూసుకెళ్లింది. అదే సమయంలో మేడ్చల్ నుంచి కొంపల్లి వైపు వెళ్తున్న రెండు బైక్‌లను, అశోక్ లేలాండ్ వాహనాన్ని ఢీకొట్టింది. ఈ ఘటనలో బైక్‌పై వెళుతున్న సాయితేజ(19), సాయికిశోర్(20) అనే యువకులు తీవ్రంగా గాయపడ్డారు. సాయితేజ అక్కడికక్కడే మృతి చెందగా, సాయికిశోర్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. మరో బైక్ పై వెళ్తున్న దంపతులు బందెల రవి, మమత వారి కుమార్తె యోగితతో పాటు అశోక్ లేలాండ్ వాహన డ్రైవర్ హరిచంద్‌కు గాయాలయ్యాయి. స్థానికుల సమాచారంతో సంఘటనా స్థలానికి చేరుకున్న మేడ్చల్ సీఐ రాజశేఖర్‌రెడ్డి, ట్రాఫిక్ సీఐ నర్సింహారెడ్డి క్షతగాత్రులను ఆస్పత్రికి తరలించారు. ప్రమాదానికి కారణమైన కారు డ్రైవర్ సైతం తీవ్రంగా గాయపడ్డాడు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.




సాయికిశోర్, సాయితేజ (ఫైల్)

పిజ్జా డెలివరీ చేసేందుకు వెళుతూ...

దుండిగల్ మండలం, బహదూర్‌పల్లికి చెందిన సాయి కిశోర్, సాయితేజ స్నేహితులు. పిజ్జా హంట్‌లో పనిచేస్తున్న వీరు ఇరువురు శుక్రవారం పిజ్జాలు డెలివరీ చేసేందుకు కొంపల్లివైపు వెళ్తుండగా వేగంగా వచ్చిన ఇన్నోవా కారు డివైడర్ అవతలి వైపు వెళ్తున్న వీరిపైకి దూసుకెళ్లింది. ఈ ఘటనలో సాయితేజకు తీవ్ర గాయాలు కావడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. సాయి కిశోర్‌ను స్థానిక మెడినోవా ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు.

లండన్ విమానం పది గంటలు ఆలస్యం

- సాంకేతిక సమస్యలే కారణం
- ఎయిర్ ఇండియా అధికారులతో ప్రయాణికుల వాగ్వాదం

శంషాబాద్: సాంకేతిక సమస్య తలెత్తడంతో లండన్ వెళ్లాల్సిన ఎయిర్ ఇండియా విమానం పదిగంటలు ఆలస్యంగా బయలుదేరింది. శుక్రవారం ఉదయం 6 గంటలకు శంషాబాద్ ఎయిర్‌పోర్టు నుంచి ఏఐ–147 విమానం టేకాఫ్ తీసుకుని లండన్ హిత్రూ అంతర్జాతీయ విమానాశ్రయానికి బయలుదేరాల్సి ఉండగా సాంకేతిక సమస్య తలెత్తడంతో నిలిపివేశారు. ఉదయం 11 గంటలకు బయలుదేరుతుందని ఎయిర్‌లైన్స్ అధికారులు చెప్పినప్పటికీ మధ్యాహ్నం ఒంటి గంట వరకు విమానం బయలు దేరక పోవడంతో సహనం కోల్పోయిన ప్రయాణికులు ఎయిర్‌లైన్స్ అధికారులు, సిబ్బందితో వాగ్వాదానికి దిగారు. దీంతో కొద్ది సేపు ఉద్రిక్తత నెలకొంది. ఎయిర్‌లైన్స్ అధికారులు స్పష్టమైన సమాచారం ఇవ్వడం లేదని వారు అసహనం వ్యక్తం చేశారు. సాంకేతిక సమస్య పరిష్కారమైన తర్వాత మధ్యాహ్నం 3.45 గంటలకు విమానం ఇక్కడి నుంచి టేకాఫ్ తీసుకుని లండన్‌కు బయలుదేరింది.

బస్సును ఆపి..కంట్లో కారం చల్లి..

పట్టపగలు రూ.10 లక్షలు దోపిడీ


బాధితుడు శివ

రాజేంద్రనగర్: సినీ ఫక్కీలో ఆర్టీసీ బస్సును అడ్డగించిన ఓ యువకుడు బస్సులో ప్రయాణిస్తున్న యువకుడి కంట్లో కారం చల్లి రూ.10 లక్షల నగదు, వెండి వస్తువులతో కూడిన బ్యాగ్‌ను లాక్కెళ్లిన సంఘటన రాజేంద్రనగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో శుక్రవారం చోటు చేసుకుంది. డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్ పవన్‌కుమార్ కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. నారాయణపేట్ ప్రాంతానికి చెందిన చంద్రశేఖర్ ఇంటి వద్ద బంగారు, వెండి ఆభరణాలను తయారు చేస్తుంటాడు. ప్రతి నెల రెండు మూడు సార్లు అతను బంగారం కొనుగోలు చేసేందుకు, తయారు చేసిన వెండి వస్తువులను బేగంబజార్‌లోని హోల్‌సేల్ దుకాణాలకు అందజేసేందుకు ఆర్టీసీ బస్సులో నగరానికి రాకపోకలు సాగిస్తుంటాడు. ఇదే తరహాలో శుక్రవారం ఉదయం రూ.10 లక్షల నగదు, వెండి వస్తువులను తీసుకుని నారాయణపేట్ నుంచి ఆర్టీసీ బస్సులో హైదరాబాద్‌కు బయలుదేరాడు. బస్సు ఆరాంఘర్ చౌరస్తా నుంచి నేషనల్ పోలీస్ అకాడమీ దాటి ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్ వద్దకు చేరుకుంది. రోడ్డుపై బస్సును ఆపి లోపలికి వచ్చిన ఓ యువకుడు నేరుగా శివ వద్దకు వెళ్లి అతడి కంట్లో కారం చల్లి బ్యాగు లాక్కున్నాడు. దీంతో అప్రమత్తమైన కండక్టర్ శ్రీధర్ అతడిని పట్టుకునేందుకు ప్రయత్నించగా తోసివేయడంతో కండక్టర్ కిందపడ్డాడు. తెరుకున్న శివ దొంగ దొంగ అని కేకలు వేస్తూ బస్సులో నుంచి కిందకు దిగి సదరు యువకుడిని వెంబడించేందుకు ప్రయత్నించగా, అతను తన వద్ద ఉన్న కత్తితో బెదిరించి రోడ్డు దాటి ఆ పక్కనే బైక్‌పై సిద్ధంగా ఉన్న మరో యువకుడితో కలిసి అక్కడి నుంచి పరారయ్యాడు. బాధితుడు, బస్సు కండక్టర్ శ్రీధర్ రోడ్డు పైకి వచ్చి విషయం చెప్పడంతో అప్రమత్తమైన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు.

సంఘటనా స్థలానికి రాజేంద్రనగర్, బహదూర్‌పురా, మైలార్‌దేవ్‌పల్లి పోలీసులు చేరుకున్నారు. సంఘటనా స్థలం రాజేంద్రనగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోకి రావడంతో డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్ పవన్‌కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

తెలిసిన వారి పనే...

శివ తరచూ పెద్ద మొత్తంలో నగదు, వెండి వస్తువులతో నగరానికి రాకపోకలు సాగిస్తుండటంతో తెలిసిన వారే ఈ దోపిడీకి పాల్పడి ఉండవచ్చునని పోలీసులు భావిస్తున్నారు. శివ మొదట తనకు ఎవరిపై అనుమానం లేదని చెప్పినప్పటికీ విచారణలో ముగ్గురి పేర్లు వెల్లడించినట్లు సమాచారం. బాధితుడి సమాచారంతో పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. సంఘటనా స్థలంతో పాటు దోపిడీ అనంతరం నిందితుడు వెళ్లిన దారిలో ఉన్న సీసీ కెమెరాల ఫుటేజీ పరిశీలిస్తున్నారు. ఇందు కోసం ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు.

చదువు సాగడం లేదని..

మనస్తాపంతో బాలుడి ఆత్మహత్య

గోల్కొండ: తన చదువు సాగడం లేదని ఆవేదనకు లోనైన ఓ విద్యార్థి ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన శుక్రవారం గోల్కొండ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసుల కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. ఉత్తరప్రదేశ్‌కు చెందిన దీపక్ బతుకుదెరువు నిమిత్తం కుటుంబంతో నగరానికి వలసవచ్చి షేక్‌పేట్ మారుతీనగర్‌లో ఉంటున్నాడు. కాగా రెండు నెలల క్రితం వరకు దీపక్ కుటుంబం బీదర్‌లో ఉండేది. అక్కడ దీపక్ కుమారుడు శుభం (15) చదువుతున్న పాఠశాలలో గొడవలు జరగడంతో నగరానికి మకాం మార్చారు. దీంతో తన చదువు అర్ధాంతరంగా నిలిచిపోయిందని శుభం గత కొన్ని రోజులుగా మనస్తాపానికిలోనవుతున్నాడు. శుక్రవారం సాయంత్రం ఇంట్లో ఎవరూ లేని సమయంలో సీలింగ్ ఫ్యాన్‌కు ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. స్థానికుల సమాచారంతో సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా మార్చురీకి తరలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

సాక్షి క్లాసిఫైడ్స్



FREE TRAINING

■ PRAISE THE LORD: పేద అమ్మాయిలకు HYD-కూకట్‌పల్లిలో ఫ్రీ-వసతితో HR+ మీడియా+ డిజి॥మా॥+ అకౌంట్స్+కంప్యూటర్‌లో 120డేస్ ట్రైనింగ్, తర్వాత వర్క్‌ఫ్రమ్ హోమ్ ఆదాయం, డిగ్రీ+ స్మార్ట్ ఫోన్ మస్ట్. ఫోన్: 9182242382. [HA-2416]



BUILDING & CONSTRUCTION

■ ఇల్లుకట్టి ఇవ్వబడును, అతితక్కువ Sft. రేట్లతో (1500–1800) గుడ్ క్వాలిటీ మెటీరియల్స్, వాస్తు ప్రకారంగా వర్కింగ్‌ప్లాన్స్‌తో & GHMC పర్మిషన్స్‌తో అతితక్కువ సమయంలో కన్‌స్ట్రక్షన్ చేయబడును. ఫోన్: 9676804219. [H-792827]

FARM LAND FOR SALE

■ SVT ఫాంల్యాండ్స్ & డెవలపర్స్ కేవలం 15లక్షలకే 1/2 అరఎకరము శ్రీగంధం మొక్కలతో మరియు 5సం॥లలో 10లక్షలు బై బ్యాక్ అగ్రిమెంట్, ఐది కేవలం మొదటి 50 మందికి మాత్రమే, త్వరపడండి, ఫోన్: 9177619716 [HA-1015]

FLAT FOR SALE

■ 3BHK Newly Constructed E/F Flat 2495 Sft. in Rajbhavan Road, Somajiguda Lane, B/Side Prathula Honda Showroom Call: 7013780776, 9848296785. [H-793613]

■ East Hyderabad Near Infosys Premium 3BHK Flats, Gated Community, Club House, Modern Amenities. Just Rs. 4349/- Per Sft. Call 9502759933 [H-793328]

■ 2BHK Flat For Sale 975sft Aero City H-Block, Gated Community, Adibatla, TCS Back Side, Get Ready to Occupy, Newly Constructed Falsecieling with Lights. Ph: 6304058779 [H-793612]

■ BJ's Nirvana, 2BHK & 3BHK Deluxe Flats for Sale, Pachsheel Road No. 9, Suchitra, Ph: 9502986982, 9959564064 [HA-2658]

■ Jeedimetla, TSIIC Colony, Shapur Elite County, 2 & 3 BHK, 1000sft.-1550 sft. GYM, Function Hall, Play Area, Ready to Occupy Ph: 8790738313, 8008813256. [HA-982]

■ Sale 2BHK Flat, Boduppal Anjaneyanagar Colony, 754 Sft. W/NF, 2nd Floor, 1 Carpark, 43L, Neg. Ph: 7893675769 [WB-53154]

HOUSE FOR SALE

■ 2BHK Flats & INDP Houses with Furniture HMDA, Near Hayathnagar, Gated Community, Loans, B.BheemReddy, Ph: 8885060741, 9700974808. [HA-10315]

■ Nagole, Bandlaguda, Vasanth Vihar function hall lane, kethan enclave houses for sale 200sqyds 1535 Sft 1.4CR & 180sqyds 1349 Sft 1.3CR negotiable both plots are E/F only G floor construction (G+1) permission & bank loan avail owner (G.Srinivas) 9000776436 [H-792741]

LEASE

■ FSCS తుర్కయంజాల్ వారి 2 గోదాములు ఒక్కొక్కటి 30వేల చ॥ అడుగుల సామర్థ్యముతో ORR దగ్గర కోహెడలో లీజుకు కలవు. ఫోన్: 7893826721. [H-796862]

PLOT FOR SALE

■ 150చ॥గ॥ ఇంటి స్థలం 4 లక్షలకే విజయవాడ హైవే చౌటుప్పల్ టోల్‌ప్లాజా దగ్గర, ఏపూరు విలేజ్ నందు GP లేఔట్ వెంచర్‌కి ఎదురుగా 1000ఎ॥ (DEL) ఇండస్ట్రీ కలదు ఫోన్: 9885879794 [H-796863]

■ 605గ॥ 50 శ్రీగంధం మొక్కలు 12 సం.ల మెయింటెనెన్స్‌తో 4L నారాయణఖేడ్, ముంబాయి హైవే, కోహీర్ X రోడ్. గజం. 11,111/- DTCP ఫోన్: 9849768476 [H-787445]

■ 0% ఇంట్రెస్ట్‌తో 30 నెలల ఈక్వల్ EMIతో రాజాపూర్ దగ్గర అన్ని డెవలప్‌మెంట్స్‌తో 147 గజాల MUDA(HMDA) లేఔట్లో ఓపెన్ Plots కలవు. ఫ్రీ సైట్ విజిట్. Ph: 9949695027 [HA-1022]

■ శిరిడీలో 2500 S.ft. ప్లాట్ – సాయిబాబా వారి గుడికి 500 మీటర్ల దూరంలో అమ్మకానికి కలదు. (75 లక్షలు- + /-) సంప్ర: ✆ 83290 27004, 82089 44077 [B-786680]

■ హైదరాబాద్ టు ముంబాయి హైవేలో వాక్సన్ యూనివర్సిటీ దగ్గరలో DTCP అప్రూవ్ లేఅవుట్ వెంచర్ నందు రెసిడెన్షియల్ ప్లాట్లు అన్ని డెవలప్‌మెంట్స్ తో అవుట్ రేట్‌లో చ॥గ॥10,000కు అమ్మబడును. ఫోన్: 7032715283. [HA-947]

■ శివరాత్రి స్పెషల్ ఆఫర్ బెంగుళూరు హైవే @ షాద్‌నగర్ DTCP అప్రూవ్ (LP. No. 0003/22) హౌసింగ్ & ఓపెన్ ప్లాట్స్, 100Ft. రోడ్ ఫేసింగ్ స్పా.రి.Ready to Occupy Ph: 9966752929 [H-786837]

■ ఐనోల (పటాన్‌చేరు) క్లియర్ టైటిల్ 1068 (3 రోడ్) చ॥గ॥ ప్లాట్స్ దర: 23,000/ చ॥గ॥ ఓనర్: 7013377591. [HA-9173]

■ JB Infra: విజయవాడ హైవే ఫేసింగ్ చౌటుప్పల్‌లో High రిటర్న్స్ DTCP ప్లాట్స్ @ 8500/- to 13,000/-. RRR దగ్గరగా సాగర్ హైవేలో HMDA ప్లాట్స్ & విల్లాస్ ✆ 99895 84848 (రాంబాబు) [B-373]

■ 183 Sq. Yards, East Facing Plot for Sale, Bhagavathi Green Meadows, Kandlakoi, Gundla Pochampally Medchal. Ph: 9912247414, 8522097896 [H-796719]

■ HMDA and DTCP Layouts. Sanjeevani Projects Shadinagar, Kothur Bangalore Highway Open Plots new Launching Price 14,999/- Ph: 9010100756 [HA-10326]

TO-LET

■ 2Bedroom Flat behind Crescent Hospital in Humayun Nagar Nr. Ratnadeep Stores Available rent. Rent to be Paid by Post Dated Cheques Call: 8897139200 [H-793618]

■ Financial District, Fully Furnished office space. 25k Sft. each. 2 Floor. Rented to Software Company. A grade building Agents wellcome Cell: 9966557533 [H-793330]



BUSINESS SERVICE



■ మీ బంగారం మణప్పురం, ముత్తూట్ మరియు ఏ ఇతర ఫైనాన్స్ లో ఉన్నా మా డబ్బుతో విడిపించి అధిక ధరకు కొనబడును. స్పాట్ క్యాష్. ఫోన్: 9494995999 [H-787442]

■ మీ బంగారం బ్యాంకుల్లో గానీ, మార్వాడి షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా మా డబ్బు తో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును Ph: 9100329739 [H-792829]

BUSINESS OFFER

■ ఇంటినుండి 100 రకాల ఉత్పత్తులతో రోజు సంపాదన. LED's, TV's, AC's Mobiles కొత్తవి కొన/అమ్మబడును. EMI, Credit Card లో బ్యాలెన్స్ ఉన్నవారికి Spot పర్సనల్/బిజినెస్ లోన్స్ ఫైనాన్స్ సౌకర్యం. ఫోన్: 9100729447. [HA-2991]

■ Wanted Franchise / Agents in Hyderabad & All Telangana & All Andhra Pradesh. New Maruthi Couriers and Cargo Services Call: 9010459283 [H-793615]

MACHINERY FOR SALE

■ రన్నింగ్ బిజినెస్‌తో ఉన్న రెడిమేడ్ చపాతి మరియు పూరి తయారి యూనిట్ అమ్మకమునకు కలదు. గాజులరామారం, హైదరాబాద్. ఫోన్: 7396798623 [H-786840]

HOME NEEDS



PEST CONTROL

■ చెదలు, బొద్దింకలు నివారణ, న్యూ కన్‌స్ట్రక్షన్ ట్రీట్‌మెంట్ 10 సంవత్సరాల గ్యారెంటీ మరియు శానిటైజర్ స్ప్రే కొరకు సంప్ర: 9392468282 / 8333080227. [HA-10321]

PERSONAL CARE



CHANGE OF NAME

■ I, Sanjay Yadav No. 14428329K, Rank BHM (GNR) S/o. Mohar Yadav (Late) Qrtr. No. 198/06 Sarwatra New Map. Bowenpally, Hyd-500011. T.S. My Name is wrongly Recorded in 10th Class certificate as Snajay Yadav. My correct name is Sanjay Yadav to be correct in Army Records & All Purposes. [H-796819]

TOURS & TRAVELS



■ 01-03-2023 వారణాసి, అయోధ్య, చిత్రకూటం, నైమిశారణ్యం కురుక్షేత్రం, మధుర మొదలగు. AC - బస్, 10రో॥ భో॥వ॥తో, 22వేలు, భక్త సురేష్. Ph: 8897988391. [HA-13868]



■ ఉప్పల్ బాయ్స్ హాస్టల్‌లో ఉంటూ వంట చేయుటకు భార్యా/భర్తలు మరియు హెల్పర్స్ కావలెను. సంప్రదించండి: 9848239955, 9573736363. [H-793616]

■ Pest Controal ఆఫీస్‌లో పనిచేయుటకు అనుభవం గల టెక్నీషియన్స్, హెల్పర్స్ కావలెను. స్పాట్ జాయినింగ్. Near by Bowenpally Call: 8466959595. [H-793617]

■ ప్రముఖ కొరియర్ సంస్థ World First నందు చందానగర్ కొండాపూర్, అమీర్‌పేట్, కూకట్‌పల్లి బ్రాంచిలో పనిచేయుటకు పరిసర ప్రాంతాల పికప్ & డెలివరి బాయ్స్ కావలెను. 7799994504, 7799994502 [H-796809]

■ ప్రభుత్వ రంగ సంస్థ Hydలో ఔట్‌సోర్సింగ్ విధానంపై కార్గోహెల్పర్స్ - 14624/-, డ్రైవర్స్-17624/-అ॥మెకానిక్స్-14624/-(ఐటిఐ)అటెండర్స్-12000/-, వ.21-45. ఫోన్.6300238845 [HA-10329]

■ అజీజ్ నగర్ లో స్కూల్ కి సెక్యూరిటీ గార్డ్స్, హౌస్ కీపింగ్ సూపర్ వైజర్స్ హెల్పర్లు కావలెను. నరేష్ 7386173670, ఎం. జ్యోతి మూర్తి 9849079995. [HA-10330]

■ అజీజ్ నగర్ గేట్ దగ్గరలో ఇంజినీరింగ్ కాలేజీ లో పనిచేయుటకు హెల్పర్లు (M/F), స్వీపర్లు కావలెను. స్వరూప 9704700605, ఎం. జ్యోతి మూర్తి 9849079995. [HA-10331]

■ పెట్రోల్ బంక్‌లో పనిచేయుటకు హెల్పర్స్ మేల్/ఫిమేల్ పార్ట్ టైం భారత్ పెట్రోలియం సంగీత్ క్రాస్ రోడ్ సికింద్రాబాద్ పర్సనల్‌గా కలవండి టైం 10.00am to 5.00 pm ఫోన్: 8501873905. [H-28886]

■ కృషి హోంకేర్ నందు 24/7 ఇంట్లోనే ఉంటూ ఇంటిపని, వంటపని, బేబికేర్ చేయుటకు ఆడవాళ్ళు కావలెను. ఫ్రీవసతి+భోజనం, ఏజెంట్స్ కావలెను. ఫోన్: 7386865568, 9963632861 [H-786841]

■ Kukatpally లోని ప్రముఖ షాపులో పని చేయుటకు మనుషులు కావలెను, చదువు లేకపోయిన/ అనుభవం లేకపోయిన. సంప్ర: 9177123660, 8885671401. [H-792832]

■ నిజాంపేట్‌లో కర్రీపాయింట్‌కి Exp. కిచెన్ సూపర్‌వైజర్స్ (ఇంచార్జి), క్యాషియర్స్, ప్యాకింగ్ బాయ్స్ (స్టాల్ బాయ్స్) మెయిన్ మాస్టర్ కావలెను. ఫోన్: 8639485099, 7995566888 [H-793611]

■ ఇంటిపని, బేబీకేర్, పేషెంట్‌కేర్, వంటపని, హౌస్‌బాయ్ Salary 15K to 20K రూం+ఫుడ్, లోన్, బోనస్ 8hrs, 10hrs, 12hrs. Ph: 9160002193, 9160002192 [H-796807]

■ హైటెక్ సిటీ హైటెక్స్‌లో గల మా కంపెనీకి సెక్యూరిటీ గార్డ్స్, సూపర్ వైజర్స్, కావలెను 8 గంటలు జీతం: 12,000/- మరియు 13,500/-, సంప్ర: Ph: 9246355129, 8096360669 [H-793569]

■ ఓల్డ్ ఏజ్ హోమ్‌లో పని చేయుటకు బ్రాహ్మణ వంట మనిషి ఆయాలు వార్డ్ బాయ్స్ కావలెను. మంచి జీతం, ఉచిత వసతి భోజన సౌకర్యం. ఫోన్: 9246241153 / 9246201153. [H-778972]

■ ప్రహస్య బేబీకేర్ పిల్లలను చూడటానికి, పెద్దలకు సేవ చేయటానికి మహిళలు కావలెను. 12 Hrs or 24 Hrs, హైదరాబాద్. ఫోన్: 9533909627, 8125784389. [H-787377]

■ టోలిచౌకిలోని ప్రముఖ కంపెనీ కొరకు కట్టింగ్, ప్యాకింగ్ హెల్పర్స్ (స్త్రీలు మాత్రమే) కావలెను. జీతం: 9గం -9000/-, 12గం -12000/-, సంప్ర: 9951629777, 9059423396 [HA-13869]

■ ప్రముఖ లేడీస్ హాస్టల్ నందు పని చేయుటకు భార్యాభర్తలు మరియు ఆడ పని మనుషులు కావలెను. మంచి జీతం + భోజన వసతి కలదు. Ph: 9866669424 [HA-10324]

■ సికింద్రాబాద్, గచ్చిబౌలి, కొంపల్లి, జూబ్లీహిల్స్, యాదాద్రిలలో అర్జెంటుగా సెక్యూరిటీగా సెక్యూరిటీ గార్డులు కావలెను. రూం+భోజనం + ESI + PF కలవు. Ph: 9398915299, 8639110999. [HA-10325]

■ టిఫిన్ సెంటర్‌లో స్టాల్ బాయ్స్, కూరగాయల కటింగ్ మాస్టర్స్, టీ మాస్టర్స్, స్టాల్ సూ॥వైజర్ కావలెను, ఇక్కడే ఉండి చేసుకునే వారికి వసతి+భోజనం, మంచి జీతం కలదు. ఫోన్: 9666934949, 7330608776. [H-793566]

■ స్త్రీ/పు॥లు సె॥గార్డ్స్ ASO, SO, నైట్ సె॥ గార్డ్స్, ఆఫీస్ బాయ్స్, హౌస్‌కీపింగ్, డ్రైవర్స్, బౌన్సర్స్, Ex-ఆర్మీ, 8గ॥లు - 13వేలు - 30వేలు, అర్హత బట్టి జాబ్, All ఏరియాస్ సంప్ర: 9989537007. [HA-1326]

■ షిర్డీసాయి వృద్ధుల ఆశ్రమము హైదరాబాద్‌లో పనిచేయుటకు లేడీవార్డెన్స్, లేడీ సూపర్ వైజర్స్, నర్సులు, కాంపౌండర్స్, ఆయాలు, భార్యాభర్తలు, వాచ్‌మెన్ కావలెను. Ph: 9391036931, 9246585901 [HA-9790]

■ ప్రముఖ కార్పొరేట్ సంస్థ యందు పనిచేయుటకు మేనేజర్స్ కావలెను. M/F హౌస్‌వైఫ్స్, Rtd., VRS, టీచర్స్ కావలెను. F/P టైం శాలరీ & ఇన్సెంటివ్స్ కలవు. సంప్ర: 91545 74627 [V-2171]

■ ప్రముఖ సంస్థ నందు మీ ఇంటి దగ్గర ఉంటూ పార్ట్‌టైం/ఫుల్‌టైం పోస్టల్ కవర్లపై అడ్రస్‌లు వ్రాయుటకు స్త్రీ/పురుషులు కావలెను. నెలకు 10-15వేల వరకు సంపాదన. ఫ్రీ బుక్‌లెట్ కొరకు 9059509586 [G-781904]

■ ప్రముఖ టాక్సీ కంపెనీలో వెంటనే చేరండి. హైదరాబాద్ అంతటా పని చేయుటకు కావలెను. ఆటోమెటిక్ కార్ ప్రాబ్లమ్ ఉండదు. జీతం: 17,600 – 20,000 P/M + కుటుంబానికి ప్రైవేట్ ఇన్సూరెన్స్ + పిల్లల చదువు కోసం చేయూత ఉంటుంది. సంప్ర: 040-49170007. [QA-1732]

■ For A Healthy & Wealthy Career In Life Please Send Resume to career-atvinsuremax@gmail.com Age: 28yrs & Above WhatsApp: 9618136859. [H-793619]

■ Hotel Sitara Grand RC Puram Lingampally, Required F&B Managers, Front Office Executives, Captains, Stewards, Kitchen Staff. Ph: 9346055090, 8885157389, 7330665555. [H-793373]

■ A Multi Brand Showroom Req. Sales Persons (Male only) 2-3 yrs Exp. in building meterial industry Age 20-40yrs @ Miyapur. 9966252220, 8309289292 [H-793614]

■ Famous Infra Co. Looking for Exp. Managers Prefer: RTD/VRS Employees, Salary / Commission Base up to 5Lakhs. Ph: 9704923618, 7207713145. [HA-10314]

■ Wanted Experienced Salesman for Kidswear Store @ Jubilee Hills, Salary based on Exp. (18000 + Incentive) Call / Send resume on 7075566775. [HA-09676]

■ Computer Hardware Engineers (Field Work) To work in Hyd & Telangana to Install Printers in Bank Branches Preferably Bank AMC Engg. Freshers can also apply. Attractive Salary + TA + DA, Driving Licence is Must. Attend interview at plot No: 98, Road No: 3, Threemurthy Colony, Mahindra hills Secunderabad, Telanga-26. Call ✆ 92464 75192, 96768 78651 Mail: klcps2@gmail.com [B-918]

FACULTY TEACHERS

■ Wanted Qualified and Experienced Teachers for Pre-Primary and for Primary-English, Social Studies, Science, Math's Computer & Hindi. Submit Resume before 6/03/23, Little Flower School (CBSE), Uppal, Hyd Ph: 7673960153, littleflowerschooluppal@gmail.com [HA-10748]

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజు ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ఈ సెక్షన్‌లో ప్రకటనల కొరకు

సాక్షి క్లాసిఫైడ్స్
3+2 3 ప్రకటనలకు చెల్లించండి, 2 ప్రకటనలు ఉచితంగా పొందండి
హైదరాబాద్ సిటీ ఎడిషన్‌లో 5 ప్రకటనలకు రూ. 2280/- (4 లైన్స్), ప్రతి అదనపు లైనుకు రూ. 540/-
గమనిక: ఇక్కడ మీరు ఇచ్చే అన్ని ప్రకటనలపై 5% GST అదనం

జోన్ సెంటర్స్

దిల్‌సుఖ్‌నగర్	9912348016	రాజేంద్రనగర్	9010202372
ఎల్.బి.నగర్	9912225475	కూకట్‌పల్లి	9912225476
తార్నాక	9010202751	బాలానగర్	9951602997
సికింద్రాబాద్	9010299013	మల్కాజ్‌గిరి	9505507562
చిక్కడపల్లి	9010188892	మెహదీపట్నం	9912225468
అబిడ్స్	9705144457	చందానగర్	9010213322
అమీర్‌పేట్	9505507563	ఉప్పల్	7095250115

వివరాలకు: 6-2-249/1, సాక్షి టవర్స్, రోడ్ నెం.1, బంజారాహిల్స్, హైదరాబాద్ - 34
Ph: 040-2325 6000, Ext: 6235 Cell: 9912225453

క్లుప్తంగా

రాష్ట్ర వ్యాప్తంగా దళిత బంధు అమలు చేయాలి

లిబర్టీ: దళితుల ఆర్థికాభివృద్ధి కోసం చేపట్టిన దళిత బంధు పథకాన్ని మొక్కుబడిగా కాకుండా రాష్ట్రవ్యాప్తంగా పటిష్టంగా అమలు చేయాలని దళిత కుల పోరాట సమితి తెలంగాణ రాష్ట్ర శాఖ ఉపాధ్యక్షుడు ముడి మార్టిన్ డిమాండ్ చేశారు. శుక్రవారం దళిత హక్కుల పోరాట సమితి కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ, ప్రభుత్వం దళిత బందు పథకాన్ని ఎన్నికలు జరిగే ప్రాంతాల్లో ఓట్ల కోసం హడావుడిగా అమలు చేస్తోంది తప్ప దళితుల అభ్యున్నతి కోసం కాదని ఆయన విమర్శించారు. గతంలో నియోజకవర్గానికి 100 మంది చొప్పున దళిత బంధు పథకాన్ని అమలు చేస్తామని చెప్పి కేవలం హుజూరాబాద్, మునుగోడు ఉప ఎన్నికలకే పరిమితం చేశారన్నారు. 2023–24 బడ్జెట్‌లో దళిత బంధుకు రూ.17,700లు కేటాయించారని, వీటిని కేవలం దళిత బంధు పథకం కోసమే ఖర్చు చేయాలని మార్టిన్ కోరారు.

కేశవ్‌నగర్‌లో కార్పొరేటర్ పర్యటన



కేశవనగర్ కాలనీలోని సమస్యలు తెలుసుకుంటున్న కార్పొరేటర్ కవితారెడ్డి

వెంకటేశ్వరకాలనీ: శ్రీనగర్ కాలనీ సమీపంలోని కేశవ్‌నగర్ కాలనీలో త్వరలో చేపట్టనున్న కొత్త సీవరేజి పైప్‌లైన్ పనుల నిర్మాణ ప్రాంతాన్ని శుక్రవారం వెంకటేశ్వరకాలనీ డివిజన్ కార్పొరేటర్ మన్నె కవితారెడ్డి, జలమండలి ఎల్లారెడ్డిగూడ సెక్షన్ మేనేజర్ శ్యాంతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కాలనీ సంక్షేమ సంఘం నేతలతో కలిసి స్థానిక సమస్యలపై సమీక్షించారు. సీవరేజి పైప్‌లైన్ పనులు పూర్తయితే ఇక్కడ ఎలాంటి సమస్యలు ఉత్పన్నం కావని ఈ సందర్భంగా కార్పొరేటర్ అన్నారు.

పెట్టుబడి పేరుతో రూ.15 లక్షల టోకరా

హిమాయత్‌నగర్: వ్యాపారంలో ఇన్వెస్ట్‌మెంట్ పేరుతో నగర వాసికి సైబర్ నేరగాళ్లు టోకరా వేశారు. నగరానికి చెందిన ఓ వ్యక్తికి ఆరు నెలల క్రితం టెలిగ్రామ్ గ్రూప్ ద్వారా గుర్తు తెలియని వ్యక్తి పరిచమయ్యాడు. అప్పట్లో పెట్టుబడి కోసం డబ్బు పెట్టమంటే నగర వాసి ఆసక్తి చూపలేదు. ఇది జరిగిన ఆరు నెలల తర్వాత నగర వాసికి వాళ్లే మళ్లీ కాల్ చేసి గతాన్ని గుర్తు చేసి పరిచయం చేసుకున్నారు. ఆరు నెలల తర్వాత గుర్తుపెట్టుకుని మళ్లీ కాల్ చేయడంతోవారిపై నమ్మకం కలిగి కొంత డబ్బు పెట్టుబడి (ఇన్వెస్ట్‌మెంట్)పెట్టాడు. తొలుత లాభాలు ఇచ్చిన ఆ కేటుగాళ్లు ఆ తర్వాత రూ.15 లక్షలకు ముంచారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఏసీపీ కేవీఎం ప్రసాద్ తెలిపారు.

ఖైరతాబాద్‌లో బీఆర్ఎస్‌కు షాక్

పెద్ద సంఖ్యలో కాంగ్రెస్‌లో చేరికలు



మాదాసు ఆనంద్ కుమార్‌కు కాంగ్రెస్ కండువా వేస్తున్న విజయారెడ్డి

వెంకటేశ్వరకాలనీ: ఖైరతాబాద్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీకి షాక్ ఇస్తూ ప్రధాన నేతలతో పాటు పలువురు కార్యకర్తలు కాంగ్రెస్‌లో చేరారు. శుక్రవారం ఖైరతాబాద్ కాంగ్రెస్ నాయకురాలు, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పి.విజయారెడ్డి సమక్షంలో వెంకటేశ్వరకాలనీ డివిజన్ బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి మాదాసు ఆనంద్ కుమార్‌తో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్‌లో చేరారు. వీరందరికీ ఆమె పార్టీ కండువాలు వేసి కాంగ్రెస్‌లోకి ఆహ్వానించారు. అనంతరం విజయారెడ్డి మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీతోనే సామాజిక న్యాయం సాధ్యమవుతుందని భావించి ఇటీవల కాలంలో బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలు కాంగ్రెస్‌లో చేరుతున్నారన్నారు. టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి నేతృత్వంలో తెలంగాణలో రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని, ఖైరతాబాద్‌లో కూడా కాంగ్రెస్ జెండా ఎగురవేయడం ఖాయమని అన్నారు. బీఆర్ఎస్ నాయకులు పవన్‌కుమార్, నల్లా శ్రీనివాస్, ఎం.రాజ్‌కుమార్, సర్వర్, ఎం.శ్రీనివాస్, చారి, సుధాకర్, మన్నె శ్రీనివాస్, మధు, అరుణ్, షరీన్, అమృతరాజ్‌తో పాటు పలువురు కార్యకర్తలు కాంగ్రెస్‌లో చేరారు.

ఆస్తి పన్ను వసూళ్లపై ప్రత్యేక దృష్టి

- లక్ష్యాన్ని చేరేందుకు ప్రణాళికలు
- రంగంలోకి ప్రత్యేక బృందాలు
- అవసరమైతే మొండిబకాయిదారుల ఆస్తుల జప్తు

బంజారాహిల్స్: ఆస్తి పన్ను వసూళ్ల లక్ష్యాలను చేరుకోవడంపై జీహెచ్ఎంసీ పన్ను విభాగం అధికారులు దృష్టి పెట్టారు. ప్రత్యేక బృందాలను రంగంలోకి దింపి చెల్లింపుదారుల నుంచి బకాయిలతో పాటు తాజా పన్ను వసూలు చేస్తున్నారు. బకాయిలు చెల్లించేందుకు ఎవరైనా మొండికేస్తే ఆస్తులు జప్తు చేయాలని నిర్ణయించారు.



ఆస్తి పన్ను వసూలు చేస్తున్న ట్యాక్స్ ఇన్‌స్పెక్టర్

- జీహెచ్ఎంసీ సర్కిల్–18 పరిధి కిందకు వచ్చే బంజారాహిల్స్, జూబ్లీహిల్స్, వెంకటేశ్వరకాలనీ, షేక్‌పేట డివిజన్లతో పాటు సర్కిల్–17 పరిధి కిందకు వచ్చే ఖైరతాబాద్, సోమాజిగూడ, అమీర్‌పేట, సనత్‌నగర్ డివిజన్ల పరిధిలో పన్ను వసూళ్లు ముమ్మరం చేశారు.
- గతేడాది కంటే మించి ఈ ఆర్థిక సంవత్సరంలో పన్ను రాబట్టాలని ప్రణాళికలు సిద్ధం చేసి ఆ మేరకు చర్యలు చేపట్టారు. ముఖ్యంగా బకాయిదారుల నుంచి పన్ను వసూలు చేయడమే లక్ష్యంగా గత పది రోజుల నుంచి ప్రత్యేక దృష్టి కేంద్రీకరించారు.
- జీహెచ్ఎంసీ సర్కిల్–18 పరిధిలో ఆస్తి పన్ను చెల్లింపుదారులు 62835 మంది ఉండగా, 2022–23 ఆర్థిక సంవత్సరానికి గాను రూ. 200 కోట్లు పన్ను వసూలు చేయాలని లక్ష్యాలను నిర్దేశించుకున్నారు.
- ఫిబ్రవరి మూడో వారానికి 39348 మంది పన్నుల రూపంలో రూ.150.47 కోట్లు చెల్లించారు. –ఈ నెలాఖరులోగా పన్ను చెల్లించాలని ఇప్పటికే చెల్లింపుదారులకు అవగాహన కల్పించడంతో పాటు ముందుగా పన్ను చెల్లిస్తే కలిగే ప్రయోజనాలను కూడా తెలియజేస్తున్నామని డీఎంసీ రజినీకాంత్‌రెడ్డి తెలిపారు.
- ఇలా ఉండగా, 2021–22 ఆర్థిక సంవత్సరంలో మొత్తం లక్ష్యం రూ. 182 కోట్లు లక్ష్యంగా పెట్టుకోగా, ఇందులో 158.50 కోట్లు వసూలైనట్లు డీఎంసీ చెప్పారు. ఈసారి రూ. 200 కోట్ల లక్ష్యాన్ని చేరే క్రమంలో వచ్చేనెలాఖరు వరకు వసూళ్లపై దృష్టి పెడతామన్నారు.
- పన్ను వసూళ్ల కోసం బిల్ కలెక్టర్లు, ట్యాక్స్ ఇన్‌స్పెక్టర్లతో బృందాలతో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. భారీగా బకాయిలు పడ్డ చెల్లింపుదారుల జాబితాను రూపొందించారు. వీరికి రెడ్‌నోటీసులు జారీ చేసేందుకు సిద్ధమవుతున్నారు.
- మొండి బకాయిలు వసూలు చేసే క్రమంలో మరింత కఠినంగా వ్యవహరించాలని నిర్ణయించారు. అవసరమైతే ఆస్తులు జప్తు చేయాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. నాలుగైదేళ్లుగా ఆస్తి పన్ను బకాయిలు పడ్డవారి జాబితాను తయారు చేసిన అధికారులు వారిపై దృష్టి పెట్టారు. అవసరమైతే వారి కార్యాలయాలను సీజ్‌చేసేందుకు కూడా వెనుకడుగు వేసేది లేదని హెచ్చరిస్తున్నారు.
- మార్చి నెలాఖరుకు ఈ ఆర్థిక సంవత్సరం ముగియనుండటంతో ఆ లోపు పన్ను వసూళ్లు పూర్తి చేయాలని నిర్ణయించిన అధికారులు ఆ మేరకు ప్రత్యేక బృందాలతో ప్రతిరోజూ సమీక్షలు నిర్వహిస్తున్నారు.

పేదలకు అండగా బీఆర్ఎస్ ప్రభుత్వం

వెంగళరావునగర్: రాష్ట్రంలోని నిరుపేదలకు బీఆర్ఎస్ ప్రభుత్వం నిరంతరం అండగా ఉంటుందని జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ అన్నారు. వెంగళరావునగర్ డివిజన్‌కు చెందిన సుశీలకు వైద్య చికిత్సల నిమిత్తం సీఎం సహాయ నిధి నుంచి రూ.2.50లు, మహ్మద్ హుస్సేన్ అనే వ్యక్తికి రూ.60 వేలు మంజూరయ్యాయి. ఇందుకు సంబంధించిన చెక్కులను లబ్ధిదారులకు ఆయన జూబ్లీహిల్స్‌లోని ఎమ్మెల్యే కార్యాలయంలో శుక్రవారం అందజేశారు.

కార్యక్రమంలో కార్పొరేటర్ దేదీప్య విజయ్, టీఆర్ఎస్ నాయకులు వేణు, విజయ్‌కుమార్, శ్యాంరావు, సత్యనారాయణ, కృష్ణ, పవన్, జహంగీర్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌సీసీతో క్రమశిక్షణ



సర్టిఫికెట్లు అందుకున్న విద్యార్థులతో డిప్యూటీ డీఈఓ శ్యామ్యూల్‌రాజ్ తదితరులు

వెంగళరావునగర్: ఎన్‌సీసీలో చేరితే క్రమశిక్షణతో పాటుగా దేశభక్తి పెంపొంది ఉత్తమ పౌరులుగా తయారవుతారని ఖైరతాబాద్ ఉప విద్యాశాఖాధికారి శ్యామ్యూల్‌రాజ్ అన్నారు. యూసుఫ్‌గూడ ప్రభుత్వ పాఠశాలలో పదో తరగతి చదువుతూ ఎన్‌సీసీ పూర్తి చేసుకున్న విద్యార్థుల (కేడెట్ల)కు సర్టిఫికెట్లను శుక్రవారం అందజేశారు. ముఖ్యఅతిథిగా హాజరైన డిప్యూటీ డీఈఓ మాట్లాడుతూ, ఎన్‌సీసీ వల్ల క్రమశిక్షణ అలవడుతుందని, అందువల్ల ప్రతి విద్యార్థి ఎన్‌సీసీలో చేరాలని సూచించారు. శ్రద్ధగా చదివి పదో తరగతి పరీక్షల్లో మంచి మార్కులతో పాస్ కావాలన్నారు. ఎన్‌సీసీ రెండో సంవత్సరం పూర్తయి ఈనెల 26న జరుగనున్న ఎన్‌సీసీ–ఏ సర్టిఫికెటు పరీక్షకు హాజరుకానున్న విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు. తెలంగాణ 4వ ఎన్‌సీసీ బెటాలియన్ ఆర్మీ అధికారులు, పాఠశాల ఇన్‌చార్జి హెచ్‌ఎం నర్సింహ, స్కూల్ ఎన్‌సీసీ అధికారి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

కోర్టులో లొంగిపోయిన బల్విందర్ సింగ్



బంజారాహిల్స్: నగరానికి చెందిన ప్రముఖ బిల్డర్ పరువు ప్రతిష్టలకు భంగం కలిగించేలా ఓ యువతి పేరుతో ఆకాశ రామన్న ఉత్తరాలు రాయించిన కేసులో ప్రముఖ వ్యాపారవేత్త పంజాబ్ క్రాకరీ హౌస్ పీసీహెచ్ ఈ–జోన్ అధినేత బల్విందర్ సింగ్ నాంపల్లిలోని 17వ మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ ఎదుట లొంగిపోయాడు. ఆకాశ రామన్న ఉత్తరాలు రాసి రూ.5 కోట్లు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ బిల్డర్‌ను బ్లాక్ మెయిల్ చేశాడన్న ఫిర్యాదు మేరకు జూబ్లీహిల్స్ పోలీసులు ఐపీసీ సెక్షన్ 469, 419, 389 కింద బల్విందర్ సింగ్‌పై కేసు నమోదు చేసిన విషయం విదితమే. పోలీసులు ఈ కేసులో తనను అరెస్టు చేయకుండా ఉండేందుకు బెయిల్ మంజూరు చేయాలని బల్విందర్ సింగ్ ముందుగానే కోర్టును ఆశ్రయించాడు. కోర్టు బెయిల్ మంజూరు చేయకపోవడంతో నాంపల్లి కోర్టులో లొంగిపోయాడు. కాగా, గతంలోనూ బల్విందర్ సింగ్‌ను మనీలాండరింగ్ సింగ్ కేసులో ఈడీ అరెస్ట్ చేసింది. పలు బ్యాంకుల్లో రుణాలు తీసుకొని ఎగ్గొట్టిన కేసుల్లోనూ నిందితుడిగా ఉన్నాడు.

మహిళా దినోత్సవాన్ని పండుగలా జరుపుకోవాలి

రహమత్‌నగర్: ప్రపంచ మహిళా దినోత్సవాన్ని పండుగలా జరుపుకోవాలని బోరబండ డివిజన్ బీఆర్ఎస్ మహిళా విభాగం అధ్యక్షురాలు దేవమణి సూచించారు. మార్చి 7న జరిగే వేడుకల్లో బోరబండ డివిజన్ నుంచి మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సైట్–1లోని షాహీద్ తుర్రేబాజ్‌ఖాన్ ఫంక్షన్ హాల్లో శుక్రవారం నిర్వహించిన డివిజన్ మహిళా కమిటీ సమావేశంలో ఆమె మాట్లాడుతూ, ఎమెల్యే మాగంటి గోపీనాథ్ సారథ్యంలో మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని నిర్ణయించామన్నారు. మార్చి 1 నుంచి మహిళలకు ఆటలు, సాంస్కృతిక పోటీలు నిర్వహిస్తామని, ఆసక్తి గల వారు ఈ పోటీల్లో పాల్గొనాలని సూచించారు. మార్చి 9న హైటెక్ హోటల్ వద్ద జరిగే కార్యక్రమంలో ఎమ్మెల్యే గోపీనాథ్ చేతుల మీదుగా బహుమతులు అందజేస్తారన్నారు. ప్రతి బూత్ నుంచి మహిళలను తరలించాలని, ఇందు కోసం స్థానిక బీఆర్ఎస్ పార్టీ నాయకులు సహకారం అందిస్తారన్నారు. డివిజన్ ప్రధాన కార్యదర్శులు రజియా, నాగమణి, వర్కింగ్ ప్రెసిడెంట్లు పార్వతి, చంద్రకళ, ఉపాధ్యక్షులు సయిదా, తిరుపతమ్మ, కోశాధికారి సూర్యకళతో పాటు డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు కృష్ణమోహన్, కోఆర్డినేటర్ విజయసింహ, మైనారిటీ సెల్ అధ్యక్షుడు సర్దార్, తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా శ్రీవారి గరుడ వాహన సేవ



మోహినీ అవతారంలో ఊరేగుతున్న శ్రీవారు



గరుడ వాహన సేవలో వెంకటేశ్వర స్వామి

ఫిలింనగర్: జూబ్లీహిల్స్‌లోని టీటీడీ శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో జరుగుతున్న వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం స్వామివారు ఉదయం మోహినీ అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. వివిధ ప్రాంతాల నుంచి వందలాదిగా విచ్చేసిన భక్తులు పల్లకీ సేవను తిలకించి స్వామివారిని దర్శించుకున్నారు. రాత్రి జరిగిన గరుడ వాహన సేవలో సైతం భక్తులు వేలాదిగా పాల్గొన్నారు. వేడుకల్లో భాగంగా తెల్లవారుజామున స్వామివారికి సుప్రభాతం, తోమాల, అర్చన జరిగాయి. ఉదయం స్వామివారి సర్వదర్శనానికి భక్తులను అనుమతించారు. స్నపన తిరుమంజనం వేడుక కూడా వైభవంగా జరిగింది. సాయంత్రం ఊంజల్ సేవ ఆధ్యాత్మికతను సంతరించుకుంది. రాత్రి నిర్వహించిన ఏకాంత సేవలో భక్తులు భారీగా పాల్గొన్నారు. ఒక వైపు వాహన సేవలు, మరోవైపు శ్రీవారి దర్శనానికి భక్తులు పోటెత్తడంతో ఆలయ పరిసరాలన్నీ భక్తులతో కిటకిటలాడాయి.

ప్రభుత్వం లాక్కున్న భూములను స్వాధీనం చేసుకుంటాం

తెలంగాణ భూ రక్షణ సమితి వెల్లడి

పంజగుట్ట: ప్రభుత్వం గ్రామస్థాయిలో బలవంతంగా లాక్కున్న భూములన్నింటినీ తిరిగి స్వాధీనం చేసుకొని బాధితులకు ఇప్పిద్దామని వక్తలు పేర్కొన్నారు. తెలంగాణ భూ రక్షణ సమితి ఆధ్వర్యంలో శుక్రవారం అసైన్డ్ భూ బాధితుల సదస్సు నిర్వహించారు. సమితి అధ్యక్షుడు బుగ్గ మైసయ్య, చింత స్వామిల అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్లు ఇటుకల పురుషోత్తం, ముత్తయ్య, సుప్రీంకోర్టు అడ్వకేట్ జన ప్రసంగి, వంశీతిలక్, విఠల్ మాట్లాడారు. భారతదేశంలో అసైన్డ్ భూమలను లాక్కుంటున్న ఏకైక ముఖ్యమంత్రి కేసీఆర్ మాత్రమే అని వారు పేర్కొన్నారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర రెడ్డి హయాంలో 15 లక్షల ఎకరాల భూమిని పేదలకు పంపిణీ చేయగా, ప్రస్తుత ప్రభుత్వం గత దశాబ్దాల కాలంగా సాగు చేసుకుంటున్న భూమిని లాక్కుంటుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. సమావేశంలో కమ్మెట రామస్వామి, రాచకొండ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

అక్రమ నిర్మాణం తొలగింపు

శ్రీనగర్‌కాలనీ: ఎర్రగడ్డ డివిజన్ సారథినగర్‌లోని ప్రభుత్వ స్థలంలో గురువారం రాత్రి చేపట్టిన అక్రమ నిర్మాణం (రేకుల షెడ్డు)ను శుక్రవారం ఖైరతాబాద్ రెవెన్యూ సిబ్బంది తొలగించారు. ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించి నిర్మాణం చేపట్టడంపై ఎస్ఆర్ నగర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. అక్రమ నిర్మాణం చేపట్టిన వారిపై కఠిన చర్యలు తప్పవని అధికారులు ఈ సందర్భంగా హెచ్చరించారు.

ప్రజాసమస్యల పరిష్కారమే లక్ష్యం



కార్యక్రమంలో మాట్లాడుతున్న ప్రశాంత్

వెంగళరావునగర్: స్థానికంగా ఉన్న సమస్యలు తెలుసుకుని వాటిని పరిష్కరించడమే భారతీయ జనతా పార్టీ ముఖ్య లక్ష్యం ఆ పార్టీ సీనియర్ నాయకులు అన్నారు. వెంగళరావునగర్ డివిజన్ జవహర్‌నగర్‌లో శుక్రవారం ప్రజాగోస–బీజేపీ భరోసా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ, ప్రజాగోస కార్యక్రమంలో బూత్‌స్థాయిలో నెలకొన్న సమస్యలను తెలుసుకొని వాటి పరిష్కారంపై దృష్టి సారిస్తూ ముందుకు వెళ్తున్నామన్నారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు లంకెల దీపక్‌రెడ్డి, ప్రేమ్‌కుమార్, కాలేరు రవీందర్, బంగారు ప్రశాంత్, కైలాస్‌నాథ్, చింతల శివకుమార్, ఎస్.విజయ్ తదితరులు పాల్గొన్నారు.

అభినందనలు



తెలుగు సినీ నిర్మాతల మండలి అధ్యక్షుడిగా విజయం సాధించిన దామోదర ప్రసాద్‌ను ఫిలిం ఛాంబర్‌లో శుక్రవారం కలిసి అభినందిస్తున్న ఫిల్మ్ నగర్ సొసైటీ కార్యదర్శి కాజా సూర్యనారాయణ. – ఫిల్మ్‌నగర్

సందడిగా గ్రాడ్యుయేషన్ డే

ఫిలింనగర్: జూబ్లీహిల్స్ రోడ్ నం. 45లోని భారతీయ విద్యాభవన్ ఆత్మకూరి రామారావు స్కూల్‌లో శుక్రవారం ప్రీ ప్రైమరీ విద్యార్థుల గ్రాడ్యుయేషన్ డే వేడుకలు కనుల పండువగా జరిగాయి. పట్టాలు అందుకున్న చిన్నారులు గ్రూప్ ఫొటోలకు ఫోజులిచ్చారు. ఆట, పాటలతో సందడి చేశారు. పట్టాలు అందుకున్న చిన్నారులను స్కూల్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్‌పి రాణి అభినందించారు.



చిన్నారిపై లైంగికదాడికి యత్నం... నిందితుడి రిమాండ్



నిందితుడు మోహన్

బంజారాహిల్స్: ఐదేళ్ల చిన్నారిపై లైంగికి దాడికి యత్నించిన నిందితుడిని బంజారాహిల్స్ పోలీసులు శుక్రవారం అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. వివరాల్లోకి వెళ్తే... కొమరం భీం జిల్లా రెబ్బెన మండలం తుంగెడం గ్రామానికి చెందిన బామిని మోహన్ (29) పంజగుట్టలో అద్దెకుంటూ గచ్చిబౌలిలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో ల్యాబ్ టెక్నీషియన్‌గా పని చేస్తున్నాడు. ఈ నెల 22న మధ్యాహ్నం ఫిలింనగర్‌లోని మాగంటి కాలనీలో నివసించే స్నేహితుడు ప్రసాద్ ఇంటికి వచ్చిన మోహన్ పీకలదాకా మద్యం తాగాడు. మద్యం మత్తులో ఉన్న అతను సాయంత్రం అదే ఇంటి కింది భాగంలో ఉంటున్న ఎల్‌కేజీ చిన్నారికి చాక్లెట్ ఇస్తానని గదిలోకి తీసుకెళ్లాడు. దుస్తులు విప్పేసిన మోహన్ ఆ చిన్నారితో అసభ్యంగా ప్రవర్తించాడు.రోదిస్తూ బయటికి వచ్చిన చిన్నారిని ఏం జరిగిందని తల్లి ప్రశ్నించగా.. జరిగిన విషయం చెప్పింది. స్థానికులు నిందితుడు మోహన్‌తో పాటు విందుకు పిలిచిన స్నేహితుడు ప్రసాద్‌ను చితకబాదారు. అక్కడి నుంచి మోహన్ పరారు కాగా చిన్నారి తల్లి బంజారాహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. పోలీసులు నిందితుడిపై పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు.

ఆకట్టుకుంటున్న కళాకృతులు



ప్రదర్శనలో ఉంచిన కళాకృతులు

బంజారాహిల్స్: బంజారాహిల్స్ రోడ్ నం. 12, ఎమ్మెల్యే కాలనీ రోడ్డులోని క్రాఫ్ట్ కౌన్సిల్ ఆఫ్ తెలంగాణ హాల్‌లో సన్మాన్ 2023 పేరుతో ఏర్పాటు చేసిన హస్తకళాకృతుల ప్రదర్శన సందర్శకులను విశేషంగా ఆకట్టుకుంటోంది. దేశ నలుమూలల నుంచి ప్రఖ్యాతి చెందిన హస్తకళాకారులు తమ ఉత్పత్తులను ఇక్కడ ప్రదర్శించడంతో పాటు విక్రయిస్తున్నారు. శుక్రవారం (ఈనెల 24న) ప్రారంభమైన ఈ ప్రదర్శన శనివారం (25న) కూడా కొనసాగనుంది. అరుదైన డిజైన్లు, ఆకట్టుకునే కళాకృతులు, కలర్‌ఫుల్ కాంబినేషన్‌లో సహజసిద్ధంగా తయారు చేసిన బ్యాగులు, దుస్తులు, తంజావూరు పెయింటింగ్‌లు, చీరలను ప్రదర్శనలో ఉంచారు. మహిళల నుంచి ఈ ప్రదర్శనకు విశేష స్పందన లభిస్తోందని నిర్వాహకులు తెలిపారు.

రేపు టైమ్ టాలెంట్ సెర్చ్ పరీక్ష

బంజారాహిల్స్: క్యాట్ 2023 రాయగోరు విద్యార్థుల కోసం టైమ్ ఇనిస్టిట్యూట్ తాజాగా స్కాలర్‌షిప్ టెస్ట్–టైమ్ టాలెంట్ సర్చ్ ఎగ్జామినేషన్ (టీటీఎస్ఈ)ను నిర్వహించనుంది. ఈ పరీక్షలను రెండు స్లాట్స్‌లో ఉదయం 10 నుంచి సాయంత్రం 6 గంటల వరకు నిర్వహిస్తామని నిర్వాహకులు తెలిపారు. అభ్యర్థులు ఎక్కడి నుంచైనా ఈ పరీక్షలను ఈ నెల 26న రాయవచ్చన్నారు. ఈ పరీక్ష గంట వ్యవధి మాత్రమే ఉంటుందన్నారు. ఈ పరీక్షలో టీటీఎస్ఈలో మల్టిపుల్ ఛాయిస్ ప్రశ్నలు క్వాంటిటేటివ్ ఎబిలిటి, లాజికల్ ఎబిలిటి, వెర్బల్ ఎబిలిటి ఆధారంగా ఉంటాయన్నారు.

'బీజేపీకి గుణపాఠం చెప్పాలి'

లిబర్టీ: కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం బీసీల పట్ల తీవ్రమైన నిర్లక్ష్య ధోరణితో వ్యవహరిస్తోందని బీసీ దళ్ జాతీయ అధ్యక్షుడు దుండ్రు కుమారస్వామి ఆరోపించారు. శుక్రవారం బీసీ దళ్ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. జనాభాలో సగభాగానికి పైగా ఉన్న బీసీల పట్ల బీజేపీ ప్రభుత్వం తీవ్ర వివక్ష ప్రదర్శిస్తోందని, బీసీల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవడం లేదన్నారు. ఇకపై దేశంలో ఎక్కడ ఎన్నికలు జరిగినా బీసీలంతా ఏకమై బీజేపీకి గుణపాఠం చెప్పేందుకు సిద్ధం కావాలని కుమార స్వామి అన్నారు.





సాక్షి
మీరు వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు, శ్రద్ధాంజలి, వర్ధంతి, జయంతి, వ్యాపార, ఉద్యోగ ప్రకటనలు, నోటీసులు, బహిరంగ ప్రకటనలు మొదలగు అన్ని రకాల ప్రకటనలు సాక్షి దినపత్రిక కొరకు సంప్రదించండి.
9912220379
9640081203


రూపాలి జకాకా

'ఆమె చేస్తున్న కృషిని ప్రతి ఒక్కరూ మెచ్చుకోవాలి' అని ఒరిస్సా ముఖ్యమంత్రి నవీన్ పట్నాయక్ ఇటీవల ట్విటర్‌లో కామెంట్ చేశారు. 75 ఏళ్ల రూపాలి జకాకాను రాయగడ జిల్లాలోని మన్యం ప్రాంతంలో మన్యం థెరిసాగా పిలుచుకుంటారు. దానికి కారణం గవర్నమెంట్‌తో ఏ పని జరగాలన్నా ఈమె సాయం చేయాల్సిందే.

మన్యం థెరిసా

మన్యంలోని సాహి అనే గ్రామంలో చీకటి పడి భోజనాలు అయ్యాక ఒక్కొక్కరుగా రూపాలి జకాకా ఇంటికి చేరుకుంటారు. అక్కడ సభ తీరి తమ కష్టసుఖాలు చెప్పుకుంటారు. ఆమె అన్నీ వింటుంది. ఎవరికి ఏ సాయం కావాలో, ఏ పథకం ద్వారా సాయం అందించాలో జ్ఞాపకం పెట్టుకుంటుంది. తెల్లవారి లేచి ఇంట్లో పనులు ముగించుకుని ఊర్లో ఉన్న స్కూల్ దగ్గరకు వెళుతుంది. అక్కడి హెడ్మాస్టర్‌కు ఆమె ఏ పని మీద వచ్చిందో తెలుసు. ఒక్కొక్కరి పేరు ఆమె చెబుతుంటే వారి పేరుతో అప్లికేషన్లు రాసి సహాయం చేస్తాడు. ఆమె వాటిని అధికారులకు చేరవేయడానికి బయలుదేరుతుంది. దాదాపుగా ఇది ఆమె దినచర్య.

ఒరిస్సా రాయగడ జిల్లాలోని హాలువా పంచాయతీలో సాహితో సహా 18 గ్రామాలు ఉన్నాయి. అన్నీ ఆదివాసీ గ్రామాలే. పెద్ద వాళ్లంతా దాదాపుగా నిరక్షరాస్యులే. వారందరి సమస్యలు తీర్చే స్వచ్ఛంద కార్యకర్త రూపాలి జకాకా.

భర్త మరణంతో

రూపాలి జకాకాకు 35 ఏళ్లు ఉన్నప్పుడు ఆమె భర్త అంతర్ జకాకాకు జబ్బు చేసింది. హాలువాలో ఉన్న ఆరోగ్య కేంద్రంలో చేతనైన వైద్యం చేశారు గాని అది సరిపోలేదు. ఇంతకు మించి వైద్యం చేయాలంటే రాయగడ వెళ్లాలి. ఉచిత వైద్యం పొందాలి. అది ఎలాగో చెప్పమని వారినీ వీరినీ బతిమాలింది. ఎవరూ సాయం చేయలేదు. భర్త మరణించాడు. కూతురితో జకాకా మిగిలింది. 'మన బతుకులు ఇంతేనమ్మా. దిక్కులేని బతుకులు. వీరి కోసం ఏదైనా చేయి నువ్వు' అని ముసలి తండ్రి అన్నాడు. ఆ మాటలు జకాకా మీద పని చేశాయి. అప్పటికి ఆమె వంట చెరకు సేకరించి అమ్మి బతుకుతోంది. ఇల్లు కూడా సరిగా లేదు. అయినా సరే తన బాగు చూసుకోక అందరి కోసం పని చేయడం మొదలుపెట్టింది. గత 40 ఏళ్లుగా చేస్తూనే ఉంది.

> మేము అడవిలో ఉంటాము గనుక అధికారులు వచ్చేవారు కాదు. నేనే రాయగడకు తిరిగి వారిని రప్పించేలా చేశాను.
> – జకాకా

ప్రభుత్వం ప్రజల కోసం, ఆదివాసీల కోసం ఏమేం పథకాలు నిర్వహిస్తోందో కనుక్కుని అవన్నీ అందేలా సాయం చేస్తోంది జకాకా. 'మేము అడవిలో ఉంటాము గనుక అధికారులు వచ్చేవారు కాదు. నేనే రాయగడకు తిరిగి వారిని రప్పించేలా చేశాను' అంటుంది జకాకా. పథకాలు అందాలంటే డెత్ సర్టిఫికెట్, బర్త్ సర్టిఫికెట్ చాలా ముఖ్యమని ఆమె తెలుసుకుంది. అందుకే తన పంచాయతీలో చావు, పుట్టుక జరిగితే సర్టిఫికెట్లు తీసుకోమని వెంట పడుతుంది. అవి వచ్చేలా చూసి వారి కుటుంబ సభ్యులకు వాటిని అందిస్తుంది.

5000 మందికి సాయం

ఇంత వయసు వచ్చినా జకాకాలో చరుకుదనం పోలేదు. ఎంత దూరమైనా నడుస్తుంది. కంటి చూపుకు ఢోకా లేదు. అందుకే ఉదయం నుంచి సాయంత్రం వరకూ ఊళ్లోనో చుట్టు పక్కల పల్లెల్లోనో తిరుగుతూనే ఉంటుంది. ఇప్పటికి ఆమె 5000 మందికి సాయం అందించినట్టు అధికారులే లెక్క తేల్చడం కాదు... ఇటీవల రాయగడకు పిలిచి సన్మానం కూడా చేశారు. ఒరిస్సా ముఖ్యమంత్రి ఆమెను మెచ్చుకుంటూ ట్వీట్ చేసి 'ప్రజల కోసం ఉద్దేశించిన పథకాలు అట్టడుగు స్థాయికి చేరాలంటే ఇటువంటి వారు చేసే కృషి స్ఫూర్తి కావాలి' అన్నారు.

జకాకా ఇప్పుడు తన కూతురు, మనవరాలు, మనవడితో కలిసి జీవిస్తోంది. పంట పొలాల్లో పని ఉంటే చేస్తోంది. అధికారులు ఆమెకు 20 కేజీల బియ్యం, 500 రూపాయల నగదు ప్రతి నెలా అందేలా శాంక్షన్ చేశారు. ఇప్పటికీ ఆమె ఇల్లు అంతంత మాత్రంగానే ఉంది. అయినా సరే తన కోసం కాకుండా ఊరి జనాల కోసం ఆమె తిరుగుతూనే ఉంటుంది. సాటి వారికి సాయం చేయడంలో సంతృప్తే ఆమెకు సంజీవనిలా పని చేస్తున్నట్టుంది.


ప్రతీకాత్మక చిత్రం

● ప్లాస్టిక్ కాలుష్యానికి చెక్

ఇంట్లోనే మొదలవ్వాలి

మీకు తెలుసా? ప్రపంచ వ్యాప్తంగా తయారవుతున్న ప్యాకింగ్ మెటీరియల్‌లో మూడింట రెండు వంతులు ఆహార పదార్థాలను ప్యాక్ చేయడానికే ఖర్చవుతోంది. ఈ ప్యాకింగ్ మెటీరియల్‌లో పేపర్, పేపర్ బోర్డ్, కార్డ్ బోర్డ్, వ్యాక్స్, ఉడ్, ప్లాస్టిక్‌లు, మోనో కార్టన్‌లు... ఇంకా రకరకాలవి ఉపయోగిస్తారు. మిగిలిన అన్నిటికన్నా ప్యాకింగ్ మెటీరియల్‌లో ఉపయోగించే ప్లాస్టిక్ శాతం తక్కువే. కానీ మట్టిలో కలిసిపోకుండా పల్లపు ప్రదేశాలకు కొట్టుకుపోతూన్న ప్లాస్టిక్ తోనే సమస్య. క్లైమేట్ చేంజ్, పర్యావరణానికి ఎదురవుతున్న ఇబ్బందుల మీద చర్చించిన ఐక్యరాజ్య సమితి... నదులు, సముద్రాలను ముంచెత్తుతోన్న కాలుష్యాన్ని ప్రపంచం ఎదుర్కొంటున్న అతిపెద్ద సంక్షోభంగా పేర్కొంది. మారుతున్న జీవనశైలి, ఆర్థిక వ్యవస్థ సృష్టిస్తున్న ఈ సమస్యకు మన వంతుగా చెక్ పెట్టడం ఎంతవరకు సాధ్యమో చూద్దాం.

ఫ్యామిలీ ఆడిట్

ప్యాకింగ్ మెటీరియల్‌ని తిరిగి ఉపయోగించడం పట్ల శ్రద్ధ చూపించకపోవడం కూడా ప్రధానమైన కారణం. 'స్వీడన్ వంటి కొన్ని దేశాల్లో ఒక్కశాతం కంటే ఎక్కువ ప్యాకింగ్ మెటీరియల్ చెత్తలోకి వెళ్లదు. అంటే అక్కడ 99 శాతం మళ్లీ వాడకంలోకి వస్తోంది. అదే మనదేశంలో రీయూజ్ 22 శాతానికి మించడం లేద'ని బెంగళూరుకు చెందిన పర్యావరణవేత్త నరేశ్ హెగ్డే చెప్పారు. "మన దేశంలో ముఖ్యంగా పెద్ద నగరాల్లో ఒక్కో కుటుంబం నుంచి ఉదయం పాలప్యాకెట్‌తో మొదలయ్యే ప్యాకింగ్ అవసరం రాత్రి పడుకునే ముందు ఇంటి బయట పెట్టే చెత్త కవర్‌ల వరకు సగటున రెండు నుంచి మూడు కిలోల ప్యాకింగ్ వేస్ట్ ఉత్పత్తి అవుతోంది. ఫుడ్ ఆర్డర్‌ల ద్వారా వచ్చే ప్యాకెట్లది సింహభాగం. ఈ సమస్య సంపన్న కుటుంబాల్లోనే ఎక్కువ. కానీ ఈ విషయంలో ప్రతి కుటుంబం ఆడిట్ చేసుకోవాలి. వ్యర్థాల ఉత్పత్తిని ఎంత మేర నిలువరించవచ్చు అని విశ్లేషించుకుని అమలు చేయాలి" అని చెబుతున్నారు పర్యావరణవేత్తలు.

రీ యూజ్

"మనం ఇప్పుడిప్పుడు ఇళ్లలో తడిచెత్త, పొడిచెత్తలను వేరు చేయడం వరకు అలవరుచుకుంటున్నాం. ఇకపై ఈ రెండింటితోపాటు రీ యూజబుల్ మెటీరియల్‌ను వేరు చేయడం కూడా అలవాటు చేసుకోవాలి. ఒక ప్లాస్టిక్ బ్యాగ్ ఒకసారి వాడి పారేయకుండా వీలైనన్ని ఎక్కువ దఫాలు వాడడం ఒక సూచన. ఇక కొన్నింటిని వాడి పారేయాల్సిందే, తిరిగి వాడడానికి వీలుకాదు. ఉదాహరణకు షాంపూ ప్యాకెట్‌లు, కాస్మటిక్ ఉత్పత్తులు ఈ కోవలోకి వస్తాయి. చైతన్యం ఉన్నప్పటికీ ఎలా డిస్పోజ్ చేయాలో తెలియకపోవడం ఒక కారణం. ప్లాస్టిక్‌ని సరైన విధానంలో రీ సైకిల్ చేయడం, పరిహరించడం మనకు మనంగా చేయగలిగిన పని కాదు. తయారు చేసిన కంపెనీలకే ఆ బాధ్యతను అప్పగిస్తూ ప్రభుత్వాలు చట్టాలు చేయాలని పలు సందర్భాల్లో సూచించాం. ఇదెలాగంటే... సౌందర్యసాధనాలు, షాంపూ, వాషింగ్‌పౌడర్, క్లీనింగ్ ఉత్పత్తులను వాడేసిన తర్వాత ప్యాకెట్‌లను ఏ దుకాణంలో కొన్నామో అదే దుకాణంలో తిరిగి డిపాజిట్ చేయడం అన్నమాట. ఒక వస్తువు ఉత్పత్తి చేసిన కంపెనీ నుంచి కిరాణా దుకాణం వరకు సరఫరా అయినట్లే ఖాళీ ప్యాకెట్లు కూడా సప్లయ్ బ్యాక్ సిస్టమ్ ద్వారా తయారీ స్థానానికి తిరిగి చేరాలి. ఈ నియమాన్ని పాటించగలిగితే ఈ సంక్షోభానికి అడ్డుకట్ట వేయవచ్చు" అంటారు పర్యావరణ విశ్లేషకులు దొంతి నరసింహారెడ్డి.

నిజానికి భారతీయుల జీవనశైలిలో సింగిల్ యూజ్ కంటే ముందు రీ యూజ్ ఉండేది. పాళీతో రాసే ఇంకు పెన్నుల నుంచి కాటన్ చేతి సంచీ వరకు ప్రతి వనరునీ వీలైనన్ని ఎక్కువసార్లు ఉపయోగించేవాళ్లం. యూజ్ అండ్ త్రో, సింగిల్ యూజ్ మాటలు పాశ్చాత్యదేశాల నుంచి నేర్చుకున్న అపభ్రంశమే. కానీ ఇప్పుడు ఆయా దేశాలు రీ యూజ్ వైపు మరలుతూ ఇండియాను వేలెత్తి చూపిస్తున్నాయి. మనం వీలైనంత త్వరగా మనదైన రీ యూజ్ విధానాన్ని తిరిగి మొదలుపెడదాం. ఇంటి వాతావరణాన్ని మార్చుకోగలిగితే అది పర్యావరణ సమతుల్యత సాధనలో తొలి అడుగు అవుతుంది.

– వాకా మంజులారెడ్డి

ప్రత్యామ్నాయాలున్నాయి!

* బర్త్‌డే పార్టీలో థర్మాకోల్ బాల్స్, ప్లాస్టిక్ చమ్కీలను వాడుతుంటారు. అవి లేకుండా వేడుకను ఎకో ఫ్రెండ్లీగా చేసుకోవాలి.
* పెళ్ళిళ్లు ఎకో ఫ్రెండ్లీ వాతావరణంలో చేసుకోవాలి.
* ఇంట్లో ప్లాస్టిక్‌ని అవసరమైన వరకు మాత్రమే ఉపయోగించాలని, తప్పనిసరిగా రీయూజ్ చేయాలనే నియమాలను పెట్టుకోవాలి. ఆ నినాదాన్ని ఇంటి గోడ మీద రాసుకుంటే మనల్ని చూసి మరి కొంత మంది ప్రభావితమవుతారు.
* పేపర్ బ్యాగ్, కాటన్ బ్యాగ్, మొక్కజొన్న పిండితో తయారవుతున్న క్యారీ బ్యాగ్‌ల వంటి ప్రత్యామ్నాయాలను వాడవచ్చు.

కిచెన్‌టిప్స్



* ఎండాకాలంలో పెరుగు తొందరగా పులిసిపోతుంటుంది. అలా కాకుండా ఉండాలంటే తోడు పెట్టిన తర్వాత పాలల్లో చిన్న కొబ్బరి ముక్కవేస్తే పెరుగు కమ్మగా ఉంటుంది.
* తేనెసీసాలో రెండు మూడు మిరియాలు వేస్తే ఎక్కువ కాలం నిల్వ ఉంటుంది. చీమలు కూడా పట్టవు.
* నిమ్మకాయ రసం పిండివేశాక, ఆ నిమ్మడిప్పల్ని పారవేయకుండా వాటితో ప్లాస్టిక్ సామానును రబ్ చేయండి మురికి పోయి అది మెరిసిపోవటాన్ని మీరు గుర్తించగలుగుతారు.
* నిమ్మరసం ఎక్కువగా రావాలంటే పది నిముషాల పాటు గోరువెచ్చటి నీటిలో వేసి ఉంచాలి. ఒకవేళ ఫ్రిజ్‌లో ఉంటే వాటినుంచి రసం తీయటానికి పది నిమిషాల ముందు బయటపెట్టాలి.



షీ ఈజ్ అన్‌స్టాపబుల్

స్త్రీ శక్తి





నేవీ వెల్‌నెస్ అండ్ వెల్ఫేర్ అసోసియేషన్ వ్యవస్థాపక దినోత్సవాన్ని పురస్కరించుకొని, నౌకాదళానికి చెందిన వివిధ విభాగాల మహిళలు 'షీ ఈజ్ అన్‌స్టాపబుల్' నినాదంతో ఈ నెల 14న ఢిల్లీలోని వార్ మెమోరియల్ నుంచి కారు యాత్ర చేపట్టారు. వివిధ నగరాల గుండా సాగిన ఈ కారు యాత్ర మహిళా యోధుల విజయాలను ప్రచారం చేస్తోంది.

జైపూర్‌లోని ఒక కళాశాలలో...

నావికా దళానికి చెందిన పాయల్ గుప్తా, వికాస్ శ్రేయాన్, కుషాల్ పండేకర్‌లు గోవా నుంచి పోర్ట్ లూయిస్ (ఈస్ట్ ఆఫ్రికా) వరకు చేసిన సంచలన సముద్ర యాత్ర గురించి కళ్లకు కట్టినట్లు వివరించారు.

వాతావరణ పరిస్థితులను తట్టుకొని 21 రోజుల పాటు 4.500 కి.మీ నాన్‌స్టాప్‌గా సాగిన ఈ సాహస సముద్ర యాత్ర గురించి విద్యార్థులు ప్రశ్నల వర్షం కురిపించడంతో పాటు నేవీలో చేరడానికి అవసరమైన విద్యార్హతల గురించి ఆసక్తిగా అడిగారు.

బికనేర్‌లోని ఒక స్కూల్‌లో...

లెఫ్టినెంట్ కమాండర్ వర్తికా జోషి నేతృత్వంలో లెఫ్టినెంట్ కమాండర్‌లు ప్రతిభ జమ్వాల్, స్వాతి, విజయాదేవి, ఐశ్వర్య, పాయల్‌గుప్తాలు దేశీయంగా తయారుచేసిన ఐఎన్ఎస్‌వీ తరిణి నౌక ద్వారా వివిధ దేశాలు చుట్టి వచ్చిన 'నావికా సాగర్ పరిక్రమ' గురించి 'షీ ఈజ్ అన్‌స్టాపబుల్' బృందం చెప్పింది విన్న తరువాత విద్యార్థులు చప్పట్లు కొట్టారు. తమకు కూడా అలాంటి సాహసాలు చేయాలని ఉందని మనసులో మాట చెప్పారు.

నావికాదళానికి సంబంధించి మహిళల సాహసగాథలు మాత్రమే కాకుండా అలనాటి స్వాతంత్ర్య పోరాట ఘట్టాలను చెప్పి దేశం కోసం ప్రాణత్యాగం చేసిన వీరులను గుర్తుతెచ్చుకుంది ఈ బృందం.

ఇలా ఎన్నో పట్టణాలలో స్కూల్, కాలేజీ విద్యార్థులతో సమావేశాలు నిర్వహించి నావికాదళ ప్రాముఖ్యత, నావికాదళంలో ఉద్యోగావకాశాల గురించి తెలియజేయడం మాత్రమే కాదు వ్యక్తిత్వ వికాస కోణంలో ఈ బృందం సభ్యులు స్ఫూర్తిదాయకమైన ఉపన్యాసాలు ఇచ్చారు. లైఫ్ స్కిల్స్ గురించి వారికి అర్థమయ్యే భాషలో వివరించారు.

వృద్ధాశ్రమాలు, అనాథాశ్రమాలను సందర్శించి అక్కడ ఉంటున్న వారితో ఆప్యాయంగా మాట్లాడారు.

మహిళల సముద్ర సాహసయాత్రలు ఆయా కాలాలకు మాత్రమే పరిమితమైనవి కావు. ఆ యాత్రలలో ఎన్నో కథలు దాగున్నాయి. శక్తిమంతమైన స్ఫూర్తి ఉంది. వీటిని ప్రజలకు చేరువ చేయడం 'షీ ఈజ్ అన్‌స్టాపబుల్' యాత్ర ముఖ్య ఉద్దేశం. వచ్చిన స్పందన చూస్తే యాత్ర ఉద్దేశం నెరవేరిందని చెప్పవచ్చు.

'నారీశక్తి స్ఫూర్తిని ప్రజల చెంతకు తీసుకువెళ్లడానికి, నావికాదళంలో చేరాలనే ఉత్సాహాన్ని యువతలో కలిగించడానికి ఈ యాత్ర ఉపయోగపడింది' అంటున్నారు వైస్ అడ్మిరల్ దినేష్ త్రిపాఠి.

2,300 కి.మీల ఈ ఆల్–ఉమెన్ కారు యాత్ర ఈరోజు ఢిల్లీలో ముగుస్తుంది.

● రచన-నటన-దర్శకత్వం-సాంకేతిక సహకారం-సంగీతం

ఆల్ ఉమెన్ టీమ్

> కొన్ని నాటకాలు మన జీవితాల్లో నుంచే నడిచొస్తాయి. మన జీవితాన్ని కొత్తగా చూపుతాయి. ఆలోచనలకు పదును పెడతాయి. ఆల్–ఉమెన్ బృందం 'దేఖ్ బహెన్' అచ్చంగా అలాంటి నాటకమే!


'దేఖ్ బహెన్' నాటక బృందం

తల్లి, కూతురు, భార్య, సోదరి, ప్రియురాలు... ఇలా రకరకాల పాత్రలలో ఉన్న మహిళలకు సంబంధించిన నాటకం దేఖ్ బహెన్. ఎనభై నిమిషాల నిడివిగల ఈ ఆల్–ఉమెన్ ప్లే రకరకాల మహిళలకు సంబంధించి రకరకాల భావోద్వేగాల సమ్మేళం. జీవితంలోని తీపి, చేదుల కలయిక.

అస్త ఆరోర, ప్రీతి చావ్లా, ప్రేరణ చావ్లా, శిఖా తల్సానియా, తహీరనాథ్ కృష్ణన్ ఈ నాటకంలో నటించారు.

'రచన అనేది సులువైన పనేమీ కాదు. కత్తి మీద సాము. కొన్నిసార్లు మనతో మనమే పోరాడవలసి ఉంటుంది. ఇది కఠినమైన ప్రయాణమే అయినప్పటికీ మంచి అనుభూతిని కలిగించే ప్రయాణం. ఎన్నో విలువైన జ్ఞాపకాలను పదిలంగా భద్రపరుచుకునే ప్రయాణం' అంటుంది ప్లే రైటర్ దిల్‌షాద్ ఎడిబమ్ ఖురానా.

నాటక రచనలో ఖురానాకు కో–రైటర్ తహీరనాథ్ క్రిష్ణన్ సహకరించారు.

ఈ ఆప్తమిత్రులు నాటకరచన సమయంలో కొన్నిసార్లు ఒకరిపై ఒకరు యుద్ధం ప్రకటించుకుంటారు. అలా అని మొండిగా వ్యవహరించరు.

ఒకరి కాన్సెప్ట్ మరొకరికి నచ్చితే మళ్లీ ఆప్తమిత్రులు అవుతారు.

'నాటక రచనలో ఇద్దరు వ్యక్తులు పాలుపంచుకున్నప్పుడు వాదోపవాదాలు సహజమే. అలా ఉంటేనే నాటకం బలంగా వస్తుంది. కొన్ని విషయాల్లో మా ఇద్దరి ఆలోచనల్లో తేడా ఉన్నప్పటికీ అనేక విషయాల్లో మేము ఒకేలా ఆలోచిస్తాం. ఇదే మా బలం' అని కో–రైటర్ తహీరనాథ్ క్రిష్ణన్ గురించి చెబుతుంది దిల్‌షాద్.

'మహిళల బృందానికి సంబంధించిన నాటకం ఇది. నేల విడిచి సాము చేయని నాటకం. హృదయానికి దగ్గరయ్యే నాటకం. రంగస్థలంపై కనిపించే దృశ్యాలు మనల్ని నిజజీవిత దృశ్యాలతో మమేకమయ్యేలా చేస్తాయి. కొత్తగా ఆలోచించేలా చేస్తాయి. అతి నాటకీయత లేకుండా డైలాగులు సహజంగా ఉంటాయి' అంటుంది కో–రైటర్ తహీరనాథ్ కృష్ణన్.

ముంబైకి చెందిన ప్రేరణ చావ్లా ఈ నాటకానికి దర్శకత్వం వహించింది.

'నన్ను సవాలు చేసే పనులను నెత్తికెత్తుకోవడం అంటే నాకు మొదటి నుంచి ఇష్టం. ఈ నాటకానికి డైరెక్టర్‌గా బాధ్యత తీసుకోవడం కూడా అలాంటిదే. టీమ్ నన్ను బలంగా నమ్మింది. ఆ నమ్మకమే నాకు మరింత బలాన్ని ఇచ్చింది. గొప్ప నటులతో పనిచేయాలనే నా కల దేఖ్ బహెన్ నాటకంతో నిజమైంది' అంటుంది ప్రేరణ చావ్లా.

నాటక రిహార్సెల్ కార్యక్రమాలు ముంబైలో మిలిటరీ క్రమశిక్షణ ప్రమాణాలతో సాగాయి.

'మూస విధానంలో ఈ నాటకాన్ని రూపొందించలేదు. మహిళలకు సంబంధించిన అన్ని కోణాలను వ్యక్తీకరించే నాటకం ఇది' అంటున్నారు నిర్మాత ఆకర్ష్.

ఆకర్ష్ తప్ప ఈ నాటకానికి సంబంధించిన దర్శకులు, సాంకేతిక నిపుణులు, డిజైనర్‌లు, నటులు అందరూ మహిళలే.

'స్క్రిప్ట్ నచ్చిన తరువాత నాటకం విషయంలో జోక్యం చేసుకోలేదు. వారికి పూర్తిగా స్వేచ్ఛ ఇచ్చాను. ఒకరికొకరు సమన్వయం చేసుకుంటూ నాటకం గొప్పగా వచ్చేలా చేశారు. ఈ నాటకం ద్వారా మేము ముందడుగు వేసినట్లుగా భావిస్తున్నాం' అంటున్నాడు ఆకర్ష్.

క్లుప్తంగా...

అజయ్ బంగా హెచ్‌పీఎస్ విద్యార్థే

ప్రపంచ బ్యాంకు అధ్యక్షుడిగా నామినేట్ అయిన బంగా



సాక్షి, హైదరాబాద్: ప్రపంచ బ్యాంకు అధ్యక్షుడిగా నామినేట్ అయిన భారత–అమెరికన్ అజయ్ బంగా బేగంపేటలోని హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ (హెచ్‌పీఎస్) విద్యార్థి. మాస్టర్ కార్డ్ మాజీ సీఈవో అజయ్ బంగా 1976 బ్యాచ్‌కు చెందిన హెచ్‌పీఎస్ విద్యార్థి. ప్రస్తుత వరల్డ్ బ్యాంకు ప్రెసిడెంట్ మాల్పాస్ తర్వాత అజయ్ నామినేట్ అయిన సంగతి తెలిసిందే. 'మా పూర్వ విద్యార్థుల్లో మరొకరు ప్రపంచ సంస్థలో ఉన్నత స్థాయికి చేరుకోవటం పాఠశాలకు గర్వకారణం' అని హెచ్‌పీఎస్ సొసైటీ ప్రెసిడెంట్ గుస్తీ జే నోరి యా తెలిపారు. కాగా, ప్రపంచంలోని ప్రముఖ కంపెనీల అధినేతలు హెచ్‌పీఎస్ విద్యార్థులే కావటం విశేషం. మైక్రోసాఫ్ట్ సీఈవో సత్యనాదెళ్ల, అడోబ్ సీఈవో శంతను నారాయణ్‌తో పాటు కావియం కో–ఫౌండర్ సయ్యద్ భక్షత్, హైదరాబాద్ పోలీసు కమిషనర్ సీవీ ఆనంద్, క్రికెటర్ కామెంటర్ హర్షా భోగ్లే, ప్రముఖ సినీనటులు రానా దగ్గుపాటి, అక్కినేని నాగార్జున, రామ్‌చరణ్, ఏపీ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి, ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఒవైసీ, సమైక్యాంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి కిరణ్‌కుమార్‌రెడ్డి వంటి ఎందరో ప్రముఖులు హెచ్‌పీఎస్ పూర్వ విద్యార్థులు.

కొత్తగా 16 కరోనా కేసులు

సాక్షి, హైదరాబాద్: రాష్ట్రంలో శుక్రవారం 3,209 మందికి కరోనా నిర్ధారణ పరీక్షలు నిర్వహించగా, వారిలో 16 మంది వైరస్ బారిన పడ్డారు. దీంతో రాష్ట్రంలో ఇప్పటి వరకు నమోదైన మొత్తం కరోనా కేసుల సంఖ్య 8.41 లక్షలకు చేరింది. ఒక్కరోజులో కరోనా నుంచి నలుగురు కోలుకోగా, ఇప్పటి వరకు కోలుకున్నవారి సంఖ్య 8.37 లక్షలకు చేరింది.



ఏపీలోని వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంపై విషపు రాతలు రాస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నందుకు నిరసనగా శుక్రవారం శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా ఆత్మకూరులో 'ఈనాడు' ప్రతులను తగులబెడుతున్న ప్రజలు

మరిన్ని వివరాలకు ఈ క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి

ఏపీలో పెట్టుబడులకు అవకాశాలు పుష్కలం

- పరిశ్రమలకు అనువైన పరిస్థితులు కల్పించడంలో ఏపీ ముందుంది
- సగటున 12 రోజుల్లోనే అనుమతులు
- పరిశ్రమలకు 48 వేల ఎకరాలు సిద్ధం
- హైదరాబాద్‌లో జీఐఎస్ రోడ్ షోలో మంత్రులు రాజేంద్రనాథ్, అమర్‌నాథ్
- ఏపీలో పెట్టుబడులు పెట్టాలని పెట్టుబడిదారులకు ఆహ్వానం



సమావేశంలో పాల్గొన్న మంత్రులు బుగ్గన రాజేంద్రనాథ్, గుడివాడ అమర్‌నాథ్ తదితరులు

హైదరాబాద్, బిజినెస్ బ్యూరో: సుదీర్ఘ తీరప్రాంతం, పుష్కలమైన వనరులు, సుశిక్షితులైన మానవ వనరుల లభ్యత, వ్యాపారాలకు ప్రభుత్వ తోడ్పాటు తదితర సానుకూల అంశాలతో పెట్టుబడులు పెట్టేందుకు ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యామ్నాయం మరేదీ లేదని ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్, పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ తెలిపారు. సత్వరం అనుమతులు మంజూరు చేస్తూ వ్యాపారాలు, పరిశ్రమలకు అనువైన పరిస్థితులు కల్పించడంలో ఏపీ ప్రభుత్వం ముందుందని చెప్పారు. విశాఖ ప్రపంచ పెట్టుబడిదారుల సదస్సు (జీఐఎస్) 2023కు సంబంధించి హైదరాబాద్‌లో శుక్రవారం నిర్వహించిన రోడ్ షోలో వారు మాట్లాడారు. ఏపీలో పెట్టుబడులు పెట్టాలని ఇన్వెస్టర్లను ఆహ్వానించారు. సుస్థిర అభివృద్ధి సాధిస్తూ ముందుకెళ్తున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పరిశ్రమలకు అవసరమైన సకల మౌలిక సదుపాయాలు కల్పిస్తోందని మంత్రి బుగ్గన వివరించారు. నిపుణుల కొరతను అధిగమించేందుకు నైపుణ్యాల్లో శిక్షణకు కూడా పెద్ద పీట వేస్తోందన్నారు. ఐటీ, బల్క్ డ్రగ్ పార్క్, పీసీపీఐఆర్, ఆటోమొబైల్, ఎలక్ట్రానిక్స్, మెరైన్, వ్యవసాయం, పునరుత్పాదకశక్తి వంటి రంగాలలో పెట్టుబడులకు ఏపీ అనుకూలమన్నారు.

అనుమతుల సమయాన్ని కుదించాం

రాష్ట్రంలో పరిశ్రమల కోసం 48వేల ఎకరాలకు పైగా స్థలం సిద్ధంగా ఉందని మంత్రి అమర్‌నాథ్ తెలిపారు. పారిశ్రామికవేత్తలకు స్థలం కాకుండా సగటున 12 రోజుల్లోనే అనుమతులు లభిస్తున్నాయని తెలిపారు. కొత్తగా తేబోయే పాలసీలో 21 రోజుల్లో స్థలాన్ని కేటాయించాలని భావిస్తున్నట్లు వివరించారు. 974 కి.మీ. సుదీర్ఘ తీర ప్రాంతం, 534 ఇండస్ట్రియల్ ఎస్టేట్‌లు, 6 సెజ్‌లు, 3 ఐటీ సెజ్‌లు, 3 పారిశ్రామిక కారిడార్లు, మంచి వృద్ధి రేటుతో పెట్టుబడులకు పూర్తి అనుకూలమని పేర్కొన్నారు. వైజాగ్ ఐటీ గమ్యస్థానంగా మారుతోందన్నారు. ప్రభుత్వ ప్రోత్సాహకాలతో వేలకొద్దీ చిన్న, మధ్య తరహా సంస్థలు ఏర్పాటవుతున్నాయని ఏపీటీపీసీ చైర్మన్ కె.రవిచంద్రారెడ్డి తెలిపారు. బాక్సైట్, మాంగనీస్ తదితర 48 రకాల ఖనిజాల లభ్యత పుష్కలంగా ఉందన్నారు. ఏపీలో అవకాశాలను తెలియజేసేందుకు, పారిశ్రామిక భాగస్వామ్యాలు కుదుర్చుకునేందుకు జీఐఎస్ తోడ్పడుతుందని తెలంగాణ సీఐఐ వైస్ చైర్మన్ శేఖర్ రెడ్డి చెప్పారు.

పారిశ్రామికవేత్తల హర్షం

ప్రస్తుతం రాష్ట్రంలో కార్యకలాపాలు సాగిస్తున్న పారిశ్రామికవర్గాలు ప్రభుత్వ సహకారంపై సంతృప్తి వ్యక్తం చేశాయి. పరిశ్రమలు అభివృద్ధి చెందడానికి రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలా తోడ్పాటునందిస్తోందని డెక్కన్ ఫైన్ కెమికల్స్ ఎండీ డీవీఎస్ నారాయణ రాజు తెలిపారు. ఏపీలోని తమ ప్లాంటులో నీరు, విద్యుత్ కొరత లేదని చెప్పారు. విద్యుత్, ఇంధనం కూడా మిగతా రాష్ట్రాలతో పోలిస్తే చౌకగా లభిస్తున్నాయన్నారు. స్విచ్‌గేర్ మాన్యుఫాక్చరింగ్ కంపెనీ డైరెక్టర్ ఓ.జగన్నాథ్ మాట్లాడుతూ తమ సంస్థ ఇప్పటికే చిత్తూరు ఇండస్ట్రియల్ పార్క్‌లో కార్యకలాపాలు సాగిస్తోందని, మరో రూ.150 కోట్లు పెట్టుబడి పెడుతున్నామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం పలు సబ్సిడీలు అందిస్తోందని, పరిశ్రమల నిర్వహణ సులభతరం చేసిందని వివరించారు.



ఏపీ గవర్నర్‌గా జస్టిస్ ఎస్ అబ్దుల్ నజీర్ శుక్రవారం పదవీ స్వీకార ప్రమాణం చేశారు. విజయవాడలోని రాజ్‌భవన్‌లో శుక్రవారం ఉదయం 9.30 గంటలకు నిర్వహించిన కార్యక్రమంలో ఏపీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ప్రశాంత్ కుమార్ మిశ్రా ఆయనతో ప్రమాణం చేయించారు. అనంతరం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గవర్నర్‌కు అభినందనలు తెలిపి సత్కరించారు.

విచారణపై సందేహాలు

▶ మొదటి పేజీ తరువాయి

విచారణకు కొనసాగింపుగా శుక్రవారం రెండోసారి సీబీఐ అధికారుల విచారణకు హాజరైనట్లు తెలిపారు. గతంలో విచారణప్పుడు మరోమారు పిలుస్తామని చెప్పారని, ఈసారి మాత్రం మళ్లీ విచారణకు రావాలని చెప్పలేదన్నారు. ఎంపీ అవినాశ్‌రెడ్డి ఇంకా ఏమన్నారంటే..

మీడియా బాధ్యతగా వ్యవహరించాలి

- మీడియా బాధ్యతగా వార్తలు ప్రసారం చేయాలని మనవి చేస్తున్నా. గతంలోనూ ఇదే విషయం చెప్పాను. మళ్లీ అదే చెబుతున్నా. నేను విజయమ్మ గారి దగ్గరికి వెళ్లి వస్తే.. బెదిరించి వచ్చానని చర్చలు పెట్టి, ప్రచారం చేస్తున్నారు. అది ఎంత వరకు సబబు? నేను దుబాయ్‌కి వెళ్లిపోయానని వక్రీకరించే వార్తలు వేస్తున్నారు.
- తెల్లవారుజామున 3 గంటలకు ఫోన్లు చేశానని వక్రీకరించే వార్తలు వేయడమే కాకుండా దానిపై గంటల తరబడి, రోజులపాటు చర్చలు పెడుతున్నారు. విచారణ జరుగుతున్నప్పుడు మీడియా బాధ్యతగా మెలగాలి. మీడియానే ట్రయల్ పూర్తి చేసి..దోషులెవరో, నిర్దోషులెవరో మీడియానే నిర్ణయిస్తోంది. ఇది విచారణపై ఎంత ప్రభావం పడుతుందో ఒకసారి మీరే ఆలోచించండి. ఒక అబద్ధాన్ని సున్నా నుంచి వందకు పెంచే ప్రయత్నం జరుగుతోంది. అదేవిధంగా ఒక నిజాన్ని వంద నుంచి సున్నా చేసే ప్రయత్నం జరుగుతోంది.
- ముందు నుంచి కూడా ఫ్యాక్ట్ టార్గెట్‌గా కంటే పర్సన్ టార్గెట్‌గా విచారణ జరగడం సరికాదు. గూగుల్ టేకౌట్ అన్నది నిజమైన గూగుల్ టేకౌటా.. టీడీపీ టేకౌటా అన్నది భవిష్యత్తులో కాలమే నిర్ణయిస్తుంది. ఎందుకు ఈ మాట అంటున్నానంటే.. సీబీఐ సమర్పించిన కౌంటర్‌లోని విషయాలన్నీ ఏడాది క్రితం టీడీపీ వాళ్లు చేసిన విమర్శలే. అందువల్ల ఎవరికైనా సందేహాలు రావడం సహజం. ఈ పరిస్థితిలో విచారణ సరైన కోణంలో వెళ్లాలని చెబుతున్నాను తప్ప.. నేను అనుమానించడం లేదు.

ఆ రోజు చెప్పిందే ఈ రోజూ చెబుతున్నా

- వివేకం సార్ చనిపోయిన రోజు నేను మార్చురీ దగ్గర మీడియాతో మాట్లాడాను. మళ్లీ రెండు రోజుల తర్వాత కూడా మీడియాతో మాట్లాడాను. ఆ రోజు ఏం మాట్లాడానో.. ఈ రోజు కూడా అదే మాట్లాడుతున్నా. సీబీఐ వాళ్లకు అదే చెబుతున్నా. ఎవరెన్నిసార్లు పిలిచి అడిగినా అదే చెబుతా. ఎందుకంటే నాకు తెలిసిన నిజం అదే కాబట్టి.
- ఆ రోజు ఆ విషయం గురించి మీడియాతో మాట్లాడిన మొట్టమొదటి వ్యక్తి నేనే. అందుకే నేను ఆ రోజు చెప్పిందే ఈ రోజూ చెబుతున్నా. సీబీఐ వారి ప్రశ్నలకు నాకు తెలిసిన సమాధానాలు చెప్పాను.
- వివేకం సార్ చనిపోయిన రోజు సీన్ ఆఫ్ క్రైంకి నేను వెళ్లేటప్పటికే అక్కడ ఒక లెటర్ ఉంది. కానీ, ఆ లెటర్‌ను దాచిపెట్టారు. ఆ లెటర్‌లో అది హత్య అని స్పష్టంగా ఉంది. అందులో అనేక అంశాలు ఉన్నాయి. ఆ విషయాల గురించి నేను చెప్పడం కంటే భవిష్యత్తులో అవన్నీ బయటికి వస్తాయి.
- ఇంతకు ముందు అడిగినట్టే అడ్వొకేట్ సమక్షంలో ప్రశ్నించాలని, అన్ని విషయాలు ఆడియో.. వీడియో రికార్డింగ్ చేయాలని ఇప్పుడు కూడా కోరాం. ఈ మేరకు సీబీఐ డైరెక్టర్ కూడా లెటర్ పెట్టాం. కానీ అది జరగలేదు. అయితే ఒక ల్యాప్‌టాప్‌ను మాత్రం నా ముందు ఉంచారు. అది ఎందుకోసం అన్నది నాకు తెలియదు.

నియోజకవర్గ కమిటీలకు పెద్దపీట

▶ మొదటి పేజీ తరువాయి

పూర్తి సమయం ఇచ్చే 90 మంది కార్యకర్తలను ఎంపిక చేసి వారికి తొలుత వచ్చే నెల 3 నుంచి 6 వరకు నియోజకవర్గాలవారీగా వర్క్‌షాప్స్ నిర్వహించనుంది. అనంతరం అభియాన్ నిర్వహణ తీరుపై శిక్షణ ఇవ్వనుంది. అలాగే పోలింగ్‌బూత్ కమిటీల్లో సభ్యుల సంఖ్యను 21 నుంచి 31కి పెంచాలని బీజేపీ నిర్ణయించింది.

'బండి'ఆధ్వర్యంలోనే ఎన్నికలు...

బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ ఆధ్వర్యంలోనే అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికలు జరుగుతాయని ఆ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి తరుణ్ చుగ్ తాజాగా స్పష్టతనిచ్చారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర పార్టీని ఎన్నికలకు సిద్ధం చేయడంలో భాగంగా సంస్థాగతంగా మార్పులు చేసేందుకు ఆయన సిద్ధమవుతున్నట్లు పార్టీ వర్గాల సమాచారం. రాష్ట్ర పదాధికారులు, కార్యవర్గం, అధికార ప్రతినిధులు, జిల్లా కమిటీలు, ఏడు మోర్చాలు, అనుబంధ విభాగాల్లో అంతగా క్రియాశీలంగా లేనివారు, పార్టీ ఆశించిన మేర పనిచేయని వారు, నిర్దేశిత లక్ష్యాలను సాధించని వారిని పక్కన పెట్టనున్నట్లు తెలుస్తోంది. ముఖ్యంగా జిల్లా అధ్యక్షుల పనితీరును ప్రాతిపదికగా చేసుకొని దాదాపు 20–25 జిల్లాల అధ్యక్షుల స్థానంలో నియోజకవర్గస్థాయి అధ్యక్షులు లేదా ఇన్‌చార్జీలతో ఎన్నికల కసరత్తుకు దిగాలనే యోచనలో బీజేపీ ఉన్నట్లు సమాచారం. వారిలో 20 జిల్లాల అధ్యక్షులు, కమిటీల మూడేళ్ల పదవీకాలం ముగిసినందున ఈ మార్పులు చోటుచేసుకోనున్నాయి.

పర్యవేక్షణ ఫుల్‌టైమర్లదే: బన్సల్

సాక్షి, హైదరాబాద్: క్షేత్రస్థాయిలో సంస్థాగతంగా పార్టీకి సంబంధించిన అంశాల పర్యవేక్షణ బాధ్యత పార్టీ ఫుల్‌టైమర్లదేనని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, సంస్థాగత ఇన్‌చార్జి సునీల్ బన్సల్ స్పష్టంచేశారు. శక్తికేంద్రాల (3, 4 పోలింగ్ బూత్‌లు కలిపి ఒక శక్తికేంద్రం) ఇన్‌చార్జీలతో పాటు పార్టీ మండల అధ్యక్షులతో సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగాలని సూచించారు. శుక్రవారం రాత్రి దాకా పార్టీ కార్యాలయంలో 17 లోక్‌సభ నియోజకవర్గాలు, 40–50 అసెంబ్లీ నియోజకవర్గాల ఫుల్‌టైమర్లతో బన్సల్, జాతీయ కార్యదర్శి, సహ ఇన్‌చార్జి అర్వింద్ మీనన్‌సమీక్షించారు. ఎన్నికలు ముగిసేదాకా ఫుల్‌టైమర్లు తమకు కేటాయించిన నియోజకవర్గాల్లోనే బస చేసి, పనిచేసేలా చర్యలు తీసుకుంటున్నారు.

సాక్షి రియల్టీ

రేట్లు పెరిగినా.. అందుబాటే!

- ఇతర నగరాలతో పోలిస్తే హైదరాబాద్ ధరలు తక్కువ
- ప్రస్తుతం నగరంలో సగటు ధర చ.అ.కు రూ.4,620
- అనరాక్ రీసెర్చ్ రిపోర్ట్‌లో వెల్లడి



సాక్షి, హైదరాబాద్: కరోనా తర్వాతి నుంచి నిర్మాణ సామగ్రి ధరలు పెరగడంతో ప్రాపర్టీ ధరలూ వృద్ధి చెందాయి. గత ఐదేళ్లలో హైదరాబాద్‌లో స్థిరాస్తి ధరలు గరిష్ఠంగా 10 శాతం మేర పెరిగాయి. అయినప్పటికీ ఇతర మెట్రో నగరాలతో పోలిస్తే భాగ్యనగరంలో ప్రాపర్టీ ధరలు అందుబాటులోనే ఉన్నాయని ప్రాపర్టీ కన్సల్టెంట్ అనరాక్ నివేదిక వెల్లడించింది.

- హైదరాబాద్‌లో స్థిరాస్తి రంగం పరుగులు పెడుతుంది. నివాస, వాణిజ్య ప్రాపర్టీలకు డిమాండ్ మరింత పెరిగింది. మౌలిక సదుపాయాలు, కనెక్టివిటీ పెరగడమే స్థిరాస్తి రంగం వృద్ధికి కారణమని అనరాక్ రీసెర్చ్ సీనియర్ డైరెక్టర్ ప్రశాంత్ ఠాకూర్ తెలిపారు.
- అనరాక్ ఢిల్లీ–ఎన్‌సీఆర్, కోల్‌కత్తా, ముంబై, పుణే, హైదరాబాద్, చెన్నై, బెంగళూరులలో సగటు స్థిరాస్తి ధరలను పోల్చింది. ఐటీ, ఫార్మా కంపెనీలకు హబ్‌గా అభివృద్ధి చెందుతున్న హైదరాబాద్ అంతర్జాతీయ కంపెనీలు, నిపుణులు ఆకర్షిస్తుంది. దీంతో 2018లో భాగ్యనగరంలో రూ.4,128గా ఉన్న సగటు ధర చ.అ.కు.. ప్రస్తుతం రూ.4,620కి పెరిగింది. ఇదే సమయంలో బెంగళూరులో ప్రాపర్టీ ధరలు చ.అ.కు రూ.5,570గా ఉన్నాయి. అత్యధికంగా ముంబైలో చ.అ. ధర రూ.11,875గా ఉంది.

నగరాల వారీగా స్థిరాస్తి సగటు ధరలు (చ.అ.కు రూ.లలో)

నగరం	ధర
ముంబై	11,875
పుణే	6,000
బెంగళూరు	5,570
చెన్నై	5,315
ఎన్‌సీఆర్	5,025
కోల్‌కత్తా	4,700
హైదరాబాద్	4,620



HOUSE FOR SALE
@ VASAVI COLONY, Beside Ashta Lakshmi Temple, Saroornagar
★ G+2 Newly Constructed Duplex House
★ 224, Sq.yds., 5160 Sft EAST FACING
★ Interiors & Modular Kitchen
★ Very near to LB Nagar circle
Genuine Buyers Contact
8121056707



నిర్మాణంలో ఆధునిక సాంకేతికత

కన్‌స్ట్రక్షన్‌లో ఇన్‌సర్కిల్స్ అరేనా వినియోగం ● నిర్మాణంలో నాణ్యత, గడువులోగా పూర్తి



సాక్షి, హైదరాబాద్: హైదరాబాద్ గృహ నిర్మాణంలో ఆధునిక సాంకేతికత వినియోగం క్రమంగా పెరుగుతుంది. నిర్మాణంలో నాణ్యత, గడువులోగా నిర్మాణాలను పూర్తి చేసేందుకు ఇన్‌సర్కిల్స్ అరేనా అనే ప్రాజెక్ట్ ప్లానింగ్ మరియు మేనేజ్‌మెంట్ సాఫ్ట్‌వేర్‌ను వినియోగిస్తుందని అశోకా బిల్డర్స్ ఇండియా (ఏఎస్‌బీఎల్) తెలిపింది. రియల్ ఎస్టేట్ రంగంలో ఈ తరహా సాంకేతికత వినియోగం తొలిసారి అని ఏఎస్‌బీఎల్ ఫౌండర్ అండ్ సీఈఓ అజితేష్ కొరుపోలు తెలిపారు. 2021–22లో రూ.611 కోట్ల ఆదాయాన్ని ఆర్జించామని, అదే సమయంలో రూ.250 కోట్ల పెట్టుబడులు పెట్టామని ఆయన పేర్కొన్నారు. నైరుతి హైదరాబాద్‌లో ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్‌లను చేపడుతున్నామని చెప్పారు. ప్రణాళికబద్ధమైన విధానం, అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా నిర్మాణాలను చేపడుతున్నామని.. ఇందులో భాగంగానే ఫైవ్ స్టార్ హోటళ్లలో ఉండే సౌకర్యాలను గృహ నిర్మాణ ప్రాజెక్ట్‌లలో అందిస్తున్నామని వివరించారు. రాబోయే 2–3 ఏళ్లలో హైదరాబాద్‌లో అగ్రగామి స్థిరాస్తి సంస్థగా నిలవాలన్న లక్ష్యంతో పనిచేస్తున్నామన్నారు.

ఔట్‌డోర్ లివింగ్ బాల్కనీ..

పరిశోధన ఆధారిత గృహ నిర్మాణాలను చేపట్టే ఏఎస్‌బీఎల్.. నగరంలో ఔట్‌డోర్ లివింగ్ బాల్కనీలను తొలిసారిగా పరిచయం చేసింది. భార్యభర్తలు ఇద్దరు ఉద్యోగస్తులైన కుటుంబాల పిల్లల విద్యా, వైద్య సదుపాయాలు ప్రాజెక్ట్‌లలోనే ఉండాల్సిన ఆవశ్యకతను గుర్తించామని, ఇందుకు అనుగుణంగా ప్రాజెక్ట్‌లోనే క్రెచ్‌లు, ఆరోగ్య సంస్థలను ఏర్పాటు చేసేలా డిజైన్ చేస్తున్నామని వివరించారు. కొనుగోలుదారుల మెరుగైన, ఆరోగ్యవంతమైన జీవనశైలి కోసం ఏరోబిక్స్, యోగా, జిమ్ ట్రయినింగ్ వంటి అన్ని రకాల వ్యాయామాలను ఏర్పాటు చేసేందుకు విస్తీర్ణమైన జిమ్ సెంటర్ల వంటి వసతులను కల్పిస్తున్నామని చెప్పారు.

కొత్త మాల్స్ 2.5 కోట్ల చ.అ. లలో

- ఏడు నగరాల్లో వచ్చే ఐదేళ్లలో అందుబాటులోకి
- రిటైల్ వృద్ధికి కారణం వినియోగ వ్యయం పెరగడమే
- గతేడాది హైదరాబాద్, బెంగళూరుల్లోనే కొత్త మాల్స్
- అనరాక్, రిటైలర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా నివేదిక వెల్లడి

సాక్షి, హైదరాబాద్: కరోనా మహమ్మారి నుంచి రిటైల్ రంగం క్రమంగా పుంజుకోవటంతో దేశంలో కొత్త షాపింగ్ మాల్స్ ఎంట్రీ ఇస్తున్నాయి. వచ్చే 4–5 ఏళ్లలో దేశంలోని ఏడు ప్రధాన నగరాలలో కొత్తగా 2.5 కోట్ల చ.అ. స్థలంలో షాపింగ్ మాల్స్ రానున్నాయి. వినియోగ వ్యయం పెరగడమే రిటైల్ రంగం వృద్ధికి కారణమని, దీంతో కొత్త మాల్స్‌కు డెవలపర్లు శ్రీకారం చుడుతున్నారని అనరాక్, రిటైలర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (ఆర్ఏఐ) నివేదిక వెల్లడించింది.

- ప్రస్తుతం దేశంలోని ఏడు ప్రధాన నగరాలైన ముంబై, ఢిల్లీ–ఎన్‌సీఆర్, పుణే, బెంగళూరు, హైదరాబాద్, చెన్నై, కోల్‌కత్తాలలో 5.1 కోట్ల చ.అ. మాల్స్ ఉండగా.. 62 శాతం ఎన్‌సీఆర్, ముంబై, బెంగళూరులోనే కేంద్రీకృతమై ఉన్నాయి. కొత్తగా రానున్న మాల్స్‌లలో 46 శాతం ఎన్‌సీఆర్, హైదరాబాద్‌లో, 19 శాతం బెంగళూరు నగరాలలోనే వస్తున్నాయి. గతేడాది దేశంలోని ఏడు ప్రధాన నగరాలలో 26 లక్షల చ.అ. మాల్ స్థలం అందుబాటులోకి వచ్చింది. 2021తో పోలిస్తే ఇది 27 శాతం ఎక్కువ. కేవలం హైదరాబాద్, బెంగళూరులలో మాత్రమే గతేడాది కొత్తగా మాల్స్ స్థలం అందుబాటులోకి వచ్చింది.
- మాల్స్‌లలో అద్దెలు 15 శాతం పెరిగినప్పటికీ డిమాండ్ ఏమాత్రం తగ్గలేదు. ఇది కరోనా ముందు కంటే మాల్స్ గిరాకీ మరింత పెరిగింది. గతేడాది అత్యధికంగా బెంగళూరులో 27 శాతం, కోల్‌కత్తాలో 20 శాతం మేర పెరిగాయి. 2019–22 మధ్య కాలంలో దేశీయ రిటైల్ రంగంలోకి 1,473 మిలియన్ డాలర్ల పెట్టుబడులు రాగా.. ఇందులో 76 శాతం 2019లోనే వచ్చాయి. హైదరాబాద్, ముంబై ప్రైవేట్ ఈక్విటీ (పీఈ) పెట్టుబడులలో 40 శాతం వాటాను కలిగి ఉన్నాయి. 2022 ఆర్థిక సంవత్సరంలో రిటైల్ అమ్మకాల పరిమాణం 52 బిలియన్ డాలర్లుగా అంచనా వేయగా.. 2028 నాటికి 136 బిలియన్ డాలర్లకు చేరుతుందని అంచనా.



సాక్షి బిజినెస్

శనివారం
25-2-2023

స్టాక్ మార్కెట్లు

దేశీ సూచీలు		
సెన్సెక్స్ ▽	142	59,464
నిఫ్టీ ▽	45	17,466

మరిన్ని బిజినెస్ వార్తల కోసం 'సాక్షి ప్లస్' చూడండి

విదేశీ సూచీలు (తొలి రెండు రాత్రి 11.30 గంటలకు)		
నాస్‌డాక్	11,383	▽ 209
డోజోన్స్	32,791	▽ 47
ఎఫ్‌టీఎస్‌ఈ 100	7,879	▽ 29
డాక్స్	15,210	▽ 226
షాంఘై	3,267	▽ 20
నికాయ్	27,402	△ 349

•అమెరికా •బ్రిటన్ •జర్మనీ •చైనా •జపాన్

బులియన్ రూ.లలో

ముంబై	
బంగారం (24 క్యారట్)	
55,957	▽ 123
బంగారం (22 క్యారట్)	
55,733	▽ 122
వెండి (కిలో)	
64,331	▽ 851

ఫారెక్స్ రేట్లు రూ.లలో

			కొనుగోలు	అమ్మకం
$	యూఎస్ డాలర్	ఎసీబీఐ	81.93	83.60
£	బ్రిటన్ పౌండ్	ఎసీబీఐ	97.89	101.22
€	యూరో	ఎసీబీఐ	86.22	89.31
¥	జపాన్ ఎన్ (100)	ఎసీబీఐ	60.48	62.43
AU$	ఆస్ట్రేలియా డాలర్	ఎసీబీఐ	55.34	57.70
S$	సింగపూర్ డాలర్	ఎసీబీఐ	60.68	62.64
SAR	సౌదీ రియాల్	థామస్‌కుక్	21.07	22.74
UAE D	యూఏఈ దిర్హామ్	థామస్‌కుక్	21.63	23.43
¥	చైనా యువాన్	థామస్‌కుక్	10.80	12.87

జీఆర్‌టీ జ్యువెలర్స్‌కు ప్రతిష్టాత్మక అవార్డు



హైదరాబాద్: ఆభరణాల తయారీ సంస్థ జీఆర్‌టీ జ్యువెలర్స్ ప్రతిష్టాత్మక అవార్డును సొంతం చేసుకుంది. రిటైల్ జ్యువెలర్స్ వారి ఎండీ–సీఈఓ అవార్డుల్లో 'లీడింగ్ రిటైల్ చెయిన్ ఆఫ్ ది ఇయర్' అవార్డును దక్కించుకుంది. ''జీఆర్‌టీ స్వర్ణ కీర్తి కిరీటంలో మరో కలికితురాయి చేరింది. ఆరు దశాబ్దాలుగా సాటిలేని మేటి డిజైన్ల కోసం అన్వేషిస్తూ, మేలిరకం ఆభరణాలను కస్టమర్లకు అందిస్తుంది. ఖాతాదారులకు మరిన్ని శాశ్వతమైన అనుభూతుల్ని అందించడానికి ఇలాంటి అవార్డులు మాకు మరింత ప్రేరణనిస్తాయి. బ్రాండ్‌పై విశ్వాసాన్ని కొనసాగిస్తున్న వినియోగదారులకు, నిరంతరంగా శ్రమిస్తున్న సిబ్బందికి ఈ అవార్డు అంకితం'' అని జీఆర్‌టీ మేనేజింగ్ డైరెక్టర్ ఆనంద్ అనంతపద్మనాభన్ అన్నారు.

ఇగ్నిస్ ధర పెరిగింది



హైదరాబాద్, బిజినెస్ బ్యూరో: వాహన తయారీ దిగ్గజం మారుతీ సుజుకీ ఇండియా ప్రీమియం కాంపాక్ట్ కారు ఇగ్నిస్ ధరను రూ.27,000 వరకు పెంచింది. సవరించిన ధర వెంటనే అమలులోకి వస్తుందని కంపెనీ తెలిపింది. కొత్తగా ఫీచర్లను చేర్చడమే ధర పెంచడానికి కారణం. ఇగ్నిస్ అన్ని వేరియంట్లకూ ఎలక్ట్రానిక్ స్టెబిలిటీ ప్రోగ్రామ్, హిల్ హోల్డ్ అసిస్ట్ ఫీచర్లను ప్రామాణికంగా జోడించినట్టు కంపెనీ శుక్రవారం ప్రకటించింది. త్వరలో అమలులోకి రానున్న ఈ20, రియల్ డ్రైవింగ్ ఎమిషన్ (ఆర్‌డీఈ) ప్రమాణాలకు అనుగుణంగా కారును రూపొందించినట్టు వెల్లడించింది.

కోడిగుడ్లు (హోల్‌సేల్-నెక్ / 100కు రూ.లలో)	
25-2-2023	
విశాఖ	400–00
చిత్తూరు	458–00
ఈస్ట్, వెస్ట్ గోదావరి	400–00
విజయవాడ	400–00
రిటైల్ ధర (డజను)	66.00
24-2-2023 ఫామ్ ధర...	
హైదరాబాద్	385–00
వరంగల్	387–00
రిటైల్ ధర	4.55

ఎకానమీ సవాళ్లను పరిష్కరించాలి!

- జీ20 దేశాలకు ఆర్‌బీఐ గవర్నర్ శక్తికాంత్‌దాస్ సూచన
- ఆర్థిక మంత్రులు, సెంట్రల్ బ్యాంక్ గవర్నర్ల సమావేశంలో ప్రసంగం



యూఎస్ ఫెడరల్ రిజర్వ్ చైర్మన్ జెరోమ్ పావెల్‌తో ఆర్‌బీఐ గవర్నర్ శక్తికాంత్ దాస్

బెంగళూరు: అంతర్జాతీయ ఆర్థిక అవుట్‌లుక్ ఇటీవలి నెలల్లో మెరుగుపడినప్పటికీ, అనిశ్చిత పరిస్థితులు కొనసాగుతున్నాయని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) గవర్నర్ శక్తికాంత దాస్ చెప్పారు. గ్లోబల్ ఎకానమీ ఎదుర్కొంటున్న సవాళ్లను పరిష్కరించడంపై జీ20 దేశాలు దృష్టి సారించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ప్రపంచ ఆర్థిక వ్యవస్థలు ఎదుర్కొంటున్న రుణ సమస్యలు, ఆర్థిక స్థిరత్వానికి ఎదురవుతున్న సవాళ్లను దృఢ సంకల్పంతో పరిష్కరించాలని కూడా జీ20 దేశాలకు పిలుపునిచ్చారు. జీ20 ఆర్థిక మంత్రులు, సెంట్రల్ బ్యాంక్ గవర్నర్ల (ఎఫ్ఎంసీబీజీ) ప్రారంభ సమావేశంలో దాస్ చేసిన ప్రసంగ ముఖ్యాంశాలు..

- ప్రపంచం తీవ్ర మాంద్యం నుండి తప్పించుకోవచ్చని, వృద్ధి మందగమనం లేదా అంతగా తీవ్రత లేని మాంద్యం పరిస్థితులే సంభవించవచ్చని ఇప్పుడు గొప్ప ఆశావాదం ఉంది. అయితే, ఇంకా అనిశ్చిత పరిస్థితులు మన ముందు ఉన్నాయి.
- మధ్యస్థంగా, దీర్ఘకాలికంగా మనం ఎదుర్కొంటున్న సవాళ్లను మనం కలిసికట్టుగా దృఢంగా పరిష్కరించాలి. ఆర్థిక స్థిరత్వానికి సవాళ్లు, రుణ ఇబ్బందులు, క్లైమాట్ ఫైనాన్స్, వాణిజ్య రంగంలో పరస్పర సహకారం లోపించడం, గ్లోబల్ సరఫరాల సమస్యలు ఇక్కడ మనం ప్రస్తావించుకోవాలి. పటిష్ఠ ప్రపంచ ఆర్థిక సహకారంతో ప్రపంచ వృద్ధి విస్తృత స్థాయిలో మెరుగుపరచడం సాధ్యమవుతుంది.
- జీ20 గ్రూప్ ప్రస్తుతం పరివర్తన దిశలో ప్రయాణించడానికి సిద్ధంగా ఉంది. ప్రపంచ సవాళ్లను పరిష్కరించడానికి జీ20 ఒక బహుపాక్షిక ఫోరమ్‌గా అచంచలమైన విశ్వాసాన్ని పెంపొందించే ప్రయత్నం జరుగుతోంది.

ఆరో రోజూ ఆగని అమ్మకాలు..

- సెన్సెక్స్ నష్టం 142 పాయింట్లు
- 17, 500 దిగువకు నిఫ్టీ

ముంబై: దేశీయ ఈక్విటీ మార్కెట్లో నష్టాల పరంపర కొనసాగింది. ఆరంభ లాభాలను కోల్పోయిన స్టాక్ సూచీలు ఆరోరోజూ పతనాన్ని చవిచూశాయి. ఆసియా మార్కెట్లలోని బలహీనతలు, ఫెడ్ వడ్డీరేట్ల పెంపు భయాలు, విదేశీ ఇన్వెస్టర్ల వరుస విక్రయాలు, హెచ్‌డీఎఫ్‌సీ ద్వయం షేర్ల పతనం సెంటిమెంట్‌ను దెబ్బతీశాయి. ఉదయం సెన్సెక్స్ 59,859 వద్ద లాభంతో మొదలైంది. తొలి సెషన్‌లో 303 పాయింట్లు పెరిగి 59,909 వద్ద గరిష్టాన్ని తాకింది. మిడ్‌సెషన్ నుంచి అమ్మకాలు జరగడంతో ఆఖరికి 142 పాయింట్ల నష్టపోయి 59,464 వద్ద ముగిసింది. నిఫ్టీ 17,592 వద్ద ట్రేడింగ్‌ను ప్రారంభించింది. ఇంట్రాడే 17,422–17,600 శ్రేణిలో కదలాడింది. చివరికి 45 పాయింట్ల పతనంతో 17,466 వద్ద నిలిచింది. ఇంధన, ఫార్మా, ఆయిల్‌అండ్‌గ్యాస్ షేర్లకు స్వల్ప కొనుగోళ్ల మద్దతు లభించింది. మెటల్, కమోడిటీ, ఆటో, రియల్టీ, ఎఫ్ఎంసీజీ, పవర్, కన్జూమర్ షేర్లు లాభపడ్డాయి.



మార్కెట్లో మరిన్ని సంగతులు

- గత 6 రోజుల్లో సెన్సెక్స్ 1,856 పాయింట్లు, నిఫ్టీ 550 పాయింట్ల చొప్పున క్షీణించాయి. సూచీలు 3% పైగా కుదేలవడంతో స్టాక్ మార్కెట్లో రూ.8.30 లక్షల కోట్ల సంపద హరించుకుపోయింది. బీఎస్ఈ నమోదిత కంపెనీల విలువ రూ.260 లక్షల కోట్లకు దిగివచ్చింది.
- డిసెంబర్ క్వార్టర్‌లో స్పైస్ జెట్ కంపెనీ నికర లాభం 160 శాతం పెరగడంతో కంపెనీ షేరు దూసుకెళ్లింది. బీఎస్ఈలో 12 శాతం బలపడి రూ.39.70 వద్ద స్థిరపడింది. ట్రేడింగ్‌లో 15శాతం లాభపడి రూ.40.75 వద్ద ఇంట్రాడే గరిష్టాన్ని తాకింది.

జీ ఎంటర్‌టైన్‌మెంట్‌పై దివాలా ప్రక్రియకు స్టే

న్యూఢిల్లీ: మీడియా దిగ్గజం జీ ఎంటర్‌టైన్‌మెంట్ ఎంటర్‌ప్రైజెస్ (జీల్)కు నేషనల్ కంపెనీ లా అప్పీలేట్ ట్రిబ్యునల్ (ఎన్‌సీఎల్ఏటీ)లో ఊరట లభించింది. కంపెనీపై దివాలా ప్రక్రియకు సంబంధించి నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్ (ఎన్‌సీఎల్‌టీ) ఇచ్చిన ఉత్తర్వులపై ఎన్‌సీఎల్ఏటీ స్టే విధించింది. అలాగే, రెండు వారాల్లోగా సమాధానాలను సమర్పించాలంటూ ఇండస్‌ఇండ్ బ్యాంక్, తాత్కాలిక పరిష్కార నిపుణులకు సూచించింది. ఇరు పక్షాలు వేసిన పిటిషన్లపై వివరంగా విచారణ చేయాల్సిన అవసరం ఉందని పేర్కొంది. ఎన్‌సీఎల్ఏటీ నిర్ణయాన్ని గౌరవిస్తామని జీల్ ఎండీ పునీత్ గోయెంకా తెలిపారు. కల్వర్ మ్యాక్స్ ఎంటర్‌టైన్‌మెంట్ (గతంలో సోనీ పిక్చర్స్ నెట్‌వర్క్స్ ఇండియా)తో విలీన ప్రక్రియ పూర్తి చేయడంపై దృష్టి పెడతామని పేర్కొన్నారు.



జీ గ్రూప్‌లో భాగమైన సిటీ నెట్‌వర్క్స్ .. ఇండస్‌ఇండ్ బ్యాంక్‌కు రూ. 89 కోట్లు డిఫాల్ట్ అయ్యింది. ఈ రుణానికి జీల్ హామీదారుగా ఉండటంతో రెండు సంస్థలపైనా దివాలా ప్రక్రియ ప్రారంభించాలంటూ ఎన్‌సీఎల్‌టీలో ఇండస్‌ఇండ్ పిటిషన్ వేసింది. ఆ పిటిషన్‌ను విచారణకు స్వీకరించిన ఎన్‌సీఎల్‌టీ.. ఇద్దరు పరిష్కార నిపుణులను కూడా నియమించింది. దీనిపై జీల్.. ఎన్‌సీఎల్ఏటీని ఆశ్రయించింది.

ఓఎన్‌డీసీలోకి అమెజాన్



న్యూఢిల్లీ: ఓపెన్ నెట్‌వర్క్ ఫర్ డిజిటల్ కామర్స్ (ఓఎన్‌డీసీ)లో ఈ-కామర్స్ దిగ్గజం అమెజాన్ కూడా చేరనుంది. తమ లాజిస్టిక్స్ నెట్‌వర్క్ (పికప్ నుంచి డెలివరీ వరకూ), స్మార్ట్‌కామర్స్ సర్వీసులను ఓఎన్‌డీసీతో అనుసంధానించనున్నట్లు తెలిపింది. దీంతో విక్రేతలకు మరింతగా టెక్నాలజీపరమైన తోడ్పాటు, చిన్న వ్యాపారాలకు సాధికారత లభించగలదని అమెజాన్ వివరించింది. చెల్లింపులకు సంబంధించి వినియోగంలో ఉన్న ఏకీకృత చెల్లింపుల విధానం (యూపీఐ) తరహాలో ఈ-కామర్స్‌కు ఓఎన్‌డీసీ ఉపయోగపడుతుంది. ప్లాట్‌ఫామ్స్‌తో సంబంధం లేకుండా విక్రేతలు, కొనుగోలుదారులు లావాదేవీలు నిర్వహించేందుకు తోడ్పడుతుంది.

ఎయిర్ ఇండియా భారీ నియామకాలు



న్యూఢిల్లీ: విమానయాన రంగ సంస్థ ఎయిర్ ఇండియా కొత్తగా 5,100 మందిని నియమించుకోనున్నట్లు ప్రకటించింది. వీరిలో 900 మంది పైలట్లతోసహా 4,200 మంది విమాన సిబ్బందిని (క్యాబిన్ క్రూ) చేర్చుకోనున్నట్టు వెల్లడించింది. బోయింగ్, ఎయిర్‌బస్ నుంచి 470 విమానాలను ఎయిర్ ఇండియా సమకూర్చుకుంటున్న సంగతి తెలిసిందే. దేశీయంగా, అంతర్జాతీయంగా వేగంగా విస్తరిస్తున్నందున కొత్త నియామకాలు చేపట్టినట్టు ఎయిర్ ఇండియా తెలిపింది. 2022 మే నుంచి 2023 ఫిబ్రవరి మధ్య 1,900 మందికిపైగా విమాన సిబ్బందిని కంపెనీ చేర్చుకుంది. అభ్యర్థులకు ముంబైలోని ఎయిర్ ఇండియా ట్రెయినింగ్ సెంటర్‌లో 15 వారాల పాటు తరగతి గది, ఇన్‌ఫ్లైట్ శిక్షణ ఇస్తారు.

స్పైస్‌జెట్‌కు లాభాలు

డిసెంబర్ క్వార్టర్‌కు రూ.107 కోట్లు



న్యూఢిల్లీ: ప్రైవేటు రంగ బడ్జెట్ విమానయాన సంస్థ స్పైస్‌జెట్ డిసెంబర్ త్రైమాసికానికి రూ.107 కోట్లను ప్రకటించింది. ప్రయాణికులు, సరుకు రవాణా పరంగా పనితీరు మెరుగ్గా ఉండడం లాభాలకు కారణమని కంపెనీ తెలిపింది. క్రితం ఏడాది ఇదే కాలానికి స్పైస్‌జెట్ లాభం రూ.23.28 కోట్లుగా ఉంది. విదేశీ మారకం సర్దుబాటుకు ముందు చూస్తే డిసెంబర్ క్వార్టర్‌లో లాభం రూ.221 కోట్లుగా ఉంది. ఆదాయం రూ.2,679 కోట్ల నుంచి రూ.2,794 కోట్లకు పెరిగింది. ''మా ప్యాసింజర్, కార్గో వ్యాపారం మంచి పనితీరు చూపించడం లాభాలకు తోడ్పడింది. రికవరీ సంకేతాలు కనిపిస్తున్నాయి. రుణ భారం తగ్గించుకునేందుకు సానుకూల పరిస్థితులు ఉన్నాయి'' అని స్పైస్‌జెట్ చైర్మన్, ఎండీ అజయ్ సింగ్ తెలిపారు.

అంచనాలను మించి యూకో బ్యాంక్ లాభాలు

బ్యాంక్ ఎండీ సోమ శంకర ప్రసాద్



హైదరాబాద్, బిజినెస్ బ్యూరో: ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో అంచనాలను మించి రూ.1,700 కోట్ల లాభం ఆర్జించే అవకాశం ఉందని యూకో బ్యాంక్ ఎండీ, సీఈవో సోమ శంకర ప్రసాద్ శుక్రవారమిక్కడ మీడియాకు వెల్లడించారు. వాస్తవానికి బ్యాంక్ 2022–23 ఆర్థిక సంవత్సరానికి రూ.1,500 కోట్ల లాభం లక్ష్యంగా చేసుకుంది. డిసెంబర్ త్రైమాసికానికి రూ.653 కోట్లు, ఏప్రిల్–డిసెంబర్ కాలానికి రూ.1,281 కోట్ల లాభం సాధించింది. 80 ఏళ్ల బ్యాంక్ చరిత్రలో ఈ లాభాలు అత్యధికమని ఎండీ తెలిపారు. నిరర్థక ఆస్తులుగా (ఎన్‌పీఏ) మారుతున్న ఖాతాల కంటే రాని బాకీల రికవరీ అధికంగా ఉండడం వల్లే ఈ స్థాయి లాభాలు సాధ్యమయ్యాయని చెప్పారు. 2021–22లో ఎన్‌పీఏలు రూ.6,000 కోట్లు ఉంటే, డిసెంబర్‌తో ముగిసిన 9 నెలల కాలానికి రూ.1,450 కోట్లు మాత్రమే నమోదయ్యాయని వివరించారు. 2022 డిసెంబర్ నాటికి యూకో బ్యాంక్ మొత్తం వ్యాపారం రూ.3.94 లక్షల కోట్లు. మార్చి నాటికి రూ.4 లక్షల కోట్లను దాటుతుందని సోమ శంకర ప్రసాద్ వెల్లడించారు. టైర్–1 బాండ్ల జారీ ద్వారా రూ.500 కోట్లు సమీకరిస్తామన్నారు.

సాక్షి స్పోర్ట్స్



బోపన్న-ఎబ్డెన్ జోడీకి టైటిల్

భారత సీనియర్ టెన్నిస్ స్టార్ రోహన్ బోపన్న తన కెరీర్‌లో 23వ డబుల్స్ టైటిల్‌ను సాధించాడు. దోహాలో శుక్రవారం జరిగిన ఖతర్ ఓపెన్ ఏటీపీ-250 టోర్నీలో రోహన్ బోపన్న (భారత్)–మాథ్యూ ఎబ్డెన్ (ఆస్ట్రేలియా) జోడీ విజేతగా నిలిచింది. గంటా 39 నిమిషాలపాటు జరిగిన పురుషుల డబుల్స్ ఫైనల్లో బోపన్న–ఎబ్డెన్ ద్వయం 6-7 (5/7), 6-4, 10-6తో 'సూపర్ టైబ్రేక్'లో కాన్‌స్టంట్ లెస్టిన్ (ఫ్రాన్స్)–బోటిక్ జాండ్‌షల్ప్ (నెదర్లాండ్స్) జోడీపై గెలిచింది. తొలి సెట్‌ను టైబ్రేక్‌లో కోల్పోయిన బోపన్న జోడీ ఆ తర్వాత రెండో సెట్‌ను నెగ్గి మ్యాచ్‌లో నిలిచింది. అనంతరం నిర్ణాయక సూపర్ టైబ్రేక్‌లో తొలుత పది పాయింట్లు స్కోరు చేసి టైటిల్‌ను సొంతం చేసుకుంది. బోపన్న–ఎబ్డెన్‌లకు 72,780 డాలర్ల (రూ. 60 లక్షల 32 వేలు) ప్రైజ్‌మనీ దక్కింది.

దక్షిణాఫ్రికా తొలిసారి...

- ప్రపంచకప్ ఫైనల్లో సఫారీ మహిళల జట్టు
- సెమీస్‌లో ఇంగ్లండ్‌పై విజయం



కేప్‌టౌన్: ఐసీసీ టోర్నీల్లో ఆరంభ దశలో రాణించడం, అసలు మ్యాచ్‌లకు వచ్చేసరికి బోర్లా పడటం దక్షిణాఫ్రికా క్రికెట్ జట్టుకు అలవాటే. పురుషులతో పాటు మహిళల టీమ్‌లోనూ ఇది చాలా సార్లు కనిపించింది. ఇప్పుడు వీటికి ముగింపు పలుకుతూ దక్షిణాఫ్రికా మహిళల టీమ్ టి20 ప్రపంచకప్‌లో ఫైనల్లోకి ప్రవేశించింది. పురుషుల, మహిళల జట్లను కలిపి చూస్తే ఏ ఫార్మాట్‌లోనైనా సఫారీ టీమ్ ఐసీసీ టోర్నీలో ఫైనల్ చేరడం ఇదే మొదటిసారి కావడం విశేషం. సొంతగడ్డపై లీగ్ దశలో తొలి మ్యాచ్‌లో శ్రీలంక చేతిలో అనూహ్యంగా ఓడిన తర్వాత కోలుకున్న టీమ్ ఇప్పుడు తుది సమరానికి సిద్ధమైంది. శుక్రవారం జరిగిన రెండో సెమీస్‌లో దక్షిణాఫ్రికా 6 పరుగుల తేడాతో ఇంగ్లండ్‌ను ఓడించింది. ముందుగా దక్షిణాఫ్రికా 20 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 164 పరుగులు చేసింది. 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్' తజ్మీన్ బ్రిట్స్ (55 బంతుల్లో 68; 6 ఫోర్లు, 2 సిక్స్‌లు), లౌరా వాల్‌వర్ట్ (44 బంతుల్లో 53; 5 ఫోర్లు, 1 సిక్స్) తొలి వికెట్‌కు 82 బంతుల్లో 96 పరుగులు జోడించారు. అనంతరం ఇంగ్లండ్ 20 ఓవర్లలో 8 వికెట్లకు 158 పరుగులే చేయగలిగింది. నాట్ సీవర్ (34 బంతుల్లో 40; 5 ఫోర్లు) టాప్ స్కోరర్. షబ్నిమ్ ఇస్మాయిల్ (3/27), అయబలొంగ ఖాక (4/29) ఇంగ్లండ్‌ను దెబ్బ తీశారు. షబ్నిమ్ వేసిన చివరి ఓవర్లో విజయానికి 13 పరుగులు అవసరం కాగా, ఇంగ్లండ్ 6 పరుగులే చేయగలిగింది. రేపు జరిగే ఫైనల్లో ఆస్ట్రేలియాతో దక్షిణాఫ్రికా తలపడుతుంది.

ఫైనల్లో ఎన్‌ఆర్‌ఐ, సాయి గణపతి కాలేజీలు

SPL SAKSHI PREMIER LEAGUE
SAKSHI | SAKSHI DIGITAL MEDIA GROUP



చేబ్రోలు: సాక్షి ప్రీమియర్ లీగ్ (ఎస్‌పీఎల్) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్థాయి జూనియర్, సీనియర్ స్థాయి పురుషుల క్రికెట్ టోర్నమెంట్ తుది దశకు చేరుకుంది. గుంటూరు జిల్లా చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్ యూనివర్సిటీలో ఈ టోర్నీ జరుగుతోంది. జూనియర్ విభాగంలో సాయి గణపతి పాలిటెక్నిక్ కాలేజి (విశాఖపట్నం), ఎన్‌ఆర్‌ఐ జూనియర్ కాలేజి (విజయవాడ) జట్లు ఫైనల్లోకి దూసుకెళ్లాయి. ఏపీ ఐఐఐటీ జట్టుతో జరిగిన తొలి మ్యాచ్‌లో సాయి గణపతి పాలిటెక్నిక్ కాలేజి తొమ్మిది వికెట్ల తేడాతో నెగ్గింది. మొదట ఏపీ ఐఐఐటీ నిర్ణీత 10 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 66 పరుగులు చేసింది. ఎ.రాంబాబు (37; 4 ఫోర్లు, 1 సిక్స్) అజేయంగా నిలిచాడు. సాయి గణపతి బౌలర్లలో బి.కుమార్ మూడు వికెట్లు తీశాడు. అనంతరం సాయి గణపతి కాలేజి 8.2 ఓవర్లలో వికెట్ మాత్రమే కోల్పోయి 69 పరుగులు చేసి గెలిచింది. జి.బౌరి (44 నాటౌట్; 4 ఫోర్లు), మధు (18 నాటౌట్; 2 ఫోర్లు) ఆకట్టుకున్నారు. ఏపీ ఐఐఐటీ (ఇడుపులపాయ)తో జరిగిన మరో మ్యాచ్‌లో ఎన్‌ఆర్‌ఐ కాలేజి 30 పరుగుల తేడాతో నెగ్గింది. ముందుగా ఎన్‌ఆర్‌ఐ కాలేజి నిర్ణీత 10 ఓవర్లలో 3 వికెట్ల నష్టానికి 98 పరుగులు చేసింది. ఎస్‌కే జాఫర్ (46 నాటౌట్; 6 ఫోర్లు, 1 సిక్స్), ఇక్షాన్ సింగ్ (30; 2 ఫోర్లు, 2 సిక్స్‌లు) దూకుడుగా ఆడారు. 99 పరుగుల విజయలక్ష్యంతో బరిలోకి దిగిన ఏపీ ఐఐఐటీ 5 వికెట్ల నష్టానికి 68 పరుగులు మాత్రమే చేసి ఓడిపోయింది. ఎన్‌ఆర్‌ఐ కాలేజి బౌలర్ బి.తరుణ్ నాలుగు వికెట్లు తీశాడు. ఏపీ ఐఐఐటీ జట్టు ఆడిన రెండు మ్యాచ్‌ల్లోనూ ఓడిపోయి ఫైనల్ రేసు నుంచి నిష్క్రమించింది.

సీనియర్ విభాగంలో ఎంవీజీఆర్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ (విజయనగరం)పై సర్ సీఆర్ రెడ్డి కాలేజి ఆఫ్ ఇంజినీరింగ్ (ఏలూరు) పరుగు తేడాతో గెలిచింది. తొలుత సర్ సీఆర్ రెడ్డి కాలేజి నిర్ణీత 10 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 79 పరుగులు చేసింది. వి.గగన్ కుమార్ (37; 5 ఫోర్లు, 1 సిక్స్) రాణించాడు. ఎంవీజీఆర్ కాలేజి బౌలర్లు కల్యాణ్ మూడు వికెట్లు, సురేష్ రెండు వికెట్లు తీశారు. అనంతరం ఎంవీజీఆర్ కాలేజి నిర్ణీత 10 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 78 పరుగులు చేసి ఒక పరుగు తేడాతో విజయాన్ని చేజార్చుకుంది. నేడు సీనియర్ విభాగం ఫైనల్లో సీకామ్ డిగ్రీ కాలేజీతో సర్ సీఆర్ రెడ్డి కాలేజి ఆఫ్ ఇంజినీరింగ్ జట్టు; జూనియర్ విభాగం ఫైనల్లో ఎన్‌ఆర్‌ఐ కాలేజీతో సాయి గణపతి పాలిటెక్నిక్ కాలేజి తలపడతాయి.

కోచ్ పార్క్‌తో సింధు కటీఫ్!

- ఇటీవలి విఫల ప్రదర్శనే కారణం
- హఫీజ్ హషీమ్ వద్ద సాధనకు సిద్ధం



సింధుతో నా భాగస్వామ్యం గురించి చాలా మంది అడుగుతున్నారు. ఇటీవల ఆమె ప్రదర్శన బాగాలేదు. ఒక కోచ్‌గా నేను కూడా అందుకు బాధ్యుడనే. అందుకే ఆమె మార్పు కోరుతుంది. కొత్త కోచ్ కావాలని ఆశిస్తోంది. ఆమె నిర్ణయాన్ని నేను గౌరవిస్తున్నా. వచ్చే ఒలింపిక్స్ వరకు సింధుతో లేకపోవడం కొంత బాధగా ఉన్నా మరో రూపంలో సింధుకు సహకరిస్తా. ఆమెతో కోచింగ్‌లో పాల్గొన్న ప్రతీ క్షణాన్ని ఎప్పటికీ గుర్తుంచుకుంటా.
–పార్క్ టే సంగ్

సాక్షి, హైదరాబాద్: ఒలింపిక్స్‌లో తాను రెండో పతకం సాధించడంలో కీలక పాత్ర పోషించిన కోచ్‌తో బ్యాడ్మింటన్ స్టార్ పీవీ సింధు తెగదెంపులు చేసుకుంది. దక్షిణ కొరియాకు చెందిన పార్క్ టే సంగ్ వద్ద ఇకపై సింధు ప్రాక్టీస్ చేయబోవడం లేదు. ఇటీవల తాను ఆశించిన విజయాలను సింధు అందుకోలేకపోవడమే అందుకు కారణం. తమ భాగస్వామ్యం ముగిసిందనే విషయాన్ని పార్క్ స్వయంగా ధ్రువీకరించాడు. సింధు పరాజయాల్లో తన పాత్ర కూడా ఉందని అతను పేర్కొనడం విశేషం. గాయంతో ఐదు నెలలు ఆటకు దూరమైన సింధు జనవరిలో జరిగిన మలేసియా ఓపెన్‌తో మళ్లీ బరిలోకి దిగింది. ఈ టోర్నీ తొలి మ్యాచ్‌లోనే కరోలినా మారిన్ (స్పెయిన్) చేతిలో ఓడిన ఆమె, సొంతగడ్డపై జరిగిన ఇండియా ఓపెన్‌లోనూ అనూహ్యంగా మొదటి రౌండ్‌లోనే పరాజయం పాలైంది. టీమ్ ఈవెంట్ అయిన ఆసియా మిక్స్‌డ్ చాంపియన్‌షిప్‌లో ఒక మ్యాచ్ గెలవగలిగినా... ర్యాంకింగ్స్‌లో తనకంటే ఎంతో దిగువన ఉన్న గావో ఫాంగ్ జి చేతిలో పరాజయం ఊహించనిది. 2019 నుంచి సింధుకు పార్క్ వ్యక్తిగత కోచ్‌గా వ్యవహరించాడు. ఈ నాలుగేళ్లలో మూడు బీడబ్ల్యూఎఫ్ టైటిల్స్‌తో పాటు కామన్వెల్త్ క్రీడల్లో కూడా సింధు స్వర్ణం సాధించింది. అన్నింటికి మించి టోక్యో ఒలింపిక్స్‌లో సింధు కాంస్యం సాధించడం పార్క్‌కు పేరు తీసుకొచ్చింది. ఈ విజయం తర్వాత అన్ని వేదికల్లోనూ తన పతక సాధనకు పార్క్‌నే కారణంగా చూపిస్తూ సింధు ప్రశంసలు కురిపించింది. స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా నిబంధనల ప్రకారం పార్క్ ఇప్పటికే గచ్చిబౌలిలో భారత జూనియర్ జట్టుతో చేరి వర్ధమాన ఆటగాళ్ల కోచింగ్‌లో నిమగ్నమయ్యాడు.

సుచిత్ర అకాడమీలో...

భారత చీఫ్ కోచ్ పుల్లెల గోపీచంద్ నుంచి విడిపోయిన తర్వాత సింధు 'సుచిత్ర అకాడమీ'లోనే సాధన చేస్తోంది. భారత ప్రభుత్వం వారి టార్గెట్ ఒలింపిక్ పోడియం (టాప్) పథకం ప్రకారం తన వ్యక్తిగత కోచ్‌ను ఎంచుకునే అవకాశం సింధుకు ఉంది. భారత జట్టు కోచ్‌గా వచ్చిన పార్క్‌ను ఈ సౌలభ్యం కారణంగానే తన వ్యక్తిగత కోచ్‌గా మార్చుకొని 'సుచిత్ర'లో సింధు ప్రాక్టీస్ కొనసాగించింది. ఇటీవల తమ అకాడమీలోని దాదాపు 35 మంది షట్లర్ల శిక్షణ కోసం 'సుచిత్ర అకాడమీ' మలేసియా మాజీ ఆటగాడు హఫీజ్ హషీమ్‌తో మూడేళ్ల కాలానికి ఒప్పందం చేసుకుంది. దాంతో సింధు కూడా హఫీజ్ వద్ద శిక్షణ తీసుకోవడం ఖాయమైంది. ప్రతిష్టాత్మక ఆల్ ఇంగ్లండ్ టోర్నీ (మార్చి 14–19)కి ముందు కనీసం రెండు వారాలు హఫీజ్ వద్ద సింధు ప్రాక్టీస్ చేయనుంది. అయితే హఫీజ్‌ను పూర్తి స్థాయిలో అధికారికంగా 'వ్యక్తిగత కోచ్'గా సింధు నియమించుకుంటుందా అనే విషయంపై స్పష్టత లేదు. హఫీజ్ 2003లో ఆల్ ఇంగ్లండ్ టోర్నీలో విజేతగా నిలిచాడు.

మూడో టెస్టుకు కమిన్స్ దూరం

- ఇంకా ఆస్ట్రేలియాలోనే కెప్టెన్
- ఇండోర్ టెస్టులో సారథిగా స్మిత్



న్యూఢిల్లీ: వరుస ఓటములు, ఆటగాళ్ల గాయాలు, స్వదేశానికి తిరుగుముఖాలతో ప్రపంచ నంబర్‌వన్ టెస్టు టీమ్ ఆస్ట్రేలియా అంతకంతకూ కుదేలవుతోంది. కెప్టెన్ ప్యాట్ కమిన్స్ అత్యవసర కారణాలతో భారత్‌ను వీడాడు. దీంతో మాజీ కెప్టెన్ స్టీవెన్ స్మిత్ తదుపరి టెస్టుల్లో కంగారూ సేనను నడిపించనున్నాడు. కమిన్స్ తల్లి తీవ్ర అస్వస్థతకు గురవడంతో రెండో టెస్టు ముగియగానే అతను తిరుగుముఖం పట్టాడని క్రికెట్ ఆస్ట్రేలియా (సీఏ) పేర్కొంది. నిజానికి మూడో టెస్టుకల్లా అతను తిరిగొస్తాడని సీఏ భావించినప్పటికీ ఇప్పుడా పరిస్థితి లేదని తెలిసింది. దీంతో స్టీవ్ స్మిత్‌కు సారథ్య బాధ్యతలు అప్పగించారు. ఆల్‌రౌండర్ కామెరాన్ గ్రీన్ పూర్తి ఫిట్‌నెస్‌తో అందుబాటులోకి రావడంగొప్ప ఊరట. గాయంతో రెండు టెస్టులు ఆడలేకపోయిన అతను మూడో టెస్టు బరిలోకి దిగుతాడు. ప్రస్తుతం ఆస్ట్రేలియా జట్టు సభ్యులంతా ఢిల్లీలోనే ఉన్నారు. ఆదివారం ఇండోర్‌కు బయల్దేరుతారు. భారత్ 2–0తో ఆధిక్యంలో ఉన్న ఈ సిరీస్‌లో మూడో టెస్టు వచ్చే నెల 1 నుంచి ఇండోర్‌లో జరుగుతుంది.

ఢిల్లీ క్యాపిటల్స్ కెప్టెన్‌గా వార్నర్



న్యూఢిల్లీ: ఈ ఏడాది ఐపీఎల్ టోర్నీలో పాల్గొనే ఢిల్లీ క్యాపిటల్స్ జట్టుకు ఆస్ట్రేలియా ఓపెనర్ వార్నర్ కెప్టెన్‌గా వ్యవహరిస్తాడు. భారత జట్టు ఆల్‌రౌండర్ అక్షర్ పటేల్‌ను వైస్ కెప్టెన్‌గా నియమించారు. ఢిల్లీ జట్టుకు కెప్టెన్‌గా ఉన్న రిషభ్ పంత్ కారు ప్రమాదంలో గాయపడి ఈ ఏడాది ఐపీఎల్ టోర్నీకి దూరమయ్యాడు. దాంతో పంత్ స్థానంలో వార్నర్‌ను సారథిగా ఎంపిక చేయాల్సి వచ్చింది. గతంలో వార్నర్ నాలుగున్నర సీజన్లు సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరించాడు. వార్నర్ సారథ్యంలో 2016లో సన్‌రైజర్స్ జట్టు ఐపీఎల్ విజేతగా నిలిచింది.

బ్రూక్, రూట్ సెంచరీలు

వెల్లింగ్టన్: న్యూజిలాండ్ జట్టుతో రెండో టెస్టులో తొలిరోజు ఇంగ్లండ్ 65 ఓవర్ల లో 3 వికెట్లు కోల్పోయి 315 పరుగులు చేసింది. హ్యారీ బ్రూక్ (169 బంతుల్లో 184 బ్యాటింగ్; 24 ఫోర్లు, 5 సిక్స్‌లు) చెలరేగి సెంచరీ సాధించగా... జో రూట్ (182 బంతుల్లో 100 బ్యాటింగ్; 7 ఫోర్లు) కెరీర్‌లో 29వ సెంచరీ చేశాడు. వీరిద్దరు నాలుగో వికెట్‌కు 294 పరుగుల భాగస్వామ్యం నమోదు చేశారు. వర్షం కారణంగా తొలి రోజు ఆటను 65 ఓవర్ల వద్ద ముగించారు. అంతకుముందు ఇంగ్లండ్ 21 పరుగులకే మూడు వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడినా బ్రూక్, రూట్ సెంచరీలతో ఆదుకున్నారు.



రెజ్లర్ అంకిత్‌కు కాంస్యం

అలెగ్జాండ్రియా (ఈజిప్ట్): యునైటెడ్ వరల్డ్ రెజ్లింగ్ ఆధ్వర్యంలో జరుగుతున్న ఇబ్రహీమ్ ముస్తఫా స్మారక ర్యాంకింగ్ సిరీస్ టోర్నీలో భారత రెజ్లర్ అంకిత్ గులియా కాంస్య పతకం సాధించాడు. శుక్రవారం జరిగిన పురుషుల గ్రీకో రోమన్ 72 కేజీల విభాగంలో అంకిత్ మూడో స్థానాన్ని దక్కించుకున్నాడు. కాంస్య పతక బౌట్‌లో అంకిత్‌తో తలపడాల్సిన ఇరాన్ రెజ్లర్ మొహమ్మద్ రజా గాయం కారణంగా బరిలోకి దిగలేదు.

Published and Printed by V. Murali on behalf of Jagati Publications Limited, Printed at Jagati Publications Limited, Sakshi Press, Plot no. D-75 & E-52, Industrial Estate (APIE), Balanagar, Medchal Dist. and Published at 6-3-249/1, Sakshi Towers, Road No. 1, Banjara Hills, Hyderabad - 500 034, Editor: V. Murali, (Responsible for selection of News under the PRB Act) Phone No. +91-40-23256000 (30). RNI Reg No. TELTEL/2008/23482.
Reproduction in whole or in part without written permission of the publisher is prohibited.